- డి. శివప్రసాదరావు

# 'మిస్టరీ'



ఎమ్. రామలక్ష్మి

అర్ధ రాత్రి!! దరిదాపు ఒంటిగంట సమయం కావస్తోంది. బయట అమావాస్య చీకటి మూలంగా చిమ్మ చీకట్లు అవరించి ఉన్నాయి. కన్నుపొడుచుకున్నా కానరాని అంధకారం. సన్నగా వాన తుంపర మొదలైంది. జోరుగా ఈదురుగాలులు వీస్తున్నాయి. ఆగి ఆగి ఉరుములు ఉరుముతున్నాయి. మధ్యమధ్య అంధకారాన్ని చీల్చేయాల నుకుంటోందో ఏమో మెఱుపు ఒక్కసారి అలా తళుక్కుమని మెరసి మాయమౌతుంది. గుండెలదిరిపడేలా ప్రశాంతతను భంగం చేస్తూ పిడుగులొకటి! మరి బెంబేలు పెట్టేస్తూ ఆకాశాన్నే కాదు, ప్రపంచాన్నే భయకంపితుల్ని చేసే శబ్దంతో విరుచుకు పడుతూ వున్నాయి. వర్షం జోరు ఎక్కువైంది. గాలి హెచ్చారు పెరిగింది. అంతటా కరెంటు పోయింది. ఇంటా బయటా చిక్కని చీకట్లు. బయటకుక్కల అరుపులు - ఏడుపులు.

భవనమంతా చీకటి ఆవరించినా అందరూ హాయిగా ప్రశాంతంగా నిద్ర పోయారు. గదిలో వున్న ఒక్క అనిల్ తప్ప!

అనిల్‌కి నిద్రరావటం లేదు. అతని శరీరం అలసిపోయింది. కళ్లు ఎరుపెక్కాయి. శరీరం చలికి కంపిస్తూ... భయంతో వణుకు తుం ది

నీవు
ఉదయం హత్యచేసి
పారిపోయావే!?
అక్కడనుంచి ఫోన్ చేస్తున్నా!!
షాక్ తిన్న అనిల్‌కు అంత
చలిలోనూ చెమటలుపోసాయి. అవి
తుడుచుకుంటూ నోరు
పిడారిపోతూంటే అడిగాడు
వణుకుతున్నగొంతుతో 'మీరు
పోలీసులా?' అని.

అలోచనలు బుర్రని - వేడెక్కించేస్తున్నాయి. మెదడును తినేస్తున్నాయి. ఉదయం జరిగిన సంఘటన యింకా తన - కళ్లముందు పదేపదే మెదులుతోంది. కళ్లుమూసు కున్నా, తెరిచినా, అదే దృశ్యం సినిమా రీలులా కళ్లముందు భయంకరంగా గిరగిరా తిరుగుతోంది. బయటకు రావాలంటేనే అతను భయ పడుతున్నాడు. అలాగని కాస్సేపయినా ప్రశాంతంగా వుండ లేకపోతున్నాడు. పోని ఆ సంఘటనను మర్చి పోగలుగు తున్నాడా? అది లేదు!

ఒకవేళ అలసిపోయి కునుకు పడుతున్నా ఉలికులికి పడుతున్నాడు. సరిగ్గా అదే సమయంలో ఫోన్ రింగయింది. అతను తియ్యాలా వద్దా అని ఆలోచిస్తున్న కొద్దీ అది అలా రింగవు తూనే వుంది.

చివరికి రిసీవర్ అందుకున్నాడు. మెల్లగా నోరు పెగిల్చాడు.. 'హలో' అన్నాడు.

అవతలనుండి సమాధానం లేదు.

'హలో... ఎవరూ? మిమ్మల్నే... ఎవరూ... మాట్లాడరేం?' అడిగాడు అనిల్.

'హలో మిస్టర్ అనిల్...'

'ఎవరూ?'

'మేమెవరైతే నీకేం??'

'మరెందుకు ఇంత అర్ధరాత్రిపూట ఫోన్ చేసారు?'

'చెప్తాముగా విను! కంగారెందుకు? వ్యాపారాలకూ, వ్యవహారాలకూ సెటిల్‌మెంట్స్ అర్ధరాత్రిళ్లే బాగుంటాయి!'

'నాతో మీకేం వ్యవహారం?'

'చాలా వుందిరా!'

## డైలీసీరియల్ - 1

'ఇంతకీ మీరెవరు? ఎక్కడినుండి చేస్తున్నారు?'

'మేమెవరన్నది అనవసరమని ముందే చెప్పాముగా! ఇక ఎక్కడి నుండీ అంటావా?... హి..హి... హి..'

'చెప్పి తగలడు'

'ఏందిరో తగలడు - గిగలడు అంటున్నావ్! మర్యాద... మర్యాద..'

'సరే .. చెప్పు'

'గుండెను గట్టిగా పట్టుకొని విను.'

'........'

'నీవు ఉదయం హత్యచేసి పారిపోయావే.. అక్కడనుండి ఫోన్ చేస్తున్నా..!'

షాక్ తిన్న అనిల్‌కి అంత చలిలోనూ చెమటలుపోసాయి. అవి తుడుచుకుంటూ నోరు పిడారి పోతుంటూ వణుకుతున్న గొంతుతో అడిగాడు. 'మీరు పోలీసులా?' అని

'కాదు'

(సశేషం)

**ఇలా చేయండి......** మీవళ్ల ఛాయని పెంపొందించుకోవాలంటే ఒక చిన్న చిట్కా పాటించండి... ఒక కప్పు చల్లని పాలల్లో 20గ్రా ఆల్మండ్ పేస్టును బాగా కలపండి. దానిని ముఖానికి, చేతులకు, మెడకు అప్లయ్ చేయండి. కనీసం 20నిమిషాలపాటు ఆరనివ్వండి. తరువాత గోరువెచ్చటి నీటితో కడిగేయండి. ఇలా కనీసం వారానికి మూడుసార్లు చేయండి. పట్టులాగా మృదువుగా మెరుగైన వంటిఛాయతో కాంతులీనే చర్మంతో నిగనిగలాడుతూ, మీమిత్రుల నుండి ప్రశంసలు పొందండి.

...రామ్

...గిన రెండు మేజర్ ఆపరేషన్ల ...చెప్పి. ఆపరేషన్ల అనంతరం ...రెస్ట్ తీసుకోకుండా దుకాణం ...తీసుకు వెళ్లడం, క్లాస్ ...తవరకు వేచి వుండడం మళ్ళీ ...ఇంటికి రావడం చేస్తుండేది. ...మనసులో ఆ జ్ఞాపకాలను ...మరువలేను. మా అమ్మ ...గారు భగవంతుణ్ణి ప్రార్థించ ...గొప్ప తనం అర్థం అయ్యింది. ...అన్ని పనులనుపైనుండి ...మనకు ప్రాప్తకాలంలో ...ఇచ్చే సూపర్‌పవర్‌ను ...నేను అమెదగ్గర ...న్నాను'.

...పురస్కారాలను పొందడం ...కొత్తకాదు. అప్పటికే ఆమెకు ...లభించాయి. వాటిలో ...కమైన 'పెప్సీ గోవమ్ షీల్డ్' ...ంది. వివ్సెంట్ స్మిత్ అనే ...(త్రివిటీకాలేజ్ లండన్) ...ముగించిన అనంతరం ...శంసిస్తూ 'చాలా అద్భుతంగా ...ఆవిడమె చేతులు పట్టుకొని ...లు తెలిపారు.

...స్కూలులోనూ తెలిసిన ...ప్రస్తుతం (ఎటిసిఎల్ ...ఎల్‌టిసిఎల్ (ట్రినిటి కాలేజ ...పరీక్షల కోసం కృషిచేస్తుంది. ...గా పరిమళిస్తుందని



...ంది కుటీర పరిశ్రమలవారి ...కొత్త కొత్త డిజైన్లు ...ంచిన కళాత్మకంగా తీర్చిదిద్దు ...అందుకోసం ...గుండి. గుజ ...వాయిమ్మో డబల్‌బెడ్ స్ప్రెడ్ ...గదులను చిన్నవిగా





**ఎమ్. రామలక్ష్మి**

# 'మిస్టరీ'

'నీవు ఉదయం హత్య చేసి పారిపోయా వే... అక్కడనుండి ఫోన్ చేస్తున్నా..!'

షాక్ తిన్న అనిల్‌కి అంత చలి లోనూ చెమటలుపోసాయి. అవి తుడుచుకుంటూ నోరు పొడారి పోతుంటూ వణుకుతున్న గొంతుతో అడిగాడు. 'మీరు పోలీసులా?' అని

'కాదు'

'మరి?...'

'కళ్లారా చూసినవాళ్లం... అక్కడ, అదీ అక్కడ మీ ఇల్లు చూసు కున్నాం... పోలీసులకు అప్పగించా లా వద్దా అనుకుని వీవు కోసైర్ చెయ్యాలి!'

'అంటే'

'అంటే ఏముందిలే! మేమడిగిన పైసలు-అడిగిన కాడికి తెచ్చిపడే సిపో...'

'అలా చెయ్యకపోతే?'

'ఏముంది ... అర్థంటుగా అరస్టయి పోతావు!'

'చేస్తే?'

'మామానాన మేము పైసలు తీసుకొని గమ్మున పోతాము చప్పుడుచెయ్యము. నీవు చేస్తుం టే హత్యని మేము కళ్లారా చూసాము. అందుకని, కేసు మాఫీఅయిపోవాలన్న,తప్పు కేస్కా లన్న మేమే సాక్షులం. కాబట్టి మమ్మల్ని శాంతం చెయ్యి!'

'ఎలా?'

'గదేదే! పైసలిచ్చి...'

'ఎంత?' 'ఏభైవేలు'...

"ఏభైవేలా?'

'అవును'

'నేనివ్వను. ...' అయితే జైలుకు పోతవు? ఉరికంబం ఎక్కుతవ్!!'

'అసలు నేను ఎక్కడా, ఏ హత్యా ఎవరికీ చేయలేదు'

'అయితే బయటకు రావే?'

'ఎందుకూ నిరూపిస్తాం అంటారా?'

'అవుమల్ల!'

'అసలు మీరెవరూ? శనిగాళ్లలా నన్ను తగులుకున్నారు!'

'ఇదిగో చెప్తున్నా మల్ల... శనిగాళ్ల గినిగాళ్ళ గట్లఅంటివా... నీ పని

> 'మామానాన మేము పైసలు తీసుకొని గమ్మున పోతాము. చప్పుడు చెయ్య ము. నీవు చేస్తుంటే హత్యని మేముకళ్లారా చూసాము. అందుకని, కేసు మాఫ్ అయిపోవాలన్నా, తప్పుకోవాలన్నా మేమే సాక్షులం. కాబట్టి మమ్మల్ని శాంతం చెయ్యి!'

యమములోకంలఅవుతాం...!' అం టూండగే అనిల్ ఫోన్ పెట్టే సాడు. మళ్ళీ ఫోన్ రింగవుతుంది. అలా మళ్ళీ మళ్ళీ రింగవుతుంటూంటే... ఈసారి విసుగ్గా ఎత్తి..

'ఎవరూ..?' అన్నాడు

'మేమేరా... ఫోన్ పెట్టేస్తే- పరాసరి ఇంటికే వచ్చి మీ డాడీతో మాట్లాడి సెటిల్‌మెంటు చేసుకుంటాం, ఆఁ. పైసలు తెస్తావా? లేదా?'

'ఎక్కడికి తేవాలి? ఎప్పుడు తేవాలి?'

'మరో రెండు గంటలకి - అంటే మూడవుతుంది.. అప్పుడు..' అం టూ గుసగుసగా అడ్రస్ చెప్పాడు. అవతలివ్యక్తి! ఎక్కడికి రావాలి? డబ్బు ఎలా తేవాలి- ఎక్కడ వుంచి వెళ్ళాలి, అన్ని వివరాలూ చెప్పాడు. అంతావిని అనిల్ ఫోన్ పెట్టేసాడు.

ఇప్పుడేంచెయ్యాలా? అని ఆలోచించసాగాడు అనిల్. అతనికి ఏం ఆలోచన రావటం లేదు.

## డైలీసీరియల్ - 1

మెదడంతా మొద్దుబారి పోయింది. జరిగిన సంఘటనల కన్నా ' ఈ విషయం ఇంట్లో తెలిస్తే ముఖ్యం గా నాన్నకు తెలిస్తే...పోలీసులూ, కేసులూ కోర్టు అంటూ ... అమ్మో ఇంక నాన్న. ఏమయినా ఉండా.. ఉంటుందా, పరువుపోయి... ఇలా ఆలోచించే మరింత భయం, పిరికితనం, వణుకు, కంగారు వస్తున్నాయి.

మౌనంగా మంచం మీద నుండిలేచి గదిలో అటూ ఇటూ పచార్లు చేస్తూ ఆలోచించసాగాడు. 'ఈ గొడవ- రహస్యం ఇక్కడితో ముగియాలంటే ఆ ఎవరెవరో వాళ్లకి డబ్బిచ్చి తేగలగాలి. లేదా గుట్టు రట్టవుతుంది. అలా చేస్తే గాని వీళ్ల పీడ వదిలేటట్టు లేదు.

(సశేషం)

### లేఖనితో అగ్గిరగిల్చిన హేరియట్ స్టో

అమెరికాలోని ఒక మహిళ 'హేరియట్ స్టో' తన కలంతో అగ్గిరగిల్చి దక్షిణ అమెరికాలో ప్రచలితమైన నీగ్రో ప్రజలకు వ్యతిరేకంగా జరిగే అత్యాచారాలను పెళ్ళగించి వేసింది. ఆరోజుల్లో నీగ్రోలను ఆఫ్రికా నుండి జంతువులవలె పట్టితెచ్చి అమ్ముతుండేవారు. వారిని పశువుల కంటే నికృష్టంగా చూసేవారు. వారిని పట్టించుకునేవారే లేరు. హేరియట్‌స్టో 'టామ్ అంకుల్స్ కాబిన్' అని ఒక పుస్తకం వ్రాసింది. దానిలో వారిపై జరిగే అత్యాచారాలను హృదయవిదారకంగా వర్ణించింది. చదివిన వారు తల్లడిల్లి పోయేవారు. ఫలితంగా ఈ సమస్యపై ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా లో గృహయుద్ధం ప్రారంభమైంది. చాలిన పర్యంపరకు

క్రి
డ్
రా



# 'మిస్టరీ'



ఎమ్. రామలక్ష్మి

మీ నాన్నగారు కరెంటుపోయినప్పుడు-వానవస్తున్నప్పుడే క్యాంపు నుంచి వచ్చారు. రాగానే నీ గురించి అడిగారు. నిద్రపోయావని చెప్పారు. కానీ, నీవు ఆ గదిలో పచార్లు చేస్తూ ఏదో దీర్ఘాలోచనలో ఉన్నావని, ఇదిగో మమ్మల్నీ ఇలా లేపి తీసుకువచ్చి చూపించారు.

## డైలీ సీరియల్ - 3

అలా చేస్తే గాని వీళ్ళ పీడ వది లేటట్లు లేదు... అది సరే, చేస్తే బా గానే వుంటుంది. కానీ డబ్బెక్కడిది? అంత డబ్బు తనకెక్కడిది? ఎవరిస్తా రు? ఎవరి సహాయం కోరాలి... పోనీ నాన్నని అడిగితే! అమ్మో, నాన్న అంత మొత్తం ఇస్తారా! పోనీ బాబా యేరి... ఆ బాబాయ్ అసలే ఇవ్వ డు సరికదా, సవాలక్ష యక్ష ప్రశ్నల తో చంపుకు తింటారు! మరెలాగ? ఏంచేయాలి? ఈ సమస్య తీరే దెలా?' అనుకుంటూ కాలుగాలిన పిల్లిలా, అంత చలిలోనూ ఉక్కపో స్తోంటే, అరే ఏ.సి ఉన్నాకూడా చమ టలు పోస్తూంటే తుడుచుకుంటూనే గదిలో పచార్లు చేస్తున్నాడు అనీల్. అతని టెన్షన్ అటువంటిది మరి. ఎ వరికీ చెప్పుకోలేడు. ఎవరినీ ఏదీ అడగలేడు. ఆఖరికి ఫ్రెండ్స్‌ని కూడా కలవలేని ఇరుకుల్లో చిక్కు కున్నా డు. అనుక్షణం ఏ పోలీసులు వచ్చి తలుపులు బాదుతారో అనే భయప డిపోతున్నాడు. ఇంకానయం, సమ యానికి తండ్రిలేడు ఊళ్ళో అనుకు న్నాడు మనసులో అనందిస్తూ...'అన వసరంగా రాంగ్ ట్రాక్‌లోకి వెళ్ళాను. ముళ్ళకంప నెత్తిన వేసుకున్నాను. దానికి తోడు చూసిన సాక్షులు ఈ బెదిరింపులు ఓ పై గాక...' అంటూ తలపట్టుకున్నాడు.

ఆలోచనకు అంతరాయం కలిగి స్తూ తలుపులు మీద ఎవరో దబద బా బాదుతున్నారు! అంతే! అనీల్‌పై ప్రాణాలు పైకే పోయినట్లయ్యాయి. 'పోలీసులా!' అని అనుకుంటూనే తలుపులు తెరవనా వద్దా? కిటికీ లోంచి దూకి పారిపోనా?' అని ఆలో చిస్తున్నంతలోనే, మరింత హెచ్చుగా అవతలి నుంచి బాదుతున్న చప్పుడు మరింత హెచ్చింది. తప్పనిసరిగా అ నీల్ తలుపులు తెరిచాడు.

అంతే! ఎదురుగా ఉన్న వ్యక్తుల ను చూసి షాక్ తిన్నాడు. నోరు అలా తెరుచుకుపోయింది భయంతో!! నోట మాట రావటం లేదు...!

'నాన్నా... మీరా?' నోరు పెగల టంలేదు కంగారులో.

'ఆ నేనే! ఏం అలా కంగారు పడుతున్నావు?' అసలే ఆయన గొం తు కర్కశంగా ఉంటుంది. దానికి తోడు అనీల్‌ఉన్న టెన్షన్‌లో ఆయన గొంతు మరింత కర్కశంగా వినిపిం చింది.

'ఏం లేదు...ఏంలేదు...' తమా యించుకుంటూ అన్నాడు.

'ఇంత రాత్రిదాకా ఇంకా నిద్ర పోకుండా ఏం చేస్తున్నావు?'

'నేను నిద్రపోతున్నాను... కానీ, తలుపులాదిన చప్పుడయితే లేచి వచ్చాను...'

'అబద్ధాలు కూడా బాగా వంట పట్టాయన్నమాట...'

'లేదు నాన్నా... నేను నిజమే చె ప్తున్నా...' అంటూంటే పిన్ని కలగచే సుకుంటూ-

'మీ నాన్నగారు కరెంటుపోయిన ప్పుడు- వానవస్తున్నప్పుడే క్యాంపు నుంచి వచ్చారు. రాగానే నీ గురించి అడిగారు. నిద్రపోయావని చెప్పా రు. కానీ, నీవు ఆ గదిలో పచార్లు చేస్తూ ఏదో దీర్ఘాలోచనలో ఉన్నా వని, ఇదిగో మమ్మల్నీ ఇలా లేపి తీ సుకువచ్చి చూపించారు. చాలా సేప టినుంచే ఈ సంగతి గమనిస్తున్నాం... ఏం జరిగింది బాబూ?' పిన్ని లాలన గా అడిగింది.

'ఏం లేదు పిన్నీ.. నిద్దర పట్ట లేదు అంతే!'

'ఏం ఎందుకు?' అడిగాడు తం డ్రి గదమాయింపుగా.

'అబ్బ...ఊరుకో అన్నయ్య... వాడసలే ఎందుకో దేనికో భయపడ్తు న్నట్లుగా కనిపిస్తున్నాడు. దానికితోడు నువ్వు మరింత భయపెట్టే ఎలా?'

'దేనికి భయం? ఏం జరిగిం దని...ఖూనీ ఏదయినా చేసివచ్చాడా భయపడటానికి!'

ఆ మాటలకి అనీల్ ఖంగు తిన్నాడు.

(సశేషం)

# ...డపిల్లల్లోనే హుందాతనం ఎక్కువ

# ...రళి

...ఎవరైనా ఇష్టపడతారు. ...పిని అహ్లాదకరంగా చూపి ...కే చిచ్చురపిడుగుల్లా అల్లరి ...గానా వాళ్లు వస్తున్నా రంటే ...కాలం పడి పోతుంది.
...ట్టైనా వెళ్లినపుడు ఎలా ...ాలనేది చిన్నప్పటినుండీ ...నేర్పించాలి. ఎదుటివారిని ...కుండా సాధ్యమైనంత వర ...స్తంగా పనిముగించుకోని ...వెళ్లినచోట వారిదే అధి ...ర్పు పెట్టించకపోవడం మ ...ఎవరింటికెళ్లినా, వెంట ఏదై ...ట్టుకెళ్లడం సంప్రదాయం, ...క. పుట్టిచేతుల్తో వెళ్లడం, ...వాటికి వంకలు పెట్టడం ...అనాగరిక లక్షణాలు. మీ ...స్తే మాకేం పెడతారు. ...కొస్తే మాకేం తెస్తారు? అనే ...ఎంత దూరంలోనో వుంచా ...వస్తుంది. అలా కాకుండా ...యపూర్వకంగా పిలిపించు ...గా వుండాలి మన ప్రవర్తన. ...గా మన వైఖరిని మార్చు ...వుంచిది.

– అండె శ్రీలక్ష్మి

# మిస్టరీ

ఎమ్. రామలక్ష్మి

"ఏప్రియురాలుట... ఊహట...' అమ్మ య్య బ్రతికించావ్.. ఇంకా ఆ బెదిరించిన వాళ్లేమో అనుకున్నాను. అనిమనసులోనే అను కున్నా.. మరుక్షణం తేరుకుని - ఇంగుతిని ప్రియు రాలా? ప్రియురాలిననీ నాన్నకు చెప్పే సిందా ఊహ...' ఎంత పని చేసింది?' అసలు తను ఊసమ యంలో ఎందుకు ఫోన్ చేయాలి? చేసినా, ఫ్రెండునని చెప్పొచ్చుగా... ..."

'దేవికి భయం? ఏంజరిగిందని ఖూనీ ఏదైనాచేసివచ్చావా? భయ పడటానికి!'

ఆ మాటలకి అనిల్ ఇంగు తిన్నాడు.

'ఎన్నడూ లేంది, నాన్న నోటి వెంట ఈ ఖూనీ అనేమాట వచ్చిందేమిటి? కొంపముంచీ...' అని అనుకుంటుం డగానే

'నీగురించి, నీవుచేసే ఘనకార్యాల గురించీ, ఫోన్ వచ్చింది' తండ్రి మాటలు ఇంకా పూర్తవకుండానే అనిల్‌కి కాలికింది నేల కంపించి నట్లయింది. భూకంపం వచ్చినట్ల యింది, కళ్లు తిరిగి తూలి పడబో యాడు.

పిన్నీ, బాబాయిలు పట్టుకున్నారు.

'ఏం జరిగిందిరా?' అన్నారు కంగారుగా

'ఏంలేదు...నిద్దర మత్తుగా వుంది అంతే!' జవాబిచ్చాడు. మళ్ళీతేరు కునే లోపల తండ్రి హెచ్చరించా డు.

'నీగురించి ఫోన్ వచ్చింది'

'ఏమని?' 'నీకు తెలీదా?'

'ఎలా తెలుస్తుంది? చెప్తేగా తెలిసేది'

'నిర్వాహాలు- వ్యవహారాలు' కూడా అఘోరిస్తున్నావన్న మాట బయట. చదువుకోరా ప్రబుద్ధుడా అని కాలే జీకి పంపిస్తుంటే-'

'నేనా? ఏం చేసాను? ఎవరు చెప్పారు?'

'ఫోనులో..'

'ఎవరు?'

'నీకుఫోన చేసినవాళ్ళే'

'వాళ్లా?'

'వాళ్లుకాదు'

'మరి?'

'ఆమె...'

'ఆమె.... ఆమెనా... ఎవరామె?'

'నీ ప్రియురాలుట... ఊహట...'

అమ్మయ్య బ్రతికించావ్.. ఇంకా ఆ బెదిరించిన వాళ్లేమో అనుకున్నాను. అనిమనసులోనే అనుకున్నా. మరు క్షణం తేరుకుని ఇంగుతిని ప్రియు రాలా? ప్రియురాలిననీ నాన్నకు చెప్పేసిందా ఊహ...' ఎంత పని చేసింది?' అసలు తను ఊసమ యంలో ఎందుకు ఫోన్ చేయాలి? చేసినా ఫ్రెండునని చెప్పొచ్చుగా - ప్రియురాలినంటూ ఎందుకు చెప్పా లి ఫూల్.. అలా ఆలోచిస్తూండ గా... తండ్రే మళ్ళీ

'నీ లవ్వర్ గురించి నాకు తెలిసి పోయిందని బాధపడుతున్నావా? లేక ఊహల్లో విహరించి తను గుర్తుకు రాగానే మైమరచి పోతున్నా

## డైలీ సీరియల్ - 4

వా?..అందుకే అర్ధరాత్రయినా నిద్దర పోకుండా ఆమె గురించే ఆలోచి స్తూఆరోగ్యం పాడుచేసుకుంటున్నా వా?అంటూఇంకాఏదోతండ్రి అనబో తుంటే. మధ్యలో అందుకుని

'నాన్నా! అటువంటిదేమీ లేదు. ... ఆ అమ్మాయొక ఫూల్ లాంటిది. కాకుంటే నీ దగ్గర అవాగుడేమిటి? అదేమీ పట్టించుకోకు.... ఇంతకీ ఎన్ని గంటలకు ఫోన్ చేసింది?'

'సుమారు పదిన్నరా- పదకొండు గంటల మధ్య.'

'పనిలేదా... సిగ్గులేదా.. అర్ధరాత్రి ఫోనచేయడానికి?నువ్వేం పట్టించు కోకు.

(సశేషం)

...వాల వంగడాలు పెద్దగా ...వి ఇవ్వలేకపోతున్నాయి. ...కాకపంటలు కూరగాయ ...ల మాదిరిగా అవ పంట ...దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ ...సృష్టి సాంకేతిక కార ...సాధ్యం కాలేదు. అందు ...ఎలర్ సృష్టించిన వంగ ...తీసుకుని, వాటిలో జన్యు మార్పిడి ద్వారా ...కొత్త అవ వంగడాన్ని సృష్టించే ప్రయత్నం ...అయిందని ఆ సంస్థ పరిశోధనా విభాగం ...డాక్టర్ పరేశ్‌వర్మ తెలియజేసారు. ప్రస్తుత సీజన్ ...జన్యుమార్పిడి అవ వంగడాన్ని అనేక చోట్ల ...స్త్రాయిలో ప్రయోగాత్మకంగా పరిశీ లించిన అనంతరం, వాణిజ్య ప్రాతి పదికన పండించవచ్చుని ఆయన తెలిపారు. ఈజన్యుమార్పిడి వంగ డం వల్ల ఎటువంటి అనర్థా లు వుండవని, ఈ మొక్కల ప్రభావం పర్యావరణంపై ప్రతికూల ప్రభా వం వుండబోదని తేలితే దీన్ని వాణిజ్యప్రాతిపదికన పండిం చడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చేఅవకాశం వుంది.

## ...తి సర్వత్ర వర్జయేత్

క
క్స్
కా
ర్న



వి?

మరి కొన్ని లేపనాలతో
యోగిస్తారు.
గరు వ్యాధి పుణ్యమాని
లు పచ్చివిరసం తీసి
మాత్రం అందమూ బాగా
చేసుకుంటున్నారు.
మందార ఆకు పూవులు
ఎంతో చల్లదనాన్ని ఇచ్చి
లు తగ్గిస్తాయి. జుట్టు కు
ంచివి. నూనెలోవేసి కాని
పయోగిస్తే అకాల నురుపు
ర్పండుకోవచ్చు.
ఉసిరి కూడా అమోఘంగా
డి. దానిమ్మ బెరడు రసం,
ానికి.మునగ బెరడు రసం
లకు బాగా పనిచేస్తాయని
పట్టివేళ్ళు ఎందాకాలం చల్ల
సుగంధానికి ఎంతో ప్రసిద్ధి.
టి చూర్ణం మూత్ర సంబంధ
నివారిస్తుందని కొందరికి
మనచుట్టూ వున్న ఆకులు
నే ఎన్నో ఔషధాలున్నాయి.
ానికి వైద్యుల సలహాలను
ం మంచిది. ప్రభుత్వం
యుర్వేద విజ్ఞానాన్ని ప్రోత్సా
వుంది. ఆయుర్వేద అను
పునరుద్ధరించి ప్రజల్లో
ద ప్రాముఖ్యాన్ని తెలియ
కు కొన్ని పర్యాపాలు
ాలి.

\- ఎ.ఎస్.ఎల్.

# నిధి బన్సాల్

ైన్సు స్టూడెంట్సు ఇంగ్లీషు
బడతారని భావిస్తుంటారు.
గ్లీషులో 92 % మార్కులు
దారు. ఆమె సాధిస్తున్న
లు నాటి విద్యార్థులకు
ాయ కాలు.
మె విషయంలో లెక్కలు,
ుర్స్, రసాయనికశాస్త్రం,
శ్త్రం ఇవన్నీ మూల
అర్థం చేసుకుంటే అన్నీ
తీరిపోతాయి అని

వాటినుపయోగించి రిపోర్ట్స్ వ్రాయడం చేస్తాను' అని ఆమె తెలిపారు.

అందువల్ల ఇంగ్లీషులో సైతం మంచి ప్రావీణ్యతను సంపాదించింది. నిధి బన్సాల్ సాధించిన విజయాల వెనుక ఆమె అకుంఠిత దీక్ష వుంది. ముఖ్యమైన లక్ష్యం వుంది. లక్ష్యసాధనకు అలుపెరుగని కృషి వుంది.

ఆమె కేవలం పుస్తకాల పరుగెత్తకుండా పలు చర్చల్లో,

# మిస్టరీ



ఎమ్. రామలక్ష్మి

జరిగిన కథ: అర్ధరాత్రి నిద్రపట్టక పచార్లు చేస్తున్న అనిల్‌కి ఓ ఫోన్‌కాల్ వస్తుంది. ఉదయం అతనుచేసిన హత్యను తాము చూసామని, అడిగినంత డబ్బు ముట్టచెప్పకపోతే పోలీసులకు పట్టిస్తామని వారు అనిల్‌ను బెదిరిస్తారు. ఇంతలో అనిల్ తండ్రివచ్చి అప్పటి వరకూ నిద్రపోనందుకు మందలిస్తాడు....

ఇకచదవండి.

'నాన్నా! అటువంటిదేమీ లేదు..... ఆ అమ్మాయికి ఫూల్ లాంటిది. కాకుంటే నీ దగ్గర ఆనాగుతేమిటి? అదేమీ పట్టించుకోకు.... ఇంతకీ ఎన్ని గంటలకు ఫోన్ చేసింది?',

'సుమారు పదిన్నరా- పదకొండు గంటల మధ్య..'

'పనిలేదా... సిగ్గులేదా.. అర్ధరాత్రి ఫోన్‌చేయడానికి?నువ్వేం పట్టించుకోకు.

'సరే, పడుకో..యింక పచార్లు చెయ్యకు గదిలో... ఆరోగ్యం చెడుతుంది సరిగ్గా నిద్దరా, తిండీ, సరైన సమయానికి అందకుంటే శరీరానికి ... తెలిసిందా?'

'బాబూ..కాస్త వేడిగా పాలుఏమైనా తాగిపడుకుంటావా?' పిన్ని అడిగింది

'వద్దు పిన్నీ'

'పడుకో అనిల్.. ఏదీ ఆలోచించకు.. వెళ్ళి మేమూ పడుకుంటాము. చాలా పొద్దుపోయింది.' అక్కడనుండి కదిలుతూ అన్నారు కామేశ్వరరావు.

'అలాగే బాబాయ్.. నాన్నా గుడ్‌నైట్..' అంటూ యింక క్షణం ఆగకుండా వెళ్ళి పరుపుమీద వాలిపోయాడు అనిల్.

నర్సింహారావుతలుపు దగ్గరగా వేసి తమావెళ్లి తన గదిలో నడుం వాల్చారు.

గదిలో మంచం మీదకి వాలిన అనిల్‌కి అలసటా, నీరసం, మూలంగా కళ్ళు భారంగా అయి మూతలుపడ్డాయి. చిన్నగా కునుకు పట్టింది. అంతే! మరికాస్సేపట్లో మళ్ళీ ఫోను రింగవటం ఆరంభమైంది. దాని మోతకి అనిల్‌కి మెలకువ వచ్చింది. ఎదురుగా వున్న గడియారం వంక చూశాడు. దరిదాపు నాలుగవ వచ్చింది. 'యింకేం, వాళ్లే... నా ప్రాణానికి యములాళ్ళలా బయలు దేరారు' అనుకుంటూ ఫోన్ కింద పెట్టేస్తే ... ? అని ఆలోచించి అమ్మో ఆ రాక్షసులు ఇంటికి వచ్చినా వస్తారు. ఇంకే ముంది అప్పుడు - అంతా నాన్న వాళ్లకి తెలిసి పోతుంది. అప్పుడు తనపని గోవిందా' అని మళ్ళీ తనకితానే అనుకుని, రింగవు తున్న ఫోన్ని ఎత్తాడు.

'హలో'.. మెల్లగా వణుకుతున్న కంఠంతో అన్నాడు.

'హలో'. అంటూ పిల్లిలా యింకా అక్కడే వుండి పలుకుతున్నావ్ బే.. ఏదీ, సైలు తీసుకుని మూడు గంటలకి తరకొచ్చి ఉంటా వని చెప్పినవ్. ఎలావుంది ఒళ్లు? పిసెస్ గిట్ల చెయ్యాల్నా ఏంది?' అంటూ అవతలి గొంతు రెచ్చిపోతూంటే అనిల్ మధ్యలో అందుకొని-

'అదికాదు.. నా దగ్గర అంత పైసలు లేవు. పైగా నాన్నా వాళ్లంతా నేనింకా పడుకోలేదని అడుగుతున్నారు వచ్చి'

## డైలీ సీరియల్ - 5

'ఏందిరా? కథలు వినిపిస్తున్నావా? సైనమా కథలా టీ.వీ కథలా బే.. మాకవన్నీ తెలువవ్. ఇప్పటికిప్పుడు మేమడిగిన పైసలుతో ఉరకరా... లేదా మేమే అరకు వస్తాం..'

'నాకు ఒక్కరోజు టైం ఇవ్వండి. ఇప్పుడెలాగా తెల్లారిపోతుంది. ఈరోజు డబ్బు జాగ్రత్త చేసి రాత్రి పన్నెండు గంటలకల్లా మిమ్మల్ని కలిసి మీకిచ్చివెళ్తాను.? ప్లీజ్.. ఈరోజుకి నన్ను ఒదిలివేయండి..'

'మాటమీద వుంటావా?' అవతలి గొంతు

'ప్రామిస్..' అనిల్ వాగ్దానం.

(సశేషం)

# ఆభరణాల డిజైనర్‌గా షర్మిలా కుమార్తె

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ మనవరాలు షర్మిలా టాగోర్ 1970 దశకంలో హిందీ చలన చిత్ర





ధానం

...లపాలి. దానిని మృదువుగా ...సంద్రని పూరీల్లాగా వత్తాలి. ...వుంటే చాలు. మొల్లమీద ...మూయాలి. మూసేందుకు ...రాసి గట్టిగా మూయాలి. ...న్న పెటీసమ ట్రేలో ఉంచి ...వేడివేయాలి. దానితో అవి ...వుంటాయి. ఓవెన్‌లేకున్నా ...వేయించి తీసుకోవచ్చు. ఈ ...గా తింటారు. ఇవిచాలా

...కాలరీస్‌లో

...ధ్యాయములు

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

## డైలీ సీరియల్ - 6

జరిగిన కథ:

అర్ధరాత్రి నిద్రపట్టక పచార్లు చేస్తున్న అనిల్‌ని తండ్రివచ్చి అప్పటి వరకూ నిద్రపోనందుకు మందలిస్తాడు. ....... బ్లాక్ మెయిలర్ నుండి మళ్లీ వచ్చిన ఫోన్‌తో అనిల్ కంగారుపడతారు. రేప్పురాత్రి వరకూ గడువు కోరతాడు.

-ఇక చదవండి

'నాకు ఒక్కరోజు టైం ఇవ్వండి. ఇప్పటికెలాగా తెల్లారిపోతుంది. ఈ రోజు డబ్బుజాగ్రత్త చేసి రాత్రి పన్నెండు గంటలకల్లా మిమ్మల్ని కలిసి మీకిచ్చివెళ్తాను. ప్లీజ్.. ఈరోజుకి నన్ను వదిలివేయండి..'

'మాటమీద వుంటావా?' అవతలి గొంతు

'ప్రామిస్..' అనిల్ వాగ్దానం.

'ఓకే.. ఈ విషయం పోలీసులకి గాని, ఇంట్లో మీ పెద్దలకు గాని తెలిస్తే అనుభవించేది నువ్వే.. నువ్వు 'అత అడిని డిక్కీలో తొంగో బెడితే.. మేము 'ఈడ'నిన్ను డిక్కీలో తొంగోబెడతాం.. ఖబడ్దార్ బేటా. ...' పదే పదే బెదిరింపు- హెచ్చరికలు చేసి మరీ అవతలి నుంచి ఫోన్ పెట్టేసారు వాళ్లు.

'అమ్మయ్య ఈ పూటకి బచాయించిపోయాను' అని కొద్దిగా రిలాక్సయ్యాడు అనిల్. తిరిగి మరికాసేపటికి నిద్రలోకి జారుకున్నాడు అలసటగా వుండడం వలన.

* * *

'బాబూ అనిల్.. అనిల్.. బాగా పొద్దెక్కింది యింక లేవరా...' అనిల్‌పిన్ని వాణి వచ్చి లేపబోయింది.

'యింకాస్సేపు పడుకోని పిన్నీ.. ఇప్పుడు లేచి ఏంచేయాలి కనుక...' విసుక్కుంటూ అడిగాడు దుప్పటిలోంచే.

'ఏం... కాలేజీకి వెళ్లవా?' ఆశ్చర్యంగా అడిగింది

'నిన్నటితోనే కాలేజీ లాస్టుడే'

'అంటే..'

'ఈరోజునుండీ హాలిడేస్... అందుకే లాస్టుడే కదా మళ్ళా అవకాశం దొరకదనేగా ... నిన్న ఆ ప్లాన్ వేసి అమలుచేసింది... తప్పుపోయినా సరే.. వికటిల్లారింది. వెధవది.. పొగరణిగింది.' అంటూ ఇంకా ఏదేదో మత్తుగా నిద్రమత్తులో వాగుతుంటే, వాణి కంగారు పడి-తట్టిలేపుతూ... 'ఏమయ్యింది అనిల్.. ఏం జరిగింది? ఎవరి పొగరణిగింది? ఎవరినేం చేసావ్ ఆవేశంలో? తప్పుపోవడ మేమిటి?' అంటూ కుదుపుతూ, ప్రశ్నలమీద ప్రశ్నల వర్షం కురిపిస్తూ లేపుతుంటే... అనిల్‌కి నిద్రమత్తు దెబ్బకు వదిలిపోయింది. తనను తాను తమాయించుకొని

'అబ్బ, మంచి నిద్ర.. చక్కటి కల పాడుచేసావుకదా....అంటూ వాస్తవాన్ని కలగా మార్చి నిజంగా అన్న మాటలని పలవరింతలుగా నమ్మించి, పిన్నిటాపినుండి 'ముఖం కడుక్కొని వస్తా' అంటూ బాత్ రూమ్ వైపుకు వెళ్లిపోయాడు అనిల్.

తర్వాత ముఖం కడుక్కొని వచ్చి, రోజూలాగా డైనింగ్ టేబుల్ దగ్గరకు రాకుండా సరాసరి తనగదిలోకే వెళ్ళిపోయాడు. వాణి తనే కాఫీ తీసుకువచ్చింది. మౌనంగా అందుకుని కాఫీ సిప్‌చేస్తున్నాడు అనిల్. వాణి ఆతప్పుఅలాగే తదేకంగా చూస్తోంది.

'ఏమిటలా చూస్తున్నావు పిన్నీ?' కప్పు అందిస్తూ అన్నాడు అనిల్

'ఆఁ ఏంలేదు... చిన్నపటి అనిల్‌కి, ఇప్పటి ఈ అనిల్‌కి వయసూ, శరీరం పెరిగిందేగాని, మరే మార్పూ బుద్ధిలోనూ, బుద్ధిలోనూ, చేష్టలలోనూ ఏం మారలేదు సరికదా, ఇంకాస్త చిన్నపిల్లాడిలా అనిపిస్తుంటే వింతగా వుంది.'

'నువ్వేమంటున్నావో నాకేం అర్థం కావటం లేదు..'

'ఏదైనా వెధవపని, కానిపని, అల్లరిపని, కోతిచేష్టలు ఇవి చేసిన ప్రతీ సువ్వు ఈ గదిని వదిలిపెట్టవు.'..... (సశేషం)

# ఆంతరంగిక సౌందర్యానుభూతి

సంగీతకారుడైన గాల్బ్రెత్ వద్దకు ఆయన శిష్యురాలు ఒకామె తన వ్యథ చెప్పుకోవడానికి వెళ్ళింది. ఆమె కురూపి కావడంవల్ల వేదికపైకి వెళ్ళగానే, ఇతర ఆకర్షణీయులైన యువతులతో తనను పోల్చుకొని శ్రోతలు తనను అయిష్టపడతారని, ఎగతాళి చేస్తారనే ఆలోచనలు వస్తూ వుండేవి. ఈ ఆలోచనలు రాగానే నిస్పృహకు గురయి, ఇంటివద్దగల చేసిన అభ్యాసం అంతా వృధాఅయ్యి గందరగోళంలో పడేది. ఇంటి దగ్గర పాడేటప్పుడు ఎంత మధురంగా పాడేదంటే ప్రతి ఒక్కరు ప్రశంసించవలసిందే, కానీ వేదికపైకి



# మిస్టరీ

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

.. బ్లాక్ మెయిలర్ నుండి మళ్ళీ వచ్చిన ఫోన్‌తో అనిల్ కంగారుపడి రేపురాత్రి వరకూ గడువు కోరతాడు. తరువాత కలత నిద్రలో పిన్నిలేపుతూంటే..డబ్బుపోయినా పగ దల్లారింది... మళ్ళీఅవకాశం దొరకదనే కదా ఫోన్ అమలుచేసింది...అంటూ కలవరిస్తాడు.

- ఇక చదవండి

'నువ్వేమంటున్నావో నాకేం అర్థం కావటం లేదు.'

'ఏదైనా వెధవపని, కానిపని, అల్లరి పని, కోతిచేష్టలు ఇవి చేసివస్తాతే నువ్వు ఈ గదిని వదిలిపెట్టవు. ఈ గదిలో అలా అతుక్కుపోతావు. లేదా హాయిగా ఏ బెరుకూలేకుండా గల గలా మాట్లాడుతూ కళకళలాడుతూ తిరుగుతుంటావు. ... మరి ఇప్పుడేం పాడుపని చేసుకువచ్చావా అని అలో చిస్తున్నాను. నీబుద్ధి తెలుసు గనుక. ...' పిన్ని తన తలనురాస్తూ, నవ్వు తూంటే అంటూంటే అనిల్ చిరు కోపం నటిస్తూ

'ఛా పిన్నీ. నీకు నామీద అన్నీ అనుమానాలే. అయినా అల్లరిపను లూ కోతిపనులూ యింకా చేస్తూ కూర్చోవడానికి నేనేమయినా చంటి పిల్లాడినా? నీకు నామీద ఇలాంటి అనుమానాలుంటే, నాన్నకి ఎవరి అమ్మాయిలను ఏమంటున్నానో, ఏం చెప్తున్నానో,ఎవరితోమాట్లాడినా ప్రేమి స్తున్నావా, అంటూ ఆయనే అనుమా నాలు...,ఇంకా బాబాయికి తప్పులు తా ఎక్కడ తగలెట్టేస్తున్నానో, ఎవరికి దానాధర్మాలు చేసేస్తున్నానో అని అనుమానం! ఇలా అందరికీ తలో విధంగాఅనుమానించడానికి, ఆక్షేపిం చడానికి, ఆంక్షలు విధించడానికి నేనేమయినా ఇంకా చిన్నపిల్లాడినా, పాలుతాగేపసిపాపాయినా స్కూలు కెళ్ళన్న స్కూల్‌బాయ్‌నా...' అని అనిల్ వాప్పుకుంటూ అన్నాడు

'మా ముందు నువ్వు ఎంత ఎది గినా, ఎంత చదివినా, ఎంత వయసు వచ్చినా చిన్నవాడివేకదా! పైగా అను భవం లేని వయసు నీది... కాబట్టి పెద్దలుగా అనుభవం ఉంది గాబట్టే అదుపు ఆజ్ఞలు విధించడం, ఓ కంట కనిపెట్టుకుని వుండడం! అందునా కొట్లకు వారసుడివి. ఈ యింటికి మామ్మగ్గరికీ వున్నది మిగిలిందీ నీవొక్కడివే నలుసువి కాబట్టి నీ క్షేమం కోసం అనుక్షణం మాకళ్ళు నిన్ను కాపలా కాస్తూనే వుంటాయి బాబూ!ఇందులో నీవు నొచ్చుకోవల సిందీ చిన్నతనంగా అనుకోవలసిందీ ఏమీ లేదు... పిల్లల గుణం పెద్దవాళ్ళ కు తెలీదా? అందుకే అలా అన్నాను. సరే, త్వరగా స్నానం చెయ్యి.. టిఫిన్ తిందువుగాని.... అని అంటూ ఆమె గదిలోంచి వెళ్ళబోతుంటే-

పిన్ని ఆకలిగా వుంది. ముందు టిఫిన్ ఇక్కడికే పంపించు. కాస్త పాగి స్నానం చేస్తాను. నాకు కొస్త నోట్సు రాసుకునే పనివుంది కూడా.

నన్నువదురా ఈ రోజంతా డిస్టర్బ్ చేయ కండి' అనిల్ అన్నాడు. ఆమె ఏమీ మాట్లాడకుండా, ఏదో అర్థమయిన దానిలా, ఒకసారి వెనక్కుతిరిగిచూసి చిరుమందహాసం చేసి , మరి వెళ్లి పోయింది.

పిన్ని అటువెళ్ళగానే గట్టిగా హాయి గా ఒకసారి ఊపిరి పీల్చుకున్నాడు. అమ్మో! పిన్ని చాలా గడుసైంది. తెలి

## డైలీ సీరియల్ - 7

వైంది. ఆవలిస్తేచాలు పేగులు లెక్క పెడుతుంది. జాగ్రత్తగా వుండా లి. ఎంత తెలివైనదైనా పిరికితనం గలది. అందువల్లే ప్రాబ్లమ్! అంతే, ఏ సమస్య వచ్చినా ఇంతకు అం తా చేసి భూతద్దంలో చూసుకుంటూ మరీ భయ పడిపోతుంది. అందరినీ భయ పెట్టేస్తుంది. ఇంట్లో అంతర్జా తీయ లెవెల్‌లో మీటింగులు జరిపిం చేస్తుంది. ఆమెతో అదేభయం బాబూ .. ఇలా అనుకున్నాడు తనకు తానే అలర్ట్ చేసుకుంటూ..

తర్వాత పిన్ని టిఫిన్‌తెచ్చి దగ్గరుండి కొసరి కొసరి వేస్తూ తినిపించింది వద్దన్నా వినకుండా 'ఇంకొకటి ఇంకొకటి' అంటూ.

(సశేషం)

## కాలాన్ని బంగారంతో బంధించి బహూకరించడం

సాధారణంగా బంగారు ఆభరణాలు అందరిదృష్టిని అమితంగా ఆకర్షిస్తాయి. కళ్లు జిగేల్‌మనిపించే డిజైన్లు, తళతళ మెరుపుతో కళ్లు తిప్పుకోలేనంతగా మైమరపిస్తాయి. రకరకాల రాళ్లతో చక్కగా పొందికగా పొదగబడ్డ ఆ బంగారు ఆభరణాలు స్త్రీల ను అమితంగా వ్యామోహ పరుస్తా యన్న దంలో సందేహం లేదు. ఒక్క స్త్రీలేమిటి పురుషులు సైతం ఒకప్పుడు హారాలు, కిరీటాలు, భుజకీర్తులు, వుంగరాలు వస్త్రా లాలు ధరించే వారు! ఇప్పుడు కూడా అన్ని వేళ్లకూ ఉంగరాలేకాకుండా బ్రాస్‌లెట్స్, యువతరం మెళ్ళో లాకెట్‌చైన్‌లు, చెవులకు జూంకీలు ధరించడం ఫ్యాషన్‌గాను



# 'మిస్టరీ'



జె. రామలక్ష్మి

**జరిగిన కథ:**

.. కలత నిద్రలో పిచ్చిలేపుతూంటే.. డబ్బుపోయినా పని చల్లారింది... మళ్ళీఅవకాశం దొరకదనే కదా ప్లాన్ అమలుచేసింది...అంటూ కలవరిస్తాడు. పిచ్చి కంగారుపడుతుందని మళ్ళీ మాట మారుస్తాడు. గదిలోనే వుంటున్న అనిల్‌తో పిచ్చి అనుమానం వ్యక్తం చేస్తుంది.

- ఇక చదవండి

ఆమెలో అదేభయం బాబూ .. ఇలా అనుకున్నారు తనకు తానే అలర్ట్ చేసుకుంటూ.

తర్వాత పిన్ని టిఫిన్‌తెచ్చి దగ్గరుండి కొసరి కొసరి వేస్తూ తినిపించింది వద్దన్నా వినకుండా 'ఇంకొకటి ఇంకొకటి' అంటూ.

'ఏమిటి వాణీ... వాడిని ఇంకా చిన్నపిల్లవాడిని చేసేస్తూ గారం చేస్తు న్నావు. అందుకే వాడింకా అలాబదు ద్దాయిలా,డల్‌గా తయారవుతున్నా డు.' అంటూ ఎప్పుడువచ్చాడో నర్సింహారావు అటుగా వచ్చి మంచలి మీద కూర్చుని, అతర్వాత ఓ సూట్ కేస్ చిన్నసైజుది ఒకటిఅందించి అమెకి - 'జాగ్రత్తమ్మా వాణీ... అందులో లక్ష రూపాయలు క్యాష్ వుంది. రేపు బ్యాంకులో జమ కట్టాలి..' అన్నారు.

'అలాగే బావగారూ.. బీరువాలో పెడతా' వాణి ఇంకేంమాట్లాడకుండా సమాధానమిచ్చింది ఆ సూట్‌కేసు ని పక్కనపెట్టుకుంటూ.

నర్సింహారావు అనిల్ వైపు అదోలా ఒకసారిచూసి, 'ఏరా నీకు కాలేజ్ లేదా ఈరోజు?' అడిగారు.

'హాలీడేస్ ప్రారంభం ఈరోజు నుంచి'

'అంటే, యింక ఊరుమీద ఊరా ఊర్ తిరగడానికి బయలుదేరుతా వా?'

'...' మౌనం

'లేదు.. హాలీడేస్ అవ్వగానే ఫస్ట్ సెమిస్టర్ ఎగ్జామ్స్ వున్నాయి. అందు కని చదువుకునేవీ, చాలా నోట్సులు రాసుకునేవీ, పనులున్నాయి ..... ' అనిల్ అంటూంటే

'హ..హ..హ్హహ్హ...' నర్సింహారావుకి నవ్వు వచ్చింది. అది చూసి వాణికి చిరుకోపం వచ్చింది.

'ఏమిటండీ బావగారూ, పాపం వాడిని చూసి అలాగ నవ్వుతున్నారు? ఇందులో నవ్వాల్సిందేముంది?'

'ఏముందంటావేమిటమ్మా? అంటే బుద్ధిమంతుడిగా ఏదైప్పాడయ్యాడా అని అలోచిస్తే తలుచుకుంటే నవ్వు వచ్చింది. అంతే! తప్పా పీకూ నీ కొడు క్కి?' అంటూ అయన తిరుగు సమాధానాన్ని ఆశించకుండానే అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

అనిల్, వాణీ ఒకరి ముఖాలు ఒక రు చూసుకున్నారు.వాణి ఇకఏం మాట్లాడకుండా అక్కడినుండి కదిలిం ది. అనిల్ పుస్తకాలు సర్దుకుంటూ చదువుకుంటూ తల తిప్పుకున్నాడు.

* * *

గదిలో వున్న అనిల్, రాత్రి వచ్చిన ఫోన్ గురించి - నిన్న జరిగిన సంఘటన తర్వాత అక్కడేం జరిగింది అన్న వివరాల గురించి ఆలోచనలో పడ్డా డు. బాగా ఆలోచించి ఫ్రెండ్సుందరికీ ఫోన్లలో ట్రై చేస్తూనే వున్నాడు. కానీ ఏ ఒక్కరూ లైనులో దొరకలేదు. అలా గంటలు..గంటలు ఫోన్ చేస్తూనే వున్నాడు. దాంతో అతనిలో టెన్షన్ మరింత పెరిగింది. 'ఏంచెయ్యాలి? ఇప్పుడేం చేయాలి? వెధవలు అంతా

**డైలీ సీరియల్ - 8**

తప్పించుకొనిపారిపోయినట్లున్నారు. ... ఈ నేరమంతా నా ఒక్కడిమీదే రుద్దేయాలనిప్లాన్‌వేసుకున్నారు కాబో లు... నిజానికి ఈనేరం నాది కాదు.. వాళ్ళదికూడా... నమ్మి జరుగున వచే ని, కనీసం ఫోన్ చేయడమో, మెసేజ్ ఇవ్వడమో,లాంటిదిఏదయినా చేయ కుండా, తాము తప్పించుకొని పారి పోయినట్లున్నారు ఈ వెధవలు... ఇప్పుడెలాగ?' ఇలాఆలోచిస్తూనే గది లో గంటలు గడిపేశాడు. ఆఖరికి రాత్రి అవడం, భోజనం నిద్రకి ఉప క్రమించడం కూడా జరిగిపోయింది. ఎవరికీఇంట్లో ఏసందేహంరానీకుం డా తనలోని టెన్షన్ని తానే అనుభ విస్తూ గడపడం అనిల్‌కి చాలా ఇబ్బందిగా అనిపించింది

(సశేషం)

## ఇలా చేయండి......

ఇంట్లోకి శబ్దం ఎక్కువగా వచ్చే ప్రదేశాలలో మొక్కలు, పెద్ద పెద్దపర్నిచరు వుంచండి. మొక్కలు వస్తువులు శబ్దాన్ని గ్రహిస్తాయి. కిటికీలలో గుమ్మాల మూలల్లో పచ్చని మొక్కల్ని కుండీల్లో వుంచండి. నయనానందం - శ్రవణానందంకూడా! ఖాళీగా వున్నగదిలో చిన్నమాటైనా ప్రతిధ్వనిస్తుంది. అదే చక్కగా సర్దుకున్న ఇంట్లో పదిమంది తిరుగుతున్నా ఎక్కువ ధ్వని తెలియదు.

## విజేతమాట

సమిష్టికృషితో మనుషులు దేన్నయినా సాధిస్తారు

...డి!!

...ంగ్ రంగంలో ప్రవేశించి
...కి విజయం వెంటనే వరిం
...దశలో ఆమె తరం
...దిలి వేద్దా మనుకున్నారు
...ప్రెసిడెన్సీ హైస్కూల్ వర్క్
...తన కెరీర్‌ను కొనసా
... పేమినా 'పేస్ ఆఫ్‌ది
...'గా ఎంపిక అయిన శీతల్
...నుదిరిగి చూసే పనిలేక
...ది. మోడలింగ్ రంగంలో
...ంది విడిచిపెట్టాలంటా
...కుపోయింది. పట్టుదలతో
...కు అడుగులు వేస్తే విజ
...లో పయనిస్తోంది.
...మూర్తికి అనుగుణంగా
...పుస్తకాలను చదవడం తన
...అని ఆమె అంటారు. ప్రస్తు
...స్మయానంద వ్రాసిన 'ఫిలా
...చదువుతున్నానని, పనిలో

...మలార్

...త విరామం దొరక గానే తన
... దేశానికి ఇష్టపడ తానని
...ంది. ఇటలీ దేశానికి చెందిన
...సల్ స్పోర్ట్స్‌మెన్ 'మోద్'
...భర్త. తాను ఏదీ ముందు గా
...యనని ఏది ఎలావస్తే అలా
...స్తానని అంటుంది. దక్షిణాది
...లంటే ఎంతో ఇష్టమైనా
...వృత్తిరీత్యా ఆహారం పట్ల
... నిగ్రహంతో వుండాలని
...ంది.

## చిక్కుడు

...మాలు చిక్కుళ్ళలో వుండే
...న్ కొలెస్ట్రాల్‌ను తగ్గించ
...గుణం వట. రోగగ్రస్థమైన
...కణాలను చురుకుగా,
...రోగ్యవంతంగా చేయడంలో
...ఖ పాత్ర వహిస్తుంది. తక్కువ
...ల్లో దొరికే అద్భుత మైన
మందు ఇది.

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
అనిల్ కాలేజీలో జేరివలు అవగానే ఎగ్జామ్స్ వున్నాయని నోట్సు ప్రిపేర్ చేసుకో వాల్సింది వుందని అబద్ధమాడి సిన్నిని మళ్ళ పెడతాడు. అప్పుడే వచ్చిన తండ్రి నరసింహా రావు అదివిని వెటకారంగానవ్వి, లక్ష రూపాయ లున్న బ్రీఫ్‌కేసును మరదలికిచ్చి ఖద్ర పరచమని వెళ్ళి పోతాడు. ఇక చదవండి.

విజానికి ఈవేరం నాది కాదు.. వాళ్లదికూడా... నన్ను అడుగున పడే సి, కపీపం ఫోన్ చేయడమో, మెసేజ్ ఇవ్వడమో..లాంటివేవయినా చేయ కుండా, తాము తప్పించుకొన్న పాపి పోయినట్లున్నారు ఈ విధవలు... ఇప్పుడెలాగ?' ఇలాఆలోచిస్తూనే గది లో గంటలు గడిపేసాడు. ఆజరికి రాత్రి అవడం, భోజనం నిద్రకి ఉప క్రమించడం కూడా జరిగిపోయింది. ఎవరికీఇంట్లో ఏసందేహంరానీకుం డా తనలోని టెన్షన్‌ని తానే అనుభ విస్తూ గడపడం అనిల్‌కి చాలా ఇబ్బందిగా అనిపించింది. తనలోని టెన్షన్‌ని తానే అనుభవిస్తూ గడపడం అనిల్‌కి చాలా ఇబ్బందిగానే అనిపించింది. పక్కమీద పడుకొని అటూ ఇటూ పొర్లుతున్నాడు. అంతకుమించి ఏమీ చేయలేక... టైము పదకొండు అయినట్లుగా, గడియారం గంటలుకొట్టి, చెప్పకనే అడగకనే చెప్తున్నాయి. అనిల్ గుండె గంటలుతోపాటు స్పీడ్‌గా కొట్టుకోసాగింది.

'మరోగంట! మరోగంటలో ఆ బ్లాక్‌మైలర్స్ ఫోనచేస్తారేమో...' తల్చుకుంటేనే అనిల్ కాళ్ళూచేతులూ గడగడ వణకసాగాయి. ... అప్పుడు వాళ్ళకి ఏదేం సమాధానం చెప్పాలి... ఎలా తప్పించుకోవాలి... లేదా వాళ్ళ అడిగినంత డబ్బూ తెచ్చి వాళ్ల వాళ్ళ మూయించి ఎలా బైట పడాలి? అదే ఆలోచన పదేపదే అతనిలో...

ఇంకా గంట ఎందుకు? ఈలోగా ఒకసారి హెచ్చరిస్తే పోలా? అని అనుకున్నారో ఏమో ఆ బ్లాక్ మెయిలర్స్ ఫోన్ చేసారు మళ్ళీ! ఫోన్ రింగవటంతోనే అనిల్‌కి ముచ్చెమ టలు పోసాయి. ఎత్తనా? వద్దా? అని ఆలోచిస్తూనే రిసీవర్ అందుకుని 'హలో'... ...' అన్నాడు.

' ఆ... మేమే... వస్తున్నావుగా ఓ గంటలో మాదగ్గరకు? మేం చెప్పిన చోటుకు? కఠినంగా గంభీరంగా వుంది అవతలి గొంతు!!

'.....' మౌనం ఇటునైపు.

'ఏం... వస్తే...?' హైలెవెల్‌లో గొంతు

'.....' మళ్లీ ఇవతల మౌనం!!

'అరే! లాభం లేదు... మేమే సరాసరి అక్కడికి వచ్చి.....'

'వద్దు ...వద్దు ...నేనే వస్తా...!!'

'చూస్తాం.. వస్తానని.. మనీ తెస్తాన ని.. రాకపోయినా,మనీ తేకపోయినా, చూడు బిడ్డా నీపని... మా తడాకా...'

'లేదు , వస్తాను...' అయితే ఒక చిన్నమాట.'

'ఏమిటది?'

'ఇక్కడితో నన్ను వదిలేస్తారుగా?'

'వదిలేయకా?నీతోకాపురం చేస్తామా ఏ..!'

'ఇంక మళ్ళీ మళ్ళీ నన్ను డబ్బు గురించి అడగకూడదు- ఆ విషయం గురించి పదేపదే ఎత్తుతూ నన్ను బెది రించకూడదు... తెలిసిందా.'

'సరే...'

'ఇక్కడితో ఈ విషయం వదిలేయా లి. మర్చిపోవాలి మీరు.అక్కడేం జరగ లేదు. మీరు అక్కడేం చూడ లేదు. సరేనా?'

## డైలీ సీరియల్ - 9

'నేనే అన్నాముగా.. మళ్ళీరా ముం దు మనీతో..' వెరొకరు ఎవరో రిసీవర్ లాక్కుని అన్నారు కోపంగా.

అనిల్‌ఫోన పెట్టేసి, 'ముందు వీళ్ల గొడవ వదిల్చేయాలి. లేకుంటే ఈ టెన్షన్ నేను భరించలేకుండా వున్నా ను' అనుకున్నాడు,స్వగతంలో'. దీర్ఘం గా ఆలోచించాడు. అతనికి ఐడియా వచ్చింది.ఉదయంపిస్తేకిన్నాన్ని యిచ్చి న డబ్బు సూట్‌కేస్ గుర్తుకు వచ్చా యి. అంతే! అతని ముఖం ట్యూబ్ లైట్‌లా వెలిగిపోయింది. మెల్లగా గది తలుపు తీసుకొని బయటకు వచ్చా డు. అందరూ ఎవరి గదుల్లో వాళ్లు పడుకున్నట్లున్నారు. అంతే నిశ్శబ్దం గా ఉంది వాతావరణం.

(సశేషం)

తండ్రి :
నువ్వు మంచి
మార్కులతో
పాసైతే సైకిలు
కొనిస్తానని
చెప్పానా? మరి
ఇంత తక్కువ
మార్కులు తెచ్చుకున్నావేమిటి

## విజేతమాట

వినోదం
అవసరమేకాని,

పన్నెండువేల మంది విద్యార్థులతో ప్రపంచంలోనే అతి పెద్ద పాఠశాలగా గుర్తింపు పొందిన స్కూలు ఏదేశంలో వుందో మీకుతెలుసా?
సౌత్‌పాయింట్ హైస్కూల్, కలకత్తా



...జతల పాదరక్షలున్నాయి.
...గా వుంటే చాలా ఆకర్షణీ
...టూమని భావించి కొనేస్తుం
...టల్ అలెగ్జాండర్ కపుల్ చేస్
...మీ దగ్గరకూడావాలా అరుదై
...లున్నాయి. అనేక దేశాలలో
...తేందుకు వెళ్తున్న భక్తితో
...నప్పుడు కాలక్షేపానికి పాపిం
...ఇలా రకరకాల చెప్పులు
...నవి, అయితే మనం పెట్టే
...తగిన విలువకలిగినవిగా
...ఆమె భావిస్తారు.
...టిష్ నటి మార్లిన్‌మన్రోకు
...మూన్ పట్ల అభిమానం
...ఆమె అరోజుల్లో డిజైనర్‌గా
...సాల్వటోర్ పెర్రగామొ
...40 జతల పాదరక్షలను
...డిజైన్ చేసారట. వాటిని
...స్లోని క్రిస్టీ ఆక్షన్ హాల్‌లా
...బులోతున్నారు.
...ని మన వ్యక్తిత్వాన్ని పెంచు
...సిమన్ కవ్సర్ అంటారు.
...దాదాపు అత్యంతఖరీదైన
...పాదరక్షలున్నాయి. వాటిలో
...వర్ణంతో మెరుగులు దిద్దిన
...దా ఆమె సెల్ఫ్‌లో వున్నాయి.
...రైన షూలనే ఆమె సేకరిం
...వాటికి బంగారం, వజ్రాలు
...వల్ల వాటికి ధర, విలువ
...న్నాయి. సెంటిగ్రేడ్ రాళ్లై

...రకాలం తర్వాత స్త్రీలకు
...త అధికారాలు లభించా
...టిన్ అనేవారు. ఆ ఉన్నా
...వారు పురుషులతో సమా
...లని లేదా అధిగమించాల్సి
...క్షిస్తే అది ఉచితమేనని
...లి. ఆమెలో వున్న సామ
...లికి రావడానికి ఆలంబన.
...విజయురాలయ్యే అవకా
...చి తీరాలి. ఇది మాత్రమే
...ఇంకా రెండడుగులు
...భవిష్యత్తరాన్ని తయా
...విశేషకర్తవ్యాన్ని తన
...త్తుకోవాలి. రాబోయేతరమే
...యక్క నిజమైన సంపద.
...పై అందరిప్రగతి ఆధార
...ది. ఈ పనిలో స్త్రీలు
...ముందే వుంటారు.
...కూడా మరింత
...

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

అప్పుడే వచ్చిన తండ్రి నరసింహారావు లక్షరూపాయలున్న బ్రీఫ్‌కేసును మరదలికిచ్చి భద్రపరచమని వెళ్లిపోతాడు. అనిల్ తన స్నేహితులకు ఫోన్లుచేసి ఎవరూ కలవక టెన్షన్‌లో వుంటాడు. మళ్ళీ వచ్చిన బ్లాక్ మెయిలర్స్ దగ్గరనుండి వచ్చినఫోన్‌తో కంగారుపడుతుంటాడు. - ఇక చదవండి

**మ**నసులో దీర్ఘంగా ఆలోచించాడు. అతనికి ఐడియా వచ్చింది. ఉదయం పిన్నికి నాన్నయిచ్చిన డబ్బు - సూట్‌కేసు గుర్తుకువచ్చాయి. అంతే! అతని ముఖం ట్యూబ్ లైట్‌లా వెలిగిపోయింది. మెల్లగాగది తలుపు తీసుకొని బయటకువచ్చాడు. అందరూ ఎవరి గదుల్లోవాళ్లు పడుకున్నట్లున్నారు. అంతనిశ్శబ్దంగా ఉంది వాతావరణం.

సహజంగా డబ్బు-నగలు-దస్తావేజులు- డాక్యుమెంట్స్- ఇలాంటి విలువైనవి వుంచే బీరువాలు ఒకగదిలో నాలుగువున్నాయి. ఆ గదిలోకి ఎవరూ వెళ్లరు. ఎవరూ అక్కడ పడుకోరు. ఆగదిని పవిత్రంగా దేవాలయంలా లక్ష్మీనివాసంగా ఉంచుతారు. అందుకే అతనికి ఆ గదిలోకి వెళ్లడం- బీరువా తెరవడం ఏమంత కష్టం అనిపించలేదు. పైగా ఏ బీరువా తాళాలు ఎక్కడ, ఎలా సీక్రెట్‌గా పెడతారో కూడా అతనికిబాగా తెలుసు! అందుకనే సులభంగా తెరచి డబ్బు ఇవతలకి తేగలిగాడు.

గదిలోకెళ్లడం, బీరువా తీయడం- సూట్‌కేసు తెరవడం - డబ్బు తీసుకోవడం- ఇవతలకి రావడం వరకూ ఎవరూచూడనే లేదుగాని... బైక్‌స్టార్ట్ చేసుకుంటూ వెళ్ళిన శబ్దానికి వాణి లేచింది. కిటికీలోంచి తొంగి చూసింది. అనిల్ వెళ్తూ కనిపించాడు. చిన్న జిప్‌బ్యాగ్ అతను తన మెడకు వేళ్లాడదీసుకుని, వీపు వెనకగా వచ్చేట్లు తగిలించుకున్నాడు బ్యాగ్‌సేఫ్‌గా ఉండడం కోసం. అయితే అదేమీ ఆమె గమనించలేదు. కానీ, ఇంత అర్ధరాత్రిపూట ఈఅనిల్ ఎక్కడకు వెళ్తున్నట్లు? ఒకవేళ బావగారుగాని, ఈయనగానీ చూస్తే... అమ్మో! ఇంకేమయినా వుందా?' అనిమాత్రం అనుకుంది గుండెలు బాదుకుంటూ భయభయంగా! అంతే ఆక్షణం నుండి ఆమెలో కంగారు,భయం,ఆందోళన ఆమెకు నిద్రపట్టనీయకుండా చేసాయి. 'ఏమిటీ పిల్లాడు? ఇలా తయారయ్యాడు? అసలేం చేస్తున్నాడు? ఈఅర్ధరాత్రిళ్లు ఇలా ఎందుకు బయటకువెళ్లాలి? ... వెళ్తున్నాడు?' ఇలా ఆలోచిస్తూ సమయంవాల్చుకుంది. అంతేకాని ఆమెకునిద్రపట్టలేదు.

* * *

అనిల్ వాళ్లవరోచెప్పిన ప్రదేశానికి వచ్చాడు. నిర్మలంగా నిర్జీవంగా నిశ్శబ్దంగా ఉంది ఆస్థలం. చుట్టూ గుబుర్లలాంటి చెట్లుపొదలు దట్టంగా వున్నాయి. అందులో వాళ్ళు ఎక్కడ దాక్కున్నారో కూడా కనిపించడం లేదు. మాటలువినిపించడం లేదు. కనిపించఎండుటాకులమీదొక్కుతున్న దవ్వాళ్ళ పాదాల శబ్దాలు అడుగుల సవ్వడులు అయినా వినిపించడం లేదు. పైగా అమావాస్య చీకటేమో కాటుకమబ్బుల్లా దిమ్మచీకట్లు అంతటా నిండి వున్నాయి. కానివాళ్లు చెప్పినట్లుగా ఒకచెట్టుకుండీ మాత్రం ఎండుటాకులతో నిండి వుండటం కనిపించింది. మెల్లగా అటూ ఇటూ చూసి వచ్చి తనవెనకలో వున్న జిప్ బ్యాగ్‌ను ఆచెట్టుకుండీ లోపలిగా అమర్చి మళ్ళీపైన ఆకులు కప్పి

## డైలీ సీరియల్ - 10

ఇవతలగా నిలబడ్డాడు. వాళ్లెవరైనా వస్తారేమో, తీసుకుంటారేమో, తను చూద్దామని ఆ వెక్కిరి బెదిరిస్తున్నది ఎవరా అని!! కానీ, ఎవరూ ముందుకు రాలేదు సరికదా... వాళ్ళు ఫోన్‌లో చెప్పినట్లుగా విజిల్స్ వేసారు అది కూడా ఏఒకవైపు నుండోకాదు! నాలుగు వైపులనుండి నలుగురూ ఒకేసారి ఒకేలెవల్‌గా వేసారు సింబల్ ఈలలు!అంటే ఈలలు వినిపించ గానే 'మేంచూసుకుంటాం! వెంటనే వైకెళ్ళి వెళ్లిపో...లేదా అందరం వచ్చి తలలు బద్దలు కొట్టేదంపెట్టేంకూడా నిన్ను.' అని ముందేఫోన్‌లో అన్నీ విషయాలు, సింబల్స్, హెచ్చరికలు ముందే వాళ్లు చెయ్యబట్టే అనిల్ ఇంకా ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా బైక్ స్టార్ట్ చేసాడు.

(సశేషం)

**టిప్ ఆఫ్‌ది డే!**

బీరువాలో బట్టల్ని, డాక్యుమెంట్లని పురుగుల నుండి రక్షించుకోవాలనుకుంటే ఒక మూలగా రెండు లేక మూడు ఎండిన మిరపకాయల్ని వుంచండి.

* * *

చలికాలంలో కొబ్బరినూనె సీసాలో

**ఇలాచేసి శబ్దకాలుష్యం నుంచి రక్షణ పొందండి!!**

ఇంట్లో ఏదైనా ఎలక్ట్రిక్‌పరికరం ఆన్‌లో వుంటే రెండోది ఆపే యండి. అంటే మిక్సీ ఆన్‌లో వుంటే టెలివిజన్ ఆఫ్ చేయండి. మీపర్సనల్ మ్యూజిక్ సిస్టమ్ వాల్యూమ్ తగ్గించండి. సంగీతం మృదువుగా వుండాలి గాని చెవుల్ని బాదపెట్టేది గాదుకదా! మీవాహనాలకు దయచేసి సైలెన్సర్లు బిగించుకోండి. మీకారు, వాహనాలకు హెచ్చుధ్వని కలిగించే హారన్ బిగించకండి.

చాకలి తింగప్ప, గాడిద

ండి!!!

ప్రపంచ వ్యాప్తంగా గుండె ...క మరణిస్తున్న ప్రతివరుగురి ...కు ధూమపానానికి దాసుల ... చేసుకుంటే మంచిది.

...యామం : ప్రతిరోజు చిన్న ...వ్యాయామం శరీరాన్ని మంచి ...వుంచుతుంది. వ్యాయామ ...గంటల తరబడి కీళ్లు అరిగే ...టలు కాకిలా శ్రమ పడన ...కాస్త వడివడిగా పదినిమి ...షకకూడా వ్యాయా మమే! ...నమస్కారాలు కూడా వ్యా ...మే!! యోగా ఎంతోరిలీఫ్ ...రోజు వుదయాన్నే ఒక ...టు, సాయంత్రం ఒక పావు ...వ్యాయామం చేయడం వల్ల ...లాక్సవుతుంది. రక్తప్రసరణ ...పెరుగుతుంది.

...్యానం : మనసులో ...టి ఆలోచనలూ లేకుండా ...తను చేకూర్చుకునేందుకు ...యత్నమే ధ్యానం. మనసు ...విషయం మీద లేకుండా ...వదవడం ముఖ్యం. ...ఉదయం, సాయంత్రం ...నిమిషాలపాటు ధ్యానం ...ముఖ్యంగా ఆరోగ్యానికి

**- అందె శ్రీలక్ష్మి**

చాలా మందికి తెలిసి

...ఫ్రిజ్‌లో వుంచకూడదు. ...డి. కరెంటుబిల్లు పెరుగు

...అదాలి. మరీ గోడకానించి

...డు. దీని వల్ల ఫ్రిజ్‌లోని ...కి ఎక్కువ సమయం ...బలవుతుంది. ...ప్పనిసరి. అంతేకాకుండా ...మూతలుండాలి. లేకుంటే ...ది. ...చిపోయి వాసన వేస్తుంటే ...ంచి సన్నని గొనెసి పైకి

# మేఘమాల

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

**అనిల్ అర్ధరాత్రి లేచి నెమ్మదిగా తబ్బున్న బ్రీఫ్‌కేసును తీసుకుని వెళ్లిపోతాడు. అతడు వెళ్లడం పిన్నిచూసి ఆందోళన పడుతుంది. నిర్మానుష్యంగా వున్న ప్రదేశంలో చెత్తకుండీలో తబ్బున్న బ్రీఫ్ నుంచి బయలుదేరుతాడు.**

**- ఇక చదవండి**

## డైలీ సీరియల్ - 11

నాలుగు వైపులనుంచి నలుగురూ ఒకేసారి ఒకేలెవల్‌గా వేశారు సింబల్ ఈలలు! అంత్లీ ఈలలు వినిపించ గానే 'మేంచూసుకుంటాం! వెంటనే బైకెక్కి వెళ్లిపో..లేదా అందరం వచ్చి తలలు బద్దలు కొట్టిదంచేస్తాం కూతే నిన్ను.' అని ముందేచెప్పిన అన్ని విషయాలు, సింబల్స్, హెచ్చరికలు ముందే వాళ్లు చెయబట్టి అనిల్ యింకా ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా బైక్ స్టార్ట్ చేసాడు. కొద్దిగా ముందుకు వెళ్ళి ఆశగా ఆదుర్దాగా వెనక్కి తిరిగిచూసాడు. వాళ్ళెవరయినా అలాగా ముందుకు వచ్చారేమో తీసుకోవటానికి - తను చూసి పసిగడదామని! కానీ, అలా ఏమీ జరగలేదు! ఒక్కకొక్కం లాంటి దానికి తాడు కట్టబడివుంది. అది చెత్తకుండీలోంచి బ్యాగ్‌ను తగులుచ్చ కొని పైకి వెళ్తోంది. అది ఏ వైపు కు ఎటు, ఏ చెట్టు మీదకు, లేదా ఏ పారపాటుకు వెళ్తుందా అని ఆత్రుత తో నిలబడి చూస్తూంటే - మళ్ళీ విజిల్స్ వినిపించాయి - హెచ్చరికగా 'ఫా... పొరా..!' అంటున్నట్టుగా ... అంతేకాదు! ఎండిపోయిన ఆకుల మీద పరుగు పరుగున వస్తున్నట్టుగా పాదాల చప్పుళ్ళు వినిపిస్తున్నాయి! అవివిని, 'అమ్మో! వాళ్లు చాలా మంది - నేను ఒక్కడినే! ... ఇక్కడ ఉండటం అంత మంచిదికాదేమో-' అని ఆలోచించి బైక్ మళ్ళీ స్టార్ట్ చేసి స్పీడ్‌గా పోనిచ్చాడు. కొంతదూరం వచ్చేసరికి మోటార్‌బైక్ ఆగిపోయింది. 'హతోస్మి త్వరగా ఇల్లు చేరుకోవాలి. లేదంటే పెందరాళే కనుక వాళ్లు లేచేస్తే.. తను మునిగి పోవాలి..' అనుకుంటూ బైక్ ఎందుకు ఆగిపోయిందో చూసుకుంటూ రిపేర్ చేయడం మొదలెట్టాడు. నడిచి వెళ్లాలన్నా యిల్లు చాలా దూరం! ఇది ఊరి పొలిమేర పొదలాయే! ఉదయం ఇంటికనిపించకపోతే నాన్న అడిగే యక్షప్రశ్నలకు తాను జవాబు చెప్పకోలేడు. బాబోయి... ఇక పిచ్చి తిట్లు.. బాబాయి శాపనార్థాలు, పసివాళ్ళ జాలిచూపులు... ఇవేం తను భరించలేడు. అలా అనుకునే ఆఖరికి ఓ రెండు మూడుగంటల పేపు పట్టిరాని రిపేర్ చేసుకుని ఇంటికి బయలుదేరాడు అనిల్ ...

'ఏమిటో, శకునాలు బాగోలేవు కాబోలు..!' అనుకుంటూ తీరా ఇంటికి వచ్చేసరికి బయట వరండాలో కొపాల్లో కూర్చొని ముగ్గురూ తన కోసం ఎదురుచూస్తూ కనిపించేసరికి అనిల్‌కి ప్రాణాలు పైనే పోయినట్లయ్యాయి!

* * *

మెల్లగా తలదించుకుని బైకు ఓ పక్కగాఆపి, లోపలికి నడవబోయాడు.

'ఆగు! ఎక్కడికి వెళ్ళావ్ మీ పిన్ని చెప్పింది. ఇప్పుడెలావుంది నీ స్నేహితుడికి?' నర్సింహరావు అడిగాడు.

అనిల్‌కి ఏమీ అర్థం కాలేదు. అసలే టెన్షన్‌లో అయోమయంలో వున్నాడు. దానికి తోడు పిల్ల మేల్కొని వుండటం, ఎదురుగా కాచుకొని కూర్చోవటం - పైగా పిన్ని చెప్పింది ఎక్కడి కెళ్ళావ్ మీ స్నేహితుడికి ఎలా వుంది అని అడగటం ఇదంతా అనిల్‌కి అర్థం అవక పిన్నివైపు జాలిగా అభ్యర్థనగా చూసాడు. అది అర్థం చేసుకుని వాణి అనిల్‌కు సైగ చేస్తూ.. 'అదే బాబూ మీ స్నేహితుడికి ఏదో యాక్సిడెంటు అయిందని నిన్ను అర్జంటుగా సహాయంగా వుండటానికి రమ్మనమని రాత్రి నీకు ఫోన్ వచ్చింది కదా! నీవు వెళ్తూ వెళ్తూ నాకు చెప్పి వెళ్లావుగదా... వచ్చే వరకి ఒకవేళ ఆలస్యమయినా కంగారు పడ వద్దు. నాన్నావాళ్లకు కూడా అడిగితే చెప్పు... అంటూ వెళ్లావు కదా.. అదే విషయం అడుగుతున్నారు! మీ స్నేహితుడికి ఎలా వుంది? అంటూ...' అని వాణి సర్దేసింది.

**(సశేషం)**

### టిప్ ఆఫ్ ది డే!

బట్టలమీద పాన్ మరకల్ని పోగొట్టాలంటే మరకలపై చిన్న జామపండు ముక్కతో రుద్దండి.

### ఇలా చేయండి.....

పెరుగు మంచి రుచిగా వుండాలని కోరుకుంటున్నారా? అయితే అరలీటరు కాచిన పాలను తీసుకోండి. మట్టిపాత్రలో అరస్పూను జీలకర్రను వేయించి, సన్నగా తురిమినకొత్తిమీర వేసి పాలనుపోసి తోడు వుంచండి. పెరుగు ఎంతో రుచిగా వుంటుంది.

## చాకలి లింగప్ప గాడిద

...నా?

...అనుకుంటూ, పిల్లలను ... కూడా పనికి రాకుండా ...ని ఏసమయం లో, ...లో అంతే సమయం లో ...చివి ఉత్సాహపరచాలి. ...కి అవగాహన ఏర్పడేందుకు ...బాధ్యత వహించేందుకు ...గించాలి. అయితే వీటికి ...లు పూర్తిగా ఏకపక్షంగా ...పిల్లలను విమర్శిస్తూ వుంటే ...గాం. మానసికఆశాంతి ...దాంతో వారు పెద్దలకు ...చెప్పినా చెయ్యకపోవటమో, ...కుడమో చేస్తారు. కాబట్టి ...నిస్తితంగా వ్యవహరించాల్సి ...పొరబాటు చేస్తే ఈ సారి ...పాటు జరగ కుండా ...తెలియజెప్పాలి. అంతేకాని ... వారిని గట్టిగా ...దం చేస్తే వారికిపని పట్ల

...జకవ్యవహారాల్లో మాత్రం ...చేస్తే ఇష్టితంగా మందలిం...ని వారితో వ్యవహరించే ...ష్యంగా మర్యాదగా, పరిమి... పిల్లలకు తెలియచేయాలి. ...వారి ప్రవర్తన సక్రమంగా ...కి తోడ్పడాలి. చాడీలు ...వస్తువులు తెచ్చుకొని దొరికా...ం. పుస్తకాలు కొట్టేయడం, ...తట్లోనే తీవ్రంగా మంద... జరగకుండా జాగ్రత్త పడాలి. ...తెలుసు!!' అంటూ ...ంటే వారి అభ్యున్నతిని ...ం చేస్తున్నట్లేనని పెద్దలు ...లు మనకు ముద్దే! కాని ... పాంచేలా వారిని తీర్చి ...ద్దాలదే! అదే తల్లిదండ్రుల

\- అంబె శ్రీలక్ష్మి

...వ్వడు వెనువెంటనే ...చండి. ఇలా ఓ రెండు ...కి మీ రెండు కళ్లూ జస్ట్ ... ...చేయడం వలన మరో ...ంగా పనిచేస్తాయి.

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

**అనిల్ అర్ధరాత్రి లేచి నెమ్మదిగా తప్పున్న బ్రీఫ్‌కేసును తీసుకుని వెళ్లిపోతాడు. ఇంటికి వచ్చేసరికి తండ్రి, బాబాయి, పిన్ని వాకిట్లో కూర్చొని వుండడం చూసి విభ్రాంతపోతాడు. తండ్రి ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోతే పిన్ని మాట సాయం చేస్తుంది**

**\- ఇక చదవండి**

వచ్చేసరికి ఒకవేళ అలస్య మయినా కంగారుపడవద్దు. నాన్నా వాళ్లకు కూడా అడిగితే చెప్పు అంటూ వెళ్లావు కదా... అదే విషయం అడుగుతున్నారు! మీ స్నేహితుడికి ఎలా వుంది? అంటూ...' అని వాణి చెప్పేసింది. దానికి అనిల్ లేని నవ్వు తెచ్చుకుంటూ 'ఓ అదా! బాగా బ్రిస్క్‌గా వున్నాను కదా. వినిపించుకోలేదు నాన్న గారు అడిగిందేమిటో...' అని ఓ క్షణం ఆగి.. 'పర్వాలేదు నాన్నా! చెప్పు లు బాగానే తగిలినా, ప్రాణానికేం అపాయం లేదన్నారు డాక్టర్లు. ఇంకా నా ఫ్రెండ్నుని అక్కడ కాపలాగా వుంది ది నేను అలసటగా నిద్రగా వుందని వచ్చేసా...' అంటూ పూర్తిగా పిన్ని మా టను కూడా కవర్ చేస్తూ లోపలికి వెళ్ళిపోయారు. ఇంక ఎవరూ ఏదీ అడగనూ లేదు. ప్రశ్నలతో విసిగించ నూలేదు. 'థాంక్‌గాడ్!.. అయితేనే వెళ్తుంటే పిన్ని నన్ను చూసిందన్న మాట! ఇంకా నయం! తబ్బు తీస్తుంటే పిన్ని చూసింది కాదు. అయినా సమయానికి అతికినట్లుగా ఓమాంచి అబద్ధం చెప్పేసి, కాపాడే సిందినన్ను థాంక్స్ పిన్ని.. అనుకుం టూ గదిలో కెళ్లి డ్రెస్ మార్చు కున్నాడు ఆ తర్వాత ఎందుకో కాస్త ప్రశాంతత - కొంత భారం దిగినట్లు గాను అనిపించి నిద్రకు ఉపక్రమిం చాడు. నిద్రపట్టినంత సేపు కాలేదు - అందులో ఓకమ్మని కల! అది చెదిరి పోయేసరికి ఉలిక్కిపడి మెలకువా

వచ్చేసింది. పక్కంతా తడుముకుని దిండును గట్టిగా కౌగిలించుకొని, కలను మళ్ళీ నెమరు వేసుకున్నారు. తన పక్కన ఊహ. తెల్లని నైటీతో జుట్టు విరబోసుకుని దిరుమంద హాసంతో తన మీద - కిందకి పైకి దొర్లుతూ,తనని అక్కడా ... ఇక్కడా... గిలి గింతలు పెడుతూ పెదాలను ఎటేటో చేసేస్తూ తనని పూర్తిగా మైకంలోకి తీసుకెళ్లి, అనక తను తిరగబడేసరికి చటుక్కున చెయ్యి వదిలి తప్పించుకున్నట్లు కమ్మని కల!!

క్షణం పాటు తను అదినిజమే నను కున్నాడు. కళ్లుతెరచి నిజం తెలుసు కొని అదినిజంకాదు-కల అని తెలు సుకుని తలగడనే ఊహగా భావించి తపిస్తున్నాడు. అమందం మీద నుది మెత్తని పరుపుమీద వంటరితనంలో.

మరి కాస్సేపటికి స్వప్నలోకి వచ్చి - 'ఊహతో ఎంత తియ్యని అనుభ వం కలలో అయినా అనుభ వించా ను! ఇదేనిజం అయితే! ఎప్పటికి ఊహల కళ్ల కాకుండా నిజం అయి తన తమకం తీరుస్తుందో... ప్చ్... ఊహా.. నా ఊహా... కనీసం నువ్వే యినా నాకు ఫోన్ చెయ్యరాదా? నాకెంతో ఆనందం, నాకెంతో ఊరట కలిగించినదాన వవుతావు!' ఇలా ఊహ ఊహల్లో తేలిపోతూ, నిద్రలోకి ఆటోమెటిక్గా జారుకున్నాడు తొలి రేయికోసం పెళ్లికొడుకులా అనిల్!!

నిద్రలేచి చూసేసరికి ఇంట్లో తండ్రి చిన్నాన్నా లేరు. 'అమ్మయ్యో! బ్రతికిపోయాను.' అనుకుంటూ బ్రష్ చేసుకుని వంటింటి వైపుకునడిచాడు అనిల్. వాణి అతన్ని చూసి నవ్వలేదు సరికదా, కోపంగా చూసింది. కాఫీ కప్పు అందిస్తూ 'నిజం చెప్పు, రాత్రి ఎక్కడికి వెళ్లావు? ఇంట్లో పెద్ద రభస జరగడం, నువ్వు ముద్దాయిలా నిల బడటం నాకిష్టంలేక, నీవు వెళ్ళింది

**డైలీ సీరియల్ - 12**

చూసినదాన్ని. నిద్రపట్టక, వాళ్ళు లేస్తే అడిగితే ఏంచెప్పాలా అని ఆలో చించుకుని ఆ ప్లాన్‌వేసి చెప్పాను. వేసుకున్నట్లే వాళ్ళు లేవడం, అడ గటం కూడా జరిగింది. అక్కడ వాళ్ల దగ్గర బ్రతికిపోయావని నువ్వను కు న్నా నాకు మాత్రం నిజం తెలియా లి.. చెప్పు.. అంత రాత్రివేళ ఎక్కడి కి వెళ్లి వస్తున్నావ్?' సూటిగాచూస్తూ, గట్టిగా అడిగింది.

'పర్వానువ్వు చెప్పిందే జరిగింది పిన్ని.. వెళ్లివచ్చా..'

'ఏం నాకే కాకమ్మ కబుర్లు చెబుతున్నావా?'

'లేదు పిన్ని ... నిజంగా జరిగిందీ అదే..!'

'ఒరేయ్! - అనిల్! నిన్ను నేను కనకున్నా నీ అమ్మ పోయినప్పటి నుంచి కన్నతల్లినై పెంచాను.'

**(సశేషం)**

## మూఢనమ్మకాలతో పోరాడిన
## మాతా పార్వతీదేవి

మాతా పార్వతీదేవి అమృతసర్‌లో జన్మించింది. క్వెట్టాలో వివాహమైం - ది. రెండు సంవత్సరాలలోనే విధవరా

### టిప్ ఆఫ్ ది డే!

బట్టలు జరీ నల్లగా మాడి పోకుండా వుండాలంటే ఒక చిన్న మూటలో దాల్చిన చెక్కను కట్టి బట్టల పక్కగా ఉంచండి.

### ఎసిడిటీ

ఎసిడిటీ వున్నవాళ్లు భోజనంచేసేటపుడు సాధ్యమైనంత ప్రశాంతంగా వుండడం ముఖ్యం.

## వద్దు!!

...దికి చెప్పాలని లేదని ... ఒంటికి మంచిది' అం... ఖర్చు తగ్గించమని' అప్పు... నువ్వు పెన్ను తీసుకోవాలి ...రోజు మనం బయట భోజ... 'ర్థము' అని అర్థం చేసు...



అలాగే 'నీవు చేసిన వంటను ...న్నీ తెగ మెచ్చుకుంటున్నా ...టే 'ఎవరినో విందుకు ఆహ్వా... అని' అర్థంచేసుకోవాలి. ...కు యథాతథంగా అర్థం ...దే తిప్పలు తప్పవు.'

## ...పనేముంది?

...పావతం జరిగింది. దీనికి ...గా వారు కార్యక్రమానికి ...లీస్‌గెస్ట్‌ను, ...ఏటెవెస్ ...దివాజ్ వర్క్ ...లో అను ...రు. ...లో పాల్గొని ఐదు ...మాత్రమే ప్రసంగించాల్సి ... గెస్ట్ దాదాపు నలభై ప్రసంగించడం, తరువాత ...ఎక్స్‌పర్ట్ మరో ... ...సాటుతనట్రైనింగ్ ప్రోగ్రామ్ను ...తన గురించి ప్రసంగించ ...టాక్‌షోలో పాల్గొనడలచి ...లో వచ్చిన మహిళలు ...విసుగుతో తమ వంతు ...సమయంలో తమకిచ్చిన ... అనేక మంది మరచి...

# మేఘనాథ్

## 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

- అనిల్ ఇంటికి వచ్చేసరికి తండ్రి, బాబాయి, పిన్ని వాకిట్లో కూర్చొని వుండడం చూసి నిర్ఘాంతపోతాడు. తండ్రి ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోతే పిన్ని మాట సాయం చేస్తుంది. కానీ ఆమె ఎంత వత్తిడి చేసినా నిజం చెప్పలేకపోతాడు.

- ఇక చదవండి

'సరిగ్గానువ్వు చెప్పిందే జరిగింది పిన్నీ... వెళ్లివచ్చా.'

'ఏం? వాళ్లే కొడుకు కబుర్లు చెబుతున్నావా?' 'లేదు పిన్నీ నిజంగా జరిగిందే అదే...!'

'ఒరేయ్! అనిల్! నిన్ను నేను కన కున్నా మీ అమ్మ పోయినప్పటి నుండీ కన్నతల్లినై పెంచాను.' కన్న కొడుకు కంటే ఎక్కువగా గారంగా పెంచుకుంటున్నాను. నీమీద ఈగ వాల కుండా... నిందపడకుండా కాపాడు కుంటూ వచ్చా. అటువంటిది నాకే అబద్ధం చెప్తావా? నిజం చెప్పు... నా మీద ఒట్టేసి మరీ నాకళ్లలోకి చూసి మరీ నిజంచెప్పు. అప్పుడు నేను నమ్ముతా' అంటూ బలవంత పెట్టిం ది వాడి అతని మీద అనుమానం భయం ఎక్కువయి.

అనిల్ తలపించుకున్నారు - ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో, అసలు నిజం, జరిగిందీ, చెప్పాలా వద్దో తేల్చుకోలేక పోతున్నాడు.

పిన్ని అతడిని వత్తిడి చేసింది మళ్ళీ మళ్ళీ చెప్పమంటూ. కానీ అనిల్‌కి పిన్ని సంగతీ, ఆమెకున్న భయం పిరికితనాల గురించి అతనికి తెలుసుకాబట్టి చెప్పటం వేస్ట్ అనుకున్నాడు. అందుకే 'నన్నేం అడగద్దు... సమయం అవకాశం వచ్చినపుడు చెప్తాను. ఏ మంచైనా చెడైనా ఏ బాధలున్నా నేను నీకుకాక ఎవరికి చెప్తాను పిన్నీ? కానీ నన్నిపుడేం అడగవద్దు బలవంతం చేయకు' అంటూ అక్కడినుండి వెళ్లిపోయాడు. వాడి చేసేది లేక అలా చూస్తుండి పోయింది.

* * *

ఓ రెండు రోజులు ప్రశాంతంగా గడిచాయి. ఆరోజు రాత్రి మళ్లీ ఓ అర్ధరాత్రి వేళ ఫోన్ రింగయింది. మళ్ళీ 'ఈ దరిద్రపుగొట్టు ఫోను ఏమిటి? ఎక్కడినుండి?' అని అను కుంటూ నిద్ర డిస్ట్రబ్ అయినందుకు తిట్టుకుంటూ, గడియారం వంక చూసి 'అబ్బ, వస్తుంది టైము' అని గొణుక్కుంటూ రిసీవర్ ఎత్తాడు.

'ఎవరూ?' అంటూ అడిగాడు.

'యూనస్...'

'అంటే...'

'అంటేనా... నీయబ్బ... నాకొడుకుని చంపిన హంతకుడివి నువ్వే కదరా... నీ దోస్తులు చెప్పారు'

ఆమాట వినగానే అనిల్ నెత్తిమీద పిడుగుపడినట్లయింది. టక్కునలేచి కూర్చున్నాడు. అయినా ధైర్యంగా

'నేనా... నీకొడుకుని చంపానా? అంతకీ నీకొడుకు ఎవరు? ఎప్పుడు ఎక్కడ చచ్చాడు?' అంటూ ఎదిరించి ప్రశ్నించాడు పిరికితనంగా వుంటే లాభంలేదనుకుంటూ.

'ఏరా నాతోనే పెట్టుకుంటున్నావు? నీకు మూడిందా ఏం? నాకొడుకెవరో తెలీదా? అదు ఎప్పుడు ఎక్కడ చచ్చిందో తెలీదా నీయబ్బ! ... మైకేల్ నాకొడుకు... నువ్వు వాడిని కాలేజి గ్రౌండ్స్‌లో దారుణంగా చంపి

### డైలీ సీరియల్ - 13

పారిపోయావు... నీ దోస్తులంతా సాక్ష్యం నీవేచంపినట్లుగా చెప్తున్నారులే..!

'నేనా...?'

'అవ్... నువ్వే!'

'నేనుకాదు... వాళ్లే చంపిపారిపో యారు.'

'కాదులేరా. నీవే చంపినావని అంద రికీ తెలుసు'

'అయితే ఏమంటావ్? నేను కాదు మొర్రో అంటూంటే నీవే చంపావ్ నీవే చంపావ్ అంటూనన్ను చంపు తున్నావు.'

'అవ్... అదేపనిచేస్తా వచ్చి... హత్యకు హత్యే బదులు ....' ఏమంటావ్?

'వద్దు... నన్నుచంపొద్దు... నన్ను చం పద్దు...'

'మరి?'

(సశేషం)

### అమ్మ ఋణం

చిన్ననాటి చిరుప్రాయంలో
అమ్మ ఒడిలో నిదురించిన
మధుర క్షణాలు
అనంత విశ్వంలో ఎక్కడ
దొరకుతాయి?
అమ్మ చేతి గోరు ముద్దలుతింటూ,

### కరకరలాడే.....

బంగాళా దుంపలను
వేయించేటపుడు ఒక స్పూను
బియ్యపు పిండిని చల్లితే
మరింత క్రిస్పీగా వుంటాయి.

### టిప్ ఆఫ్‌ది డే!

బంగారు వెండి కోటింగ్ ఆభరణాలు తొందరగా
వెలిసిపోకుండా వుండాలంటే వాటిపై కలర్‌లెస్
నెయిల్‌పాలిష్ అప్లయ్ చెయ్యండి.

## చాకలి ఐలమ్మ గాథ...

ఆధునిక జీవనశైలిని
ఇక్కడి విషయాన్ని గమ

తదేశంలో 'స్త్రీ'కి దేవతగా
పవిత్రతకు మరోరూపంగా
సంప్రదాయకవు గౌరవం
వల ముఖ్యంగా సినిమాల్లో
చూస్తాంటే వ్యాపారానికి,
కానులు సంపాదించు కోవ
ర్శనీయంగా చూపే విలాస
బొమ్మ కనిపిస్తుంది.
తే భావసైతం ఇందుకు
. శృంగారదృశ్య సన్నివేశాల
స్థాలలో, హీరో హీరోయిన్ల
పాల చిత్రీకరణల్లోనూ
కరువవుతోంది కొన్ని కొన్ని
చెప్పకూడనివి, మాట్లాడకూ
మిలేదన్నట్లుగా వుంటూంది
ఇది ఎంతవరకూ సమర్థ

మానవమేధస్సుతో రూపం
, అన్నిరంగాల సమాచార
విధాల లోకర్యాస్తి ఇస్తోంది
సైబర్ పీరియడ్ ఈనా
ఏ స్థాయి వరకు వెళ్లిం
జీవితంలో ప్రధాన భాగ
కంప్యూటర్ రంగం. పెళ్లి
వధూవరుల ఇష్టాలు, ఎంపి
నేడు వెబ్‌సైట్‌ల ద్వారానే
న్నాయి. కానీ సైబర్‌కేఫ్‌లలో
గానైనా అశ్లీలదృశ్యాల మాటే
వైపు విజ్ఞానానికి వాడవల
కాలు. వాటి లక్ష్యం ఏమవు
క్రమార్గాన్ని వినియోగించుకో
అది? మరి దీన్ని ఆధునికత
గే అనాగరికమని అనాలా?
ంది.

ఎస్. ప్రసాదరావు

రంగు దుస్తులు సూర్య
గ్రహిస్తాయి. కాబట్టి ఎండా
లువు రంగును వాడకుం
ంది. సాయం కాలం,
టు వేసుకోవచ్చు. చలికాలం
రు రంగు దుస్తులు బాగా
ఇస్తాయి. సాధారణంగా
న్నగా వున్నవారికి నూలు
టా చీరలు. బెంగాలీ కాటన్
ంటాయి. పొట్టిగా, లావుగా
నిన్నటి నిలువుచారలు

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
అనిల్‌ని పిన్ని ఎంత వత్తిడి చేసినా నిజం చెప్పలేకపోతాడు. రెండురోజులైనాక మళ్ళీ అర్ధరాత్రి మృతుడితండ్రి ఫోన్‌చేసి పోలీసులకు పట్టిస్తాను అని బెదిరిస్తాంటాడు...తానే హత్యచేయలేదని వాదిస్తాడు అనిల్.
- ఇక చదవండి

'కాదులిస్తా. నీవే చంపితావని అందరికీ తెలుసు'

'అయితే ఏమంటావ్? నేను కాదు మొర్రో అంటూంటే నీవే చంపావ్ నీవే చంపావ్ అంటూనన్ను చంపుతున్నావే.'

'అవ్...అదేపనిచేస్తా వద్దు.. హత్యకు హత్యే బదులు ...' ఏమంటావ్?

'వద్దు...నన్నుచంపొద్దు...నన్ను చంపద్దు...'

'మరి?'

'ఆ హత్య నేను చెయ్యలేదు. నాకేం తెలీదు. నాకేం తెలీదు. ఎందుకిలా అందరూ నన్ను పొరలో చంపుకు తింటున్నారు?'

'పోనీ పోలీసులకు పట్టిపించాలి... ఆ కేసు నమోదుచేసుకుని ఎంక్వయిరీలో వున్నారు ఆ పోలీసోళ్లు. తీరా ఎలాగా నీవే హంతకుడవని మాకూ తెలిసింది. మరి పట్టింపించాల్నా?...'

'వద్దు ... వద్దు'

'మరి నే చెప్పింది నీ ఆడింగి ఇస్తావా?'

'సరే.'

'ఓ యాభైవేలు పట్టుకుని గుట్టకాడికిరా...' అక్కడ కింద పాపమ్మ గుడి వుంది. అక్కపెట్టి పైసలు నీవు వెనక్కితిరిగిచూడకుండా మరీ పో... ఆగినా నమ్మేయాడాలి. కనిపెట్టాలి అనుకున్నా. నీ పైసలు నాకుముట్టకుండా పోతే పోనియ్... నిన్ను మాత్రం సొప్పంతే పీక కోరికంబంఎక్కించేస్తా...'

'అలా చెయ్యను... పైసలు అక్కడ పెట్టి పారిపోతా వెనక్కి తొంగికూడా చూడను'

'శెలావ్... అయితే ఓ గంట గడువిస్తున్నా పైసలు తీసుకుని గుట్టకాడికొచ్చెయ్!'

'నా దగ్గర అంత డబ్బులేదు!'

' పోనీలే పాపం, మున్ముగిట్ట ఏంచెప్పన్ పైసలు లేకుంటే... నేనే పోలీసులతోవస్తా... వుట్టిచేతులతో పెత్తే బాగుండదు పిలాడికి... అందుకా అసలు విషయం తెలిసి దాచకూడదు. పోయిందెవరోకాదు కదా! నా కొడుకే! పోనీ కొడుకు పోయినా పైసలు మూటయినా బతుకుదాం నిన్ను వొగ్గేద్దాం అనుకున్నా. ఏమో .. నా ఆలోచన బాగోలేదు బాబా... నేనే వస్తున్నా నీకాడకు.'

'ఏయ్ జోసఫ్... వద్దు... నేనే వస్తా ఓ గంటలో... అక్కడే దాస్తా...' కసిగాఅన్నాడు అనిల్.

'ఆఁ...!' కోపంగా అరిచాడు

హాల్లో వున్న వాళ్ల వారిని చూసి.. 'వచ్చేసారా? రండి.. రం డి... మీకోసమే ఎదురు చూస్తున్నాం.' అని ఆహ్వానించి హడావిడిగా లోపలికి వెళ్లి కామేశ్వరరావుని, నర్సింహా రావుని పిలుచుకు వచ్చింది. నర్సింహారావు వారిని చూసి నవ్వి, 'సరిగ్గా చెప్పిన సమయానికే వచ్చేసారే! అంటూ లోనికి ఆహ్వానించారు.

'రండి అలా కూర్చోండి. ముందు కాస్త కాఫీ టిఫిన్‌లు ఏమయినా పుచ్చుకుంటారా?' అడిగాడు

'అలాగే!' అంటూ వచ్చి గురువు సోఫాలో చతికిల పడ్డాడు. శిష్యుడు కూడా తమసరంజామా ఒక పక్కగా పెట్టివచ్చి కూర్చున్నాడు.

కాఫీ టిఫెన్ల పని పూర్తికాగానే గురువు నరసింహారావుతో 'మాకు ఓగది కేటాయిస్తే అక్కడవుంటాం! ఈపనిమొదలుపెట్టాకతీరికే బయటికి వెళ్లకూడదు మేము. స్థిరంగా వుండి పని మొదలుపెట్టి, పని పూర్తయినాకే వెళ్లాల్సి వుంటుంది మేము. అందుకే సహజంగా మేము మా యింటికే ఎవరినయినా రప్పించుకుంటాము. కానీ మీ విషయం అలా కాదుకదా! అందుకే మీకు మావల్ల ఇబ్బంది - అసౌకర్యం మీ కలిగిస్తున్నామని బాధగా వుంది...' అని అంటూంటే నరసింహారావు నొచ్చుకుంటూ.. 'అరెరే.. ఎంత మాట... ఎంతమాట.. మాకే ఇబ్బంది లేదు... మీరు ఎన్నాళ్లుపని జరిపినా ఇక్కడే వుండొచ్చు మీకు మేము ఎలాంటి ఇబ్బందీ కలిగించము. పైగా కావలసినవన్నీ సమకూరుస్తాము.ఎంత డబ్బు ఖర్చుపెట్టమన్నా రెడీ... చెప్పానుగా.. మాకు కావల్సిందల్లా మా పిల్లాడు బాగయి పోయి మాకు దక్కాలి. అంతే!' అని చెప్పాడు.

ఆమాటకి అయనిచ్చిన హామీకి మాంత్రికుడి గుండె చల్లబడింది. మనసులో ఎంతో ఆనందించాడు. తర్వాత రంగయ్య తీసుకెళ్లి వాళ్లకి రూము చూపించాడు. ఉండటానికీ, పూజలు చేయడానికీ, వాళ్లిద్దరినీ గదిలో దించి రంగయ్య వెళ్లి పోగానే 'శిష్యా.. కోటలో పాగా అంటే ఇదేనేమోరా...!' అన్నాడు గురువు. దానికి శిష్యుడు 'కాదు, పాము పుట్టలో చెయ్యిపెట్టడం అంటే ఇదే.' అన్నాడు వ్యంగంగా. దానికిఆశ్చర్యంగా కోపంగా గురువు 'ఏమిటిరా తప్పుడుకూతలు కూస్తున్నావ్? అన్నాడు

'కాకుంటే ఏమిటి గురూజీ... పనిచేస్తూ వస్తూపోతూ వుంటే మరు గుగానీ, ఇక్కడే వుండిపోతే.. ఏమాత్రం పెద్దాయనకి అనుమానం వచ్చినా, మన చేష్టలు పనులు నచ్చకపోయినా నమ్మకం పోయినా ఆ పిల్లాడికి పట్టిన దెయ్యం వదల కపోయినా డబ్బు ఖర్చు అయినం దుకు మనని 'ఉతికేయడా ఏం?' అని తన అనుమానం వ్యక్తం చేసా

## డైలీ సీరియల్ - 28

డు శిష్యుడు.

'ఏం పర్వాలేదు, నేనువ్నాను అన్నీ చేసుకుంటాను. ఇదే అవకాశంగా మనం దొరికినంత సంపాదించుకుని మూటకట్టుకుని బయటపడాలి! తెల్సిందా! నేను చూసుకుంటాను అంతా! నువ్వు నోరుమూసుకుని నన్ను అనుసరించు చాలు.' వార్నిం గు ఇచ్చాడు గురువు శిష్యుడు ఠక్కున నోరు .మూసుకున్నాడు తలాడిస్తూ.

తర్వాత ఇద్దరూ స్నానాలవి ముగించి ఒకచోట ఆసనం వేసుకుని కూర్చున్నారు. గురువు విళ్లతో ఒకచోట అలికి ముగ్గులాంటి గీతలు, చక్రాలుగాను, శంఖాలుగాను, చదరంగంలాగాను, గళ్ళుగళ్ళుగా వేసాడు.... (సశేషం)



అందె శ్రీలక్ష్మి

...నాలో యుద్ధానికి
శాంతి కపోతాలు

### కవిత

## దళిత నాడి

భూభారాన్ని మోస్తూ
భూమినుండి
వెలివేయబడ్డాను
చెమటంతా జీవనదుల పాల్జేసి

### టమాట

టమాట గింజలచుట్టూ
వుండే పసుపురంగు జెల్లీలో
గడ్డలను నివారించే
గుణమేకాకుండా, రక్తనాళాల్లో
రక్తం గడ్డకట్టకుండా రక్షించే
గుణం వుంది.

## విజేతమాట

వైవాహిక జీవితం ఒక వల లాంటిది. కొత్తవారు అందులో ప్రవేశించాలని కుతూహలపడుతుంటారు. అందులో కాపురమున్నవారు బయటి పోవాలని ... మనుకుంటారు - మాంటెగు



# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ:

తర్వాత ఇద్దరూ స్నానాలవి ముగించి ఒకచోట ఆసనం వేసుకుని కూర్చున్నారు. గురువు వీళ్లతో ఒకచోట అలికి ముగ్గులాంటి గీతలు, చక్రాలుగాను, శంఖాలుగా ను, చదరంగంలాగాను, గళ్ళుగళ్ళు గా వేసాడు....

- ఇక చదవండి

తర్వాత ఇద్దరూ స్నానాలవి ముగించి ఒకచోట ఆసనం వేసుకుని కూర్చున్నారు. గురువు వీళ్లతో ఒకచోట అలికి ముగ్గులాంటి గీతలు, చక్రాలుగాను, శంఖాలుగా ను, చదరంగంలాగాను, గళ్ళుగళ్ళు గా వేసాడు....

పసుపు కుంకుమ చల్లి అందులో చిన్నా పెద్ద గవ్వలు, ఆలుచిప్పలు, నత్తగుల్లలు, చిన్నాపెద్ద శంఖాలు, అవి అన్నీ అమర్చి, అక్కడక్కడ కొన్ని ఎముకలు ఉంచి నాలుగువైపులా నాలుగు పుర్రెలను పెట్టి, సుమారు ఓ యాభై నిమ్మకాయలను మధ్య మధ్యలో పెట్టాడు. అంతేకాదు, తాను వేసిన ముగ్గుల్లో మరో పాతిక నిమ్మకాయలు, ఓ ఇరవై తోటకూర కట్టలు, తన పక్కగా ఉంచా కున్నాడు. తామిద్దరు జుట్టువిరబోసుకుని, మొఖానిండా వంటినిండా పసుపు పులుముకుని, కుంకుం బొట్లు భయంకరంగా పెట్టుకుని, చేతు లకి గుండెలకి బుజాలకి విభూది గీతలు వేసుకుని, పుర్రెలతో నిండిన పసుపు వస్త్రన్ని చిన్న టవల్‌లా కట్టుకుని భయంకరాకారులుగా తయారయి కుర్చున్నారు. పైగా, అగరవత్తులు ఓ పాతిక ఒకేసారి వెలిగించారేమో, ఇంటినిండా గది నిండా పొగలు అలుము కున్నాయి. సాంబ్రాణి వేసాడు. బాగా పొగవ ల్లేలా! మొత్తానికి గదిని గందర గోళంగా మార్చారు! మనుష్యులూ భయంకరంగా తయారయ్యారు. గదిలోంచే "రంగయ్య రంగయ్య" అంటూ అరిచాడు గురువు రం గయ్య వచ్చాడు. వస్తూనే ఆ గదినీ, ఆవాతావరణాన్నీ చూసి భయప డ్డాడు. గుమ్మం దగ్గరే ఆగి పోయా డు "అమ్మో" అనుకు ంటూ ఏం భయంలేదు, ఇ లారా" అంటూ గురువు పిలిచా డు. రంగయ్య లోపలికి వచ్చాడు, "కిటికీ తలుప లన్నీ మూసెయ్యి. ఈ గది తలుపు కూడా మూసేసి అయ్యాగార్లనీ అ మ్మ గారినీ పిలు చుకురా." అన్నా డు. రంగ య్య మాంత్రికుడు చెప్పి న ట్లు గానే కిటికీలన్నీ మూసేసి వచ్చి, మాంత్రికుడు అమర్చిన ము గ్గులు పుర్రెలు నిమ్మకాయలు, గవ్వలు వీటిని ఆశ్చర్యంగా చూస్తూ నిలబడితే - "ఏం చూస్తున్నావు? వెళ్ళి సార్లని పిలుచుకురా" అం టూ గురువు గదమాయించాడు "అ లాగే ...." అంటూ రంగయ్య తు పులు దగ్గరగా వేసి బయటికి వచ్చా డు. అదరబాదరా రంగయ్య రావ టం చూసి "ఏం కావాలి రంగయ్య ?" అంటూ వాణి అడిగింది "అమ్మా - మిమ్మల్నీ అయ్యగారు నీ, ఆ గురువుగారు రమ్మంట న్నారు" అలాగా ! వస్తున్నాం పద " అంటూ నర్సింహారావునీ, కామేశ్వ రరావునీ కూడా పిలుచుకుని వాణి గదిలోకి వచ్చి అంతే చీకటిగాను పొగగాను, భయంకరంగాను ఉండ టం చూసి కొన్ని కంగారుప డిందనే చెప్పొచ్చు. పైగా ఇష్టపడరానీయక అ పొగ ఒకటి, దాంతో వాణికి బాగా ద గ్గు వచ్చింది. అయినా సర్దుకుని లోపలికి వచ్చింది భర్త బావగారితో పాటు, "రండి, వచ్చి అలా కూ ర్చోండి...." గురువు అన్నాడు. "అ లాగే ...." వచ్చి ముగ్గురునే కాస్త

## డైలీ సీరియల్ - 29

దూరంగా గురువు చెప్పినచోట కూర్చున్నారు, గురువు "హరం హ్రీం హ్రైం....ఓం... హ్రీం... అం.. హ్రాం..... దబ్ర అబ్రకా.... అబ్రక దబ్రా... అబ్రా దబ్రకా... దబ్ర అబ్రకా..... శాకినీం ధాం, ఢాకినీం ధాం," అంటూ ఇలా చాలా సేపు పఠిస్తూ, అరుస్తు మంత్రిస్తూ అక్క డివి ఇక్కడివి ఇక్కడివి అక్కడికి మారుస్తు నిప్పుల దట్టంగా లేసాడు. ఓ టంటా రెండు గంటలు. గడిచాక " అబ్బాయిని తీసు కురండి" అన్నాడు. "మీరు కూ ర్చోండి రంగయ్య రత్తమ్మలు వెళ్ళి తీసుకొస్తారులే " అంటూ వీళ్ళతో పాటు లోపలికి చేరిన రంగ్య అమా టలు విని బయటికి వచ్చాడు. రత్త మ్మ గుమ్మం బయటే కావాలిగా కూ ర్చుంది. " రత్తమ్మ రా ..... చిన బాబుగారిని పిలుచుకు

(సశేషం)

# మహిళల పట్ల సామాజిక దృక్పథం మారాలి



501 మంది ఉన్నారు. అయితే ఇంకా వారి సంఖ్య బాగా పెరగాలి. వారికి కల్పించేస్థానాలపై కూడా పరిశీలన జరగాలి. మహిళలకు వివాహం అనంతరం చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. వరకట్న వేధింపులు, వరకట్నం వల్ల మరణించిన

సోదరున్ని కొల్పో
విదేశాలనుండి వచ్చి
ఎక్స్ చేసుకుంటుంది
శ్రీవాత్సవ్ సోదరుని
కలిసి వెళ్లక తన
వెళ్లాలని తెలిపింది.
పంచుకునేవాళ్ళు లేరని

ఒకరి అభిప్రాయాన్ని
తీసుకోనకపోవడం

భార్యాభర్తలు ఒకరి
ఒకరు అంగీ కరించక
భర్త అంగీ కరించలేక
ఉన్నత స్థాయికి
చపరుస్తుం దేమోనని
భావానిక "లోనై
మాటలతో చిరాకు
పదోన్నతి కలిగినా తన
ర్పించడానికి చిపిజోక్స్

చాలా డబ్బు వచ్చింది.
ఇంటికి వచ్చి భార్య
బట్టలు సర్దమన్నాడు.
చిన భార్యకు తానొక్కడే
అది వినడానికి జోక్‌లాగా
గాయపరచడం ఎన్ని
సూచిస్తుంది. తన డబ్బును
స్వార్థపరత్వం. భార్య
మాత్రమే అని రాజీవ్ ఉద్దే

జీవితాలు పైకి సజావుగా
లోలోపల అంతులేని వ్యథ,
లుతుంటాయి.

అవరివక్వత వల్లకానీ,
పట్ల వట్టలేని వ్యామోహం
నుండీ తన చుట్టుప్రక్కల
గాంచినదైతేనేమి, అవగా
తమ జీవితాలకు అన్వ
మంది తమ 'జీవితాలను
కుంటున్నారు. అందు
కోవడంలోని ఆనందాన్ని
న్నారు. తోటివారి నిజ
ంవేస్తూ తాము సుఖంగా
వుంటున్నారు.

- అందె శ్రీలక్ష్మి

సూక్ష్మపోషకపదార్థాలు,

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
మంత్రగాళ్ళు అనిల్ ఇంట్లోనే గదిలో వుండేందుకు ఏర్పాట్లు జరిగాయి. వాళ్ళ గదంతా ముగ్గులేసి వ్వురెలు, శంఖాలు వస్త్రైరాలతో అలంకరించి, ధూపాలతో గదినింపేసి పెద్దవాళ్లను పిలవమంటారు. కొంత తతంగం తరువాత అనిల్‌కోసం కబురుచేస్తారు
- ఇక చదవండి

## డైలీ సీరియల్ -30

అదరాబదరా రంగయ్య రావడం చూసి 'ఏం కావాలి రంగయ్యా?' అంటూ రత్తమ్మ అడిగింది.

'రత్తమ్మా రా... చినబాబుగారిని పిలుచుకురమ్మంటున్నారు' అన్నాడు. రత్తమ్మ రంగయ్యని అను సరించింది.

'బాబుగారూ... వాళ్ళుగారు మిమ్మల్ని రమ్మంటున్నారు!' రత్తమ్మ చెప్పింది.
'ఎందుకూ?'

'ఏమోనండీ!' రత్తమ్మను ఏమీ చెప్పనీయకుండా రంగయ్యే బదులిచ్చాడు.

'నేనే వస్తానులే మీరు వెళ్లండి'
'కాదుబాబూ మిమ్మల్ని వెంటబెట్టుకొని రమ్మన్నారు. మీరురాకుంటే మిమ్మల్నేకాదు-మమ్మల్నీ కూకలేస్తారు!' రత్తమ్మ అంది.

'అయితే పద... అవునూ, ఆ పాగేంటి ఇల్లంతా?' అంటూ వెనకే నడిచాడు. దానికి వాళ్ళు బదులివ్వనే లేదు. అనిల్ వాళ్లవంక చూసి మళ్ళీ మళ్ళీ అడిగాడు అనుమానంగా.

'దండి బాబూ మీరే చూసి తెల్సుకుందురు గానీ!' అంటూ రంగయ్య గదిలోకి నడిచాడు. రత్తమ్మ బయటే వుండిపోయింది. అనిల్ లోపలికి వచ్చాడు. వస్తూనే ఊపిరాడనంతగా దగ్గడం మొదలుపెట్టాడు. దీకటి, పొగలు, పుర్రెలు, ఎముకలు, అంతా గందరగోళంగా అనిపించింది అతని కి. అందుకే అక్కడే నిలబడి పోయాడు. అదిచూసి వాళ్ళే, 'ఇలా రా బాబూ.వచ్చిఇలాకూర్చో' అంటూం టే 'అతను కూర్చోవలసింది అక్కడ కాదు ఇక్కడ... ఇక్కడ ఈ ముగ్గులో'! అన్నారు మాంత్రికుడు.

'నేను కూర్చోను. అయినా ఇదంతా ఏమిటి? ఎవరికోసం? మీకేమయినా పిచ్చికానీ దయ్యంకానీ పట్టిందా?' అంటూ అరచినంత పనిచేశాడు.

'మాకు కాదు పట్టింది ... నీకు... నీకే చేతబడి జరిగిందట. అదిపోవాలికి ఇదంతా.. రా, వచ్చి కూర్చో... నోరుమూసుకుని గురువు చెప్పింది చేయి!' అంటూ తండ్రి మందలించాడు.

'రా! అనిల్..వచ్చిఅలా కూర్చోమ్మా!' బాబాయి నచ్చచెప్పబోయాడు.

'నాకిలాంటివంటే నమ్మకం లేదు. అంతకన్నా ఇష్టంలేదు. నాకీ మంత్రాలూ తంత్రాలూ,మంత్రగాళ్ళూ అంటే అసహ్యం. నేను ఛస్తే వచ్చి కూర్చోను' అంటూ వెళ్లబోతుంటే

'ఎవరక్కడ? ముందు ఆ తలుపులు బిగాయించేయండి. అయ్యా మీరు నలుగురూ కలిసి ఆ పిల్లాడిని తీసుకువచ్చి ఇలా కూర్చోపెట్టి గట్టిగా కదలనీయకుండా పట్టుకొని ఉండండి!' అంటూ గురువు రౌద్రంగా అరిచాడు.

వెంటనే బయట కాపలాగా వున్న రత్తమ్మ తలుపులు గడియపెట్టింది. బయట తండ్రీ, బాబాయి, పిన్ని రంగయ్యలు అనిల్‌ని బలవంతంగా పట్టుకొని లాక్కొచ్చి ముగ్గుమీద కూర్చోపెట్టారు. అయినా అనిల్

'ఒరేయ్ మంత్రగాడా!నన్ను అర్థం పెట్టుకొని, నా యింట్లోనే పాగా వేస్తావురా? ఈ నిమ్మకాయలు ఏమిట్రా? ఈ గవ్వలు ముత్యపు చిప్పలు శంఖాలు ఏసముద్రపుఒడ్డున ఏరుకు వచ్చావురా? పుర్రెలు, ఎముకలు బాగానే ఏరుకొచ్చావే! స్మశానాల్లో బాగా తిరుగుతుంటావా?నువ్వు కాటి కాపరివా?నిమ్మకాయలు అమ్ముకునే వాడివా? అన్నీ ఏరుకుని మరీ వచ్చావే? అంటూ ఇంకా ఏదేదో అంటూం టే ఎవరూ అతన్ని వారించాలని చూడలేదు. ఎందుకంటే వాళ్లకి ముందే రంగయ్య అనిల్ దగ్గరకు వెళ్లగానే గురువు చెప్పినే చెప్పాడు. 'అతనుచేతబడిచే బాధపడుతున్న వ్యక్తిగదా! రాగానే ఇవన్నీచూసి ఇదంతా గమనించి, పిచ్చిపిచ్చిగా అయిష్టతగా మాట్లాడుతాడు. (సశేషం)

### కవిత
## కవి కర్తవ్యము

కవి హృదయానికి లేదు ముక్తి
కవి కలమునకు కలదుశక్తి
కానీ పాఠకసహవానికేదీ ఆసక్తి?
అందుకే అంటున్నాను నేను
ఓ కవీ! నిర్వృతి చెందకు! నిరాశ
చెందకుకష్టసుఖములు

## ముల్లంగి

ప్రపంచమంతా లభించే దుంప ముల్లంగి. ఉదయం పూట ముల్లంగిని తింటే అమృతంతో సమానంగా పనిచేస్తుంది. ఆహారాన్ని జీర్ణం చేయడంలో ఉపయోగపడుతుంది.

### విశేషమాట
విలువైన విజ్ఞానము
... కలిగించే శక్తి
... సత్యమే. ... ... ...
... ... ...

# ...ము?

...కు జీవితం సుగమం
...ంలో లభ్యమయ్యే
...న్లైలర్లు, రోబోకాప్సు
...వైద్యాన్ని సులభతరం
...నుండి ముక్తి కల్పిం
...రావాలు (సైడ్ ఎఫెక్ట్)
... తరహ అనుసరిస్తే
...ంభవడం ఈ ఆధునిక
... ఉపయోగాలు. అయి
... తగని రోగిని వెంటనే
...స్కంలో అక్కడ ప్రాణ
... (పొగమంచు లాగా
...రితిత్వలలోకి వేరుగా
... ఇంజెక్షన్‌లతో రోగికి
...టుంది.
...త్రిమశ్వాస యంత్రం
...రిటో రోగికి వైద్యం
...సూడా రావచ్చును.
...లు, ఎలర్జీ మందులు,
...స గొట్టాలు తెరుచుకునే
... మందులవలన అస్తమా
... ఇక వాటుమందులు
... వైద్యాలు రోగికి మేలు
... ఎక్కువవని ప్రత్యేకంగా
...ందునలన ప్రజలందరు
...మైన శాస్త్రీయ అవగాహన
...గత్తా పరిరక్షించుకోవాలి.
... నిర్లక్ష్యం చేయడం ద్వారా
... లాపియకూడదు.
...ాల్స్ సౌజన్యంతో......

## ముల్లంగి

...డె జబ్బున్నవారు,
...రాలలో రాళ్ళు ఏర్పడే
... పాండురోగులు
...ని రోజూ తింటే చాలా
... ముల్లంగితో సైంధవ
...ణం కలిపి తింటే
... శక్తి పెరుగుతుంది.
...పునొప్పికి ముల్లంగి
... ఉప్పు, మిరియాలు
...కడితే చాలా త్వరగా
...ల్లుతుంది. ఇది చలువ
...వ్వుస్తుంది కూడా!!
...న,
...రు ...ఎ. వుంటుంది. ఇది జీవ
...వి 'బ్లూప్రింట్' ఈ 'బ్లూప్రింట్'

# మేధావి

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

మంత్రగాళ్ళు అనిల్ ఇంట్లోనే గదిలో వుండేందుకు ఏర్పాట్లు జరిగాయి. వాళ్ళ గదంతా ముగ్గులేసి పుర్రెలు, శంఖాలు వగైరాలతో అలంకరించి, ధూపాలతో గదినింపేసి పెద్దవాళ్ళను పిలవమంటారు. కొంత తతంగం తరువాత వచ్చిన అనిల్ అవన్నీచూసి చిందులు తొక్కుతాడు....ఇక చదవండి

ఎవరూ అతన్ని వారించాలని చూడలేదు. ఎందుకంటేవాళ్ళకి ముందే రంగయ్య అనిల్ దగ్గరకు వెళ్ళగానే గురువు చెప్పనే చెప్పాడు. 'అతను చేతబడిచే బాధపడుతున్న వ్యక్తిగదా! రాగానే ఇదంతా గమనించి, పిచ్చిపిచ్చిగా అయిష్టతగా మాట్లాడుతాడు. అవేం మీరు పట్టించుకోకండి అతని వ్యాధి ఎంతగా ముదిరిపోయిందో అందుకే అతని ఎవరూ ఎదురు సమాధానం చెప్ప లేదు.

'ఒరేయ్ మాంత్రికుడా...... ఇలా జనాలని, అమాయకులని, మోసం చేస్తూగెడ్డంమీసం పెంచి భయపెడ్తూ వచ్చిరాని మంత్రాలువల్లిస్తూ డబ్బుల కోసం ఈవేషం కట్టకపోతే పొట్ట గడుపుకోవడానికి వేరే ఉంకే పని యినా చూసుకోరాదుట్రా...... ఈ పుర్రెలు, ఎముకల కోసం అనవసరంగా స్మశానమంతాగాలించి తిరిగి ఏరి కోరి తెచ్చుకున్నావా? అంత ఇబ్బందులకురా తెచ్చుకోవడం? కష్టపడొద్దుగా?' అంటూ యింకా మాటుగా అంటూండే... 'ఇంత లాభం లేదు. వీడు బాగా స్పృహలోనే వుండి వాగిస్తున్నాడు. వీటివల్ల మొదటికే చెడేటట్లుంది!బాగాచితకబాదివాళ్ళ పొగాను వేసేసి, మంచాన పళ్ళు నొప్పులతో పడేస్తాపడితేచిరెయ్యం పట్టించనట్టు పంకతో' అనుకుని గురువు నిమ్మకాయలు అతని తలమీద బలవంతంగా పెట్టి ఓ పాతిక కాయలు కోసి, రసంపిండి, తోటకూరతో మధ్యలో చింతబరికెలు దూర్చి చావబాదారు అనిల్‌ను.'చెయ్యమా!పోతావా పోవా... ఎవరు పంపిస్తే వచ్చావు? ఎవరు చేతబడి చేయగా వచ్చావు. కొట్టకు వారసుడని అతన్ని చంపి మింగేయమని పీరి విరోధులు ఎవరు పంపగా వచ్చావు? అంతా వివరంగా చెప్పి - ఆతర్వాత ఇతన్ని ఈ ఇంటిని వదిలి వెళ్ళిపోతావా లేదా? ఇక్కడ్డ.' సమాధానం చెప్పూ చెప్తావా లేదా? .. నేనంటే ఎవరనుకున్నావ్..?' అంటూ చింతబరికెతో వెగూరాదేసాడు.

'కుయ్యో.. మొర్రో' వాళ్ళం చెయ్యం వట్టలేదు.. నాకెవరూఏచేతబడి చేయించలేదు. ఇంకా ఈ కాలంలో మా, ఈ దారుస్తారేమిటి మీ బొంద. ఏతువబ్బుకోసమని వచ్చారు. అందుకు నేను అడ్డుతగులుతున్నానని ఏదో వంకతోవస్తున్న ఇలా దయ్యం గియ్యం అంటూ బాదేస్తున్నారు. పిచ్చి వీనయినా అర్థంచేసుకో... బాబాయ్, వదలమ్మ కుంట్రవాత వి. సమాళ్ళంగా ప్రవర్తించకు... రక్షించు... వీడి బారి నుండి... నాన్నా ఏమిటి నాన్నా నీ చాదస్తం... వీడు మీ ముందేనన్ను కొట్టి చంపేస్తున్నాడు. వీడిని శిక్షించండి... నన్ను రక్షించండి...' అంటూ గగ్గోలు పెట్టి అరుస్తున్నా వినకుండా అందరూ కలిసి అనిల్ని పట్టుకొని గురువుకు సహకరించారు.

గురువు ఉగ్రరూపంతో అతణ్ణి దండిస్తూంటే జాలిపడింపిన, 'వాడి

**డైలీ సీరియల్ -31** +32

మంచి కోసం కాస్తకటువుగా వుండక తప్పదు' అనుకుంటూ వాళ్ళు పట్టు కొనిమరిచిట్టిఉకొట్టించారు. కాసే పటికి అనిల్ నీరసంగా పడిపోయాడు. అందరూ కంగారుపడ్డారు. కానీ గురువు మందలించాడు, 'ఎవరూ అతన్నేం పట్టించుకోకండి, నా వైద్యం అయ్యేవరకూ!' అని. ఆ తర్వాత అనిల్‌ను తీసుకెళ్లి గదిలో పడుకో బెట్టారు. అనిల్‌కి మూలికల వై...ద్యం అంటూ ఏన్నిరేళ్ళే నిద్ర మందు వేయించేశాడు తెలివిగా. ఎందుకంటే అతను తెలివిలో వుంటే స్పృహ వస్తే తనకే ముప్పని.

మొత్తానికి ఎలాగయితేనేం ఇదే విధంగా ఓ వారంరోజులపాటు చేసాడు గురువు.

(సశేషం)



## గ్రామ సింహం

అడవికి సింహమెలాంటిదో, గ్రామానికి కుక్క అలాంటిదనే అర్థంలో కుక్కకు గ్రామసింహమనే బిరుదు వచ్చింది. ఈ విషయం విల్సన్ అనే పెద్దాయనకు తెలుసోలేదో గాని, మొన్న బర్మింగ్ హామ్‌లో జరిగిన బ్రిటిష్ ప్రీమియర్ డాగ్ షోకు అచ్చం సింహంలానే వున్న తన కుక్కను తీసుకువచ్చి ప్రదర్శించాడు. చూపులకు తగ్గట్టు దాని పేరుకూడా గొప్పదే. 'కింగ్' అనే నామధేయంతో వచ్చిన్దే ఈ సింహరాజం ఫస్టుప్రైజ్ కొట్టేసింది. పక్కనున్న ఫోటోలో ఆ సింహరాజాన్ని, ప్రైజ్‌ను ...

## ...ంచి చైతన్యం దిశగా..... తూర్పు॥ కాంగ్రెస్

...
అన్నవరం,మార్చి 14(న్యూస్‌టుడే): అన్నవరం సాంస్కృతిక పాఠశాలలో 10 వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనాయి. గురువారం తెలుగు పేపర్ 1 తో ప్రారంభమైనాయి. ఈ పరీక్షలు అన్నవరం పాఠశాలలో సుమారు వివిధ పాఠశాలలకు ...

## విజేతమాట

శబ్దాలకు అర్థాలను వివరించడమే విద్యాబోధన యొక్క లక్ష్యం కాదు. మనస్సు యొక్క తలుపులు తెరిపించడమే విద్యాప్రయోజనం

# దీపావళి

కవిత

### జాగ్రత్తపడు

చేతిలోని అవకాశం
జారిపోకముందే.. జాగ్రత్తపడు
మనసిచ్చిన మనిషి
మరుగవకముందే

కట్టుకున్న పెళ్లాం పెరివారితో
పరుగిడకముందే

చేతిలోని డబ్బు అయిపోకముందే

పండుకున్న బువ్వ
కుక్క ముట్టకముందే

ఆస్తి ఇంట్లోనుండి ఏమ్మి
వెళ్లగొట్టక ముందే నీజీవిత కాలం

జరిగిపోకముందే జాగ్రత్తపడు...

- సుందర్
ఫిరంగిపురం

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
తన కే దెయ్యం పట్టలేదని కేకలేసే అనిల్‌ను అతని బంధువులచేతే పట్టించి బలవంతంగా చికిత్స మొదలుపెడతాడు గురువు బాగా నీరసించిపోయేదాకా వేసి నిద్రమాత్రలు తెలివిగా వాడివేత ఇప్పించి పడుకోబెడతాడు. ......ఇక చదవండి

అనిల్‌కి మూలికల వైద్యం అంటూ పిస్తేచేతే నిద్ర మందు వేయించేవాడు తెలివిగా. ఎందుకంటే అతను తెలివిలో వుంటే స్పృహ వస్తే తనకే ముప్పని.

మొత్తానికి ఎలాగయితేనేం ఇదే విధంగా ఓ వారం రోజులపాటు చేసాడు గురువు. ఇంకా అనిల్‌కి నయం కాలేదని అందరూ విచారిస్తూంటే .. 'ఓపిక పట్టండి. అతనికి పట్టిన దెయ్యం అంత సామాన్యమైనదేం కాదు వదిలిపోవడానికి! అయితే, ఈ వారం చికిత్సలో తేలిందేమిటంటే... మీ ఇంటి వెనుకవైపునే ఓ గోతిలో చేతబడి బొమ్మ దాగివుంది. అది ముందుగా తీసేద్దాం పదండి' అన్నాడు. అదివిని శిష్యుడు "గురూజీ..దాన్ని నేనుకదా తీయాల్సింది!" అన్నాడు. 'అవును శిష్యా. చోటు చూపిస్తా, నీవే తీయ్యవుగాని. ఈ దంగయ్య గొయ్యి తవ్వుతాడు.' అన్నాడు తవ్వకాలెందుకు. ఎందుకంటే దాన్ని పాతిపెట్టేదమ్మని. ఇంటి వెనక్కి బొమ్మ తెచ్చిపెంపించిది తానే అయినా అదొటు శిష్యుడికే తెలుసు! 'ఆ అవసరం రాగానే నువ్వు తియ్యి ఆ బొమ్మని' అంటూ తనే అతనికి చెప్పాడు. అయితే అపెత్రి శిష్యుడు అనంగతి ఎక్కడ అమాయకంగా వాగేస్తాడోనని భయపడి గురువు కళ్ళురిమేసాడు శిష్యుడి వంక చూసి. ఆ తర్వాత అందరూ కలిసి ఇంటి వెనకకి వెళ్లారు. శిష్యుడు కంగారుపడుతూ పాతిన చోటుకు ఉరుకులూ పరుగులతో పాటూ వుంటే గురువు వారించి మందలించింది. ఆ తరువాత - దాని [illegible] చోటు చూపించాడు. అందరి ముందూ తవ్వించాడు. బొమ్మ బయటపడింది. శిష్యుడు అది తీసి గురువు కిచ్చాడు. తవ్వుతున్నప్పుడు గునపం దెబ్బలకి ఆ బొమ్మ చేతులు, కాళ్లూ, తలా విరిగిపోయాయి. అది చూసి శిష్యుడు 'ఇదేమిటి? బొమ్మ బాగానే వుండాలి గదా, విరిగిపోయి వుందేమిటి?' అన్నాడు. అతని వెర్రివాగుడుకి గురువు పళ్లమంచి పళ్ళు పటపటా కొరుకుతూ, 'సొమ్మునుకుడాపు! అది గొతికి ' అంటేమరి, చేతబడి అంటే మాటలా? ఇలాగే అవుతాడు ఆ చేతబడికి గురయిన వ్యక్తులు కూడా ! ఇంకానయం, అదృష్టం బాగుండి నన్ను వీళ్లు ముందుగానే పిలుచుకున్నారు. లేదంటే మరో వారంలో వీళ్లబ్బాయి బ్రతుకూ ఇలాగే ముక్కలుగా ఆ దెయ్యం చేతిలో అయివుండేది.' అని చెప్పి శిష్యుడికే వాళ్లంతాకూడా చూస్తూ వింటున్న

### డైలీ సీరియల్ -33

వుడే చెప్పి బాబుగారూ, మీరేం ఇంక దిగులు పడకండి. బొమ్మదొరికింది గా, మరోవారంలో పూర్తి వైద్యం జరిగిపోయి మీ అబ్బాయికి నయం అయి, మామూలు మనిషిగా, ఆరోగ్యంగా తయారవుతాడు.' అంటూ తిరిగి ఇంట్లోకి నడిచాడు. అందరూ అతన్ని అనుసరించారు.

ఆ వారం నిద్రమాత్రలు, దాపు దెబ్బలతో అనిల్ చాలా నీరసించిపోయాడు. పూజకి అన్ని ఏర్పాట్లూ రోజూ లాగే యథావిధిగా ఏర్పాటు చేశాడు గురువు. ఆ రోజంతా కూడా అనిల్‌ని నానా నరకం పెట్టాడు గురువు మాంత్రికుడు. మధ్యలో ఒకసారి శిష్యుడు గురువుచెవిలో 'ఏది దెయ్యం మాట చెప్పితిరుగు! తప్పుమాట ఎలాగున్నా నిజం తెలిసిందంటే... **(సశేషం)**

చిన్నారిలోకం

## నా గోమాత

ఆమె మళ్లీగ తీసుకొని తలనం చుకొని వెళ్లిపోయింది. భోజనాల సమయంలో అమ్మగారు నామీద విరుచుకుపడింది. 'ఈ ఆవు మన గుమ్మంలోకి వచ్చి నప్పటినుండీ పాలు, పెరుగు, వెయ్యి అన్నీ సమృద్ధి గా లభిస్తున్నాయి. కానీ మజ్జిగ కోసం వచ్చేవాళ్లు రోజు రోజుకు ఎక్కువయిపోతున్నారు. వాళ్లందరికీ మజ్జిగ పోసేటప్పటికి నా నడుములు పడి పోతు న్నాయి. చేతులు కందిపోతు న్నాయి. ఇది పరకు అవులేక చెడి ఒక్కటాద. అవసర మున్నంతవరకూ పాలు కొనుక్కునే వాళ్లం. అర్చుపెట్టుకునే వాళ్లం. ఆరోజుల్లో ఇంత గొడవ లేదల్లా' అని గొడవ పెట్టబోతుంది.

'పిచ్చిదానా! ఇదంతా మనకు పట్టిన భాగ్యానికిలక్షణం.లో గత జన్మమన ఇంటికి అసలువచ్చే వాళ్లా? మనపిది వాళ్లా, మన పేటవాళ్ళకాకుండా ఊళ్ళోవాళ్లంతా మన ఇంటి కి మజ్జిగ కోసం వస్తున్నారంటే, అది మనకుపట్టిన అదృష్టం కాదా? మనకూరిరాజా గారింట్లో కూడా మజ్జిగ దొరకదన్న సంగతి నీకు తెలుసుకదా!'

కానీ నామాటలు మా ఆవిడకు నచ్చలే దు. వదే ఏదోమాటవరకు ఆమె అన్నది, నేను జవాబు చెప్పాను. భోజనాలుచేసి లేచాం. సాయంకాలం అయింది. రోజులా ఆవులు వచ్చే సమయం అయింది.

(సశేషం)

**ముఖ సౌందర్యం**

యుక్తవయస్సు అమ్మాయిల్లో చాలా మందికి పెద్ద సమస్యమొటిమలు. వీటిని తొలగించుకోవాలని నానా తంటాలు పడుతుంటారు. మొటిమలు గిల్లడం, అవి వుండడవడం వంటివి సర్వసాధారణం. ముఖ్యంగా ఆయిల్స్కిన్ కలవారిలో తైలగ్రంధులు ఎక్కువగా వుండడం వల్ల చర్మరంధ్రాలు విశాలమైపోయి వాటిలో మట్టి, క్రిములు చేరి జిడ్డుతో కలిసి మొటిమలు తయారవుతాయి. అందుకే వీరు చర్మాన్ని జాగ్రత్తగా సంరక్షించుకోవాల్సి వుంటుంది. వీరు రోజూ ముఖాన్ని గోరువెచ్చని నీటితో మూడుసార్లు శుభ్రపరుచుకోవడం మంచిది. తరువాత ఒకపాత్రలో వేడినీరు తీసుకుని అందులో ఓ నాప్కిన్ ముంచి పిండిబెట్టకుండా గట్టిగా పిండి, ముఖంపైన రెండు మూడు నిమిషాలసేపు వుంచాలి. దీని వలన ముఖంపైన వుండే మృతకణాలు జిడ్డు తొలగిపోతాయి. ఇపుడు హెర్బల్ ఆస్ట్రింజెంట్‌ను దూదితో తీసుకొని ముఖం తుడిచి ఐస్‌క్యూబ్‌తో ముఖమంతా రుద్ది ఏదైనా ప్యాక్ వేసుకోవాలి. మొటిమలు ఎక్కువగా వుంటే మాత్రం డాక్టర్‌ని సంప్రదించాలి.

## ప్రశాంతంగా ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

[illegible]

## ...ంచి చైతన్యం దిశగా..... తూర్పు కాంగ్రెస్

## విజేతమాట

...ను రెండు చెవులు, రెండు కళ్ళు ...నోరు ఇద్దాడు. దాన్ని బట్టి ... ...దానికంటే అధికంగా వినాలని, ...అధికంగా చూసి గ్రహించాలని ...వించాడు - సోక్రటీస్

## ...గు కవిత'

...ను. స్త్రీవాద, దళిత వాద ...సాహితీవిమర్శచేసేవారు, ...న్నది చాలా అరుదైన ... సుసాధ్యం చేసి చేష ...తి. తను వ్రాసిన '50 ...' గొప్పవిశేషమేమంటే ...నప్పుగల ఈ రచయిత్రి ...యడం గొప్పవిషయం. ...ా. ఈ పుస్తకంలో గత ... నుండి మొదలుకొని ...చయం చేసే ప్రయత్నం ... నాందితో మొదలై, ...సంప్రదాయ కవిత్వం, ...నవతా కవిత్వం, స్త్రీ ...ాద కవిత్వం, వంటి ... రూపాన్ని పరిచయం ... కవిత్వం' అనేశీర్షికను ...త్రి చైతన్యం కొరకు ...ాదా పరిచయం ...శిష్యులకొర్కు ఈ పుస్తకం ...న విషయం అంబేత్కర్ ...టరేచర్ పాఠ్యాంశంలో ... విద్యార్థులకే పరిమితం ... సాహితీ ప్రియులకు ... ...ంటుంది నడంలో ...సందేహం లేదు. ...అలాగే రచయిత్రి ఈ ... ...మాటలలో 'ప్రస్తుత ...ఆధునిక కాలంలో ...వ్యాపారా త్మకంగా ...నవనే అనేక మాస, ...ందని, పత్రికా ధిపతు ... దీన అనభ్యసాహిత్యా ...చేస్తున్నారని' అనే దవ ...న్యాయనే మాటలకు ...గ్యం వైపు పయనిస్తే ...న, చేస్తున్న ఉసేవను ...రు.

...పాక ప్రకాష్

## 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

వారంరోజులు అనిల్‌కి బాగా చికిత్సచేసిన తరువాత ఇంట్లో పెరట్లో ఒకమూల తవ్వమని ఒక చేతబడి చేసిన బొమ్మని తీయిస్తాడు గురువు. బొమ్మ దొరికింది కనుక ఇక రోగం తగ్గుముఖం పడుతుందని చెప్తాడు.

......ఇక చదవండి

ఆ రోజంతా కూడా అనిల్‌ని నానా నరకం పెట్టారు గురువు మాంత్రికుడు. మధ్యలో ఒకసారి కిమ్మటు గురువుచెవిలో 'పీడి దెయ్యం మాట దేవుడెరుగు! తల్లిమాట ఎలాగున్నా నిజం తెలిసిందంటే... మీ, నా బ్రతుకు తెల్లే! పారిపోదామా ఇంక?' అని ఊదాడు. 'లేదు! నా జోలీ నిండాలి, వాళ్ళ ఖజానా ఖాళీ అవ్వాలి. అందాకా నేను రాను ఈ ఇంటి నుండి' అంటూ మళ్ళీ పూజలో మునిగాడు ఆ రాత్రి వరకూ నానా హంగామా చేస్తూ అనిల్ తుప్పు వదిలిస్తూనే వున్నారు. మాంత్రికుడు దింతబలికి మధ్యలోరాచి తోటకూరతో బాగా దేహశుద్ధి చేస్తూనే వున్నారు. తండ్రి, పిన్ని బాబాయి దెబ్బ తగలడం చూసుకుం టున్నారు. ఆఖరికిగదిలోకి పంపగానే అనిల్ విపరీతంగా ఒళ్ళునొప్పులని దుఃఖుకుంటూ ఏడ్చాడు. 'ఎవ్వరూ నమ్మరేం నాకు ఏమీ కాలేదంటే... నాకున్న మహోవ్యధ ఎవరికీ చెప్పుకునేది కాదు. చెప్తే తెలిస్తే, మీరంతా ఇంతకన్నా చీరేస్తారామె! అందుకే నిజం దాచి ఈ చిత్రవధను అనుభవిస్తున్నాను' అనుకుంటూ రోదిస్తూ 'నాబ్రతుకేంటి? నేనేంటి? నా రోజులు ఎంతఆనందంగా గడి చాయి ఇన్నాళ్లూ! ఓ తప్పువల్ల నా బ్రతుకు ఇంతకు దిగజారిందా?' అనుకుంటూ ఏడుస్తూ గతంలోకి జారుకున్నాడు అతని ఆలోచనలలో...

ఆరోజు కాలేజ్ ఓపెన్ అయింది. అంతవరకూ అక్కడ డిగ్రీ కోర్సు వరకే ఉండేది. కానీ ఆ ఇయరే ఎమ్.బి.ఎ. కోర్సుకూడా పెట్టడం జరిగింది. ఆ కాలేజిలో డిగ్రీ పాసయిన వాళ్లే కాకుండా పై కాలేజిల వాళ్లు కూడా చాలామందే వచ్చి ఆ కోర్సులో జాయిన్ అయ్యారు. మొత్తానికి కాలేజ్ ఆవరణ అంతా కోలాహలంగా వుంది. కొత్తగా చేరిన విద్యార్థులు కొత్తదనంతోను, రిజర్వ్‌డ్‌గాను, కామ్‌గా ఎవరిదారిన వారున్నా పాత విద్యార్థులు మాత్రం ఒకరినొకరు విష్ చేసుకుంటూ, షేక్ హ్యాండ్స్ ఇచ్చుకుంటూ, పలకరించుకుంటూ, నవ్వులతో ఒకరినొకరు సరదాగా చరుచుకుంటూ, వెక్కిరించుకుంటూ ఆవరణంతాగందరగోళంగా తయారు చేస్తున్నారు. ఊహ, స్వప్న, రోజా, సుధ, రాణి, వీళ్ళంతా డిగ్రీలో మంచి ఫ్రెండ్స్. వీళ్లకి మంచి లవర్స్ కూడా వున్నారు. ఊహ అనిల్‌ను, స్వప్న ప్రవీణ్‌ను ప్రేమించారు. పవన్ రోజాని, వివేక్ సుధను ప్రాణానికి మిన్నగా ప్రేమించారు. ఇలా ఈ అయిదుగురూ మంచి ప్రేమికులుగా కాలేజిలో

**డైలీ సీరియల్ -34**

ముద్ర వేయించుకున్నారు. ప్రేమా, స్నేహం, సరదాలు, తిరుగుళ్లు, అచ్చట్లు, ముచ్చట్లు ఇవి ఎలా వున్నా ఆ లవ్ జంటలలో చదువు మాత్రం ఆశక్తిగానే చదివి మంచి మార్కులు, మంచి ర్యాంకులు కొట్టేసారనే చెప్పాలి! అనిల్‌కి ఇంకాపై చదువు చదవాలని లేదు. తరగని కోట్ల ఆస్తికి తానొక్కడే వారసుడు! చదివినా ఉద్యోగాలుచేయాలా? ఊళ్లేలాలా? ఎవరిని ఉద్ధరించాలి గనుక? ఇలాంటి ఆలోచనలతోనే కాలేజిలో డిగ్రీ అయిపోగానే 'ఇంక నేను చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టేస్తున్నా' అంటూ డిక్లరేషన్ ఒకటిఇచ్చిలయటపడ్డాడు అయితే ఆరోజు అందరూ మీట్ అయ్యారు అనిల్ తప్ప అందరికీ ఆమెను ఆటపట్టిస్తూ ఏడి పించారు కూడా.. (సశేషం)

## ఇలా చేయండి......

జరుగుతున్న పరీక్షలకు విద్యార్థులు కష్టపడి చదవాలి. కానీ చదువుదామంటే కుదరడం లేదు. ఏకాగ్రత రావడం లేదు అనే విద్యార్థి, పరీక్ష ఫెయిల్ అయితే ఎలా వుంటుందో ఊహించుకుంటే ప్రేరణ కలుగుతుంది. చదువులో శ్రద్ధపెరిగి దృష్టి టీ.వీల మీద, సినిమాల మీదకాకుండా పరీక్ష మీద వుంటుంది.

## నా గోమాత

### చిన్నారిలోకం

కానీ నామాటలు మా ఆవిడ కు నచ్చలేదు. పనే ఏదో మాటవరసకు ఆమె అన్నది, నేను జవాబు చెప్పాను. భోజనాలుచేసి లేదాం.సాయంకాలంఅయింది. రోజులా ఆవులు వచ్చే సమయం అయింది. మేముఆవుమెడకు గంటల గొలుసు కట్టాం. అందుచేత ఆవు వస్తున్నట్లు మాకు దూరంనుండే తెలిసేది. ఆవు కిపిగా నడుచుకొనేవస్తాం టే, నేనే వెళ్లి వాకిలితీసి, దాన్ని లోపలికి తెచ్చేవాణ్ని.నేను ఆవు కోసం ఎదురుచూసాను. కాని ఆవురాలేదు.ఎంతకీరాలేదు. ఇరుగు పొరుగున వున్న ఒకటిరెండు ఆవులు ఇళ్లుచేరుకున్నాయి. నేను ఆవును వెతుక్కుంటూ, గ్రామశివార్ల దగ్గరకువచ్చేటప్పటికీ చీకటిపడిపోయింది. ఇక ఆవుకోసం ఎక్కడని వెదికేది?

తల్లీ, అమ్మా! గోవు మాలక్ష్మి 'గారాబాల పట్టీ, మురిపాల పట్టీ, అని ఎన్నెన్నో ప్రేమగా పిలుచుకునే పేర్లుపెట్టిఆవునుపిలవడం మొదలెట్టాను. కానీ ఎక్కడ నుండీ జవాబు రాలేదు. చివరకు ఓచెట్టు కింద కూచొనిఆలోచించసాగాను. ఆలోచించగా, ఆలోచించగామధ్యాహ్నం భోజనంవేళ మాఆవిడ అన్న మాటలు జ్ఞాపకంవచ్చాయి.సాక్షాత్తు లక్ష్మీదేవి అవతారమయినఆగోమాత ఇంత పిసినారి,సోమరిపోతు అయిన 'అమ్మ వారి' ఇంటికి ఎందుకు వస్తుంది?

## విజేతమాట

పనిచేయని వారిని పొగుడుతూ, చేస్తున్నమనిషిని గుర్తించకపోతే చివరికి ఇద్దరూ కూడా నిరుపయోగమయ్యే ప్రమాదముంది.

# మేఘమాల

# 'మిస్టరీ'



డి. రామలక్ష్మి

జరిగిన కథ:

వారందరూ అనిల్‌కి బాగా చికిత్సచేసిన తరువాత ఇంట్లో పెరట్లో ఒకమూల తవ్వమని ఒక చేతబడి చేసిన బొమ్మని తీయిస్తాడు గురువు. బొమ్మ దొరికింది కనుక ఇక రోగం తగ్గుముఖం పడుతుందని చెప్తాడు.

……ఇక చదవండి

చదివినా ఉద్యోగాలుచేయాలా? కూలీలాలా? ఎవరిని ఉద్ధరించాలి గనుక? ఇలాంటి ఆలోచనలతోనే కాలేజిలో డిగ్రీ అయిపోగానే 'యింక నేను చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టేస్తున్నా' అంటూ డిక్లరేషన్ ఒకటిఇచ్చి బయటపడ్డారు. అయితే అరోజు అందరూ మీట్ అయ్యారు అనిల్ తప్ప. అందరికీ ఆమెను ఆటపట్టిస్తూ ఏడి పించారు కూడా.

'ఏయ్ ఉషా ! ఈ సారి నీ అనిల్ చదువులో నీకుతోడుగా లేడుగా. మరి ఎలా కాన్‌సన్‌ట్రేషన్ చేసి చదువుతావే!' రాజీ అడిగింది.

'ఎలాగా? ఇలాగా..!' అంటూ ఆమె తల మీద.

'పాపం ఊరుకోండే... అసలే అది మనసులో ప్రియుడికోసం కుమిలిపోతోంది. అయినా ఏదో చదువుకోక తప్పదుకదా వాళ్ళ అన్నయ్య బలవంతం మీద. అందుకే దానికి ఇష్టం లేకున్నా అనిల్ తోడుగా రాకున్నా చదువులోకి దిగుతోంది.' స్వప్న అంటూంటే ఉషా ఉడుకుమోత్తనం గా

'అవునే..నిజంగా నేను మా అన్నయ్య బలవంతంమీదే వచ్చి చదువుతున్నాను. అనిల్ లేని చదువు నాకు చదవాలని లేదు. బోర్ కూడా!' అంది ... అంతేకాదు, 'మీరేం

వీరంతా జంటలుగానే వున్నారు. మీకే బాగా తెలియదు. ఎంత లేదన్నా కలిసి చదువుకున్నవాళ్లం. అనిల్ లేకున్నా రాకున్నా నాకుమాత్రం బాగుంటదా? అలా అని మీరు ఏడిపించాలా ఏం? గుర్తు చేస్తూ మరీ...' కొత్త బాధగానే అంది పాపం ఉషా. ఆ మాటకి అందరూ సైలెంట్ అయిపోయారు. మైఖేల్, వివేక్, మాత్రం 'ఉషా నీకెలా వున్నా మేము మాత్రం అనిల్ లేని లోటుతో బోరోగా ఫీలవుతూ బాధపడుతున్నాం. అదీకాక అందరిలో వాడే ధనవంతుడు. మనందరినీ ఏలోటూ లేకుండాచూసుకునేవాడు. ఢబ్బు, ఫీజులు సర్దేవాడు. తిండి తినిపించేవాడు. అనిల్‌లేని, రాని లోటు మాకే ఎక్కువ బాధనిపిస్తుంది.' అన్నారు.

'అతను మాకు మంచి స్నేహితుడు! చదువుమానాలనుకునే ఆలోచన ఎందుకొచ్చిందో... ? ఈ డిగ్రీ అయినా ఉషా నీవల్లే పూర్తి చేశాడు. శ్రీమంతుల బిడ్డకదా.. చదవు మీద ధ్యాసలేదు. ఆ

అవసరమూ లేదు మనలా...'

ప్రవీణ్ అన్నాడు విచారంగా ఫేస్ పెట్టి.

'ఊరుకోండిరా... అనిల్ మనలో ఒకడిగా చదవకున్నా మనకి ఫ్రెండ్ కాకపోతాడా, ఉషాకి మనసులో స్థానం సంపాదించకపోతాడా?

### ధైర్ సీరియల్ -35

చదువంటావా? అతని ఇష్టం!' అంటూ ఏవన్ అన్నాడు.

ఇలా అనిల్ గురించి సంభాషణలే సాగుతున్నాయి వారందరి మధ్య మాటల్లో ఇంతలో కాలేజిలో మొదటి బెల్ అయ్యింది. మూడవసారి బెల్ వచ్చాక అందరూ ఎవరి క్లాసుల్లోకి వారు వెళ్లాలి. ఇంకా మొదటి బెల్ కదాని అందరూ అక్కడే నిల్చున్నారు.ఇంతలో రయ్ మంటూ దూసుకు వచ్చి బైక్ ఆగింది. అందరూ చూసి ఆశ్చర్యపోయారు. అనిల్ నవ్వుకుంటూ దగ్గరకొచ్చి 'హాయ్ ఫ్రెండ్స్' అన్నాడు. అందరూ ఆశ్చర్యం నుండి ఒకేసారి బయటపడి 'వాట్ సర్‌ప్రైజ్' అని ఆనందంలో అరిచారు.

'ఎస్.. మీ అందరికీ సర్‌ప్రైజ్ ఇవ్వాలనే చెప్పక కాలేజికి రాసన్నాను. (సశేషం)

## నా గోమాత

సాక్షాత్తు లక్ష్మీదేవి అవతారము ……

ఆ గోవమాత

ఇంత పెనివారి,సోమరిపోతు అయిన 'అమ్మ వారి' ఇంటికి ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? మళ్ళీ ఒకసారి పిలిచి చూద్దామని ఎన్నెన్నో ముద్దుపేర్లు పెట్టి పిలిచాను. ఎక్కడున్నా సరే, వెంటనే వచ్చే యుమని మొం పెట్టు కున్నాను. అరే! ఆశ్చర్యం!! ఆ చెట్టు మాటున దాక్కున్నట్టుగా ఆ ఆవు ఒక్కసారి కివిగా నా ముందుకు వచ్చి నిలబడింది. 'ఇక ఇంటికి వెళదామా? అని గోముగా అడిగాను.

ఇంటికి వచ్చిన తరువాత పాలు పితకం కుదా మని కూర్చున్నాను. పొదుగు నిండుగా వుంది కానీ ఒక్క బొట్టుకూడా గిన్నెలో పడితే ఒట్టు. ఆ ఇవాళ పాలు ఇవ్వకుండా ఎగ గొడుతున్నది. దీనికంతా 'అమ్మగారి సైద్యమే కావచ్చు' అనుకున్నాను.

'ఓయి, చూడు మన ఆవు ఎట్ట పొంయినట్టున్నది. వంధ్య అయింది. రేపట్నుంచి పాలు పితికే బాధ పెరుగు చిలికి మజ్జిగ చేసే బాధ తప్పింది... ఓ బొట్టు పాలు కూడా ఇవ్వడం లేదు. నీవు కోరుకున్నట్లే అయింది. ఏదో ఓ యోగిని ఇలా ఆవులా మనింట్లో అవతరించిందని నేను చెప్పడంలా? చూడు.. కేవట్నుంచి ఎలాగో మరి?

(సశేషం)

చిన్నారిలోకం



అవకాశాలను కల్పించాలి. … తల్లిదండ్రులకు తగిన …

… టీచర్, మరి ముక్కు … రామువుకోకూడదా?' …

… సరిగా చదువు కోవాలి.

… ఇంకేమైనా ఉందా?

… అమ్మానాన్నలను, పెద్దలను … బాషను గౌరవించేలా … గౌరవించాలి. చదువుల్లో … నీజాతి - నాజాతి అనే …

… ఎవరు చూడాలి?' … కదా? ఇదంతా మన … తెలుసుకోవాలంటే … సభలు, సమావేశాలు … తెలుసుకోవచ్చు. అప్పటి …

… కందికపర్ల.

### ఇలా చేయండి……

ఇతరులు చేసిన పని బాగా లేనప్పుడు విమర్శించడం కన్నా నువ్వు మళ్ళీ ప్రయత్నం చేయి. మనసుపెట్టి చేస్తే బాగా చెయ్యగలమనే విశ్వాసం వుంది అని ఉత్సాహపరచడం మంచిది.

## విజేతమాట

...ధావులు అభిప్రాయాలను చర్చిస్తారు.
సామాన్యులు సంఘటనమీద
...భాషిస్తారు. అల్పులు వ్యక్తుల గురించి
మాట్లాడుతారు

## ...మైనవాడు

...కౌగలించుకున్నవాడు
...వెయ్యి విద్యుత్శిపాల
...ంతితో పరచగలడు
...స్తూ నడక నేర్పినవాడు
...వైపుణ్యాన్ని పంచగలడు
...వమి గర్వం వీళ్ళి సత్కార్లి
...శోధించినవాడు
...జయాన్ని ఏరుడిలా
...భద్రపరచగలడు
...బ్రతుకుల అంధులపై
...మరం నేర్పినవాడు
...జీవితాన్ని పంచించగలడు
...కి తొలుట్టువైన వాడు
...వ్వ పార్వును అరచేతిలో
...అందించగలడు.
...వెదుట తల దించడం
...తెలియనివాడు
...శిబిరాన్ని మాటిపింజల్లా
...ఊదగలడు
...నిలకడగా - నిర్భయంగా
...నిర్దేశించినవాడు
...రాజేసేవాళ్ల నాపికుడు
...కాగలడు
...ఈరోజును త్యాగం
...చేయగలిగినవాడు
...ను విరుష్టమయం
...చేయగలడు

- పి. బాలకోటయ్య

...అరిపాయే దుస్తులను
...ప్రిపరేచేస్తారు. కాస్త
...రంగుల డిజైన్లను ఇష్టప
...కాలట్టి అలాంటి వాటిని
...అంతా వాడుకోవాలి.
...స్త్రి మీరు కూడా డ్రెస్సుల
...వర్రీ అవకుండా సీజన్
...ల్లా వెతుక్కోకుండా
...ఏమంటారు?

- జ్యోత్స్న

## 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
వారంరోజులుగా చేతబడి గురువు చేతిలో చికిత్సలు పొందిన అనిల్ గదిలో ఒళ్ళు నొప్పులతో బాధపడుతూ గతం గురించి ఆలోచిస్తుంటాడు... తాను ఎం.బి.ఎలో చేరిన రోజులు ఎంత ఆనందంగా గడిచాయో నెమరు వేసుకుంటుంటాడు...... ఇక చదవండి

'హాయ్ ఫ్రెండ్స్' అన్నాడు. అందరూ ఆశ్చర్యం నుండి ఒకేసారి బయటపడి 'వాట్ ఎ సర్ప్రైజ్' అని ఆనందంలో అరిచారు.

'ఎస్.. మీ అందరికీ సర్ప్రైజ్ ఇవ్వాలనే నేనింక కాలేజీకి రావట్లేదను. నా ఊహాలోసమయినా నేను చదవాలిగదా, రావాలిగా.... అందుకే మనసు మార్చుకుని మళ్ళీ మీ అందరితో కలసి చదవాలని వచ్చాను. మీ అందరికన్నా ముందే నేనూ ఫీజు కట్టాను.ఎంట్రన్స్పాసయి సీటు రిజర్వ్ చేసుకున్నాను.తెలిసిందా డియర్ ఫ్రెండ్స్...'అంటూ మరోసారి అందంగా నవ్వాడు.అందరికీ ఆశ్చర్యమే కాదు... ఆనందమూ కలిగింది అనిల్ రాకతో..'ఎంట్రెన్స్ ఎగ్జామ్స్‌లో అనిల్‌ను మనం చూడలేదు... కనిపించకుండా వచ్చి కూర్చొని రాసుంటాడు దొంగ..' అని అందరి మనసులో ఒకే ఆలోచన.ఊహ ఆనందానికి హద్దులే లేవు. అమాంతం అతని చేతులు పట్టుకొని ఊపేసింది. అందరూ సరదాగా నవ్వుకుంటూ ఆనందిస్తాండగా మూడవ బెల్ కూడా అయింది. మొదటిరోజు ఎమ్.బి.ఎ క్లాసులకి అందరు మిత్రులూ కలిసి హాజరయ్యారు.క్లాసులు పూర్తవగానే మాట్లాడుకుంటూ అందరూ బయటికి వచ్చారు. అనిల్ అన్నాడు 'అందరం కలిసి సరదాగా హోటల్కి వెళ్ళి పార్టీ చేసుకుందామా? ఈరోజు చాలా రోజులవ్యవధి తరువాత కలిసిన రోజుకదా!సరదాగా సెలబ్రేట్ చేసుకుందాం.ఎంతఖర్చయినా ఫర్వాలేదు. ఏమంటారు? ' అని అందరి వంకా చూస్తూ అన్నాడు.

' ఓకే...బాస్...నీవు ఆఫర్ ఇచ్చినా ఆర్డర్ పాస్ చేసినా మేము ఏరోజు కాదన్నామని?' మైకేల్ అన్నాడు.

'అవును గురూ మేమంతా పూర్ ఫామిలీ కుర్రాళ్లం. ఏదో చదువుకో గలమేకానీ, భారీగా ఖర్చులుపెంచు లు పార్టీలు ఇవ్వలేముకదా! పవన్ అన్నాడు.

'అవును అనిల్ .. నీవేతే భారీగా దండిగా ఖర్చులుచేయిస్తూ అనుభవిస్తున్నాముఇల్లాలు.. పార్టీలు.. రేపటి రోజు నీవు రాకున్నా, మారిపోయినా మాకుచాలా కష్టంగా వుంటుంది ఈ అలవాట్లకి లోనయి. భయంగా వుంటుంది గురూ రేపటిరోజును తలుచుకుంటే... అంతెందుకు! ఇంక నీవు చదవవు, రావు అనుకుంటేనే తట్టుకోలేకపోయాము ఉదయం' అంటూ వివేక్ అభిమానాన్ని వ్యక్తపరిచాడు.అంతావినిఅనిల్నవ్వి- 'మీరంతా అలా అంటే నాకు బాధగా వుంటుంది. ఎంతో ఆనందం సంతోషం పంచుకోవటం కంటే నాకేంకావాలి?

### డైలీ సీరియల్ -36

నాకా ఎవరూ తోడబుట్టినవారు లేరు ఆస్తిలోవాటాలకి. నాదా తరగని ఆస్తి. అన్ని కోట్లు నేనొక్కడినే తినగలనా? అందుకే డబ్బుఖర్చయినా మీ అందరి ఆనందం నాకు పరమానందంగా అనిపిస్తుంది. డోంటవర్రీ... మళ్ళీ ఎప్పుడూ డబ్బుల ప్రస్తావన తేకండి.. పదండి ఈ ఫస్ట్‌డేని జాలీగా గడుపుదాం.. అంటూ అందరితో పాటు కదిలాడు అనిల్. ఎవరి బైకుమీద వాళ్ల గర్ల్‌ఫ్రెండ్‌ను ఎక్కించుకుని సరాసరి అందరూ వాళ్లకి అభిమాన పాత్రమయిన హోటల్‌కు వెళ్లి ఆగారు. అందరూ కలిసి ఎవరెవరికి ఏది ఇష్టమో అవి తెప్పించుకుని తిన్నారు. అనిల్ బిల్ పే చేసాడు.తిరిగి ఇళ్లకు బయలుదేరారు. అనిల్ ఊహను ఆమె ఇంటికి కాస్త ఇవతలగా దింపి బై చెప్పి వెళ్లిపోయాడు. ( సశేషం)

## నా గోమాత

### చిన్నారిలోకం

ఓ చొట్టు పాలు కూడా ఇవ్వడం లేదు. నీవు కోరుకున్నట్లే అయింది. ఏదో ఓ యోగిని ఇలా ఆవులా మనింట్లో అవతరించిందని నేను చెప్పడంలా? చూడు.. శేప ట్టించి ఎలాగో మరి?

నా మాటలు విని మా ఆవిడ సిగ్గుతో తలదించుకుంది. ఇక ముందు ఇలా నీచమయిన భావాలు పెట్టుకుని పని చేయవనిఆమె మనస్సులో అనుకుని వుంటుంది. కానీ ఆరోజు ఆవు పాలు ఇవ్వనే లేదు.

ఆవు మా ఇంట్లో అడుగుపెట్టి ఒక్క సంవత్సరం అయింది. ఇంట్లో పాలు, పెరుగు పుష్కలంగా లభిస్తున్నాయి. మా ఇంటిల్లపాది ఆరోగ్యం కుదుటపడి, శరీరాలు నిగనిగలాడసాగాయి.

అవుకు ఇంకో దూడ పుట్టింది. అవుకోసం, దానిదూడల కోసం పెద్ద కొట్టం కట్టించాను. చక్కగా అలికి ముగ్గులు పెట్టిన మా ఇల్లు అందంగా కనబడసాగింది. కళకళ లాడే ఇల్లు, ఉత్సాహంతో ఇల్లాలు! ప్రతి పదిహేనురోజులకు పేడతో శుభ్రంగా అలికేది. పిల్లలు దూడలతో ఆడుకునేవారు. ఆవు కాళ్లమధ్యనుండి పరు గులు పెట్టేవారు.

మాఆవుపాలు మంచి గుణకారులని, జీర్ణశక్తిని పెంపొందించేవని పేరు వచ్చింది. దాంతో దాదవగరకు కూడా మా ఆవుపాలే.(సశేషం)

## ఇలా చేయండి......

కోడిగుడ్లను ఎక్కువకాలం నిల్వ వుంచాలనుకుంటే ముందుగావాటిని శుభ్రంగా కడిగాలి. నిమ్మరసం కలపిన నీళ్లలో వుంచితే ఎక్కువకాలం నిలవవుంటాయి.



# 'మిస్టలీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
సుశీల్ గ్రూపువారంతా ఎంట్రెన్స్ రాసియి ఎమ్.బి.ఏలో సీటు సంపాదించుకొని పై కాలేజిల నుండి వచ్చి ఈ కాలేజిలో చేరిన కొత్తవారే! అనిల్ గ్రూపుతో అదే కాలేజిలో డిగ్రీ పూర్తి చేసుకుని ఎమ్బిఏలో సీటు సంపాదించుకుని వచ్చి చేరిన పాత విద్యార్థులే మరో పదిమంది వరకూ వచ్చి వీరి స్నేహం చూసి వారితో చేరార **ఇక చదవండి**

యూరా విధిగా " కలేజ వసి అవుతోంది. అనిల్ సంపన్నుడు ఖర్చు చేసేవాడూ అయినా అధికారదాహం లేదతనికి. కానీ మైఖేల్కి ఆ అలవాటు ఉంది. కాలేజిలో ప్రతివిషయంలో, ప్రతిఒక్కరి విషయంలో మంచి చెడ్డలు ఏవి జరిగినా, చూసినా, అన్నింట్లో తలదూరస్తుంటాడు. ఒకందుకు ప్రిన్సిపాల్ అతన్ని ఆ విషయంలో మెచ్చుకుంటూనే ఉంటాడు. బాధ్యతగల కమాండింగ్ ఉన్న విద్యార్థి మైఖేల్ అంటూ కాలేజిలో మరోగ్రూపు పేర్లు ఐదుగురితో కాక, మరో పదిమందికలిసి ఓ పల్లరి అల్లరి గ్రూపుగా ఏర్పడ్డారు. దాని లీడరు సుశీల్. ఆ పదిమందీ కలసి కాలేజిలో ఏదోరకం అల్లర్లు సృష్టించడం, ఆడపిల్లల్ని ఆటపటించడం కోలికే రాదుగాని ఊహని కలవాలి, ఊహతో స్నేహం చేసుకోవాలి, ఊహతో మాట్లాడాలి, అన్న తపనతో ఆమె వెంటపడుతూంటాడు. అది ఆమెకు నచ్చదు. సుశీల్ గ్రూపువారంతా ఎంట్రెన్స్ రాసియి ఎమ్.బి.ఏలో సీటు సంపాదించుకొని పై కాలేజిల నుండి వచ్చి ఈ కాలేజిలో చేరిన కొత్తవేరే! అనిల్ గ్రూపుతో అదే కాలేజిలో డిగ్రీ పూర్తి చేసుకుని ఎమ్బిఏలో సీటు సంపాదించుకుని వచ్చి చేరిన పాత విద్యార్థులే మరో పదిమంది వరకూ వచ్చి వీరి స్నేహం చూసి వారితో చేరారు. అంతే నివ్వంగానే కొత్త కొత్తు ప్రారంభమయి సాగిపోతున్న సుశీల్ ప్రవర్తన మైఖేల్కి నచ్చక కాలు దువ్వుతూంటేవాడు అప్పుడప్పుడు. సుశీల్కి ఆవేశం కోపం ఉద్రేకం ఎక్కువ మైఖేల్కి అధికార దాహం ఎక్కువ. అందువల్ల ఊహ తన ప్రాణస్నేహితుడు అనిల్కి లవ్వర్ అయినందువల్ల అనిల్ ఏమీ అనకున్నా సుశీల్కి, మైఖేల్ మాత్రం పొరాడేవాడు ఆమెతో నీకేం స్నేహం పో పో అంటూ దానికి సుశీల్ మరింత పట్టుదలగా ఊహని పలకరించేవాడు. అరోజు ప్రిన్సిపాల్ స్టూడెంట్స్ అందరినీ ఏకమొత్తంగా హాజరుపరిచి హాలులో ఈ కాలేజి బాగోగులకు, మంచి చెడ్డలు చూసుకునేందుకు ఓ బాధ్యతగల విద్యార్థి అవసరం. అందుకని మైఖేల్ని నేను సజెస్ట్ చేస్తూ లీడరికి పేస్ ఇవ్వాలనుకుంటున్నాను. మీ కాలేజి పిల్లలందరి బాధ్యతలు మంచి చెడ్డలు చూసుకోవడం కోసం, పట్టించుకోవడం కోసమే విద్యార్థులకు ఓ లీడర్ అవసరం! అది అతనయితే చేయగలడు తీర్చగలడు అనే నమ్మకం నాకుంది కనుక. ఈ నిర్ణయం తీసుకున్నాను. ఏమంటారు మీరంతా? అన్నారు. అందరు ఆయన నిర్ణయానికి ఓ.కే సార్ అన్నారు. హర్షించారు. ప్రశంసించారు. కాని సుశీల్ గ్రూపు వారంతా, ఆ పని మా ఇద్దరు అదే సుశీల్ కూడా చేయగలడు

**డైలీ సీరియల్-36**

అవట్టమేదో పేదికే కట్టింది. అంటూ అరిచాడు. ప్రిన్సిపాల్ ఆలోచించి ఇరుపార్టీలు ఏర్పడటం వలన తగాదాలకు చోటు ఉంటుంది. రెండుపార్టీలు కలిసికట్టుగా ఉండేదే కాలేజిలో ప్రశాంతత, విద్యా ఏ ఆటంకం లేకుండా సాగటం, జరుగుతుంది. అయితే అవి నిరుద్యమ్యంగా సాగాలని ఆశిస్తూ నేను ఓ ఆలోచన చేసాను. మీ రెండు పార్టీలు కలసి పని చేయాలి. కలిసికట్టుగా ఉండాలి. అందుకనే మైఖేల్ మొదటి లీడర్గాను సుశీల్ రెండవ లీడర్గాను ఉంటే, ఈ కాలేజి, ఈ విద్యార్థుల మంచి చెడ్డలు, బాధ్యతలు, ఫంక్షన్స్ విషయాలు, అన్నీ బాధ్యతగా చూసుకోవాలని ఆదేశిస్తూ



## చిన్నారిలోకం

నా పట్ల మా ఇల్లాలి పట్ల రాజుకు ఎంతో అభిమానం కలిగింది. దాంతో నన్ను తనకు పౌరాణికుడుగా నియమించుకున్నాడు రాజు. రాజుగారి అభిమానాన్ని చూసి, మిగతా వాళ్లు కూడా నాపట్ల భక్తి శ్రద్ధలతో మెలగసాగారు. పురాణ పఠనానికీ, వ్రతాలు చేయించడానికి నన్నే పిలవసాగారు. ప్రొద్దుటింది సాయంత్రం దాకా ఎడతెరిపి లేకుండా పనులు జనం మాఇంటి వద్ద నా కోసం ఎదురు చూసి చూసి తిరిగి వెళ్ళి పోయిన రోజులు కూడా ఉన్నాయి. సత్యనారాయణ వ్రతం చేయించడం దగ్గరనుండీ, భాగవత పారాయణం దాకా నన్నే పిలవసాగారు. పెట్టిస్తుంటి మూలాన నా ఆదాయం బాగా పెరిగింది. ఒక్క నిమిషం తీరిక లేకపోయినా, ఎక్కడున్నా సరే, ప్రొద్దునా-సాయంత్రం ఇంటికి చేరుకొని నేనే ఆవు పాలు పితికే వాణ్ణి. కాని మెలమెల్లగా నాలో ధన కాంక్ష పెరగసాగింది. ఒక రోజున ప్రొద్దునా సాయంత్రం ఈ పాలు పితకడమనే జంజాటంతో నా సమయం వ్యర్థమయిపోతున్నది. ఈ కాస్సేపు కూడా రాజు దగ్గర ఉంటే, రాజు సంతోషపడతాడు. నాకు ఇంకో నాలుగు రూపాయల ముడతాయి అని అనుకున్నాను. నిజంగానే ఆ రోజుల్లోనేనంటే ప్రాణాలు వదిలేవారు రాజుగారు. నేను రావడంగరు వెళ్లడం ఆలస్యమయితే, పల్లకీ పంపించేవారు. అలయితే నేను మంచి బ్రాహ్మణ్ణి కావడంతో, రోజూ కాలినడకనే రాజుగారి దగ్గరకు వెళ్ళేవాణ్ణి. ఈ గొడవల్లో నేను ఒక రోజున ఆవు సంరక్షణకు, దానికి చాకిరి చేయడానికి ఒక గొల్లవాణ్ణి నౌకరుగా పెట్టుకుందామని నిశ్చయం చేసుకున్నారు. మరునటి రోజు కాల కృత్యాలు ముగించుకొని, జపం సంధ్య చేసుకొని రాజాంతఃపురం వెళ్ళాను. ఇంతలో గొల్లవాడు మా ఇంటికి వెళ్ళి పాలు పితకడానికి గిన్నె చేతిలోకి తీసుకున్నాడు. వాడి చేతిలో గిన్నె చేసి ఆవు కోపం పట్టలేక పోయింది.

రక్షించాడు.

ప్రసంక్షణకు, దానికి బాకీరీ లేసేందుకు

పోసడానికి గుంజుతాడుకూడా విప్పనివ్వలేదు. ....

# విజేతమాట

.మనుష్యులకు తమ తమ అవసరాలు గుర్తుంటాయేగానీ తమ సామర్థ్యాలు గుర్తుండవు.

# దీపావళి

## డిప్రెషన్

ఒక్కోసారి వృన్నట్లుండి ..దోళనగా అనిపిస్తూ ఉం..ంది. ముఖ్యంగా సమస్యలె..క్కానే వారికికుటుంబ..స్యలకు దూరంగా వుంతే ..కి మూడ్ తరచూ మారు..ంటుంది. పరిస్థితులు బాగు..ప్రదు ఆనందంగా.. బాగాల..దు విచారంగా వుండడం ..మూ లే. కానీ • చిన్న ..యాలకే స్పందిం చడం. ..గా బాధపడడం ఆలోచిం..ల్సిన విషయం. ప్రతి వంద ..దిలో కనుండి 10 మంది ..మైన డిప్రెషన్ తో బాధప..రని అంచనా. అలాగేవంద ..ది లో ఒకరు తెలియని భ..ం దోళనలకు ..వుతుంటా రని పరిశీలనలో ..ంది. ఇందుకు కారణాలు ..అవి ఖచ్చితంగా చెప్పలేక..నా పలు జీవరసాయనిక, ..సరమైన,పర్యావరణ జపం ..మైత అంశాలు కారణమై ..రాయని భావిస్తున్నారు.

## ..లా చేయండి......

..రటికాయలు నిల్వ ..లంటే కాయలను ఒక ..గిన్నెలో వేసి అవి ..నిగేంత వరకూ నీరు పోయండి. ..రాడాలనుకున్నపుడు ..యటికి తీసి కూర వండుకోండి.

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

ఎంబిఏ చదువుతున్న స్టూడెంట్సు అంతా సరదాగా గడుపుతుంటారు. వారిలో మైకేల్‌కు అధికారదాహం ఎక్కువ.అన్నిపనుల్లో తాముండాలంటాడు. అన్నివిషయాల్లో జోక్యం చేసుకుం టాడు. కాలేజికి ఏకగ్రీవంగా లీడర్‌గా ఎన్నికవుతాడు. ప్రిన్సిపాల్ ఎన్నికలులేకుండా మైకేల్ పేరును ప్రకటిస్తారు... ఇక చదవండి

మీ రెండు పార్టీలు కలిసి పనిచెయాలి. కలిసికట్టుగా వుండాలి. అందుకని మైఖేల్ మొదట లీడర్ గాను, సుశీల్ రెండవలీడర్‌గాను ఉండి, ఈకాలేజి ఈవిద్యార్థులమంచి చెడ్డలు, బాధ్యతలు, ఫంక్షన్లు అన్ని విషయాలు బాధ్యతగా చూసుకోవాలని ఆదేశిస్తూ నిర్ణయించడం జరిగింది.దీనికి మీకందరికి ఒప్పందమేనా?'అంటూ అడిగారు. ఓ నిమిషం వాళ్లలో వాళ్ళు సుశీల్ గ్రూపు వాళ్ల గొణుక్కున్నా, ఆలోచించుకొని , 'సరేసార్ మీ ఇష్టం' అన్నారు. మొత్తానికి ఫంక్షన్ల గొడవలు, హంగామాలు, లేకుండానే లీడర్‌షిప్‌లు అంటగట్టి ప్రశాంతంగా కాలేజి విద్యార్థుల బాధ్యతలు అప్పగించారు ప్రిన్సిపాల్.అందరూ ఆనందం వ్యక్తం చేసిఎవరిక్లాసులకివాళ్ళువెళ్ళిపోయారు.

క్లాసులో మైఖేల్‌ని అందరూ అభినందించారు. మైఖేల్‌కి అసలే అధికారదాహం ఎక్కువ. పదవి పట్టం వచ్చేసరికి అతనిలో చెప్పలే నంత ఆనందం కలిగింది.

అనిల్ అన్నాడు నవ్వుతూ... 'హారె వ్వా.. క్యాబాత్‌హై! మీ నాన్నగారు జోసెఫ్‌గారు కార్మికుల లీడర్. నువ్వు ఈ కాలేజి లీడర్‌వి. లీడర్‌షిప్ మీ వంశపారంపర్యం అన్నమాట!'

'అలాంటిదేం లేదుకానీ... ఓరేయ్ నీకెన్నిసార్లు చెప్పాలిరా, మానాన్న పేరు జోసెఫ్ కాదు.. యూసఫ్ అని... అయినా జోసెఫే అంటావేరా లవడా..' నవ్వుతూ అడిగాడు.

'అవ్వనసుకో... యూసఫ్ అంటం మర్చిపోతరా జోసెఫ్ ..అనడం అలవాటై పోయింది. ఇకనుంచి జోసెఫే అంటా నే. యూసఫ్ అనను సరేనా? అరెరే మళ్ళీ ...ది... ఇకపై యూసఫ్ అంటాలేరా ..సరేనా? ' అంటూ మళ్ళీ నవ్వుతూ నమూదాన మిచ్చాడు అనిల్.

మైకేల్‌కి పేర్లు మార్చిపిలిచినా పలికే వాణ్ణిఇష్టం వుంతదం.కాన్త ముక్కుసూటి మనిషి. పిప్పమ్మ పాలో అవుతాడు. క్లాస్ అవర్స్ అవగానే అందరూ బయటికి వచ్చారు.

క్లాస్పను సరదా గా • కాలేజి ఆవరణలో గడిపి, కబుర్లు చెప్పుకుని, ఎవరికి వారు 'బై.. బై'లు చెప్పుకుని విడిపోయారు. గేటు దగ తలకి రాగానే ఊహాని సుశీల్ కలిసి'ఇంటివరకూడ్రాప్ చేయనా?' అంటూ అడిగాడు.

### డైలీ సీరియల్ -37

'నోథాంక్స్' అంటూ ఊహ సాగిపోయింది ముందుకు. అయినా సుశీ ల్ వెంటవచ్చాడు బైకుతో. అది చూసి అనిల్ ఊహాదగ్గరకు బైక్‌తో వచ్చి 'రా..ఊహా... ' అంటూ ఎక్కించుకొని , ఒకసారి సుశీల్ వంక కోపంగాచూసి 'బై' అంటూ విష్‌చేసి మరీ ఆమెతో ముందుకు కదిలిపోయారు.

సుశీల్ అనిల్‌మీద కసిగా ఓ చూపు విసిరి కాలువేలకేసి కొశాడు. 'నీ అం తు చూసా! ... నా సంగతి తెలిసేలా చేస్తా! నేనేంటో విరూపిస్తా.. ఫౌజుకొట్టే వాయాలా!...' అంటూ తిట్టుకొని సాగిపోయాడు అక్కడినుండి.

* * *(సశేషం)

## నా గోమాత

నిజంగానే ఆరోజుల్లో ..సంస్థానంలో రాజుగారు

### చిన్నారిలోకం

ప్రాణాలు వదిలేవారు. నేను రాచనగరు వెళ్లడం ఆలస్యమయితే, పల్లకీ పంపించేవారు. అయితే నేను మొండి బ్రాహ్మణ్ణి కావడంతో రోజూ కాలినడకనే రాజుగారి దగ్గరకు వెళ్లేవాణ్ణి.

ఈ గొడవల్లో నేను ఒకరోజున ఆవు సంరక్షణకు. దానికి చాకిరీ చేసేందుకు ..ఒకగొల్లవాణ్ణి నౌకరుగా పెట్టుకుందామనుకొని నిశ్చయం చేసుకున్నాను.

మరుసటిరోజు కాలకృత్యాలు ముగించుకొని, జపం సంధ్యచేసుకుని రాజంతఃపురం వెళ్లాను. ఇంతలో మా గొల్లవాడు మా ఇంటికి వెళ్లి పాలు పితకడానికి గిన్నెచేతిలో తీసుకున్నాడు. వాడిచేతిలో గిన్నెచూసి ఆవు కోపం పట్టలేకపోయింది. తాడు తెంచుకొని, ఒక్కదూకుదూకి, ఆ గొల్లవాణ్ణి గొడకు నెట్టి, కొమ్ములతోపొడవసాగింది. అది చూసి మా ఆవిడ పెద్దగా కేకలు వేయడం మొదలుపెట్టింది. ఆ కేకలు అరుపులు విని పొరుగింటి జవాభాయి వచ్చి ఆ గొల్లవాణ్ణి రక్షించాడు.

కొంతసేపటికి మా ఆవిడ పాలు పితుకుదామని వెళ్లింది. అవు ఆమెనుకూడా తన్ని కిందకు పడవేసింది.'అవు పాలుపితకనియ్యడం లేదు. మీరే వచ్చి పాలు పితికిపొండని' నాకు కబురు పెట్టింది.అయితే నేను ఆ సమయంలో ఉన్నతాసనం మీద కూర్చొని పురాణకాలక్షేపం చేస్తున్నాను. రాజుగారి సమక్షంలోవచ్చిన ఈ కబురు నాకు బాధకలిగించింది. అవమానమని పించింది. 'పితకనివ్వకపోతే పోని. ఏం ఫర్వాలేదు. తనంతట అదే పితకనిస్తుంది. నేను ఇపుడు రాలేను.' అని కబురు తెచ్చినవాణ్ణి తప్పి పంపేశాను. ఆ అవు ఇంకొకరిని పాలుపితకనిస్తుందా? ఏం? మేతకు అడవికి పోవడానికి గుంజలాడుకూడా విప్పనివ్వలేదు. ...

# విజేతమాట

...న ప్రత్యర్థి కష్టాలలో వున్నపుడు
నవ్వగల, సుఖాలలోవున్నపుడు
ఏడ్వగల జంతువు - మానవుడు

...వ్వలేదని పేర్కొన్నారు. మేధా ...లో పాల్గొన్నట్లు తెలిపారు. ...ట్లు ఒప్పుకున్నారు. అయితే ...లిగింతే ఎలాంటి వివాదమూ,

...సాయంత్రం ఆరు గంటలకు ... పాట్కర్ మాటిదే శాంతియుత ...ందని పేర్కొన్నారు. అయితే ...ంధంలేని తెహెల్కా కుంభ ...ంగ్ న్యాయమూర్తిని ప్రధాన ...ని వ్యాఖ్యానించారు. ...యస్థానం తెలిగ్గానే తీసుకుంది. ... ధర్నా నిర్వహించడం కోర్టు ... పరాశర్ పిటిషన్‌లో కిట్లువర్ష ...తరాయం కలిగించారని కానీ, ...షన్ న్యాయస్థానం కొట్టేసింది. ...ఖలు చేసిన అఫిడవిట్‌లో ... న్యాయస్థానం చర్చించింది. ...తమైజరిగింది తప్ప అంతకు ... ఏ న్యాయమూర్తికి వ్యక్తిగత ... కూడా పాట్కర్ చెప్పారు. ... ఆమెపై తమపరిదర్యలను ... తెహెల్కా వంటి అంశాలను ...క్ష విధించింది. ఇప్పటికీ ఈ

## ఇలా చేయండి

...ర్‌వాక్‌లో వుంచే పూలు ...ఎక్కువకాలం తాజాగా ...ండాలంటే ఫ్లవర్‌వాజ్‌లో ...వ నీళ్లలో సగం డిస్ప్రిన్ ...ాత్రవేయండి. పూలు ...ఎక్కువకాలం తాజాగా వుంటాయి.

# 'మిస్టరీ'


జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
కాలేజీలో ఎన్నికలు వివాదాలులేకుండా మైకేల్‌ను ఫస్ట్‌లీడర్‌గా, సునీల్‌ను సెకండ్ లీడర్‌గా అందరి బాధ్యతలు నిర్వహించమని ప్రిన్సిపాల్ చెప్పారు. అప్రకారంగా నడుచుకుంటూంటారు. ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... ఇక చదవండి

ఆరోజు కాలేజీలాస్టుఅవర్సులో స్టూడెంట్స్ అంతా కలిసి సరదాగా పిక్నిక్‌కి వెళ్లిరావాలని ప్లాన్ చేసుకున్నారు. అదేమాట ఒకరికొకరుగా అందరి నోటా వెళ్ళి అందరి చెవుల్లోనూ పడిం ది. అందరూ కలిసి ఒకేచోట సుమి గూడి సమావేశమై పిక్నిక్‌కి వెళదా మంటే వాళ్లాం అనుకున్నారు. అనిల్ 'ముందు ఈ విషయం ప్రిన్సిపాల్ గారి ముందు ఉంచి పర్మిషన్ తీసుకోవా లిగా' అన్నాడు అందరిని ఉద్దేశించి.

'అవును పర్మిషన్ తీసుకోవాలి. ... మీ అందరితరుపునా మాట్లాడి అది నేతిస్తాగా! ఇంతకీ ఎక్కడికెళదామని మీ అందరి అభిప్రాయం?' మైకేల్ అన్నాడు.

'ఎక్కడికో అక్కడికి..' ప్రవీణ్ అన్నాడు.

'అలా అంటేకుదరదు.. ముందు ప్లేసుకూడా ఆలోచించుకుని నిర్ణ యించుకోండి.ఆ తర్వాతే ప్రిన్సిపాల్ గారి ముందువిషయం ఉంచి పర్మిషన్ అడుగుదాము..' మైకేల్ చెప్పాడు.

'అదీ నిజమే ... ఎక్కడికి వెళ్ళ న్నామో అయనకి చెప్పాలికదా! ఆ పిక్నిక్ స్పాట్ ఏదో ఎక్కడో కూడా ప్లాన్‌చేసుకుందాం!ఆ తర్వాతే పర్మి షన్!' అంటూ ఊహ అంది.

అందరూ కలిసితో ఒక ప్రదేశాన్ని చెప్పసాగారు.ఇదికాదనివాళ్లు, అది కాదనివాళ్లు ఇలాచాలాసేపు తన్నుకు లాడుకున్నారు ఆలోచనలతో. ఆఖరికి ఒక స్పాట్ ఎన్నుకు న్నారు. అందరికీ అదినచ్చింది. 'సరే' అంటే సరేఅనుకున్నారు. ఆ సాయంకాల మే కొంతమంది ప్రిన్సిపాల్ ముందు కు వెళ్లి విషయం చెప్పారు.

'సరదాగా కాలేజీ తరుపున స్టూడెం ట్స్ అంతా కలిసి పిక్నిక్‌కి వెళ్లి ఎంజాయ్ చేసివస్తాము' అంటూ అడిగారు కోరసగా.

'ఎవరో ఒకరు విషయం చెప్పండి అర్థమయ్యేలా!అంతేకాని అందరూ కల్సి సినిమా పాటల్లో కోరస్‌లాగా అరవకండి శృతికలిపి' అంటూ ప్రిన్సిపాల్ విసుక్కున్నారు. అపుడు సునీల్ ముందు కొచ్చివిషయం వివరించారు. దానికి మైకేల్ వంత పాడాడు.

అంతా విని ప్రిన్సిపాల్ అనం తరంగా 'అయితే మీస్టూడెంట్స్ లో అన్నిగ్రూపులవారూ కలసి వున్నట్లే నా? ఏగొడవలూ మీలోమీకు లేవు కదా?' అంటూ అడిగారు.

'అందుకే కదా సార్, అందరం కలిసే వెళ్లామంటున్నది. మాలో

**డైలీ సీరియల్ -38**

మాకు ఏతేడాలూ లేవు. ఉన్నవి రెం డే రెండుగ్రూపులు. దానిని మీరే కలుపుతూమొదటిలీడర్, రెండవ లీడర్ అంటూ అథారిటీలు ఇచ్చి మరీ ఒకటి చేసారు. మాలో మాకు స్నేహభావాలే తప్ప మరే గొడవలూ లేవు సార్...' అంటూ అనిల్ చెప్పాడు.

అయితే సరే! అలాగే వెళ్ళిరండి. ఒకటి మాత్రం చెప్తున్నా.. అందరూ వినండి ... మైకేల్, సునీల్ మిమ్మ ల్ని అక్కడ మానిటరింగ్ చేస్తారు. వాళ్లఅదుపుఆజ్ఞల్లోవాళ్లమాటవిం టూ మీరునడుచుకోవాలి. అంతే కానిమీఇష్టంవచ్చినట్లు మిరు బిహే వ్ చేయకూడదు. అక్కడ అమ్మా యిలూ,అబ్బాయిలూ మీరంతా సెపరేట్‌గా మసలాలి.

(సశేషం)

## నా గోమాత

### చిన్నారిలోకం

అవు ఇంకొకరిని పాలుపితకనిస్తుందా? ఏం? మేతకు అడవికి పోవడానికి గుంజలాయు కూడా విప్ప నివ్వలేదు. ... ఆదికోపంతో ఊగిపోతున్నది. నేను ఇల్లు చేరుకున్నాను. అవు నన్ను చూసి, తన బలమంతా ఉపయోగించి, గుంజలాయుతెంపుకున్నది.'నీకు ఇప్పుడు రాజాగారి ఆదరసత్కారాలు కావాలికదా! నా అవసరం లేదుకదా! ఇక నాదోవన నేను వెళ్లిపోతాను.' అన్నట్లుగా అవు ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయింది. నడిచి నట్లుగా నడిచి, పరుగు లంకించుకున్నది.

దీని వెంట వెళ్లకపోతే, ఇది మళ్ళీచేతికి చిక్క దని అనుకున్నాను. అనుకొని వెంటనే చేతిలో పుస్తక పురాణగ్రంథం వసారాలో పెట్టి అవు వెంట పరుగెత్తసాగాను. ముందు అవు వెనకాల నేను. పరిగెత్తి పరిగెత్తి నాకు ఆయాసం వచ్చింది.

నేను అలసిపోయాను. నేను పెద్దగా అరిచాను 'ఓ పెద్ది, ఓ తల్లీ, గోమాతా, అమ్మా !కాస్త ఆగుతల్లీ. నేను నీ వెనకాలే వస్తున్నాను.'

నా అరుపులు విని అవు ఆగిపోయింది. నేను దాని దగ్గరకు పోయి అమ్మా, గోమాతా! ఇలా కోపగించుకుని పారిపోతే ఎలా చెప్పుతల్లీ! ఒక్కసారి పాలుపితకడానికి రాకపోతే ఇంతకోపమా? అనిఅని అన్నాను.

అవు కొంతసేపటి నిదానంగా ఇంటి వైపు నడిచింది. రాత్రి 12 గంటలకు ఇల్లుచేరుకుని,నేను భోజనం చేశాను. కానీ ఆరాత్రి అవు అమృతాన్నిమించిన తియ్యటి పాలుఇచ్చింది. ఆరోజు తరువాత ఎటువంటి పనివచ్చినా సరే, అన్నివసూలూ వదిలిపెట్టి పాలు పితికే బాధ్యత నాది అని నిర్ణయం చేసుకున్నాను. నేను గొప్పరాజునయినా , చివరకు ఇంద్రుణ్ణయినా సరే, ఈ అవుకు సమస్తమయిన సేవలునేనే చేస్తానని ఒట్టుపెట్టుకున్నాను.

మా అవు రూప-గుణ సౌందర్యం నలువైపులా పాకిపోయింది.దానికి పాలిగా నిలబడగలిగే అవు మొత్తం మీద మహాప్రాంతంలోనే లేదు. రాజాగారి కొట్టంలోకూడా అటువంటి అవులేదు. మా అవు రాజాగారి కొట్టంలో వుండాలని రాజాగారు ఆశించారు. 'అయ్యాతమరు ఈ అవును మాకు ఇచ్చేస్తే.(సశేషం)

## విజేతమాట

**కాలిలో ముల్లు గుచ్చుకున్నదని చింతపద్దు - కంటిలో గుచ్చుకోలేదని సంతోషించు.**

...లా వుంటారు. ఎప్పుడూ జీవితం
...ది మిగిలిన భాగమంతా సోక్
...మాపుం టుంది. మంట ఎక్కడ
...కునేసరికి జీవితాలుగడిచి. పెదిని

...లు గుర్తొస్తాయి. చిన్న చిన్న పర
...గలిగితే పెద్ద పెద్ద ఆనందా లు
...హిదా లేదా హిట్ యిస్. అ
...వుంటుంది. అరోజుకి వాళ్లే
..., అక్కా పాపా జీ కోసం, పట్టు
...పేడి యూ కోసం, ఫాలోల కో
...రెండో ఆభరణాల సెట కోసం

...ల్లాగా మెరిసే అందరి లోనూ
... పరదా. ఆ చిన్న పరదాని
...కంగా కనిపించజేసే పెరవులు.
... మూడునంతులూ ఎదురు
...జీవితమంతాకదా వాయికే
...స్వం అవి అమర్చాలి నుండి

...ల్నాళ్లు ఎలక్షన్ పరదా. మరో
...న్న. మరో వెల క్రోకెట్ పరదా.
...స్తైం బయటలో పరిక్షపాళ్లలో
...మిపేవర్లయికేవస్తేళ్ళయినా
...పరదాలమయం. దాని వెని
...టారు. ప్యాకెంట్ షైపే రాలా
... చిన్నపరదాలు బాగానే
...రదాలు ఆనందాలు మనకే
...రుంటాయి. జీవితం నిండా

**- వి. వీరలక్ష్మి**

## 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
కాలేజీలో ఎన్నికలు వివాదాలులేకుండా మైకేల్‌నుప్రెసిడెంట్‌గా, సునీల్‌ను సెకండ్ లీడర్‌గా అందరి బాధ్యతలు నిర్వహించమని ప్రిన్సిపాల్ చెప్పారు. ఆప్రకారంగా నడుచుకుంటూంటారు. ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... ఇక చదవండి

**మీ**కిష్టంవచ్చినట్లుమీరు బిహేవ్ చేయకూడదు.అక్కడ అమ్మాయి లూ, అబ్బాయిలూ మీరంతా సెపరే ట్‌గా మసిలాలి. కలిసిమెలసి తిరగ టాలు, పుంతకాలు వాకిష్టం వుంద రు. అలా మీరు బిహేవ్ చేసినట్లు నాకుతెలిసిందా.మీరువల్లాక నస్పె న్షన్‌చేసేస్తాను.మిమ్మల్ని! తెలిసిం దా?!..అంటూ హెచ్చరించారు.

'అలాగే సార్, మీరుచెప్పినట్లే చేస్తాం..' అంటూ అంతా హామీ ఇచ్చారు.

మైకేల్, సునీల్ నే చెప్పింది విన్నారుగా! బాధ్యతంతా మీదే అలా అయితేనే వెళ్లండి! ఏమంటా రు?' అంటూ ప్రిన్సిపాల్ అడగగానే 'సరేసార్..మేము జాగ్రత్తగా చూసు కుంటాము.మీకుకానిమన కాలేజీకి కానీ, బ్యాడ్‌నేమ్ రానివ్వము' అంటూ హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ 'సరే వెళ్లరండి!' అని అనటంతో అందరూ ఆనందంగా అక్కడినుండి కదిలారు బయటికి.

అందరూ సరదాగా పిక్నిక్ బస్సు ని బ్యానర్‌లతో అలంకరించి బస్సె క్కారు. స్పాట్‌ని చేరేవరకూకూడా అందరూ సరదాగా ఆటలు, పాట లు, క్విజ్‌లు, అంతాక్షరాలు, ఇలాంటి సరదాలు వేసుకున్నారు. గంటల ప్రయాణం నిమిషాల నిమి షాల ప్రయాణంగా జరిగి మొత్తానికి స్పాట్‌చేరుకున్నారు.అందరూ ఎవరి బ్యాగ్‌లతో వాళ్లు దిగారు. ముందు గా ఒకస్థేసుచూసుకున్నారు. కూ ర్చోవటానికి తినడానికి వస్తువులు బరువులను అక్కడ వుంచటానికి. మొదట కాస్సేపు అక్కడ కూర్చున్న తర్వాతజట్లుజట్లుగా గుంపు గుంపు లుగా నలుగురూ నాలుగు దిక్కుల ను చూసేపంకతో అటూఇటూ వెళ్ళిపోయారు. స్వప్న, రోజా, సుర లతో... ఊహ అంది.. 'రాణీకూడా వస్తే బాగుంటేదికదా!' అంటూ.

'అవునుమరో. పాపం వాళ్లమ్మగారికి అస్సలుబాగుండలేదుకదా! లేవలేక పోతున్నారాయె.మంచం మీద నుం చి! అది అలాంటప్పుడు ఈ సమ యంలోఆవిడ్నివదిలిఎలా రాగలదు పాపం?' రోజా అంది

'అవునే రోజా.. నువ్వు రాణి ఇంటి పక్కనేవుంటావుకదా, వాళ్ళమ్మ గా రు దానితో గొడవపడే రోగం తెచ్చు కున్నారట్ట కదా!అదినిజమేనా? అస లేం జరిగిందే?' ఊహ అడిగింది రోజాని

'ఏముంది అదితన ప్రేమ విష యంఆదేమైకేల్‌ను ప్రేమించినట్లు పెళ్లి చేసుకోవాలనుకున్నట్లుగాను చెప్పింది... అవిడ తన తమ్ముడి నిచ్చి దానికి కట్టబెట్టాలని చూస్తోం దట.అందుకే అది కంగారుపడి అస

**డైలీ సీరియల్ -39**

లు విషయం చెప్పేసింది. ..' అం టూంటే మధ్యలో కలుగజేసుకొని స్వప్న-చెప్పంగానేఆవిడ రెచ్చిపోయి అరిచిందా? కొట్టిందా? అంతలా రోగంతెచ్చుకుని మంచం పడిపోవ డానికి?' అంది

'అంతపనీ చేసింది. రెచ్చిపోయి అరవడమేకాదు రెండు తగిలించిం దటకూడా...అతనుకులంవేరు. మ నకులంవేరు.పైగాఅతనితండ్రిది మరో కులం,ముస్లింఅతను. అతనే క్రిస్టియన్‌కుర్రాడు దొరికితే వదిలే యు లేకతనింట్లో ఆశ్రయం ఇచ్చి కొడుకులా పెంచుకున్నారు అక్కడి కి వాళ్ళిద్దరివీ రెండుకులాలు. దాని కి తోడు నీది మూడోకులంగా వాళ్ళింటో కోడలిగా వెళతావా? సిగ్గులేదూ అంటూ కొట్టిందట కూడా... **(సశేషం)**

## నా గోమాత

...ఊ సౌందర్యం సలువైపులా
...రాదేగా నిలబడగలిగే అవు
...తంలోనే లేదు. రాజుగారి
... అవులేదు. మా అవు
...రారు. 'అయ్యోతమును ఈ
...ది. తమ లాంటి బ్రాహ్మణి
... ఒకరోజున రాజుగారువాలో


...? నేను వారి మాటను
... రాజుగారు వెంటనే 'ఈ
.... అవును తెచ్చి మన

...తుందా? అది నా దగ్గరే
... లాక్కువి పోదామని

విశ్వప్రయత్నంచేసారు. కాని అవును ఒక అడుగు కూడా కదల్చలేకపోయారు. దాంతో వాళ్లు వస్త్రికట్టేసారు. మా అవితను ఇంట్లోనుంచి శైలుకు తీసుకొని వచ్చి ఇంటికి రాజుగారి తాళం వేశారు. మమ్ములను జైలుకు పంపారు. అవు మా వెంట వచ్చింది. జైల్లో బంధించిన తరువాత అవును రాజనగరి వైపు తీసుకుని వెళ్లడానికి ప్రయత్నంచేసారు. కాని దాన్ని అక్కడినుండి అంగుళం మేర కదిల్చేశక్తి ఎవరికుంది?

ఇక చివరకు రాజే అవుదగ్గరకు వచ్చాడు. అవును రాజనగరుకు తీసుకుపోవడానికి ఎన్నెన్నో ప్రయత్నాలు చేసారు. కాని అవు అక్కడినుండి కదిల్తేనా? అందర్ని కొమ్ములతో పొడుస్తూనే వుంది.

చివరకు రాజుకు విసుగుపుట్టింది. **(సశేషం)**



# విజేతమాట

జయాలకు కృంగిపోకూడదు.
సుప్రపంచంలో వున్న ఏ వస్తువూ
ాలలో మొదటిసారే విజయవంతం
లేదని సత్యాన్ని గుర్తించండి.

## తలైన
## ణులు

అత్యున్నత
ంపాగనతొలి

- ప్రధాని

- ప్రధాని

- ప్రధాని

- ప్రెసిడెంట్

- రిపబ్లిక్

- ప్రధాని

- ప్రధాని

-ప్రధాని

- ప్రధాని

- ప్రధాని

# దీపావళి

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
కాలేజీలో ఎన్నికలు పక్షిరాలులేకుండా మైకేల్‌నుఫస్ట్‌లీడర్‌గా, సునీల్‌ను, సెకండ్ లీడర్‌గా అందరి బాధ్యతలు నిర్వహించమని ప్రిన్సిపాల్ చెప్పారు. అప్రకారంగా నడుచుకుంటూంటారు. ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... ఇక చదవండి

క్రిస్టియన్‌కుర్రాడు దొరికితే వదిలేయ లేకతనింట్లో ఆశ్రయం ఇచ్చి కొడుకులా పెంచుకున్నారు అక్కడికి వాళ్ళిద్దరిపి రెండుకులాలు. దానికి తోడు వీరి మూడోకులంగా వాళ్ళింటో కోడలిగా వెళతావా? సిగ్గులేదూ అంటూ కొట్టిందట కూడా..

'చెట్టంత కూతురినికొట్టడం కూడానా? ఆవిడకి చేతులెలా వచ్చాయి?' సుధ అంది కోపంగా చూస్తూ

'అయితే ఆ తర్వాత ఏం జరిగిందే? కాలేజీకూడా మాన్పించిందా అందుకే అవిత! పాపం అది ఓ వారంరోజులుగా కాలేజీకి కూడా రావటం లేదు. ..' ఊహ అడిగింది.

'ఏమో ఆ సంగతయితే తెలీదు కానీ, జరిగింది ఇది... మైకేల్‌తో పెళ్ళి ఆమె కిష్టంలేక అరిచి, అరిచి, ఇది ఎదిరిస్తే - ఆవేశపడి మొత్తానికి గుండెనెప్పి తెచ్చుకుంది. ఆవిడకి తగ్గాలి. అప్పుడు అదికాలేజీకి రావాలి. అందాకా ఏ విషయాలూ తెలీవు... నేను చూడడానికి వెళ్తే కూడా వాళ్ళమ్మ నన్ను తిట్టింది.. అనుమానించింది. 'ఏం... ఆ మైకేల్ తీసులు తెచ్చావా నాకూతురికి దగ్గరకు' అని మూతి ముడుచుకుంది రోజా.

'ఆవిడన్నదీ నిజమేకదా, మామగారిది ఓ మతం, ఎంత పెంపుడు తండ్రయినా పెంచాడుగా, అల్లుడిది మతం, కూతురిది మతం. ఏం బావుంటుంది చెప్పు పెళ్లి చేసుకున్నా' స్వప్న అంది.

'ఈసంగతి మైకేల్‌కి తెలుసా?' ఊహ అడిగింది

'బావుంది..నాకేం తెలుసు అతనికి తెలుసో లేదోనని...' అంది రోజా

'పోనీలే మనకెందుకులే.. అసలే అతనోరకం మనిషి... ఒట్టి కోపిష్టి రకం..' సుధ అంది

పిల్లమాటలు ఇలా రాణీ రావం దుకు సాగిపోతున్నాయి. ఇంతలో వివేక్,పవన్,ప్రవీణ్,అనీల్ వచ్చారు. వస్తూనే, 'మొత్తానికి అరం గులు అనిపించుకున్నారు. కూర్చున్నచోటనే కూర్చుండిపోయారా కబుర్లు చెప్పుకుంటూ ఈ కబుర్ల కోసమయితే ఇక్కడిదాకా ఇంతదూరం రావటం ఎందుకు? అక్కడే ఎక్కడో క్లాసులు మానుకుని మరీకూర్చొని చెప్పుకోవచ్చుగా...' అనీల్ అన్నాడు నవ్వుతూ..

'అదేంకాదు ఏదో మాటొచ్చి అదే మాట్లాడుకుంటూ కూర్చుండిపోయాం అంతే.. అంటూ లేచింది ఊహ. అందరూ ఎవరి జంటలతో వాళ్లు అటూ ఇటూ కబురు

**డైలీ సీరియల్ -40**

చెప్పుకుంటూ మెల్లగా జారుకున్నారు. ఎంతయినా ప్రేమికులు కదా! ఒంటరితనం ప్రశాంత వాతావరణం కోరుకుంటారు. చల్లగా ఎవరికి వారు ఆ చెట్టు కిందకి ఈ చెట్టుకిందకి, పొదలచాటుకి జారుకున్నారు. వాతావరణం చాలా బావుంది. ఆకాశం మబ్బులు కమ్మివుంది. చల్లని గాలులు హాయిని గొల్పుతూ వీస్తున్నాయి. ప్రశాంతత - పైగా ఏకాంతం. అందుకే ఆ నాలుగు జంటలూ కూడా కబుర్లు చెప్పుకుంటూ - చుట్టు పరిసరాలనీ, మనుషులనీ కూడా మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు. ఎన్నడూలేనిది ఆ వాతావరణం వాళ్లని మరింత దగ్గరగా, ఒక

(సశేషం)

తీసుకుపోవడానికి
ర్లేనా? అందర్నీ
ంది.
గుపుట్టింది." ఈ
లో వుండుకునే
ం. ఆ బ్రాహ్మణ్ణే-
ర్లనీయండి" అని

ల్లో మా ఇంటికి
న్నూ వండేవారు.
, ప్రేమతో వారికి

ంది. నా దగ్గరకు


# నా గోమాత

వచ్చి పండితజీ, నీవు అడిగినంత డబ్బు ఇస్తాను. ఆ ఆవును నాకు ఇచ్చేయి. అన్నారు.

'మీరు కావాలంటే నాప్రాణాలే తీసుకోండి. కాని ఎంత డబ్బిచ్చినా, ఈ ఆవును ఇచ్చేదిలేదు.

'నామాట విను,నేను నీకు మంత్ర - తంత్రాలు నేర్పుతాను. యోగసిద్ధి కలిగిస్తాను. మోక్షానికి మార్గం సులువు చేస్తాను' ఇలా అని బాబాజీ నాకు ఎన్నో ఆశలు కల్పించారు. ప్రలోభపెట్టారు. కానీ నేను దేనికి లొంగలేదు.

దాంతో బాబాజీకి చాలా కోపం వచ్చింది. 'అలాగా.. ఆవును ఇవ్వవా? అయితే నిన్ను శపిస్తాను. నిన్ను సర్వనాశనం చేస్తాను' అని అన్నాడు (సశేషం)



# విజేతమాట

ప్రపంచమంతా రాజకీయవేత్తలు ఒక్కలాగే ఉన్నారు. వారు నదిలేని చోటకూడా వంతెన కట్టిస్తామంటారు.

# దేవాలో

## బహుళ ప్రయోజనకారి అల్లం

...ంతాలలోని ప్రజలచే
...లో 81% నీరు, 12 %
...% పీచు పదార్థం 0.9%
...సం, భాస్వరం, ఇనుప,



...చేస్తారు. తాజా అల్లం
...చేయడం లాభదాటిగా
...న, ఫూటు, ఉది దీనిలో
...యారీలో ఈ లక్షణమును
...తుంది. అల్లం, శొంఠి
...మీదనే ఆధారపడి వుంది.
...కలిగించే లక్షణం దీనిలో
...తయారీలో, ఇంకా ఇతర
...గాను వాడుతారు. తాజా
...గాపవంగానూ తయారుచేసి
...ఆహారాన్నిరుచికరంగా
...పచ్చళ్లలు, మిఠాయి
...పదార్థంనుండి తయారైన
...గా ఉపయోగపడుతాయి.
...నే పానీయంగా వాడతారు.
...వారు భోజనం తరువాత
...నే తేనె కలిపి రోజుకు
...గుతాయి. సాధారణంగా
...స్తుంది, వేడి శొంఠిని కాఫీ,
...తీలుము. తలనొప్పి
...యోగపడతాయి. ప్రజలు
...పదాలుగా అల్లం, శొంఠిని
...ల్లస్తూలు వాటు.
...హరిప్రసాద్
...నవేని

ప్రశాంతత - పైగా ఏకాంతం. అందుకే ఆ నాలుగు జంటలూ కూడా కబుర్లు చెప్పుకుంటూ - చుట్టూ పరిసరాలనీ, ఘనములని కూడా మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు. ఎవ్వరూలేనిది ఆ వాతావరణం వాళ్లని మరింత దగ్గరగా, ఒకరికొకరు అనుకొనేలా, గిలిగిం తలు పెడ్తూ ఒకరి కౌగిలిలో ఒకరు ఒదిగి పోయేలా, చేసింది. ఆ గువ్వల జంటలను చూస్తే గువ్వపిల్లలకే అసూయ కలిగేలా వుంది.

సరిగ్గా అటువంటి సమయంలోనే మైకేల్ అటుగా వచ్చాడు. అనిల్ ఊహలని ముందుగా చూసాడు. 'ఏమ్ అనిల్, అనిల్ నిన్నే. ఏం చేస్తున్నావు అక్కడ? ఇలారా బ య్ ఎ ట్ క్ !' అం టూ అరిచాడుకోపంగా...

అనిల్ వినిపించుకోలేదు. ఏనేస్థితిలో లేడుకూడా... 'ఏయ్ అనిల్ నిన్నే.' అంటూ అమాంతం వచ్చి కాలర్‌పుచ్చుకొని వెనక్కి లాగాడు. ముందు అనిల్ నిర్ఘాంత పోయాడు ఊహ సిగ్గుతో వచ్చి పోయింది.తలదించుకొని వాటుగ ముగులు వెనక్కిపోయింది. అనిల్ తేరుకుని మైకేల్‌ను చూస్తూ

# 'మిస్టేక్'

## దైలీ సీరియల్ -41



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... పిక్నిక్‌లో అందరూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ గ్రూపులుగా విడిపోయి తిరుగుతూ వుంటారు. అనిల్ ... ఊహ ఒంటరిగా ఒక పొదచాటున వుండడం చూసి మైకేల్ కోపంగా పిలుస్తాడు...... ఇక చదవండి

'ఏంటి నీ జులాయిష్? నేనేం చేస్తే నీకెందుకు? అ... మేమిద్దరం లవర్స్‌మి. మా ఇష్టం ఏమైనా చేసుకుంటాం. అతగాడానికి నువ్వెవరు నా అబ్బాబా? అమ్మావా? ఛలోవే.' అన్నాడు కోపంగా. అలాంటి భాషా మాటలు వినడం మొదటిసారి ఊహకి. అందుకే బిత్తర పోయి చూసింది మైకేల్ మాత్రం 'నేనెవరినా? మీఅందరికీ మానీటర్‌ని. మీ అందరి మంచి చెడ్డలు ఇలాంటి చెడు అవాంఛ నీయాలు ఏమీ జరక్కుండా చూడాలని ప్రిన్సిపాల్‌గారు నాకు అర్డరు వేసారు. రైట్స్ ఇచ్చారు. నా బాధ్యతను నేను సక్రమంగా చూసుకుంటానని నేను ఆయనకి మాట ఇచ్చాను. ప్రామిస్ చేసాను. అందుకే పికినిక్‌కి పర్మిషన్ వచ్చింది. పైగా చెడపనులు చేస్తున్నదే కాకుండా ప్రశ్నిస్తు న్నావా? నువెవ్వరు అంటూ?' అని గట్టిగా జవాబిచ్చాడు. అర్థరిమద్యాక అలాచాలాసేపు

ఆమాటా ఈమాటాపెరిగి చివరికి ఒకరినొకరు కొట్టుకునే పరిస్థితి వచ్చింది. అది చూసి అందరూ అక్కడికి గుమికూడారు.

'ఏం జరిగింది? ఈ పంచాయ తేనికి' అంటూ వాళ్లిద్దర్నీ చెరోవైపు కు లాగి బలంగా పట్టుకుంటూ అడిగారు.

'ఛీ...ఛీ! వాడొక విశ్వాస ఘాతకుడు. వాడు నా క్లోజ్‌ఫ్రెండే మిటి? యూస్‌లెస్ ఫె లో....' అంటూ ఛీత్కరించాడు అనిల్.

'వాడొరొగ.. ఆడవాళ్లతో ఎలా బిహేవ్ చేయాలో తెలియనివాడు. పెళ్లి కాకుండానే ఊహని మధ్య ఎదుటా వాడుకోవాలని చూస్తు న్నాడు. ఈపికినిక్ స్పాట్‌లో ఒంటరిగా చూసి, పైగా ఓపెన్‌గా సిగ్గు శరం లేకుండా ... పశువు లా..' రెచ్చిపోయి సమాధానం ఇచ్చాడు అందరికీ మైకేల్

'నా ఇష్టం, అతగాడానికి నువ్వెవరు?' అంటూ అనిల్ వాళ్ళ చేతు ల్లోంచి విడిపించుకుని వచ్చి మైకేల్ కాలర్ పుచ్చుకున్నాడు.

(సశేషం)

# నా గోమాత

'నామాట విను.నేను నీకు మంత్ర - తంత్రాలు నేర్పుతాను. యోగసిద్ధి కలిగిస్తాను. మోక్షానికి మార్గం సులువు చేస్తాను' ఇలా అని బాబాజీ నాకు ఎన్నో ఆశలు కల్పించారు. ప్రలోభపెట్టారు. కానీ నేను వినలే దొంగలేదు.

దాంతో బాబాజీకి చాలా కోపం వచ్చింది 'అలాగా.. అవును ఇవ్వవా? అయితే నిన్ను శపిస్తాను. నిన్ను పశ్చాత్తాపం చేస్తాను' అని అన్నారు

'బాబాజీ.మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి. కానీ ఈ అవును మాత్రం ఏ పరిస్థితు ల్లోనూ ఎవ్వరికీ ఇవ్వను. నాప్రాణాలు పోయినా సరే. అవును ఇవ్వేదిలేదు. ఈ ఆవు మా ఇంటి కామధేనువు. మా ఇంటి మహాలక్ష్మి మా ఇంటి అందం' అని అన్నాను.

బాబాజీ కొంత శాంతించినట్లు కనిపించారు. రాత్రి భోజనం చేసి నిద్రపోయారు. అర్థరాత్రి ఏదో చప్పుడై నాకు మెలకువ వచ్చింది. లేచి చూద్దునుకదా, బాబాజీ ఆవు కాళ్ల కింద పడివున్నారు. ఆవు అయన్ను పడవేసి తొక్కుతున్నది. నేను పెద్దగా అరిచాను. 'పిచ్చిదానా! అలాచేయకూడదమ్మా!' బాబాజీని విడిచిపెట్టు. ఇలాంటి లోభంధరి వాడి మనసు లోమకలుగు తుంది.'

నా మాట విని ఆవు బాబాజీని విడిచిపెట్టేసింది. బాబాజీ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారిపోయా రు. బాబాజీ ఆవును దొంగిలించుకు పోదామను కున్నారు. కాని తనే పారిపోవాల్సివచ్చింది.

ఈ ప్రాంతంలోనే కాక దూర దూరదేశాల్లోకూడా ఈ ఆవు ప్రఖ్యాతినిగురించి ప్రజలుచెప్పుకోసాగారు. అందుచేత బాబాజీలా చాలామంది ఆవును చూడదా నికి, వీలయితే తమ వెంట తీసుకుని పోవడానికి రాసాగారు. అప్పుడు రాచదర్బారునుంచి మనుష్యులు వెతుకుంటూవచ్చుకొని మా ఇంటికి వచ్చేవారు. వచ్చి అవును అమ్మవమని అడిగేవారు. ఇదంతా చేసి ఈ ప్రసంశలు విని నేనుమనసులో మహాగాఢా పడిన "యువాస్థి జరాలినా ఆవును తమ వెంట తీసుకుని తమపెరట్లోకట్టి వేసుకుందా మనుకుంటున్నారు

...తమాట

...ఒక పనిని గూర్చి అపని ...చివాళ్లు ఆదర్శప్రాయంగా మాట్లాడుతారు. ఆపనిని ...త్తున్నవాళ్ళు ప్రత్యక్షప్రాయంగా మాట్లాడుతారు.

# ...ప్పు!

...ందరికీ తమ తమ ఇష్టాను ...లు మనోధర్మానికి అటంకం ...న అధికారులకు ఉద్యోగిని ...ంత మాత్రం హక్కులుండ



...ి పనతులకూ అమె కట్టుబడి ...ంగానే ఢిల్లీనగరంలో జరిగిన ...్త హాటన్యూస్.

...యువతిని జీవితాంతం భర్త ...ళము మనిషించి తీరుతుంది. ...ఒకసారి చూప టం మేధే. ...ా పరిష్కారం లభించిందను ...గిలేవుంటాయి. వయసులో ...ఆకృతితో అజ్ఞాంతరంగా ఆగి ...ను ఎదుర్కోవలసి వుంటుంది. ...ందిన అంతులేని మానసికా ...తో వున్నా ఒకసారి దాకపోతే ...వి అమెకు అంతరాంతరాల్లో ...ఖ్ఖదేసినా, మనిషైనా అయినా ...హాని కి మొగ్గుచూపవచ్చు. ...పరంగానూ సరైన నిర్ణయమే ...స్త్రీలు చాలామంది వేటగాళ్ళ ...పెళ్లి ఇలా పెళ్లి చేసు కోవటం ...గుతివేసే పెద్దమ సమల ...ంగిపోవడం జరుగుతున్నదే ...ంది. కనుక విడవలకు ...ే ఏర్పాట్లు జరిగే విధంగా ఓ

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
. ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... పిక్నిక్‌లో అనిల్ ... ఊహ ఒంటరిగా ఒక పొదచాటున వుండటం చూసి మైఖేల్ కోపంగా పిలుస్తాడు......వారిద్దరి మైఖేల్‌ని మైఖేల్ అంతించడంతో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగుతుంది. ...... ఇక చదవండి

'నా ఋష్టం, అడగడానికి నువ్వెవరు?' అంటూ అనిల్ వాళ్ళ చేతుల్లోంచి విడిపించుకుని వచ్చి మైఖేల్ కాలర్ పుచ్చుకున్నాడు. ఇద్దరూ అందరూ గట్టిగా పట్టుకున్నా ఎవరిబలాలు వాళ్ళు ఉపయోగించుకుని ఆవేశంగా ఉద్రేకంగా ఒకళ్లనొకళ్లు కొట్టుకుని ఆఖరికి తలలకి గాయం చేసుకున్నారు కూడా! ఇద్దరి తలలకీ రక్తం రావడం చూసి అందరూ భయపడ్డారు. సుశీల్ తన గ్రూపు వారితో వచ్చి అనిల్‌ని ఊహని నానా మాటలూ అని మైఖేల్‌కి బాగా సపోర్టు ఇచ్చాడు. సుశీల్ తనవైపు వకీ న్యాయం చెప్పడం, సపోర్టు ఇవ్వడం చూసి మైఖేల్ సుశీల్‌కి అనిల్‌మీదమరింత చాడీలు చెప్ప సాగాడు. అదిచూసి కొందరు అనిల్‌వైపుకిమరికొంతమంది మైఖేల్ వైపుకు వచ్చారు. వీళ్లందరినీ సుశీల్ అదే అవకాశంగా తన గ్రూపులో చేర్చుకుని, 'ఈరోజు నుంచి వీళ్లంతా మనపార్టీలో వుంటారు.మనవాళ్లు. మన దోస్తులు. వీళ్లని మనం సపోర్టు ఇస్తూ చూసు కోవాలి' అంటూ మైఖేల్ చెయ్యి అందుకుని షేక్‌హ్యాండ్ ఇచ్చి కౌగలించు కున్నాడు.

ఊహని సుశీల్ కూడా ప్రేమిం చాడు. కానీ ఊహకి సుశీల్ అంటే ఇష్టం ఏమాత్రం లేదు. అందుకే సరిగా మాట్లాడదు. ముక్తసరిగా వుంటుంది. సుశీల్ కూడా డిగ్రీ అదేకాలేజీలో చదివి ముందు నుంచీ అతనంటే అసహ్యం అని చెప్తున్నా వినకుండా వనవేలో ఊహని ప్రేమించసాగాడు. కానీ అనిల్‌ని ఊహ ప్రేమిస్తోందని, అనిల్ ఊహా ప్రేమించుకుంటున్నారని, అందుకే ఆమె తనని వేరు చేస్తూ దూరంగా వుంచుతూ వుందని మొదటినుంచీ అనిల్ మీదకక్ష పెంచుకున్నాడు. అయితే అవకాశం కోసం ఏనాటినుంచో ఎదురుచూస్తున్నాడు. అదీకాక, ఊహకోసంఅనిల్‌ఎం.బి.ఎ ఎంట్రన్స్‌కి వచ్చాడని తెలుసుకునే, తనూ తనకిక చదువు ఇష్టం లేకున్నా, తల్లి, మామయ్యల పోర్పాటం, పోద్బలంతో 'ఊహకోసం ఇంకా తానుకూడా చదవాలి' అని అనుకుంటూ కష్టపడి ఎంట్రన్స్ పాసయిమెయిల్నానికిఅందరితోపాటుగా, తనూసీటు సంపాదించుకున్నారు. మొదటినుంచీ సుశీల్ అనిల్‌మీదపగబట్టి వున్నాడు. అందుకే అదో సదవకాశంగా భా

**డైలీ సీరియల్ -42**

వించి ముందుగామైఖేల్‌ని మరి కొంతమందిఅనిల్‌గ్యాంగ్‌లో వాళ్ళని తన వైపుకు లాగేసుకున్నాడు. అనిల్‌కి మైఖేల్ మాటలంటూంటే, వినాయి, విరోధి గ్రూపు వారితో చేరిపోతుంటే చాలా అవహ్యం. కోపం కలిగాయి. ఒకళ్లనొకళ్లు దుయ్యబట్టుకుంటూ తూలనాడుకుని రెచ్చిపోతూ, 'నీ అంతు చూస్తారా?' నీ అంతు నేనే చూస్తాను?..' ఇలా అనుకున్నారు.

'నా అంతునువ్వేంచూడగలవు? దమ్ము దమ్ము లేని పిరికిపందవు. నాకబ్బుతో ఆధారపడి బ్రతుకుతున్నవాడివి. నీఅంతే నేను త్వరలో తేల్చుకుంటే నాపేరు అనిల్ కాదు. కాసుకో...' అంటూ అక్కడి నించి తన గ్రూపువారితో ఊహతో కదిలిపోయారు **(సశేషం)**

# నా గోమాత

ఈ ప్రపంచం తలు విని వేసుమనసులో మహాగాభరా పడిపోయువాళ్లి జనాలేమో అషను తను వెంట తీసుకుని తమవెరల్లోకట్టి వేసుకుందా మనుకుంటున్నారు. ఎంత చక్కని ఆవు ఎవరికి నచ్చదు. అందువేత ప్రజలు వచ్చి అవును పొగిడి, దాన్ని ఇమ్మని మని అడిగినప్పుడు నాకు బాధగా అనిపించేది. వీళ్ళు నా మనసుకు ఇంత బాధ ఎందుకు కలిగిస్తున్నారా అని అనుకునేవాణ్ని. వాళ్ల కంటికి అది ఒక మామూలు అవులా కనిపిస్తుంది. కానీ అదినాకు సర్వస్వం కదా! కానీ తరువాత నాకు ఈ విషయంలో నిశ్చింత ఏర్పడింది. ఒకరోజున అదవికి పోయి తిరిగి రావడానికి చాలా ఆలస్యం చేసింది. నేను దాన్ని వెతుకుతూ అడవి అంతా గాలించి వేశాను. ఎక్కడా కనబడలేదు. 'ఎవరయినా బలవంతంగా తమ గుంజకు కట్టి వేసుకోలేదు కదా!' అని అనుకున్నాను.

నేను నిరాశతో మొహం వేలాడేసుకుని ఇంటికి వచ్చేటప్పటికి, ఆవు గుమ్మం ఎదురుగా నిలబడి వున్నది. సగానికిపైగా జాగీరదారు దాన్ని పట్టించి బంధించి తీసుకుని వెళ్లారని తరువాత తెలిసింది. అయితే ఆవు జాగీరదారును, అతనిమనుష్యులను కొమ్ములతో పొడిచి, కిందపడవేసి, పరుగెత్తుకుంటూ ఇంటికితిరిగి వచ్చేసింది.

అయినా మా ఆవును గురించిన చింత నా మనస్సును తొలుస్తూనే వుండేది. నేను ఆవును అడవికి పంపడం మానేశాను. ఇహ ఆవును ఎవరూ తీసుకుపోవద్దని నిశ్చయించుకున్నాను.

అతరువాత రెండు మూడురోజులు ఆవు ఇంట్లోనే వుంది. కాని ఒక రోజున పలుపు తెంచుకుని పారిపోయింది. అడవిలోకి వెళ్లిపోయింది. మూడురోజుల దాకా తిరిగిరాలేదు. చివరగా, చివరగా ఒక చెట్టు కింద పడుకుని కనబడింది. అయ్యో, మా ఆవు చాలా వివిత్రమయినదండీ. ఏమి తినదు. ఏమీ తాగదు. పెద్ద పెద్ద నిట్టూర్పులు విడుస్తూ వుంటుంది. మేము మేత పెడితే, ఒక్క గడ్డి పరక నోట్లో పెట్టుకోలేదు.

(సశేషం)

## ...తమాట

...కళలందు ఏవిధమైన ...ంగాని, కనీసం ఆసక్తిగాని ...వాళ్లు మనుష్యులైనా తోకలు, కొమ్ములు లేని జంతువులే- అరవిందుడు.

...ా చేయండి

...ముఖ్యంగా లైట్ కలర్స్‌ని ...దైన దుమ్ము, ధూళి చేరి ...మారవు కాయి. చెమట ...అంత తొందరగా వదలవు. ...ల్కమ్ పౌడర్‌ను ...లాగ చేసి, మరకలపైరుద్ది ...అలాగేవుంచండి. తెల్లారి ...ా వుతికి చూడండి. చెమట ...అమోనియా అద్భుతంగా ...ంది. దుస్తులకు ఎలాంటి ...ష్టమూ వుండదు.

## ...వర్తన

...ప్రపంచం పట్ల బలియమైన ...'వాలని, అర్థం చేసుకోవాలని ...వర్తనా సమస్యలనేవి వారి ...గంలో లోపభూయిష్టమైన ...కొంతవరకూ తల్లిదండ్రుల ...ఇకి బిడ్డకు ఆహారం ఒక ...అడిగే



...ాలు కు కూడా కట్టుబాట్లు ...విషయంలో, కొత్త ...కట్టుబాట్లు చేసినపుడు వారిని ...ుడరు. అలా చేసినపుడు ...వ్యలు పెద్దనుకుంటూనే ...విషయంలో కొన్ని ...వస్తుంటాయి. ఇక పిల్లలను ...తిండి మీద ఆసక్తి లేకుండా ...వంగా ప్రేమగా చెప్పి ఆ

# మెరుపులు

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ:

ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... పిక్నిక్‌లో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగుతుంది. సుశీల్ ఇదే అవకాశంగా తీసుకుని అనిల్‌ని నానామాటలూ అని మైఖేల్‌కి సపోర్టు చేసాడు. మిత్రులంతా రెండు గ్రూపులుగా విడిపోయారు. ...... ఇక చదవండి

'నా అంతు చూస్తావా ...? దబ్బురస్యం లేని నిరు పేదవు. నా దబ్బుతో ఆధారపడి బ్రతుకు తున్నవాడివి. నీఅంతే నేను త్వరలో తేల్చుకుంటే నాపేరు అనిల్ కాదు..కానుకో...' అంటూ అక్కడి నించి తన గ్రూపువారితో ఊహతో కలిసి పాయాడు మైఖేల్ సుశీల్‌తో కలిసి వెళ్లాడు. ఊహ ఏడుస్తూంటే ఆమె ఫ్రెండ్సు ఓదా ర్చారు. 'ఏడవకే' అంటూ. సరదాగా సాగవలసిన పిక్నిక్ కాస్తా గలాటా గాజరిగేసరికి, అందరూ వచ్చేటప్పు డు వున్న సంతోషాలు, ఉత్సాహా లు, సంబరాలు, లేకుండానే వెళ్లేటప్పుడు అతి నిరుత్సాహంగా తిరుగు ప్రయాణమయ్యారు.

* * *

గ్రూపు చెదిరిపోయింది. అనిల్‌లో ఉత్సాహంబాగాతగ్గిపోయింది. కసి తో శరీరం ఊగిపోతోంది. అది చూసి పవన్, ప్రవీణ్, వివేక్ 'అనిల్ నువ్విలా సైలెంట్‌గాకూర్చోవటం మేము భరించ లేకపోతున్నాము. ఆ మైఖేల్‌కి బుద్ధిచెప్పాలి. ఎలాగ 'యినా మన దారిలోకి తెచ్చుకోవా లి. నీ పైసలెన్నో తిన్నాడు. ఆఖరికి నీకే ఎదురుతిరిగాడు.' అంటూ ఒకరు..

'అవును ... వాడికి బుద్ధిచెప్పాలి. అందుకు ఏదో ఒకటి చెయ్యాలి', అంటూ మరొకరు..

'చూడు అనిల్.. ఇన్నాటిదాకా నీ తిండితిని చివరికినీకే ఎదురు తిరి గాడు. ఆ రాస్కెల్. నువ్వు ఊఁ అను, తీసుకొచ్చి నాలుగుతన్ని నీ కాళ్లమీదపడేస్తాను' అంటూ ఒకరు ఇలా తలోవిధంగా అనిల్‌ని రెచ్చ గొడుతుంటే అనిల్ పళ్లు కొరుకు తూ అన్నాడు ఆవేశంగా 'వాడేం నాకాళ్ల మీద పడనక్కర్లేదు. నేను క్షమించనక్కర్లేదు. వాడు నా తిండి తింటూ ఆఖరికినాకే ఎదురుతిరిగి అందరిలో నావరువు తీసాడు. నేను, ఊహ ప్రేమికులం అని తెలిసీ పదిమందిలో వెల్లకిగా మాట్లాడినా గుండెలో చిచ్చు పెట్టా డు. అందుకుగాను నేను వాడిప్రా ణమే తీస్తాను. అందాకా నిద్రపోను. ఏమీతినను. నాకుమనశ్శాంతి వుం డదు, నా కడుపు మంట చల్లా రదు. పరువుకిఖరులుగా ప్రాణమే తీస్తాను.'

'ఎలా? అదిసాధ్యమనుకుంటు న్నావా?' వివేక్ అన్నాడు.

'హానీ లాగా కొట్టి వదిలేద్దాం బాయ్!' పవన్ అన్నాడు.

'ఆలోచించుకో, నీకు ఏది బాగని పిస్తే అది చెయ్యటానికే నీ ఊపి

**డైలీ సీరియల్ -43**

రింటూ నీ వెంట నీ మంచి కోరి తిరుగుతున్నవాళ్లం-బ్రతుకు తున్న వాళ్లం. వాళ్లలా మేము విశ్వాసం లేని వాళ్లంకాదు. నీమీద ఆధార పడి బ్రతుకుతున్న పూర్‌పిల్లోస ము. నీకుసంతోషం కలిగిస్తుందంటే నేను ముగ్గురం కలిసి ఏదైనా చేయడానికి సిద్ధమే ... అనిల్ - డోంట్‌వర్రీ.. అంటూ హామీ ఇచ్చాడు ప్రవీణ్.

'అదేమాట మీరుంటారా ముగ్గు రూ?' అనిల్ అడిగాడు.

'ఆఁ..' ఒకేసారి అన్నారు ముగ్గు రూ.

'అయితే మీ ముగ్గురూ కలిసి కిరాయిరౌడీలను ఏర్పాటు చేయం డి..అదే కాలేజీలో .. అవరణలోనే అతను రక్తం మడుగులో వాళ్ళని పించాలి. (సశేషం)

# నా గోమాత

వెదకగా- వెదకగా ఒక చెట్టు కింద పడుకుని కనబడింది. అయ్యో,మీఅప్పుడాలా నిస్త్రాణముయినదం ది. ఏమి తినదు, ఏమీ తాగదు. పెద్ద పెద్ద నిట్టూర్పులు విడుస్తూ వుంటుంది. మేము మేత పెడితే, ఒక్క గడ్డి పరక నోట్లో పెట్టుకోలేదు. గ్రామకరణంగారు తమ ఇంటికి తీసుకుపోదామనుకున్నారు. కాని విశ్వప్రయత్నంచేసినా,మీ ఆవు ఒక్క అంగుళమయినా కదలలేదు అని గ్రామస్థులు నాతో అన్నారు. నన్ను ... [illegible] ... నా దగ్గరకు

... వస్తోంది. నా గుండెలకు తల ఆనించి నీళ్లు వదిలి పోయింది. 'నన్ను ఎవరు తీసుకువెళ్ల గలుగుతారు? నన్ను విడిచి పెట్టి నేను మరెక్కడికయినా వెళ్లగలుగుతానా?' పలుపుతాడు తెంచుకుని వచ్చే దాను. కాని అప్పటినుండి ఇక్కడే కూర్చుని వున్నాను. నన్ను తీసుకెళ్లడానికి ఆ జాగ్రత్తలకు ఎన్ని గుండెలు? అన్నట్టు నాకు అనిపించింది.

నేను ఆవు మెడ్డు నిమిరాను. దాని తలమీద చెత్తో రాసాను. నాచేత్తో మేత తినిపించసాగాను. అంటే మూడు రోజుల తరువాత ఆవు తనఉపవాస దీక్ష విరమించింది. నేనూ మూడురోజుల బట్టి ఉపవాసమే. ... ఉపవాసాన్ని ముగించాను. మా

ఊళ్లో మా ఆవు ప్రఖ్యాతి బాగా పెరిగిపోయింది. మా ఆవును గామధేనువు అనడం మొదలుపెట్టారు. ప్రస్తుతం మా ఊళ్లో ఇంటింటా గోపూజ జరుగు తున్నది. ప్రజలు గోమాతకు సేవలు చేస్తున్నారు. ఆవు లేనటువంటి ఇల్లు ఒక్కటి కూడా లేదు. ఆవులతో పాటు పెయ్యలు, గిత్తలు కూడా వున్నాయి. రోజూ ఆవుల మంద అడవికి వెళుతుంది. ఆవుల వెంట మా బాల బాలికలు కూడా వెళతారు. ఇపుడు అడవి అడవికాదు. అది సాక్షాత్తూ మా బృందావనమే. ఆవులు చెట్లకిందకూర్చొని నెమరు వేస్తుంటాయి. ఎగురుతూ, గంతులు వేస్తూ లేగలు పరుగెడుతుంటాయి. పరుగెత్తుతున్నపుడు వాటి మెడలో కట్టిన గంటల మువ్వల చప్పుడుతో అడవి అంతా ప్రతిధ్వనిస్తూ వుంటుంది. (సశేషం)

## ...మాట

...ామంచిఅని, జరుగుతున్నది ...దరు భావిస్తుంటారు. పాత రోత ...త్త ప్రగతి అని మరి కొందరు ...టారు. ఈరెండు తెగలవారున్నూ ఒక ...న్ను పొదుచుకున్నవారే - ఎక్కిరాల

...చ్చమొ్తు న్నాయి. ...ర్ చేసినపుడు, పాట ...ప్పలు,అలాగే క్యాండి ...వరకు మ్యూజిక్ విని

...త్రుల తమ పిల్లల్ని ఆనందింపచేసేందు ...టి వాటిని పిల్లలకు ...ారు. ఇపుడు ఉన్నత ...తో పాటు మధ్యతర ...ాళర్చుపెట్టి బొమ్మలు వెనుకాడడం లేదు. నేడు అంత ...ర్జాతీయ బొమ్మ ...లు, విదేశాల బొమ్మలు సైతం ...ందుబాటులో వుంటు ...ముఖ్యంగా చైనీస్ టాయ్ ...డు పిల్లలకు ఫాస్ఇంటె ...ంగ్ అని చప్పుడు చేసేవి ...ప్పుడు పిల్లలకు సెల్‌ఫోన్ వుండి మాట్లాడేవి, ...రోసెవి.గుడ్ మార్నింగ్ హలో హలో.. గుడ్‌బై ...అవతలి మనిషి మాదిరిగా ...వి, రింగ్ అయినపుడు ...గుల బల్బులు వెలుగు ...మా వుండేవి అనేక రకా...లు పిల్లలను ఇట్టే ఆకర్షిస్తున్నాయి. మోడల్స్‌తో వచ్చిన సైకి...ంగ్‌తో తొక్కేవిధంగా కార్లు ...ు. అలాగే ప్లాస్టిక్ తో బల్లలు, ఉయ్యాలలు అమర్చుకునేవిధంగా పిల్ల...ంవుగా దొరుకుతు న్నాయి. కంపెనీలు రోజురోజుకు ... ఆనందాన్ని కలిగించే ...పోటాపోటీగా తయారు ...డుదల చేస్తున్నారు. చిన్నప...టి!

**- పోతుల లలిత**

పిల్లలో కొనగారా!

ఏకుసంతోషం కలిగిస్తుం దంటే మేము ముగ్గురం కలిం' ఏదైనా చేయడానికి సిద్ధమే ... అనిల్ ...తొంటవత్రి... అంటూ హామీ తెలిపాడుప్రవీణ్.

'అదేమాట మీదుంటారా ముగ్గు రూ?' అనిల్ అడిగాడు.

'ఆc...' ఒకేసారి అన్నారు ముగ్గు రూ.

'అయితే మీ ముగ్గురూ కలిసి కిరాయిరౌడీలనుఏర్పాటు చేయం డి..ఇదే కాలేజీలో .. ఆవరణలోనే అతను రక్తం మడుగులో నాక్కని పించాలిఅందుకు ఎంతడబ్బు ఖర్చయినా ఫర్వాలేదు. నేను భరి స్తాను. వాడు కావాల్సిందల్లా వాడి చావు. వాడు చచ్చినా ఆ కేసు ఆ రౌడీలమీదకు పోతుందేకాని మన మీదకురాదు. అలా వాళ్లని హెచ్చ రించిమరీ, బాగా డబ్బుముట్ట చెబుతాం. ఏదయినా గొడవ జరిగి నా పోలీసులు పట్టుకున్నా మన పేర్లయితే చెప్పకూడదని బాగా హెచ్చరించి, అలా ఒప్పుకున్నటు వంటివారినే తీసుకురండి. ఎంత డబ్బు ఖర్చయినా ఫర్వాలేదు. కానీమనపేర్లుబయటకు రాకూడ దు. చెప్పకూడదు.బీ కేర్‌ఫుల్..

# 'మిస్టేల్'



**జి. రామలక్ష్మి**

**జరిగిన కథ:**

ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... పిక్నిక్‌లో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగు తుంది. అనిల్ మైకేల్‌పట్ల ద్వేషాన్ని పెంచు కుంటాడు. తనకు జరిగిన పరాభవానికి తగిన శాస్తి చేయాలనుకుంటాడు. అతనికి మిత్రులు వంతపాడుతారు ......

**ఇక చదవండి**

నాక్యావల్సింది దల్లా వాడి చావు. డట్సాల్..' అంటూ అనిల్ ఊగి పోయాడు ఆవేశంతో.

అనిల్ ఫ్రెండ్సు దానికి 'సరే! కంగారుపడకు... చూద్దువుగాని మా ఏర్పాట్లు' అన్నారు. ఆ తర్వాత అటుగా ప్రిన్సిపాల్ రావడం గమ నించి ఎవరికి వారుగా తప్పు కుని ఎవరిక్లాసులకి వారు వెళ్లి పోయా రు. తర్వాత ఓ వారంలోగానే అనిల్ ఫ్రెండ్సు అతను చెప్పిన విధంగా ఏర్పాట్లు చేశారు. అనిల్ కిరాయి గూండాలతో మాట్లాడి డబ్బు చెల్లించాడు. 'జాగ్రత్త మా నుంచే ఈ విషయం జరిగిందని మాత్రం బయటపడకూడదు! రేపు మాకు లాస్టవర్కింగ్ డే! మళ్లీ సెలవలు పూర్తయితేకాని కాలేజీ తెరవరు. రేపటి పుదయం ఈ పని జరిగిపోవాలి. లేదా కాలేజీ తెరిచే వరకూ ఆగాల్సి వస్తుంది. అప్పటి వరకూ ఈఆవేశం తగ్గిపోయి మీకు అవకాశం దబ్బురాలది మిస్సయి పోతారు. అందాకా ఈ పగతో నేనూఆగలేను. కాబట్టి రేపు ఉద యం కాలేజీ ఆవరణలో వాడు పిట్టగోడమీద కూర్చొని మీకు వీపు చూపించేలాకూర్చుంటాడు. అలా నిత్యం ఫోజిస్తూ కూచోవడం బాగా అలవాటు. ఆ సమయంలో జరిగి పోవాలి. అదో సైల్ అనుకుం

### డైలీ సీరియల్ -44

టాడురోజూ! కాని, అదే సిట్టింగ్ తన ప్రాణాలకే ముప్పని వాడికి తెలీదు...ఇహి..హి... హి..' అంటూ నవ్వ అంతా చెప్పి డబ్బిచ్చి పంపే శాడు అనిల్.

ఆరాత్రి సుఖంగా ఆనందంగా పడుకున్నాడు అనిల్. తన కక్ష, కసి, అంతాతీరబోతోందని. ఓ అర్ధరాత్రివేళ ఫోను రింగయింది.

'హలో .. ఎవరూ?'

'నేను... నేనిరా మైఖేల్‌ని'

అనిల్ మాట్లాడరా... నేనేరా మైఖేల్‌ని...నీఫ్రెండ్‌ని.నన్ను క్షమిం చరా..నీకు చాలా ద్రోహంచేశాను ... నాకు మనశ్శాంతి లేదురా నీకు అన్యాయం చేశానని,, అవమానిం చానని.. సారీఅనిల్ అయామ్ వెరీ సారీ... **(సశేషం)**

# నా గోమాత

ప్రస్తుతం మా ఊళ్లో ఇంటింటా గోపూజ జరుగు తున్నది. ప్రజలు గోమాతకు సేవలు చేస్తున్నారు.ఆవు లేనటువంటి ఇల్లు ఒక్కటి కూడా లేదు. ఆవులతో పాటు పెయ్యలు, గిత్తలుకూడా వున్నాయి. రోజూ ఆవుల మందఅడవికి వెళుతుంది. ఆవులవెంట మా వాళ్ల బాలికలుకూడా వెళతారు. ఇపుడు అడవి అడవి కాదు,అది సాక్షాత్తూ మా బృందావనమే. ఆవులు చెట్ల కిందకూర్చొని, నెమరువేస్తుంటాయి. ఎగురుతూ, గంతులు వేడుతూ లేగలు పరుగెడుతుంటాయి. పరుగెత్తుతున్నపుడు వాటి మెడలోకట్టిన గంటల మువ్వ ల చప్పుడు తో అడవిఅంతా ప్రతిధ్వనిస్తూ వుంటుంది. పనుల కాపరుంటున్న గొల్ల పిల్లలకు చద్దిమూటలు తీసుకొనివాళ్ల తల్లులుకూడా అడవికి వెళతారు. అప్పుడప్పుడు తండ్రుల కూడా వెళతారు. కొంత మంది ఉత్సాహ వంతులు ఆవులకు కూడా మేత తీసుకొని వెళతారు.

సాయంకాలం, ధూళి రేపుకుంటూ ఆవుల మంద తిరిగి ఊళ్లోకి వస్తుంది. అందరికంటే ముందుగా మా ఆవు గంగగమనంతో వస్తుంది. దానివెనకాల మిగతా ఆవులు వయ్యారంగా నడుచుకొని వస్తాయి. మా ఊరంతా ఆవులలోనిండిపోయింది. మేమంతా గొల్లవాళ్లమయి పోయాము.

ఇళ్లకువస్తూ ఆవులు అంబారావం చేస్తాయి. రోజంతా ఇళ్లలో కట్టేసిన పెయ్యి, దూడలూ గిత్తలూ అంబా అంటూ గెంతులు వేడతాయి.

సాయంకాలం కాగానే ప్రతిఇంట్లోపాలు పితుకు తున్న మధురమైన ధ్వనులు వినిపిస్తూ వుంటాయి.

మిగిలిపోయిన ఆవుపాలు తోడేసి, పెరుగూ పెరుగు చిలక్కొట్టి మజ్జిగ, అందులోనుంచి వెన్న తీస్తారు.మాఊళ్లోవెన్నకి,పాలకి,నెయ్యికీ కొరతలేకుండా పోయింది. పాలు -నెయ్యి ఇవి రెండే మన నిజమైన సంపద. పాలు-నెయ్యితో మనపిల్లలు ఆరోగ్యంగా బలంగా తయారవుతారు. ఇదంతా గోమాత చలవే. గోమాతకు మనం చేసే సేవలకు సరసమయిన ఫలితం. (సమాప్తం)

# ...జితమాట

...లు విత్తనాలు. ప్రభుత్వం ...లము. విత్తనాలు తియ్యగా వుంటేనే ఫలము తియ్యగా వుంటుంది. - మహాత్మాగాంధీ.

# మిస్టరీ

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... పిక్నిక్‌లో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగుతుంది. మిత్రులంతా రెండు గ్రూపులుగా విడిపోయారు. అవమానాన్ని భరించలేని అనిల్ మైఖేల్‌ని మర్డర్ చేయించాలని ప్లాన్ వేస్తాడు.

...... ఇక చదవండి

ఆరాత్రి సుఖంగా ఆనందంగా పడుకున్నాడు అనిల్. తన కల కని, అంతా తీరబోతోందని. ఓ అర్ధరాత్రివేళ ఫోను రింగయింది.

'హలో ... ఎవరూ?'

'నేను... నేనేరా మైఖేల్‌ని!'

...

' అనిల్ మాట్లాడరా... నేనేరా మైఖేల్‌ని...నీ ఫ్రెండ్‌ని.నన్ను క్షమించరా..నీకు చాలా ద్రోహం చేసాను ...నాకు మనశ్శాంతి లేదురా నీకు అన్యాయం చేశానని.. అవమానించానని.. సారీ అనిల్ అయామ్ వెరీ సారీ...'

...

'అనిల్ నీకు నా మీద బాగా కోపం వచ్చింది కదూ.. అందుకే పలకడం లేదు కదూ..సారీ అన్నాను కదరా. నేను నిన్ను ఊహించి చాలా అవమానించానే. అందరూ కొట్టరా. తిట్టరా.. ఆ సుశీల్‌గాడి మాటలు విని రెచ్చిపోయి అలా ప్రవర్తించాను. వాడు నా ద్వారా నీమీద కక్ష తీర్చుకోవాలని చూసాడని అనుకోలేదు రా, అందుకే ఓదార్పుగా, సపోర్టుగా, వాడు నన్ను చేరదీసేసరికి అటులొంగిపోయాను. బాగా ఆలోచించుకుని చూస్తే నా తప్పిదం నాకు తెలిసింది. రేపటి నుండీ ఇంక నేను నీతోనే వుంటాను. ఆ సుశీల్‌గాడికి బుద్ధిచెప్తాను. నన్ను నమ్మురా! నాకు నీతోనే స్నేహం కావాలి తప్ప మరేం వద్దురా... నా తప్పు నేను తెలుసుకున్నాను. ఇకపై అలా అధికార దాహంతో మెసలను. ముందు ఆ సుశీల్‌తో స్నేహం వదిలేస్తానని మాటిస్తున్నారా. ప్రామిస్ కూడా చేస్తున్నానురా... నీవు నన్ను క్షమించావని, నీ ఫ్రెండుగా మళ్లీ నన్ను చేర్చుకుంటానని ఒక్కసారి చెప్పరా.. అలా చెప్తే కానీ నాకు మనశ్శాంతి.. నిద్రా ఆకలి వుండవురా. ప్లీజ్ అనిల్, నన్ను క్షమించరా...' అవతలినుండి మైఖేల్ అన్నివిధాలా చెప్తున్నాడు. ప్రాధేయ పడుతున్నాడు. అయినా అనిల్ వింటున్నాడేగానీ ఏమీ సమాధానం చెప్పలేకపోతున్నాడు. ఆఖరికి ఫోన్ పెట్టేశాడు. ఎంతసేపు ఫోన్ అలా రింగవుతున్నా మళ్ళీ ఎత్తనూలేదు. సమాధానం చెప్పనూలేదు. ఆఖరికి అలోచించి ఆలోచించి అలాగే నిద్రపోయాడు ఓ నిర్ణయానికి వచ్చి.

ఉదయం లేస్తూనే గడియారం వంకచూశాడు. తొమ్మిది గంట

**డైలీ సీరియల్ -45** 46

లయింది. ఆశ్చర్యపోయాడు. కంగారుపడ్డాడు. 'ఎలాగయినా తను వెంటనే ఈఘోరం ఆపాలి!' అనుకున్నాడుమనసులో. ఫ్రెండ్సును, గుండాలనీ, కలసి ఆపేయాలని అదరా బదరా బయలు దేరాడు. ఎక్కడాఎవరూ అక్కడున్న లేరు. 'లేదు.ఇంట్లోవాళ్లు'ఇప్పుడే బయట కువెళ్లారు.' అని సమాధానాలు ఇచ్చారు.అనిల్‌కు గుండె దడదడలాడింది.సరాసరికాలేజీకి బయలుదేరాడు. గేటుదాటి ఆవరణలోకి వచ్చాడు. దూరంగా తన ఫ్రెండ్సు పారిపోతూ కనిపించారు. మరోగుంపుఅటుగా పారిపోతూ కనిపించారు. రక్తపు మడుగులో మైఖేల్ పడున్నాడు. పక్కన సుశీల్ అతని ఫ్రెండ్సూ కూర్చొని ఏడుస్తూకనిపించారు **(సశేషం)**

**ఇలా చేయండి**

ఏనుగు దంతంతో చేసిన వస్తువులు పసుపురంగులోకి మారితే వాటిని నిమ్మచెక్కతో తోమితే సరి. తిరిగి నిగనిగలాడుతుంటాయి.

వెండి పాత్రలను గోంగూర ఉడికించిన నీటితో శుభ్రపరిస్తే తెల్లగా మిలమిల లాడుతాయి.

## గోరింట నూనె

కొంతమందికి వెంట్రుకలు రాలిపోతుంటాయి. మామూలుగా దువ్వుకుంటున్నప్పుడుకానీ, తలంటు పోసుకుంటున్నప్పుడు మరిన్ని వెంట్రుకలు ఊడిపోతుంటే గోరింట నూనె వాడితే ఫలితం వుంటుంది.

గోరింటాకుతో గోరింటాకు పువ్వు కూడా తీసుకుని వాటికి [illegible] చేయడం వల్ల బాగా మెత్తగా అయ్యేటట్లు రుబ్బాలి. ఇలా తయారు చేసిన [illegible] గోరింట నూనెను తయారు చేయాలి. [illegible] మంచినూనెను కానీ [illegible] ఒకపాత్రలో నూనె, గోరింట రసం, [illegible] [illegible]

[illegible]

...

## పిచ్చికుక్క!

**గోపిని కుక్క కరిచింది**

రాము : పంతులుగారూ పంతులుగారూ!

పంతులుగారు : ఏమిటిరామూ! ఎందుకంత కంగారుపడుతున్నావు?

రాము : కుక్క కరిచింది.

పంతులుగారు : ఎవరినీ? నిన్నా?

రాము : కాదు గోపిని.

పంతులుగారు : వాడెక్కడ వున్నాడు?

రాము : అదుగో అక్కడే. బయట

పంతులుగారు : పద చూద్దాం!!

అరే! మోకాలు మీద కరిచిందా! రక్తం బాగా పోయినట్టుందే! పళ్ళు లోతుగా దిగాయి. ఒరేయ్‌రంగా! ఇలారా. ముందు నువ్వు వెళ్లి ఆ కుక్క సంగతి చూడు. అది పిచ్చికుక్కో, ఊరకుక్కో తెలుసుకో. హమీద్! ఇక్కడ ఎక్కడైనా [illegible]

హమీద్ : ఉందండి. అక్కడికి పోదాం. గోపి నడవగలడా?

పంతులుగారు : బాబా గోపీ, నీ మోకాల్ని ఈ కుళాయి కింద పెట్టు. హమీద్ కుళాయిని పూర్తిగా విప్పు. గాయం మీద నీళ్లు ధారగా వేగంగా పడాలి. హమీద్! ఇక్కడేమన్నా సబ్బువుందా?

హమీద్ : పంతులుగారూ ఇక్కడయితే సబ్బులేదండీ.

పంతులుగారు : ఫర్వాలేదులే. నీళ్లతోనే బాగా కడుగు. గాయం మీద కుక్క నోటి చొంగ బాగా కారి వుంటుంది. అదే రంగా వచ్చేశావా?

రంగా : వచ్చేశానండీ కుక్క దొరికింది పంతులుగారూ.

శభాష్! దాన్ని ఎటూపోకుండా బాగా కట్టేయండి. జాగ్రత్త. నిన్ను కరవకుండా చూసుకో.

హమీద్ : పంతులు గారూ! ఈపక్కనే ఒక డాక్టరు గారు ఉన్నారండీ. ఆయన బాగా చూస్తారు. గోపిని ఆయన దగ్గరకు తీసుకువెళదాం.

పంతులుగారు : సరే తీసుకువెళదాం పదండి!

**(సశేషం)**

## విజేతమాట

ఎంతకాలం మనిషికి కష్టాలు రావడం కూడా ఒకందుకు మంచిదే. తనమేలు కోరేవారెవరో, కీడు తలపెట్టేవారెవరో తెలుసుకోగలుగుతారు.

**ఇలా చేయండి**

ఫ్లాస్క్ కొంతకాలం ఉపయోగించకుండా పక్కన వుంచేస్తే దాంట్లోంచి ఒకవిధమైన దుర్వాసన వస్తుంది. కానీ అలాకాకుండా వంటసోడా వేసి ఫ్లాస్కును కడిగి ఫ్రిజ్‌లో పెడితే ఎంతకాలమైనా దుర్వాసన రాదు.

**ఇలా చేయండి**

ఉదయంటిఫిన్‌తో కానీ, మధ్యాహ్నం భోజనంతో కానీ రాత్రి డిన్నర్‌తో గానీ పచ్చి కూరగాయ ముక్కలతో సలాడ్ తీసుకోండి. ఇది ఎసిడిటీపాలిటి బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుంది. రాత్రి భోజనంలో నూనెవంటలు, దుంప కూరలు, శనగపిండి, మసాలాలు తగ్గించితే రోజూ ఎంటాసిడ్స్ వేసుకునే బాధతగ్గుతుంది.

సరాసరికాలేజీకి బయలుదేరా రు. గేటుదాటి ఆవరణ లోకి వచ్చారు. దూరంగా తన ఫ్రెండ్సు పారిపోతూ కనిపించారు. మరో గుంపు అటుగాపారిపోతూ కనిపిం చారు. రక్తపు మడుగులో మైఖేల్ పడున్నాడు. పక్కన సునీల్ అతని ఫ్రెండ్సూ కూర్చొనిఏడుస్తూ కని పించారు.

* * *

గతంలో తియ్యటిదనపు రోజుల తోపాటు చేదునిజాలు, భయంక రమైనసంఘటనలూ కూడా సినీ మారీలులా అనిల్ కళ్ళముందు గిర్రుమనితిరిగి మెదడును మొద్దు బార్చివేస్తుంటే ఏడుస్తూ అరుస్తూ పిచ్చిపట్టిన వాడిలా జుట్టు పీక్కొ సాగాడు. సరిగ్గా అదేసమయం లో మళ్ళీ ఫోన్‌రింగయింది. అనిల్ కి భయం ఎక్కువయింది. 'మళ్ళీ ఎవరో? తిట్టులంటిస్తావా? ఇంటి స్తావా? అంటూ కాల్‌లు ఫోన్ చేసిభయపెడ్తున్నారు. ఇప్పుడేం చేయా లి? ఇంట్లో ఈ మంత్రాల గొడవ, బయటతంత్రాల గొడవ!' అను కుంటూడు.ఇంక భరించుకోలేక ఎవరికీ ఏ సంగతీ చెప్పుకోలేక ఏడ్చాడు. ఆఖరికి ఆ ఫోన్ అలా రింగవుతూనే వుంది. చివరికి 'ఏం

## 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... పిక్నిక్‌లో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగుతుంది.. అవమానాన్ని భరించలేని అనిల్ మైఖేల్‌ని మర్డర్ చేయించాలని ప్లాన్ వేస్తాడు.లాస్ట్ వర్కింగ్‌డే రోజు మైఖేల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో మర్డరవుతాడు.

...... ఇక చదవండి

జరిగితే అదేజరగనీ'అనుకుంటూ ఫోన్‌రిసీవర్ అందుకున్నాడు. అవ తలినుంచి 'హలో.. హలో' అని వినిపించింది. ఆ గొంతు వినగానే అనిల్‌కిప్రాణంలేచివచ్చినట్లయిం ది. ఆ గొంతుఎవరిదో కాదు. తన ఊహది!

'ఊహా! నువ్వా?' అంటూ ఆప్యాయంగా అడిగాడు.

'అవును నేనే.. అనిల్. ఎలా వున్నావు?'

'మనసేం బాగోలా, అందోళనగా, దావలేకా బ్రతకలేకా, ఇలా నరకంగా, ఈ సమాధిలాంటి గదిలో, పడుంటున్నా..'

'ఏం? ఏంజరిగింది? ఎన్నిరోజుల్నుంచి?'

'నీకేం తెలీదా?' 'ఏ విషయం?'

'ఆరోజు లాస్ట్ వర్కింగ్ డే రోజున కాలేజీలో జరిగిన విషయం...'

'నేనసలు ఆరోజు కాలేజీకి వస్తేగా? రానేలేదు! ఏలాగో యింక

లాస్ట్ వర్కింగ్ డే కదాని బద్ధకించి ఊరుకున్నా. ఏం? ఇంతకీ ఏం జరిగిందేం?'

'ఏం లేదు.. ఏంలేదు.. ఏం జరగలేదు.'

'అయినామీకు ఎప్పుడూ గొడవ లు ఏవో ఒకటి ఉండనే వుంటా

**డైలీ సీరియల్ -47**

యిగా... అవి మీ రెండుగ్రూపుకీ బాగాఅలవాటయిపోయింది. అం దుకే నేనంతగా పట్టించుకోను..'

'అదివదే పరీలేయ్‌కానీ ఇన్నాళ్ల ఎందుకు ఫోన్ చేయలేదు?'

'హాలిడేస్ ఇవ్వాక ఒకసారి చేశా ను. మీ నాన్నగారు మాట్లాడారు. మనని అనుమానిస్తూ మాట్లాడి, ఇంకెప్పుడూ ఫోన్ చేయవద్దని వార్నింగ్ ఇస్తూ మాట్లాడారు. బహుశా ఆవిషయంలోనే నిన్ను కష్ట పెట్టి బాధించి వుంటారు. అవు నా?అందుకేమనసుబా లేదు. అం దోళనగావుంది. అంటూ ఏవేవో దేవదాసుడైలాగులు కొడుతున్నావు. సారీఅనిల్. నావల్లమీఇంట్లో నీకు ప్రాబ్లెమ్స్ వచ్చాయి. ఐయామ్ వెరీ సారీ. నేనసలు ఆరోజు ఫోన్ చేయకుండా వుండాల్సింది..(సశేషం)

## పిచ్చికుక్క!



దంగా వచ్చేదానండీ కుక్క దొరికింది పంతులుగారూ.'

శభాష్! దాన్ని ఎటూపోకుండా బాగా కట్టేయండి. జాగ్రత్త నిన్నుకరవకుండా చూసుకో..

హమీద్. పంతులు గారూ ! ఊవక్కనే ఒక డాక్టరు గారు ఉన్నారండీ ఆయన బాగా చూస్తారు. కోపిని ఆయన దగ్గరకు తీసుకువెళదాం

పంతులుగారు. సరే తీసుకువెళదాంపదండి!

డాక్టర్ రమేష్ : అబ్బాయికి ఏమైంది?

'కుక్క కరిచిందని'పంతులుగారు జవాబిచ్చారు.

'గాయాన్నిసబ్బుతో బాగా కడిగారా?' మళ్ళీప్రశ్నించారు డాక్టర్ రమేష్.

'కడిగామండీ. శుభ్రంగా కడిగాం!'

'సబ్బుతో కడిగారా?'

సబ్బు దొరకలేదు కానీ కుళాయి పూర్తిగా తిప్పి ఆ నీళ్ళ ధారకింద బాగా కడిగాం.

'మంచిపనిచేశారు. సబ్బుతో కడగడం ఇంకా మంచిది. సబ్బు దొరక్కపోతే నీటిధారకింద కడగాలి. ఇప్పుడుదీనికి టించరు వేస్తాను.'

'దీనికి టించరు వేయొద్దా?'

టించరులేకపోతే, స్పిరిటు, బెట్టాలు వెయ్యొచ్చు. 'సెప్టాల్ లేక 'సెటావిలోన్' కూడా వాడొచ్చు. గాయానికి కుట్లు వెయ్యకూడదు. కాని కరిచిన చోట గాయపడితే అది వేరే విషయం. గాయం మీద కాలంపోతే వెయ్యకూడదు. దానివల్ల ప్రయోజనం ఏమీ వుండదు. వెన్నెముకంత ఎక్కువ

కాపడ్డు వేరైన వస్తువులుకూడా వెయ్యనక్కరలేదు ఇప్పుడు 'రైజలోనియం' అనే కొత్తమందు వచ్చింది. అదిచాలా బాగా పనిచేస్తుంది.'

హమీద్ : డాక్టర్‌గారూ మీరు ఇప్పుడు ఏం టీకా వేస్తున్నారు?

'టిటనస్' టీకా! కుక్క కరిచిన వెంటనే టిటనస్ టీకా వేయాలి. సరే కరిచిన కుక్క సంగతి తెలిసిందా?'

'దాన్ని పట్టుకున్నామండీ! అది ఊరకుక్క.'

'ఆ కుక్కను పదిరోజులపాటు జాగ్రత్తగా చూస్తూ వుండండి. దానికి పిచ్చి ఎక్కిందా? లేదా? పదిరోజుల లోగా అది పిచ్చిఎక్కి చనిపోతే, అప్పుడు గానీ రేబిస్ టీకా తప్పనిసరిగావేయాలి.కుక్క బతికి వుంటే అవసరంలేదు (సశేషం)

## జేతమాట

ాది ప్రతి కష్టంలోను ఒక అవకాశాన్ని చూస్తాడు. నిరాశావాది ప్రతి అవకాశంలోను ఒక కష్టాన్ని చూస్తాడు.

**ఇలా చేయండి**

అతి దాహంగా వున్నా లేక బాగా శ్రమ పడి అలసిపోయినా గ్లాసు నీళ్లలో ధిమ్మరసం తగినంత పిండుకొని, బెల్లంపొడి, మిరియాల పొడి కలిపి తాగితే దాహం అలసట తగ్గి, మనసు ప్రశాంతంగా వుంటుంది.

**ఇలా చేయండి**

ఎండాకాలంలో కాళ్లు మంటలు పుడితే పసుపుకొమ్ము నీటితో నూరి ఆపేస్టును కాళ్లకు రాస్తే మంటలు మటుమాయం అవుతాయి. కాళ్లలో పగుళ్లు ఏర్పడితే ఆవనూనెలో పసుపు కలిపిరాస్తే 2,3 రోజుల్లో తగ్గిపోతాయి.

# 'మిస్టరీ'



బి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

ఒకరోజు రాత్రి ఊహ దగ్గరనుండి అనిల్‌కు ఫోన్ వస్తుంది. ఆమెతో తన బాధచెప్పుకోవా లనుకుంటాడు. కాలేజీ వివరాలు ఏమైనా తెలుసుకోవాలని అన్ని వివరాలు అడుగుతాడు. కానీ లాస్ట్ వర్కింగ్‌డేరోజు తాను కాలేజీకి రావం దున తనకు వివరాలు తెలియవంటుంది..

— ఇక చదవండి

'మనసు బాలేదు. అందోళనగా వుంది. అంటూ ఏవేవో వేవదాను డైలాగులు కొడుతున్నావు. సారీ అనిల్, నావల్ల మీఇంట్లో నీకు ప్రాబ్లెమ్స్ వచ్చాయి. ఐయామ్ వెరీ సారీ. నేనసలు అరోజు ఫోన్ చేయకుండా వుండాల్సింది..' అంటూ ఊహ నొచ్చుకుంటూ మాట్లాడింది.

'నీవేం బాధపడకు.. ఆ టాపిక్ మా నాన్న దగ్గర ఏమీఎత్తలేదు లే.. నీకు ఫోన్ వచ్చిందిరా.. ఎవరో ఊహాట, నీ లవ్వర్‌నంటూ వాగింది. అటూ నిజంగా నీ లవ్వరా అని అడిగితే, కాదు నాన్నా ఆ అమ్మాయి అలా పికొజోక్ చేసి ఏడ్పించ వుంటుంది వాలా పాస్టగర్ల్ అంటూ కవర్ చేసేశా... అవిలు అదేం ప్రాబ్లం కాలేదులే. నీవేం భయ పడకు..'

'మరి?'

'వేరే విషయంలో ... తర్వాత చెప్తానుగా.. అది సరే నా గదిలో నెంబరుకి ఇది వరకు చెయ్యకపా యావా?నేనుచేద్దామన్నా మీఅన్నయ్యతో భయం నాకు... అందుకే నిన్ను ఇబ్బంది పెట్టను.'

'సరేలే, ఈ నెంబరయినా మీ పనిమనిషి ఇచ్చింది. ఎలా అంటావా? మర్యాపాం నీకు ఫోన్ చేయా లనిపించి చేశా. మీరంతా గదిలో హాలులో వున్నారని మీ పనిమనిషి చెప్పింది.అయితేసరేలేకానీ అత న్నేం డిస్టర్బ్ చేయకు అనిల్ గది లో ఉన్నఫోన్ నెంబరు ఎంతో చెప్ప చాలు అన్నాను వెళ్లి చూసొచ్చి చెప్పింది. ఫర్వాలేదు పనిమనిషి కూడా బాగానే తెలివైనది అందుకే నెంబరుచూసొచ్చి టక్కున చెప్పగలి గింది. ...'అమె యింకా ఏదో మాట్లాడబోతుంటే అనిల్ అన్నా డు... 'ఫోన్ పెట్టేస్తున్నా... మా నాన్నా, మా బాబాయి నా గదివైపు వస్తున్నారు. ప్రశ్నలతో చంపేస్తారు ఇంక.. మన్నుకలిసాక అన్ని విషయా లు క్లియర్‌గాచెబుతాను. యముడి లా మీఅన్నయ్య అక్కడ నీకు కాపలాగా వుంటాడు. అందుకని నీవే ఫోన్ చేయి. రోజూ రాత్రిపూట నీఫోన్ కోసం ఎదురు చూస్తుంటా ను.... బై' అంటూ ఏమీ ఎరగనట్లు రిసీవర్‌పెట్టేసి, నిద్రపోతున్నట్లు నటించాడు. అదిచూసి నరసింహా రావు తమ్ముడితో 'పాపిలో కాస్త ఉపశమనం కలిగినట్లుంది. హాయి గా నిద్రపోతున్నాడు' అన్నాడు.

'అవును బొమ్మకూడా బయట పడిందిగా! కాల్చేగాడు కూడా!! అంతా హాయిగా వుంటుంది ఇంక

### డైలీ సీరియల్ -48

అనిల్‌కి!' తృప్తిగా నిట్టూరుస్తూ అన్నాడు కామేశ్వరరావు అన్నగారి తో. ఇద్దరూ ఒకసారి దగ్గరగా వచ్చి చూసి, అనిల్ నిద్రలో వుండటం చూసి దుప్పటికప్పి, లైట్లు ఆర్పి ఏసి వేసి, అలాగే తలుపులు దగ్గరగావేసి మరీ వెళ్లారు !

* * *

ఉదయం లేస్తూనే ముఖం కడుక్కుని కాఫీ టిఫెన్లు ముగించాడు అనిల్. స్నానంకూడా చేసి చక్కగా డ్రస్ చేసుకుని వచ్చి హాల్లో కూర్చు న్నాడు. తండ్రి, బాబాయి, పిన్నితోపాటు పనివాళ్లు కూడా ఆశ్చర్య పోయారు అనిల్‌లో వచ్చిన మార్పు చూసి. అదంతా దేవుడి వదిల్చిన మహిమే అనుకుంటున్నారు వాళ్లంతా.. (సశేషం)

# పిచ్చికుక్క!

'టెటనస్' టీకా! కుక్క కరిచిన వెంటనే టనస్ టీకా వేయాలి. సరే కరిచిన కుక్క సంగతి లిసిందా?'

'దాన్ని పట్టుకున్నామండీ అది ఊరకుక్క.'

'ఆ కుక్కను పదిరోజులపాటు జాగ్రత్తగా గాసిస్తూ వుండరండి. దానికి పిచ్చి ఎక్కిందా? లేదా? దిరోజుల లోగా అది పిచ్చిఎక్కి చనిపోతే, అప్పుడు ర్సికి రేబిస్ టీకా తప్పనిసరిగావేయాలి కుక్కబతికి ంటే అవసరంలేదు.

కంగా కరిచిన కుక్క పదిరోజుల్లో నిపోతుంది. కానీ కుక్క కరిచిన వ్యక్తి ఆ టీకా యించుకోడు. అపుడు ఏమవుతుంది?

డాక్టర్ : అపుడు ఆ కుక్క కరిచినవ్యక్తి చని తాడు. అయితే తలపైగానీ, తలకుపైభాగంలో ముఖంమీదగానీ కరిచినట్లయితే కు. లేదా కరిచినచోట పళ్లు బాగా దిగి లోతుగా గాయం అయిందనుకో. అప్పటికప్పుడే టీకా వేయడంమొదలుపెడతాం. పదిరోజుల దాకా ఆగక్కర్లేదు. కుక్కని మాత్రంతప్పకుండా పట్టుకోవాలి. అది పదిరోజుల్లో చనిపోతుందో లేదో చూడాలి. పదిరోజుల తర్వాత కూడా బతికుంటే టీకా వెయ్యడం ఆపేయాలి. ఏ జంతువైనా కరిచి పారిపోయి, దానిసంగతి తెలియలేదనుకో. అపుడు తప్పకుండా టీకా వెయ్యాలి.

కుక్క చనిపోయింది

ఓవారం తర్వాత రంగా డాక్టరు దగ్గరకు పరుగున వెళ్లి 'డాక్టరుగారూ కుక్క చనిపోయింది' అని చెప్పాడు.

'అదే పదిరోజులలోపే'

'అవునండీ' 'ఎలా చనిపోయింది? పిచ్చెక్కిందా?'

'అవునండీ.. పట్టుకున్నాక రెండురోజులకి దానిలో మార్పువచ్చింది. చాలా బంగారుగా వున్న ట్లు అనిపించింది. కళ్లవెంట నీళ్లుకారడం మొదలు పెట్టాయి.మొఖానికి పక్షవాతంవచ్చినట్లు బిగుసుకు పోయింది. వెనకకాలు కుంటి అయిపోయింది. తినడం, తాగడం మానేసింది. దాంతో నాకు భయం వేసింది. డాక్టర్ రాఘుగారి దగ్గరకు వెళ్లాను. ఆయన మున్సిపాలిటీలో పశువుల డాక్టర్. అపుడు ఆయన కుక్కకి టీకా వేస్తున్నారు. పరిస్థితి తెలుసుకొని ఆయన వెంటనే నాతో వచ్చారు. కుక్క పరిస్థితి చూసి 'దీనికి రేబిస్ వచ్చింది' అన్నారు. దానికి దూరంగావుండు. అది ఇంకోరోజులో చనిపోతుంది. దానికేమ ఏమందులూ పనిచేయవు. అది చనిపోతే దాని మెదడు బయటకు తీసి పరీక్షకు పంపుతాను. పరీక్షచేస్తే దానికినిజంగా పిచ్చి ఎక్కిందో లేదో తెలిసిపోతుంది. రేబిస్ వస్తే కుక్క చాలా గాభరాగా అన్నా అవుతుంది. లేదా పూర్తిగా మందకొడిగా అవుతుంది. ఈ రెండు దశల్లోనూ తినడం, తాగడం మానేస్తుంది' అని చెప్పారు డాక్టర్‌గారు.

'డాక్టర్ గారు ఇంకేమైనా చెప్పారా?'

(సశేషం)

## విజేతమాట

...రువుకోకపోవడం కంటే ...లు జన్మించకపోవడంమేలు. ఎందుకంటే దురదృష్టానికి మూలహేతువు అజ్ఞానం - ప్లేటో

### మీకు తెలుసా?

వాడేసిన మస్కిటో మాట్‌లను వేపనూనెలో తడిపి ఎండబెట్టి మళ్ళీవాడుకోవచ్చు.

### ఇలా చేయండి

జుట్టులో, చెప్పుల్లో,మాస్‌లో ఒక్కోసారి బబుల్‌గమ్ అతుక్కుపోతుంది. అటువంటప్పుడు ఎటుబడితే అటు లాగకుండా ఐస్‌క్యూబ్‌తో బాగా రుద్దితే కొద్ది నిమిషాల తర్వాత తేలికగా వచ్చేస్తుంది.

# దీపావళి

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**

ఒకరోజు రాత్రి ఊహ దగ్గరనుండి అనిల్‌కు ఫోన్ వస్తుంది. ఆమెతో తన బాధచెప్పుకోవా లనుకుంటాడు. కాలేజీ వివరాలు ఏమైనా తెలుసుకోవాలని అన్ని వివరాలు అడుగుతాడు. కానీ లాస్ట్ వర్కింగ్‌డేరోజు తాను కాలేజీకి రానం దున తనకు వివరాలు తెలియవంటుంది..

...... ఇక చదవండి

దైలీ సీరియల్ -49

[illegible]

(సశేషం)

# పిచ్చికుక్క!

[illegible]

## విజేతమాట

...త్వం ఒక సహస్రశీర్ష జంతువువంటిది. అది ప్రకరణా సముచ్చస్థిలో వుంటుంది కానీ గమనం ఎందుకో తెలియదు. వెయ్యి కాళ్లు వెయ్యి వర్షాలు దిక్కులకు ప్రయాణించవచ్చు ఫలితం అగమ్యం.

-సి. రాజగోపాలాచారి

### మీకు తెలుసా?

వ్యాయామం చేసే వారిలో బ్రెయిన్‌లోని 'స్టెమ్ సెల్స్' ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. అందువల్ల రోజంతా ఉత్సాహంగా వుండగలుగుతారు.

### ఇలా చేయండి

మనసు ఆందోళనాభరితం అయినపుడు వేడినీటితో షవర్‌కింద స్నానం చేయండి. నిద్రించే ముందు వెన్నుముకకి వేడి నీటి కాపడం (హాట్‌వాటర్‌పాడ్) పెట్టించుకుంటే ప్రశాంతత లభిస్తుంది.

# దీపావళి

## 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
ఒకరోజు రాత్రి ఊహ దగ్గరనుండి అనిల్‌కు ఫోన్ వస్తుంది. ఆమెతో తన బాధచెప్పుకోవాలనుకుంటాడు. ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. దాంతో గదిలోకి వెళ్లి భూతవైద్యులను పట్టుకొని కొట్టి బెదిరించి ఇంట్లోంచి వెళ్లేలా చేస్తాడు.

...... ఇక చదవండి

అనిల్ నవ్వుకుంటూ వీళ్లవెంబడి గదిబయటికి వచ్చాడు. అంతాఅది చూసి ఆశ్చర్యపోయారు. వాళ్లలో ఎవరికీ నోట మాటే రాలేదు. గురువుగారి దగ్గరగా వచ్చి నమస్కరించి 'అయ్యా ఇంక మేము వెళ్లాము...అబ్బాయికి బాగా నయం అయింది. మంత్రాల అవసరం కాని మా అవసరంగానీ అబ్బాయికి ఇకలేదు' అంటూ వెళ్లబోతుంటే నవ్వింహరావే అన్నాడు... 'ఇదిగో ఈడబ్బు తీసుకెళ్లండి. మీ ఋణం మాకెందుకు?

'అక్కర్లేదు... ఇంకేం అవసరంలేదు. ఆశ్చర్యంచేదాలు, ఇంకమాకు శెలవా?' అంటూ వెళ్లిపోతూంటే నర్సింహారావుకి అనుమానం వచ్చింది. 'వీళ్ల ఇంతలో ఇంత మార్పా? ఇంకో వారం వదిలో జులంయివా పడుతుంది అన్నారు కదా? ఇంతలోనేవరవగా ఏం జరిగింది?' అనుకుంటూ అనిల్‌కేసి చూశాడు. అనిల్ చిన్నగానవ్వాడు. ఆరోగ్యంగా వున్నట్టు ఫీలింగ్ చూపించాడు. దాంతో ఆయన ఇంకేం మాట్లాడలేకపోయారు. అనిల్ నెమ్మదిగా గదిలోకి జారుకున్నాడు. ఇంక అక్కడేవుంటే ప్రాణమ్ము వస్తామే మోనమి...

* * *

ఆ రోజంతా నవరాగానే గడిపాడు అనిల్. రాత్రి ఎప్పుడవుతుందా అని ఎదురుచూస్తూ కూర్చున్నాడు. మొత్తం రోజంతా రాత్రివరకూ టి.వి ముందే గడిపాడు. సరిగ్గా రాత్రి పదకొండు గంటలకి ఫోను రింగయింది. ఆతృతగా గది తలుపులు బిగించి మరీ వెళ్లిఎత్తాడు 'హలో ఊహా...నువ్వేనా?' అన్నాడు. అవతలి గొంతు ఇంకా వినకుండానే 'కాదురా రాస్కెల్. నేను నీ పాలిటి యముడిని. ఇక్కడ ఊహాకి ఫోనుచేసినా...ఊహా నీకు ఫోనుచేసినా నా ఊహని చంపేస్తాం! నీ హత్య కేసు బయట పెడతాం! ఈ హత్య కేసూ నీకేతగిలిస్తాం! జాగ్రత్త! ఇక ముందు ఊహాకి ఫోన్ చెయ్యకు. ఆమె చేసినా పెట్టేయి. మాట్లాడకు ఆమెను ప్రేమించడం మానుకో. లేదా, ఆమెని చంపేస్తాం! తెలిసిందా?' అంటూ అవతలి గొంతు బెదిరిస్తూ ఆడిగింది.

ఇంతకీ ఎవరునువ్వు?

'చెప్పానుగా నీ పాలిటి యముడినని... చెప్పింది చెయ్యి! నేను ఎవరయితే నీకెందుకురా.. అను క్షణంనిన్నూ, ఊహనీ కావలా కాస్తున్నాం. ఫోనులో మాట్లాడుతున్నారో ఖబడ్దార్! జాగ్రత్త!!'

### డైలీ సీరియల్ -50

అంటూ మరోసారి హెచ్చరించి మరీ ఫోను పెట్టేసాడు అవతలి వ్యక్తి.


అనిల్‌కి మతిపోయినంత పనయింది. 'యింకా నయం, దబ్బు తీరా వెళదాం. చదటా అని అనలేదు...దబ్బగా వుంటే నాప్నతో లోయం. ఆనందంగా వుంటే ఈ చవిత్ర వు ఫోనులు వుండవి ప్వడత లేదు. ఫోనీ ఫోను కింద పెట్టేద్దామా అంటే నా ఊహఫోను చేస్తుందేమోనన్న ఆశ... చస్తున్నాను ఈ టెన్షన్‌లో! ఏ మాత్రం నా అనిత బయటపడ్డా ఆ భూత వైద్యులను మళ్ళీ మానాన్న పిలిపిస్తారాయె!! ఇలా ఆలోచి... ఎప్పటికోనిద్రలోకి జారుకున్నాడు అనిల్.

* * *

ఫోనురింగయింది. శ్రీధర్ ఎత్తాడు.

(సశేషం)

## పిచ్చికుక్క!



రంగా : ఇంకా ఎన్నో సంగతులు చెప్పారు. ఈసురోగం కేవలం కుక్కల ద్వారానే కాదునక్క, తోడేలు, గొర్రె, మేక, ఆవు, గేదె, ఒంటె వంటి పెద్ద జంతువుల ద్వారాకూడా రావచ్చునట. నక్క, తోడేలు వంటి ఈ జబ్బును వ్యాపచేస్తాయికూడానట. అయితే పిచ్చికుక్క కుక్కలలోనే ఈరోగక్రిములు ఎక్కువగా వుంటాయన్నారు. గొర్రె, మేక, ఆవు, గేదె వంటి వాటికి ఈ జబ్బువస్తే రోగక్రిములు పాలలో కూడా వుంటాయన్నారు.

డాక్టర్ : ఎందుకుచెరవు? రోగం సోకిన ...

రంగా చెప్పారు. ఆవు, గేదె లాటి పనిగా అరుస్తాయి. పాలుపాలా తక్కువగా ఇస్తాయి. వాటి శరీరం బిగుసుకుపోయినట్టు అవుతుంది. ఈ రోగం సోకిన పిల్లి ఊరికే గాలిలోకి పంజా విసురుతూ వుంటుంది. పొంగకారుస్తుంది. కళ్లె వెంటనే కారుస్తుంది. అయితే జంతువులు మనుష్యుల్లాగా ఈ రోగం సోకినపుడు నీళ్లనుచూసి భయపడవు. ఈ ...

డాక్టర్ : రంగా కరిచిన కుక్క బతికి వుండి మనిషి చనిపోవడం ఎప్పుడైనా జరుగుతుందా, ఈవిషయం గురించి రావుగారు ఏమైనా చెప్పారా?

రంగా : కుక్క బతికి, మనిషి చనిపోవడం అనేది ఎపుడు జరగదని రావు గారు చెప్పారు. కరిచిన కుక్క పదిరోజుల్లో చనిపోయిందనుకో ఆ కరచిన మనిషి పరీక్ష చేయించుకోలేదనుకో అపుడు అతనుకూడా తప్పక చనిపోతాడు.

డాక్టర్ : పెంపుడు కుక్కలను ఈ రోగంనుండి ఎలా కాపాడుకోవాలో చెప్పారా? ...రావుగారు?

## విజేతమాట

జీవితాన్ని జీవించడమే ప్రధానమైన విలువ. అందుకు అనుబంధ విలువలు,మూరడం, ముందుకుపోవడం, రిస్క్ తీసుకోవడం
- త్రిపురనేని గోపీచంద్

### మీకు తెలుసా?

ప్రతిరోజూ ఉదయమూ, సాయంత్రమూ ఎండతగిలేలా కళ్ళు మూసుకుని ఎండలో కూర్చొని పిరెండ మూసిన కళ్ళకు తగిలేలా ఓ పదివమిషాలపాటు ఓ నెలరోజుల పాటు చేస్తే కళ్ళు మండడం పూర్తిగా తగ్గుతుంది.

### ఇలా చేయండి

ముల్లంగితో సైంధవ లవణం కలిపి తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కడుపునొప్పికి ముల్లంగి రసంలో ఉప్పు, మిరియాలు కలిపి వాడితే చాలా త్వరగా నొప్పి తగ్గుతుంది.

# మహిళ

## 'మిస్టల్'



జె. రామలక్ష్మి

**జరిగిన కథ:**
ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. దాంతో గదిలోకి వెళ్ళి ధూర్తవైద్యులను పట్టుకొని కళ్ళ విదిరించి జంట్లోంది వెళ్ళేలా చేస్తాడు. తరువాత మళ్ళీ ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది.ఊహని కలిసి మాట్లాడవద్దంటారు.
...... ఇక చదవండి

ఏ మార్గం నా అనిజ బయట పెట్టి ఆ ధూర్త వైద్యులను మళ్ళీ మానాన్న పిలిపిస్తారేమోగ ఇలా ఆలోచిస్తూ నే నిస్పటకోస్పరలోకి జారుకున్నాడు అనిల్.

* * *

ఫోనురింగయింది. శ్రీధర్ ఎత్తాడు. అతని గొంతు విని అక్కు నుంచి ఆగిపోయింది. అలా నాలు గైదుసార్లు జరిగింది. ఇక విసు గొచ్చి 'అమ్మా ఊహా, నేను బయటికి వెళ్తున్నాను... తలుపేసుకో. ఆ ఫోన్‌లో రాంగ్ కాల్స్ వస్తున్నాయి జాగ్రత్త.. ఎవరో కనిపెట్టు. వాళ్ళ భరతం నేను పడతాను..' అంటూ శ్రీధర్ వెళ్లాడు. ఊహ తలుపేసుకుని వచ్చి హాల్లో టి.వి చూస్తూ కూర్చుంది. కాస్సేపటికి ఫోను రింగయింది. ఊహ అందు కుంది 'హలో...' అంది.

'ఆఁ, నేనే మాట్లాడుతున్నా!' అన్న అవతలి గొంతు వినిపించింది.

'ఎవరూ... అనిల్, నువ్వేనా.. అదేమిటి నీ గొంతు అలావుంది?' అంటూ ఊహ అడిగింది. అవతలి నుంచి వికటంగా నవ్వు వినిపించింది.

'ఏయ్! ఎవరనుకున్నావ్? ఎందుకలా నవ్వుతున్నావ్?' అంటూ కోపంగా అడిగింది.

'నేనా! అనిల్‌నయితేకాదు!'

'మరి?'

'నీ పాలిటి యముడిని... ఇక మీదట నీవు అనిల్‌కి ఫోన్ చెయ్యకూడదు. అనిల్ నీకు ఫోన్ చేసినా మాట్లాడకూడదు.అలాచేస్తే అనిల్‌ని చంపేస్తాం. నీవల్లనే నీ అనిల్ చస్తాడు జాగ్రత్త!.. నీవు అనిల్‌ని మర్చిపోవాలన్నదే మేంచావని, ప్రేమిస్తున్నావని తెలిసిందా అనిల్‌ని చంపేయటం ఖాయం!!! ఈ విషయం ఎవరికయినా చెప్పావో నిన్నూ చంపేస్తాం' అంటూ ఫోను పెట్టేశాడా ఆ వ్యక్తి.


వాళ్ళెవరా? తననెందుకు బెదిరిస్తున్నారా? అని ఊహ ఎంతగానో ఆలోచించింది.కానీఅర్థం కాలేదు. 'బహుశా వాళ్ల నాన్నగారైతే కావచ్చు' అనుకుంది. మళ్ళీ 'ఛీ... వాళ్లే అయితే నన్ను చంపేస్తామని భయపెట్టగలరే గాని, వాళ్లబ్బాయిని వాళ్లేచంపేసుకుంటామంటూ ఫోన్‌చేస్తారా? మరెవరయినా అయివుంటారు ఈ వెధవలు ...' అనుకుని ఆలోచిస్తుకుంటూ కూర్చుంది.అంతలో శ్రీధర్ తిరిగి వచ్చాడు. కాలింగ్ బెల్ శబ్దం విని వెళ్లి తలుపు తీసింది. శ్రీధర్ లోపలికివస్తూనే.. 'ఏమ్మాఇలా వున్నావు?' అంటూ అడిగాడు. 'ఏం లేదన్నయ్యా, నాకేం నేను బాగానే వున్నాను' అంది. పనుందంటూ లోపలికి వెళ్లిపోయింది. శ్రీధర్ ఇంకేం మాటాడలేదు.

### డైలీ సీరియల్ -51

* * *

అనిల్‌కి ఊహ ఫోన్ చేయడం మానేసింది.రెండుమూడు రోజులు చూసి అనిలే ఊహకి ఫోన్ చేశాడు. 'ఊహా.. నేను అనిల్‌ని' అనగానే ఊహఫోన్‌పెట్టేసింది. అలా ప్రయత్నిస్తూనే వున్నాడు. అయినా ఫోనులోకూడా ఊహ మాట్లాడటం లేదు అతనితో.. అనిల్‌కి ఏం అర్థం కావటం లేదు. పిచ్చెక్కినట్లయింది.'ఊహానికూడా ఆ రాస్కెల్స్ ఎవరో భయపెట్టారా ఏం? పాపంభయపడుతోందినాతో మాట్లాడటానికే. కొంప ముంచి నాకుఫోన్ చేసి బెదిరించింది వాళ్ల అన్నయ్యేకాదుకదా! అలనే అయితేతనచెల్లినే చంపేస్తానని బెదిరిస్తాడా ఏం? అతనయి వుంటాడు. ఏ వెధవో అయి వుంటాడు' (సశేషం)

## పిచ్చికుక్క!



రంగా : చెప్పారండీ. సాధారణంగా ఈ జబ్బు కుక్కలనుండే మనుష్యులకు ఎక్కువగా వస్తుందని. అందుచేత అన్నింటికన్నా ముందు పెంపుడు కుక్కలకు 'రేబిస్' టీకా వేయించాలి. పెల తరువాత బూస్టర్ టీకా వేయించాలి.

ఆఖ గొర్రె మెదడుతోచేసిన టీకా అయితే ప్రతి ఆరునెలలకు ఒకసారి వేయించాలి. కొత్తగా వస్తున్న టిష్యూ కల్చర్ టీకా అయితే ప్రతి ఏడాదికి ఒకసారి వేయించాలి. కొత్తగా వస్తున్న టిష్యూకల్చర్ టీకా అయితే ప్రతి ... నాలుగు ప్రదేశాల్లో ...

చేసినదయితే ప్రతి ఆరు నెలలకూ వేయించాలి. టిష్యూ కల్చర్ టీకా అయితే ఏడాది కొకసారి జరిమూళంగుర్తు పెట్టు కోవాలి.

డాక్టర్ : అయితే మన పెంపుడు జంతువును పిచ్చికుక్క కరిచిందనుకొండి. దానికి వెంటనే టీకాలు వేయ్యడం మొదలుపెట్టాలి. గొర్రె మెదడుతో చేసిన టీకా అయితే రోజు ...

వెయ్యాలి. అయిదవ టీకా 30వ రోజున, ఆరవటీకా 90వ రోజున వెయ్యాలి. అయితే గొర్రెమెదడుతో చేసిన టీకా జంతువు బరువును బట్టి వెయ్యాలి. టిష్యూ కల్చర్ టీకా అయితే అన్నిటికీ ఒకే మోతాదు. రంగా! పిచ్చిపట్టిన జంతువులను ఎలా చూసుకోవాలో డా॥ రావు ఏమైనా చెప్పారా?

రంగా : చెప్పారండీ, దాన్నిగురించి కూడా చాలా చెప్పారు. పిచ్చి ఎక్కిన జంతువును మిగిలిన వాటికి దూరంగా విడిగా కట్టెయ్యాలి.

# విజేతమాట

మంచి పుస్తకం మంచి మనసుకు మరోపేరు. సొంత పుస్తకం మంచి మనిషికి మరోతోడు.

# దీపావళి

## మీకు తెలుసా?

కార్బనేటెట్ నీటిలో కార్బన్‌డయాక్సైడ్ కలిసి వుంటుంది. ఆ నీటి నుంచి ఆక్సిజన్‌ను తొలగించడం ద్వారా దానిలో బాక్టీరియా పెరగదు. అందువలన శీతల పానీయాలలో సహజవిల్వ పదార్థాలను వాడతారు.

## ఇలా చేయండి

బ్రెడ్ స్లయిసెలు ఎండిపోయి గట్టిగా అయిపోతే వాటిని కుక్కర్‌నుండి వచ్చే స్టీమ్‌కి ఎదురుగా వుంచండి. మెత్తగా మృదువుగా తయారవుతాయి.

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. ఛాంతో గదిలోకి వెళ్ళి భూతవైద్యులను పట్టుకొని కొట్టి బెదిరించి ఇంట్లోంచి వెళ్ళేలా చేస్తాడు. తరువాత మళ్ళీ ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటాడు.

..... ఇక చదవండి

[illegible]

ఊహాకి కళ్ళలోనీళ్ళు గిర్రున

**డైలీ సీరియల్ -52**

[illegible]

(సశేషం)

# పిచ్చికుక్క!



[illegible]

## విజేతమాట

**చెడ బుద్ధి లాగానే దురలవాటు కూడా రహస్యంగా పెరుగుతుంది. వెలుగు రాగానే మాయమవుతుంది**

**- మహాత్మా గాంధీ**

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**డైలీ సీరియల్ - 53**

**జరిగిన కథ:**

ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. దాంతో గదిలోకి వెళ్లి భూతవైద్యులను పట్టుకొని కొట్టి బెదిరించి ఇంట్లోంచి వెళ్లేలా చేస్తాడు. తరువాత మళ్ళీ ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటారు. -

..... ఇక చదవండి

అని ఒకక్షణం ఆగి "భోజనం చేద్దామా? అదేం లేదా? నీవు తినే పడుకున్నావా... లేక నాకోసం కూర్చున్నావా? అన్నా "లేదన్నయా... నీవు తొందరగా వస్తే నీతో కలిసి తిందాం. లేదా, అలాగే పడుకుందాం అని పడుకున్నా".

"రా, భోంచేద్దాం ...."

"నాకాకలిగా కూడా లేదులే..."

"అదేం లేదు ఇద్దరం కలిసి తిందాం పద" అంటూ చెల్లెల్ని బలవంతంగా తీసుకెళ్లాడు డైనింగ్ హాలు దగ్గరకు. ఊహ మాట్లాడకుండా.

ఆ రోజు కాలేజి రీఓపెన్ అయ్యేరోజు. అనిల్ త్వరగా లేచి తయారయి ఓ గంట ముందుగానే బయలు దేరబోయాడు. కాలేజి కోసం - చదువు మీద ఆశక్తి వచ్చి కాదు! ఊహ కోసం ఊహని చూడాలి, మాట్లాడాలి, ఎన్నో విషయాలు చర్చించుకోవాలి, ఎన్నో ఊసులు చెప్పుకోవాలి అన్న దాని గురించి త్వరగా వెళ్ళాలి కాలేజికి అనేది మాత్రమే అతని రేవన. కానీ తండ్రి బలవంతమై టిఫిన్ కార్యక్రమం ముగించి బయలుదేరే సరికి ఆ గంటా ఇక్కడే గగనంగా గడిచిపోయింది. మొత్తానికి కాలేజికి బయలుదేరాడు. సరిగ్గా కాలేజికి దగ్గరగా వచ్చిన అతనికి, గేటు ముందర ఊహ - బైకు మీదున్న యస్.ఐ తో మాట్లాడుతూండటం, కనిపించింది " అంటే, ఇంకా తన కోసం పోలీసులు ఎంక్వయిరీలు జరుపుతూనే ఉన్నారన్నమాట..... ఇప్పుడెలాగ? " అని మనసులో అనుకున్నా ... దడా, వణుకు, కంగారు, టెన్షన్ లాంటివి పుట్టి - తనకు తెలికుండానే అనుకోకుండానే గట్టిగానే "నాకేం తెలీదు బాబోయ్ ... నేని హత్య చెయ్యలూ తెలీవు... వస్తోంది లేయుంది.... వస్తోం అదగ కండి.." అంటూ మళ్లీ బైకు స్టార్టు చేసి పారిపో యాడు. అదివిని శ్రీధర్ ఊహని అడిగాడు. " ఎవరు తను? అనిల్ కదూ..." అంటూ.

" అవును... అనిలే!" అమె ఆశ్చర్యపోతూ చెప్పింది. అరేమిటి? అతనూ కంగారుగా ఎవరూ అతని దగ్గర లేకున్నా భయపడ్తూ కాలేజి ఆవరణలోకైనా రాకుండా ఏవేవో వాగి మరీ వెళ్లిపోయాడు. అసలేమై ఉంటుంది?" ఏమో అన్నయ్య నాకూ తెలీయదు! భహోశా నిన్ను ఎప్పుడూ అతను ఈ డ్రెస్‌లో చూడలేదు కదా, అందుకే భయపడి వుంటాడు ఎవరో అనుకుని పోలీసుని చూసి భయపడి పారిపోదానికి అతనేమయినా దిస్సు" అల్లరామ్మ! నో,నో సమ్‌థింగ్ ఈజ్ రాంగ్ .... సమ్‌థింగ్ ఈజ్ దేర్... అతను దేనికో ఎందుకో భయపడుతున్నాడు. అందుకే నన్ను చేడగానే పారిపోయాడు!" "అదికాదన్నయ్యా... నిన్ను ఇంత వరకూ ఇలా చూడలేదు కదా, ఎవరో అనుకుని ఉంటాడు..." "అయితే మాత్రం పారిపోతాడా? నిన్ను చూసాడుగా! నీకోసం మయినా వచ్చి నిన్ను పలకరించవచ్చుగా... అలా కాకుండా పారిపోయాడంటే ఏదో జరిగే చూపో ఉండలి..... సరెలే నువ్వెళ్ళు క్లాసుకి నేవెళ్ళాలి అర్జంటుగా స్టేషన్‌కి, " చెల్లెల్ని అటు పంపి, శ్రీధర్ కదిలాడు అక్కడి నుంచి "హు ఈ పోలీసోళ్ళ బుద్ధి అంతే. తిగ చొరికితే చాలు తొంకంతాలాగి చూసి చూస్తారు.... అనుమానం ముందుపుట్టి తర్వాతే వీళ్లు పుట్టి ఉంటారు.. " అలా అనుకుంటూ ఊహ ముందుకు కదిలింది. అనిల్ సరాసరి ఇంటికి వెళ్ళలేదు. అక్కడ తండ్రి అడిగే ప్రశ్నలకు తాను చెప్పలేనని జవాబులు. పార్కుకి వెళ్ళికూర్చున్నాడు కాసేపు. " ఏంచేయాలా, ఇప్పుడెలాగ? అనుకుంటూ అలోచనలో పడ్డాడు. ఓగంట గడిచాక మళ్ళీ కలేజి ముందుకు వచ్చి చూసాడు. ఎవరూ బయట కనిపించలేదు. "క్లాసులు జరుగుతున్నా మోమో అంతే నిశ్శబ్దంగా ఉంది అనుకు న్నాడు. లంచ్ బెల్ అయ్యే వరకూ అక్కడే దూరంగా ఓ హోటల్‌లో కూర్చుని టైము చూసుకుని, బిల్ అవగానే, అందరి నావతలకు వచ్చే సమయంలో కాలేజి వరకు వచ్చాడు. ఊహ తన ఫ్రెండ్‌తో వస్తూ కనిపించింది. చాలు నుంచి చూసాడు. ఊహ కాస్త దగ్గరకు రాగానే" ఊహా..." అంటే పిలిచాడు. ఊహ అనిల్ చూసింది. ఆశ్చర్యపోయింది. 'నువ్వా ! అనిల్ ఇక్కడేం చేస్తున్నావు. క్లాస్ కాకుండా... అంది" కాస్త తలవెప్పిగా ఉండి రాలేదు కాని. ప్రవీణ్, పవన్,వినేక్, వచ్చారా? ఎక్కడవున్నారు?" అంటూ అడిగాడు. వాళ్ళా రాలేదా- కనిపించలేదు మరి వాళ్ళుదా ఇంతవరకూ! అంటే రావద్దోగా?" రాలేదా... వాళ్ళు రాలేదా! టెన్షన్ పీలవుతూ అన్నాడు అది చూసి ఊహ ఎందుకలా టెన్షన్ పీలవుతున్నావు. ఇవ్వాళ సెలవులయ్యాకా కాలేజి తెరిచిన మొదటి రోజు కదా! ఆ ఏం చెప్తారులే, ఎవరు మాత్రం వస్తారులే అని అనుకుని రాలేదేమో.... అని ఒకనిమిషం.

**రేపు కలుద్దాం....**

# పిచ్చికుక్క!



రంగా: చాలా మంది కుక్క కరిచిన వ్యక్తిని చూడటానికి వెళ్తారు. ఆ వ్యక్తి తలను ముఖాన్ని ప్రేమగా నిమురుతారు. వారికి సందేహం కలుగుతుంది. వాళ్లకు కూడా ఆరోగం రాదు కదా అని కంగారుపడతారు.

డాక్టర్: అలాంటి సందేహం ఏమీ అక్కరలేదు. ఈ రోగం కేవలం నోటిలోని ఒరాంగ ద్వారానే వ్యాపిస్తుంది. గాయాలు, నిప్పుల్లు దెబ్బలు ఉన్నచోట రోగి చొంగ పడకుండా చూడాలి. పెదవి, ముక్కు కళ్ళు ... పట్టణాలలో అంటు రోగాల ఆస్పత్రులు ఉంటా యి. వాటిలో రోగిని చేర్చవచ్చు. రోగి ఉపయోగించిన పాత్రలను బాగా శుభ్రంగా తోమిన తర్వాతే ఉపయోగించాలి. అతని బట్టలను, పక్కబట్టలను నీటిలో ఉడికించి ... మాకెంతో ఉపయోగకరం. ఇంతవరకు ఈ జబ్బు గురించి మాకేమీ తెలియదు. ఈ వ్యాధి మనదేశంలో ఎంతగా వ్యాపించిదీ కొందచెం చెప్తారా?

డాక్టర్: ఇది చాలా ప్రాణాలు తీసే జబ్బు. మనదేశంలో కుక్కలు చాలా ఎక్కువ. అందు చేత ఈ రోగం వ్యాపించే ప్రమాదం ఎక్కువే పరీక్ష చేయించుకోకపోతే ఈ రోగంతో మరణించడం తప్పదు. ఆ చావు కూడా చాలా బాధాకరంగా ఉంటుంది. భారత దేశంలో ఏవో కొన్ని దీవులు తప్పించి మిగిలిన అన్ని చోట్లా ఈ జబ్బు ఉంది.

## విజేతమాట

ప్రార్థించే పెదవులకన్నా సాయమందించే చేతులు పవిత్రమైనవి - మదర్ థెరిసా

### బల్లుల, బొద్దింకల బాధ

మీరు ప్రాణ జంతువులు అంటే బల్లులు, బొద్దింకలు వస్తైరాల పళ్ళ విసిగిపోయారా? అయితే మస్కిటో రిపెల్లెంట్ మాట్స్ మీద రెండు చుక్కల యూకలిప్టస్ ఆయిల్‌ను వేసి వాటిని వెంటిలేటర్లలో, కిటికీల వుంచండి.

### ఇలా చేయండి

మాచికాయ, వాలింజచెట్టు వేర్లు, గోరింటాకు సమభాగాలుగా నీళ్లతో నూరి అరికాళ్లకు పట్టిస్తే అరికాళ్ల మంటలు తగ్గుతాయి. పెసరపప్పు నానబెట్టి కొంచెంపాటి కర్పూరం వేసి నూరి, ఆ మిశ్రమాన్ని అరికాళ్ళకు పట్టిస్తే అరికాళ్ల మంటలు పోతాయి.

## 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:**
ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. దాంతో గదిలోకి వెళ్లి భూతవైద్యులను పట్టుకొని కర్ర బెదిరించి ఇంట్లోంచి వెళ్లేలా చేస్తాడు. తరువాత మళ్ళీ ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటారు.

— ఇక చదవండి

లంచ్‌బెల్ అయ్యేవరకు అక్కడే దూరంగా ఓ హోటల్‌లో కూర్చుని టైము దూసుకొని, బెల్ అవగానే, అందరూ ఇవతలకు వచ్చే సమయంలో కాలేజి వరకూ వచ్చాడు. ఊహ తన ఫ్రెండ్స్‌తో వస్తూ కని పించింది. చాటునుండి చూసాడు ఊహ తానున్న దగ్గర కు రాగానే 'ఊహా...!' అంటూ పిలిచాడు ఊహ అనిల్‌ను చూసి ఆశ్చర్యపో యింది. 'నువ్వా! అనిల్ ఇక్కడేం చేస్తున్నావు క్లాసుకు రాకుండా? అం ది.

'కొత్త తలనెప్పిగా వుంటే రాలేదు కాని, ప్రవీణ్, పవన్, వివేక్ వచ్చా రా? ఎక్కడున్నారు?' అంటూ అడి గాడు.

'వాళ్లు రాలేదు! కనిపించలేదు మరి వాళ్ళూడా ఇంతవరకూ. అంటే రావట్లేగా?'

'రాలేదా వాళ్ళు రాలేదా?' టెన్షన్ ఫీలవుతూ అన్నాడు అది చూసి ఊహ... 'ఎందుకలా టెన్షన్ ఫీల వుతున్నావు. ఇవాళ మొదటి రోజు కదా! ఆ, ఏం చెప్తారులే. ఎవరు మాత్రం వస్తారులే అనిఅనుకుని రాలేదేమో.' అని ఒక నిమిషం ఆగి 'అవునూ, ఇందాకా అలా పారిపోయావేమిటి?' అంటూ అడిగింది.

"ఏంలేదు - ఆ ఇన్‌స్పెక్టర్ ఎవరో కానీ నీతోఏం మాట్లాడుతున్నారు? దేనిగురించి ప్రశ్నిస్తున్నారు? నీవేం చెప్తున్నావు?" అంటూ ఆదుర్దాగా అడుగుతూ చెమటలు తుడుచు కుంటూంటే ఊహకి నవ్వు వచ్చిం ది. అతను చిన్న పిల్లాడిలా పారి పోని చూసి భయపడుతున్నట్లు మాట్లాడుతూంటే అతన్ని ఇంకా ఏడిపించిఆటపట్టించాలని సరదా పడింది. మనసులో 'అయితే అనిల్ 'అన్నయ్యను గుర్తుపట్టలేద న్నమాట' అనుకుంది. సీరియస్ గా మొహం పెట్టి 'అతను ఇన్‌స్పెక్టర్...' కళ్లు ఇంతగా చేసుకొని.

'అదితెలుసులే... ఎందుకు వచ్చా డో, నిన్నేం అడుగుతున్నాడో అది చెప్పు..?' కోపంగా అన్నాడు.

'ఆ... ఇక్కడేదో మర్డర్ జరిగిం దట. అదెవరు చేసారూ అంటే, 'ఏమో నాకు తెలీదూ' అన్నాను. ఇంకా...' అంటూ ఆమె ఏదో చెప్ప బోతుండగా మళ్ళీ జటుగా శ్రీధర్ వచ్చాడు. అతన్ని చూడగానే అనిల్ 'సరేలే, నాకు అర్జంటు పనివుంది అందుకే క్లాసులకుక్కూడా అటెం డ్ కాలేకపోతున్నాను. మళ్ళీ వస్తాను. ఆ ఇన్‌స్పెక్టర్ ఎందుకో మళ్ళీ వచ్చే తగలడుతున్నాడు. వస్తే నీలా నేను ఏ జవాబులూ ఇవ్వలేను' అంటూ అనిల్ జారు కున్నాడు. అంతా దూరంనుంచి శ్రీధర్ చూస్తూనే వున్నాడు. ఊహ అనిల్ కంగారుగా పారిపోవడం

**డైలీ సీరియల్ -54**

చూసిపకపకానవ్వుతోంది. 'ఏమ్మా! అంతగా నవ్వుతున్నావు?' శ్రీధర్ అడిగాడు వస్తూనే.

'ఏంలేదన్నయ్యా... నువ్వటు వెళ్లగానే లంచ్ టైము చూసుకుని అనిల్ వచ్చాడు. అతని భయం చూసి చిన్న జర్క్ ఇచ్చాను. అంతే సరిగ్గా అదే సమయానికి నువ్వు రావడం చూసి భయపడి పారి పోయాడు.' అంటూ నవ్వుతుంటే 'జర్క్ ఏమిటి? ఎలా ఇచ్చావు?' కన్నా తెలుసుకోవాలని ఆరాతీసాడు 'చెప్పాగా, నిన్నుఅతనుగుర్తు పట్టలేదు! ఎవరోఇన్‌స్పెక్టర్ ఎం దుకువచ్చాడోఅనుకుంటున్నాడు. అందుకే నీవుమా అన్నయ్యవని చెప్పకుండా ఇక్కడేదో మర్డర్ జరిగిందట.అందుకే అన్ని వివ రాలు అడుగుతున్నారుఅని చెప్ప గానే మళ్ళీ నిరాక చూసి పరార్. అనిమళ్ళీ నవ్వింది. **(సశేషం)**

## పిచ్చికుక్క!



రామయ్య: కొత్తటీకా ఖరీదెంత?
డాక్టర్: ఆ టీకా కొంచెం ఖరీదయినదే
రామయ్య: ఒక్కసారి మాత్రమే వేసే టీకా ఒకటి వుందని విన్నాను.
డాక్టర్: లేదు అటువంటి టీకా ఏదీ లేదు. కొత్త టీకా కూడా ఒకటి కంటే ఎక్కువ సార్లే వేయాలి.
రామయ్య: డాక్టర్ గారూ! మీకు నా పరిస్థితి తెలుసు. మీ దగ్గర ఎలా దాచగలను? అంత డబ్బు నేను ఎక్కడనుండి తేను? కాని గోపి బాధను చూడలేకపోతున్నాను.

డాక్టర్ ... బాధ వదలకంత రామయ్యగారూ! గోపి మీ తమ్ముడి లాగే చాలా తెలివి ... అబ్బాయి. నేను అతనికి కావలసిన టీకా మందు కొంటాను. వాటికి డబ్బు తీసుకోకుండానే చేస్తాను.

రామయ్య: మీరెందుకు కనటం డాక్టర్ గారూ. మీరు ఇంతకుముందుకూడా నాకెంతో ఉపకారం చేసారు. నేను గోపికి ఆస్పత్రిలోనే వైద్యం చేయిస్తాను.

డాక్టర్: గోపి లాగా నాకో చిన్న తమ్ముడు వుండేవాడు. చాలా తెలివితేటలుగా వుండే వాడు. ఒకసారి వాడు ఏలూరు వెళ్లాడు. అక్కడ ఏదైనాకొనుక్కుని తిందామని ఒక మిఠాయి దుకాణానికి వెళ్లాడు. అక్కడ పొరపాటున ఒక ...

## విజేతమాట

తీరికూర్చుని వేసే తప్పటడుగుకి పరిహారం చెల్లించాల్సి వుంటుంది

### టిప్స్ అఫ్ ది డే

వెండి సామాను వాడిన వెంటనే శుభ్రం చేయకపోతే మరకలు పడతాయి. ఒక వెడల్పాటి పాత్రలో అల్యూమినియం ఫాయిల్ పరచి వెండిసామానంతా దానిపై పెట్టాలి. అందులో వేడినీళ్లు పోసి ఒక స్పూన్ బేకింగ్ సోడా వేసి పదినిమిషాలు నాననిచ్చి శుభ్రంచేస్తే తళతళ లాడుతుంటాయి

### ఇలా చేయండి

కొద్దిగా వేరుసెనగనూనెకు అంతే పరిమాణంలో వెనిగర్‌ను కలిపి బాగా కలిపాక, ఆ మిశ్రమంతో ఫర్నిచర్ తుడిస్తే మెరుస్తుంటాయి. బాత్‌రూమ్‌లలో అద్దాలను షాంపూ అద్దిన బట్టతో తుడిస్తే ఆవిరి పట్టకుండా శుభ్రంగా మెరుస్తుంటాయి.

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు......

- ఇక చదవండి

'చెప్పాగా. నిన్నుఇతనుగుర్తు పట్టలేడు! ఎవరోఇన్‌స్పెక్టర్ ఎందుకువచ్చాడోఅనుకుంటున్నాడు. అందుకే నీవుమా అన్నయ్యవని చెప్పకుండా ఇక్కడేదో మర్డర్ జరిగిందట. అందుకే అన్ని వివరాలు అడుగుతున్నారుఅని చెప్పగానే మళ్ళీ నీరాక చూసి పరార్... అనిమళ్ళీ నవ్వింది. ఆమె నవ్వు లాటగాఅంటున్నాఅన్నయ్య తనని సునిశితంగా పరిశీలిస్తూ వివరాలు రాబడుతున్నాడని. అవి అనిల్‌కు ముప్పుకలిగించబోతున్నాయని ఆమె గ్రహించనే లేదు. మళ్ళీతనే అతన్ని అడిగింది 'ఏ అన్నయ్యా మళ్ళీ వచ్చావు?' అని 'ఇక్కడ చిన్నపని తగిలి వచ్చాను. ఎలాగూ వచ్చానుకదా అని నిన్నుకలిసి పోదామని అనుకున్నాను. నువ్వు గేటులోనే ఎదురయ్యావు'

'ఇంకేం క్లాసులు లేవు ఉహూ. అందుకే ఇంటికి వెళ్ళిపోతున్నా'

'అయితే డ్రాప్ చెయ్యనా?'

'వద్దులే నే వెళ్లాను'

'పదమ్మా. దింపేస్తా'

'నాఫ్రెండ్స్‌తోకాసేపు మాట్లాడు కొని ఇంటికి వెళ్లాను. నువ్వు వెళ్లన్నయ్యా!'

'అలాగే' శ్రీధర్ వెళ్లిపోయాడు. అతను అలావెళ్లగానే ఊహని ఫ్రెండ్స్ వచ్చి కలిసారు. 'మీకు మా అన్నయ్యంటే భయమా? రాక్కున్నారు అలా?' అంది

'మాకేం భయంలేదు. మీవిషయాల్లో మేమెందుకని అక్కడే వుండిపోయాం' అన్నారు. అందరూ కాసేపు అలాఇలా హాలీ చేసి ఎలా గడిపిందీ మాట్లాడుకుని ఎవరి దారిన వాళ్లు వెళ్లిపోయారు.

శ్రీధర్ అనిల్ ఇంటికి వచ్చాడు. శ్రీధర్‌నిచూడగానే అనిల్ గుండె జారిపోయినంత పనయింది.

'ఎవరుసార్...మీరెవరు? ఎందుకొచ్చారో తెలుసుకోవచ్చా?'

అంటూ అడిగాడు గుమ్మంలోనే ఆపి

'శ్రీధర్‌నివ్వి లోపలికి రానివ్వవా?'

'రండి సార్! ఎవరి కోసం .. ఏం పనిమీద..' అంటూండగా

'నీకోసమే...నీ పనిమీదే...' నవ్వుతూ జవాబిచ్చాడు కూర్చుంటూ.

'నాకోసమా? ఎదురుగా నిలబడి అడిగాడు

'అవును.. నేనెవరో తెలిదా? గుర్తు పట్టలేదా?'

'ఊహా.....'ఊహ అన్నయ్యని!'

'అలాగా? ఇంకా నేనెవరో నిజంగానే ఇన్‌స్పెక్టర్ అనుకున్నాను'

'నేను నిజంగానే ఇన్‌స్పెక్టర్‌ను' కాస్త అనిల్‌కి ధైర్యం వచ్చింది. ఊహ అన్నయ్యే ఇన్‌స్పెక్టర్ అనగానే 'నేను మిమ్మల్ని ఒకటి రెండుసార్లు మాత్రమే చూశాను. అదీ సివిల్‌డ్రస్‌లో. అందుకని తెల్సుకోలేకపోయాను. సారీ! ఏం

### డైలీ సీరియల్ -55

తీసుకుంటారు. కాఫీ, టీ, కూల్ డ్రింక్...'

'నో థాంక్స్. నేను వాటికోసం రాలేదు. మీనుంచి కొంచెం ఇన్‌ఫర్మేషన్ కావాలి. అందుకని వచ్చాను.'

'నానుంచా? నేనేం చెప్పగలను? దేని గురించి? అయినా నాకా విషయాలేం తెలీవు..' గబుక్కున కంగారులో నోరు జారి నాలుక్క రుచుకున్నాడు.

'ఏవిషయాలూ? నేనేం విషయాలు అడగబోతున్నానో మీకెంతెలుసు? ....'

'మీరెందుకో భయపడుతున్నట్లు టెన్షన్ పడుతున్నట్లు ఏదో దాచాలని ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నారు పాపం.. టెన్షన్ పడకండి. నేను మీవాడినే. మీకుహెల్ప్‌చేయగలను. చేస్తానుకూడా..

(సశేషం)

## పిచ్చికుక్క!



డాక్టర్ : గోపి లాగా నాకో చిన్న తమ్ముడు వుండేవాడు. చాలా తెలివితేటలుగా వుండే వాడు. ఒకసారి వాడు ఏలూరు వెళ్లాడు. అక్కడ ఎద్దినాకొమక్కుని తిందామని ఒక మిఠాయి దుకాణానికి వెళ్లాడు. అక్కడ పొరపాటున ఒక కుక్కపిల్లమీదకాలువేసాడు. కుక్కపిల్ల కాలిమీలు కొరికింది. అది చిన్నపిల్లేకదా అది కరిస్తే ఏమవుతుందిలే -అనుకున్నారు మాతమ్ముడు. ఒకనెల గడిచింది. వాడు దాదాపు ఈ విషయాన్ని మరిచిపోయాడు. ఒకరోజు అమ్మవాడికి మంచినీళ్ళు గ్లాసుతో తెచ్చిఇచ్చింది. వాడు

వాడు ... వసకలు కవ్వాంట నేల

కదిలిపోయినట్లు అయింది. ఇంత చదువుకున్నవాడు కూడా ఎంత భయంకరమైన పొరపాటుచేసాడు. ఇంక వాడిని చావునుండి తప్పించడం ఎవరి వల్లాకాదు. వాడు చనిపోయేటప్పుడుపడిన బాధను నేను మాటల్లో చెప్పలేను. ఇప్పటికీ గుర్తు వస్తే నాకు ఒళ్లు గగుర్పొడుస్తుంది. అంతే అప్పటి నుండి నేనొక ఒట్టు పెట్టుకున్నాను. ప్రతిసంవత్సరం ఆ రోగం వచ్చిన ఒకరికి డబ్బు తీసుకోకుండా వైద్యం చేస్తానని.

రామయ్య మీరు మంచివారు. మీ ఉపకారాన్ని నేను బతికున్నంత కాలం మరిచి పోను. 'ఇందులో పెద్దవిశేషం ఏమీలేదు. నవ

## విజేతమాట

భార్యాభర్తలు కత్తెరయొక్క పదునైన రెండు అంచులవంటివారు. విడదీయబడనంతగా అతుక్కొని వుంటారు. తరుచు వ్యతిరేకదిశలలో సంచరిస్తున్నట్లు కనిపించినా ఖాలి నడుమ వచ్చే ఎవరినైనా సరే నిర్దాక్షిణ్యంగా శిక్షిస్తుంటారు

- సిడ్నీ స్మిత్

టిప్ ఆఫ్ ది డే

వ్లాస్క్ కొంతకాలం ఉపయోగించుకోకుండా పక్కన వుంచితే దాంట్లోంచి కొంచెం దుర్వాసన వస్తుంది. అరచెంచా పంచదార పలుకులు దాంట్లో వేసి వుంచితే ఎంతకాలమైనా దుర్వాసన రాదు. ఎప్పుడైనా వెంటనే వాడుకోవచ్చు.

### మీకు తెలుసా?

ప్రతి రోజూ విటమిన్ 'సి'ని తీసుకోవడం వల్ల జలుబునుంచి రక్షణ, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలనుండి విముక్తి లభిస్తుంది. అయితే విటమిన్ సిని ప్రతిరోజూ 500మి.గ్రా తీసుకోవడం వల్ల డిఎన్ఏ డామేజ్ అయ్యే అవకాశం వుందట. ఈ విషయాన్నికూడా వారే వెల్లడించారు.

## మిస్టరీ



జి. రామలక్ష్మి

జరిగిన కథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు......

- ఇక చదవండి

### డైలీ సీరియల్ -56

'ఏవిషయాలూ? నేనేం విషయాలు అడగబోతున్నానో మీకేంతెలుసు?'

'మీరెందుకో భయపడుతున్నట్లు టెన్షన్ పడుతున్నట్లు ఏదో దాచాలని ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నారు పాపం. టెన్షన్ పడకండి. నేను మీవాడినే. మీకుహెల్ప్‌చేయగలను.చేస్తానుకూడా. ఎందుకంటారా? మీరుమాచెల్లెలి బెస్ట్‌ఫ్రెండ్ కదా.' అంటూనే అతని ముఖకవళికలు అబ్జర్వ్ చేయసాగాడు.

'నేనేం దాచడం లేదు. నాకే టెన్షన్ లేదు. మీరు నాకే హెల్ప్ చేయనక్కరలేదు. నన్ను అనవసరంగా కంగారుపెట్టకండి.. నాకేం తెలీదు..'

'సరేలెండి. మిమ్మల్ని కంగారు పెట్టను. మీకేం తెలీదు.. మరి నే వెళ్లిరానా?'

'వెళ్లండి'

'అంటే మళ్ళీరావద్దనా?'

'పోలీసువాళ్లను మళ్ళీమళ్ళీ రావాలని ఎవరూ కోరుకోరు'

'ఎందుకూ'

'అనవసరప్రశ్నలతో,అను మానాలతో వేధించి చంపుతారని..'

'ఏనేరం చేయనప్పుడు.. భయం ఎందుకు?'

'నాకేంభయం?అయినా మీరిలా వస్తేబాగుండదు. ఇంకా నయం.. సమయానికి నాన్నా, పిన్నీ, బాబాయ్‌లు, ఎవరూ ఇంట్లోలేరు. పార్టీకని వెళ్లారు'

'సరే నేవస్తా.. ఈసారి ఈ డ్రెస్‌లో కాదులెండి'అంటూ శ్రీధర్ బయలుదేరాడు. కానీ గేటులోనే అనిల్‌పెద్దలుఎదురయ్యారు. ఒక క్షణంకళ్లు చూసుకున్నారు కానీ పలకరించుకోలేదు. శ్రీధర్ అందరినీ ఒకసారి అలా చూసి బైకు స్టార్టుచేసి వెళ్లిపోయాడు. వాళ్ళు లోపలికి వచ్చారు. వస్తూనే అనిల్‌ను అడిగారు. 'అతను ఊహ అన్నయ్య క్యాజువల్‌గా వచ్చాడు. నాకాలేజీ అవగానే నన్ను డ్రాప్ చేసాడు అంతే.....'

'ఏంసిక్రెట్మైంది?' తండ్రి అడిగాడు.

'పోతుంది. ఎక్కేటప్పుడే రిపేర్ కిచ్చాను. వచ్చేటప్పుడు తెచ్చుకున్నాను'

'అదేమిటిరా, ఇప్పుడేకదా అన్నావు అతనొచ్చి డ్రాప్ చేసాడని.' పిన్ని అనుమానపడుతూ అడిగింది.

'అబ్బబ్బ.. నేనేమన్నయినా చిన్నపిల్లాడినా? ప్రతి ఒక్కరూ ప్రశ్నలతో చంపేస్తారు' కసురు కుంటూ అన్నాడు.

'పిన్ని అడిగినదానికి జవాబు చెప్పు' తండ్రి గదమాయించాడు.

'చెప్పానుగా. వచ్చేటపుడు ఊహ అన్నయ్య బైకుమీద వచ్చాను. దారిమధ్య దాగుచేసి మెకానిక్ తీసుకొచ్చి పెట్టాడు. ఇక్కడ... చాలా..'ఈసారిసర్దుకొని ఆలోచించుకుని జాగ్రత్తగా జవాబుచెప్పాడు ఇంక ఎవరూ ఇంకేమీ మాట్లాడకుండా ఎవరు మానానవారు లోపలికి వెళ్లిపోయారు.

భోజనం చేస్తుంటే శ్రీధర్ అడిగాడు ఊహని.

'మీ ఫ్రెండ్ అనిల్ కాలేజీకి వస్తున్నాడా?'

'లేదు. ఇంట్లో ఏవో పనులున్నాయట. అర్జంటువి. అందుకే రావడం లేదని . చెప్పాడు. ఏం ఎందుకు?'

'ఏంలేదు. మామూలుగా అడిగాను అంతే!' అంటూ కాస్సేపు ఆగి.. 'అతను ఎలాంటి వాడు?' అని అడిగాడు 'మంచివాడే!'

'అదికాదు నేనడిగేది అతనంటే భయమున్నదా?'అని (సశేషం)

## పిచ్చికుక్క!



ఈరోజు నుండి వైద్యం మొదలుపెడదాం. మొదటిటీకా ఈరోజు వేస్తాను. 2వది మూడో రోజు. 3వటీకా 7వరోజు. 4వటీకా 14వ రోజు. 5వటీకా 30వ రోజు 6వటీకా 60వరోజు

రామయ్య : టీకాలు వేయించుకుంటున్నపుడు చేయకూడనివి ఏమైనా వున్నాయా?

'ఉన్నాయి. టీకాలు వేయించుకునే రోజుల్లో ఎక్కువశ్రమ చేయకూడదు. పరుగెత్తకూడదు. సిగరెట్లు, బీడీ, చుట్ట మొదలైనవి తాగకూడదు.తాగుడుమానెయ్యాలి. మసాలాలు వేసినవి, నిలవ వున్న వస్తువులు తినకూడదు. ... రోగాలకుఉపయోగపడతాయి.

రామయ్య: ఉపయోగ పడతాయా? అయితే వాటిని ఎందుకు వేసుకోకూడదు?

డాక్టర్ : అవి కుక్కకాటు టీకా మందు శక్తిని తగ్గించేస్తాయి. అందుకని రోగిని వైద్యం చేయించేముందు పెద్దడాక్టర్‌కు చూపించడం మంచిది. అందువల్ల సరైన వైద్యం జరుగుతుంది. టీకాలశక్తి పూర్తిగా వినియోగం అవుతుంది.

రామయ్య: డాక్టర్‌గారూ! ఆ టీకాలు ఎక్కువ కాలం నిలవ వుంటే పాడయిపోవా?

డాక్టర్: అవును..నేను ...

## విజేతమాట

గొప్ప అంశాలు ఏవైనా అతివాదుల వల్ల లేదా మితవాదుల వల్ల మాత్రమే నిర్ణయించ బడతాయి. తటస్థులవల్ల కాదు.

### టిప్ టిప్ టీ!

కోడిగుడ్లను శుభ్రంగా కడిగి ఉడికించండి. తరువాత గుడ్లను తీసివేసి నీటినిపారబోయకండి. ఆనీటిని నోటిని శుభ్రం చేసుకునేందుకు ఉపయోగించవచ్చు. గుడ్డు పెంకు నుంచి నీళ్లలో కరిగిన కాల్షియం కార్బొనేట్ పళ్లకు మెరుపు నిస్తుంది!! మ్యాక్

### నమ్మితేనమ్మండి!

పుట్టుమచ్చల్ని పోగొట్టాలనుకుంటే ధనియాల్ని మెత్తగా నూరి పుట్టుమచ్చలపై రుద్దాలి. క్రమేణా అవి చర్మంలో కలిసిపోతాయి(ట)!!

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీ-ఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు......

- ఇక చదవండి

'మీ ఫ్రెండ్ అనిల్ కాలేజీకి వస్తున్నారా?'

'లేదు. ఇంట్లో ఏవో పనులు న్నాయట. అర్జెంటువి. అందుకే రావడం లేదని చెప్పారు. ఏం ఎందుకు?'

'ఏంలేదు. మామూలుగా అడిగాను అంతే!' అంటూ కాస్సేపు ఆగి... 'అతను ఎలాంటి వాడు?' అని అడిగాడు 'మంచివాడే!'

'అదికాదనే నతడుగుతుంది! భయస్తుడా?'అనీట

'కాదు...'

'మరెందుకు నన్ను చూస్తే భయపడుతున్నాడు? బిస్టర్‌తో నాలో చేరిపోని అనుమానాలు కలిగిస్తున్నవాడవు తున్నారు'

'అలాంటిదేం లేదే అతనిలో. అతనేం పిరికివాడూ భయస్తుడూ కాదు. చాలా మంచివాడు.శ్రమం కూడా కూడా... అంతెందుకు మేము పిక్నిక్‌కు వెళ్ళినపుడు మైఖేల్‌తో తలపడ్డాడు. ఫైట్ చేసాడు. అందరూ ఇద్దర్నీ విడదీయాల్సి వచ్చింది. చాలాకష్టంమీద. అంతధైర్యం వుంది అతనికి' అనిల్ గొప్పతనం ఇదే అదనుగా అన్వయ్యెవిలో వెయ్యాలనుకుంది అతగనిని కూడా చెప్పింది. శ్రీధర్ ఆసక్తి చూపిస్తూ 'ఎందుకమ్మా, ఇద్దరికి గొడవ జరిగిందా? ఏం జరిగిందసలు?'

'అనవసరపు విషయాలాలలో, అధికారదాహం ఎక్కువగా వున్న మైఖేల్ కలిగించుకున్నాడు. విద్యార్థుల స్వేచ్ఛ, అనందాలకు పిక్నిక్‌లో మానిటర్‌నన్న అహంకారంతో, ఇబ్బంది పెడితే, అనిల్ కలుగజేసుకుని ఫైట్ చేసాడు. అందుకే... అనిల్ సాహసం, ధైర్యం గురించి నాకు తెలుసన్నాను. నీవన్నట్టు పిరికివాడుకాదు'..

'అది నిజమే! ఏదైనా జరగరానిది, చెయ్యరానిది, చేస్తేనేకదా, మనిషి పిరికివాడిలా, భయస్తుడిలా, తన నీడను చూసుకుని తానే భయపడేలా తయారయ్యేది?'

'అవును అంతే!'

'మరి ఇవనెందుకూ చట్టాన్ని చట్టపు మనిషినీ చూసి భయపడుతున్నాడు? ఏం జరిగి వుంటుందంటావు?

'ఏమో! అయినా అతను నన్ను చూసి భయపడుతున్నాడని ఎందుకనుకుంటావు ఊరికే?

నేను అనుకోవడం, ఊహించుకోవడంలేదు. అతను నిజంగానే నన్ను చూసి భయపడుతున్నాడు'

'అదే! అలాగని కచ్చితంగా ఎలా చెప్పగలవన్నయ్యా?'

'ఎలా అంటావా? విన్న నాకు

### డైలీ సీరియల్ -57

నాన్న గారితో పనివుండి నేను, మా ఆఫీసర్ అక్కడికి వెళ్లాము. అప్పుడు అతనునన్నుచూసి భాక్కున్నాడు. పిలిచినా రాలేదు. తర్వాత వచ్చాడు! ఎందుకు? అదికూడా నేను ఊహ అన్నయ్యనని చెప్పాకే!'

'అయితే మైఖేల్‌ను కొట్టాడుగా పాపం అందుకే భయపడుతున్నాడేమో! అతనేమైనా పోలీసు కేసు పెట్టి ఏమైనా చంపించాలనుకుంటాడని...'

'అవును అదీ నిజమే! ఇంతకీ మైఖేల్ కాలేజీకి వస్తున్నాడా?'

'లేదు?'

'ఏం? ఎందుకూ?'

'ఏ చోద్యం బలే చావుందన్నయ్యా! ఎవరెవరు ఎందుకు రారో, రావడం లేదో నాకేం తెలుస్తుంది?

(సశేషం)

# పిచ్చికుక్క!

రామయ్య: డాక్టర్‌గారూ! ఆ టీకాలు ఎక్కువ కాలం నిలవ వుంటే పాడయిపోవా?

డాక్టర్: అవును వేడి ఎక్కువగా వుంటే ఆ టీకాలు పాడైపోతాయి. వీటిని ఫ్రిజ్ ఉష్ణోగ్రతలో వుంచాలి ఫ్రిజ్‌లో పెట్టకపోతే వాటి శక్తి తగ్గిపోతుంది. ఫ్రిజ్‌ను మీరు మందుల దుకాణంలోచూసే వుంటారు. ఎంత వేడికి పాడైపోయే మందులు దానిలోపెడతారు. అందుకే టీకాలను నా దగ్గర ఫ్రిజ్‌లో పెడతాను.

రామయ్య: కుక్కకాటు అంత భయంకర

రామయ్య: ...

పిచ్చికుక్కలను చంపడంలోనూ గవర్నమెంటుకు సహాయం చేయాలి. దెబ్బను కుప్పలుగా పోయకూడదు. మనకు మనమే కాపాడుకోకపోతే ఎవరో వచ్చి ఎందుకు కాపాడుతారు?

గ్రామ పెద్దలు, గ్రామాధికార్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు 'రేబిస్' రోగం ...

వేయించుకునేటప్పుడు గోపి అందరితో కలసి తినడం తాగడం చెయ్యవచ్చా? స్నేహితులతో కలసి తిరగవచ్చా?

డాక్టర్: ఎందుకు కూడదు? అవన్నీకొద్దిగా చెయ్యొచ్చు.

(మూడు నెలల తరువాత)

గోపి: డాక్టర్‌గారూ మీకోసం కొద్దిగా

నువ్వు కుక్కకాటు వల్ల వచ్చే రోగాన్ని అందరికీ చెప్పినపుడు, ఊరకుక్కలను పట్టుకునేటప్పుడు మునిసిపాలిటీకి సహాయం చెయ్యాలి. ప్రజల్లో ఈ రోగాన్నిగురించిన సమాచారం వ్యాపింపచేయాలి. అప్పుడు నానోరే కాదు నా మనసును కూడా సంతోషపరిచిన వాడివి అవుతావు.

గోపి: నేనది తప్పకుండా చేస్తాను డాక్టర్‌గారూ. నేను స్వయంగా ఈ రోగం బారిన బడి మీ దయ వల్ల క్షేమంగా తప్పించుకున్నాను. నేను పడ్డ బాధను ఇతరులు పడకూడదని కోరుకుంటాను.

జక్లబ్

- శ్రీలక్ష్మి

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:** ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజి రీఓపెనింగ్ రోజున కాలేజికి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు......

- ఇక చదవండి

"ఏం ఎందుకు?"

"నీ దౌర్భాగ్యం బలే బాగుందన్నయ్యా... ఎవరెవరు ఎందుకు రారో నాకేం తెలుస్తుంది? అప్పటికొస్తే అనిల్ ఫ్రెండ్సెవరూ కాలేజి రివోపెన్ చేశాక రావటంలేదు. ఎందుకో ఏమో నాకేం తెలుస్తుంది చెప్పు? ఏదో అనిల్ అంటే వాడు క్లోజ్ ఫ్రెండ్ కాబట్టి వచ్చి మరీ విషయం చెప్పి వెళ్ళాడు. ఇంట్లో ఒత్తిడిగా అర్జెంటుగా పనులు తగిలాయని..." నవ్వుతూ చెప్పింది ఊహ. శ్రీధర్‌లు ఏటాపిక్‌లోనైనా చాలా లోతుగా అలా ఆలోచించుకుంటూ [illegible] మాట్లాడుకోవటం అలవాటే! చాలా విషయాల్లో స్నేహితుల్లా చర్చించుకొంటారు. అందువల్ల ఏ అనుమానం ఊహకి- అన్నయ్య విషయంలో రాలేదు. అందుకే ఏవి దాచక అన్నయ్య అడుగుతున్నాడు కదా అని క్యాజువల్‌గా చెప్పుకుపోతోంది. కానీ శ్రీధర్‌లో అనిల్‌పట్ల అనుమానం బలపడింది. అన్ని విషయాలను చెల్లెలి ద్వారా మంచిగా 'మాటల్లో' పెట్టి లాగేస్తున్నాడు. అది ఆమె గ్రహించుకోలేదు. "చాలు ఇప్పటికే చాలా విషయాలే లాగాను. ఇంకా అడిగితే ఆమెకు డౌట్ రావచ్చు. మిగతా విషయాలను రాబేయవచ్చు మున్ముందు నాకేసుకు ఊహ సమాధానాలు, సలహాలు, సాక్ష్యాలు చాలా కావాలి. అన్నీ ఇప్పుడే అనుకొంటే అనిల్ చెప్పడు. నాకన్నా తెలివైనది, చురుకైనది, అనుమానాలలో నన్ను మించిపోయినది, ఒకవేళ నా ప్రశ్నలు ఆమెకు అనుమానం లేపాయంటే మున్ముందు ఇంకేమీ చెప్పదు. అందుకే ఇంతటితో ఈ టాపిక్ వదిలేద్దాం... అని మనసులోనే ఆలోచించుకొని, నిర్ణయించుకొని భోజనం పూర్తిచేసి లేచాడు. ఊహ అన్నీ సర్దుకుని వచ్చి పడుకొంటూంటే "చద వాళ్ళసలేవీ లేవామ్మా?" శ్రీధర్ అడిగాడు. ఆమెకు రోజూ రాత్రిళ్ళు చదువుకోవడం అలవాటు. అందుకని అలా అడిగాడు. "లేదన్నయ్యా" అంటూ డైటార్చివచ్చి తన రూంలోకి వెళ్ళి పడుకొంది.

అనిల్ హాల్లో కూర్చుని ఏదో రాసుకొంటున్నాడు. తండ్రి అటుగావచ్చి ఆశ్చర్యంగా చూస్తూ

"అనిల్ కాలేజీలు తెరిచారుగా.... వెళ్ళటంలేదే? ఇంట్లోనే కూర్చుని చదువుకొంటున్నావే ఏంటి విచిత్రంగా..." అంటూ అడిగారు అనిల్‌ని

"ఎగ్జామ్స్ దగ్గరకొచ్చాయి నాన్నా .... పోర్షన్ అన్నీ అయిపోయాయి. నోట్సులు చాలా ఉన్నాయి. అవి కంప్లీట్ చేసుకోవాలి. ఎగ్జామ్స్‌కి బాగా ప్రిపేర్ అవ్వాలి. కాలేజికి వెళ్ళిరావడంవల్ల టైం సరిపోవడంలేదు. పైగా మా ఫ్రెండ్స్ ఎవ్వరూకూడా రావడంలేదు. అందుకే నేను ఇంటోనే కూర్చుని ఈ వర్క్ అంతా

**డైలీ సీరియల్ -58**

పూర్తి చేసుకొంటున్నాను." చాలా ప్లాన్‌గా ముందే ఆలోచించుకొని తండ్రి, పిన్ని, బాబాయో ఇలా అడుగుతారని తెలిసి జవాబు రెడీ చేసుకొని సిద్ధంగా ఉన్నాడేమో ఠక్కున చెప్పాడు.

"సరేలే... భోజనం చేశావా?"

"లేదు..."


"ఏం...?"

"ఆకలిగాలేదు..."

"బాగుందిరా నీవరస! కష్టపడి అలా చదుకుకొంటుంటే వయసులో ఉన్న వాడివి మరింతగా ఆకలి వెయ్యాలికదు ఇద్దరంకలిసి భోజనం చేసేద్దాం."

"పిన్ని, బాబాయి ?"

వాళ్ళు బయటికి వెళ్ళారుగా ఇందాకనే !అది చూడలేదా ? ముందిదే నీఫుల్ కాన్సంట్రేషన్ అంతా చదువుమీదే ఉంచుతున్నావన్నమాట! వెరీ గుడ్! పద భోంచేద్దాం..... అంటూ ఆనందంగా అనిల్ భుజంతట్టి మరీ పిలుస్తూంటే అనిల్‌కి లేవక తప్పలేదు. ఇద్దరూ కలిసి డైనింగ్ రూంవైపునకు కదిలారు.



## రోగ్యానికి అనాసపండు

## ఫ్యాషన్ టుడే....

## విజేతమాట

ఇతరుల ముఖం పైన చిరునవ్వు తెప్పించగలిగేది ఏదైనా సరే మంచి పనే!!

# మేఘమాల

### పెరుగు లాభాలు

పెరుగు రక్తంలోని కొలెస్ట్రాల్ శాతాన్ని తగ్గిస్తుంది. శరీరంలోని అధిక కొవ్వు తగ్గుతుంది. ఫంగస్ శరీరంలోచేరకుండా కాపాడుతుంది. పెరుగువాడకం వల్ల జీర్ణశక్తి పెరుగు తుంది. కడుపులో గ్యాస్‌తయారు కాకుండా, నివారిస్తుంది. ప్రతిరోజూ భోజనంలో పెరుగుతీసుకోండి.

### నిమ్మతోనవ్వండి!

దంతాలు మెరుస్తూ వుండాలంటే టూత్‌పేస్ట్‌తో బ్రష్‌చేసుకునే కనిపిచాల ముందు వనువుతో మసాజ్ చేసుకుంటేచాలు!!

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీటపెయింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు......

- ఇక చదవండి

అనిల్ వాక్లో కూర్చుని పేపర్ చదువుకుంటున్నాడు. ఇంతలో శ్రీధర్ వచ్చాడు. వస్తూనే 'హాయ్ అనిల్' అన్నాడు. ఆ పిలుపు విని అనిల్ తలపైకెత్తి చూసిన అనిల్ ఆశ్చర్యపోయాడు. అవచ్చింది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ అయినందుకు. సివిల్‌డ్రెస్‌లో మామూలుగా, అందంగా తయారయి వచ్చినందుకు, పైగా తనోమంచి ఫ్రెండ్ అయినట్టుగా ఫీలింగ్ ఇస్తూ 'హాయ్ అనిల్' అంటూ పలకరించినందుకూ అనిల్ చాలా ఆశ్చర్యంగా చూసాడు. నవ్వుతూ వచ్చి కూర్చుని 'ఏమిటి ఆశ్చర్యమా? చెప్పానుగా ఈసారి సివిల్‌డ్రెస్‌లో వస్తానని. వచ్చాను. ఇక్కడికి ఏ ఇబ్బందీ వుండదనం. ఏమంటావు?'అంటూంటే...

'నాకు అర్థం కావడం లేదు మీరు. ఎందుకిలా నావెంట...

'వస్తున్నాననా? ఏం లేదు. నాకిచో కొన్ని విషయాలలో అనుమానాలొచ్చాయి. వాటికి నీదగ్గర ఏదయినా సమాధానం కూ దొరకుతుందేమోనని ఆశ... అంతేకాదు.. ఏదగాలని, ప్రమోషన్ కొట్టేయాలని కోరికగా వుంది.'

'మీరు రావటం వల్ల మా యింట్లో అనుమానాలు వుర తాయి. అందువల్ల నేను అనవసరంగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. 'అందుకే నేను నీ ఫ్రెండుగా, సివిల్‌డ్రెస్‌లోనేకదా వచ్చింది?'

'నేను మీకు ఫ్రెండేమిటి?'

'ఏం కాకూడదా?'

'...........'

'మరి ఊహాకే ఫ్రెండువి. నాకూ ఫ్రెండుగా అన్నావచ్చుగా. ...అందులో వికభ్యంతరం ఏముంటుంది?

'నాకు పోలీసోళ్లతో స్నేహం చెయ్యటంటేంటే అంత ఇష్టం వుండదు.'

'ఎందుకు భయమా అన్ని విషయాలు కూపీ లాగుతారనే సంకోచమా?

'అదేమో నాకు తెలీదు. కానీ ఇష్టం వుండదు. ...సారీ.'అంటూ లేవబోతుంటే... 'సరిలే. కొన్ని విషయాలు మీనుంచి తెలుసు కోవాలి. చెప్తారా?'

'నాకేమీ తెలియవు? నేనేవి చెప్పలేను.'

'నేనేవిషయం గురించి వచ్చానో, అడగబోతున్నానో. ముందుగా మీకు తెలుసా నేనేం చెప్పను.

ఆడేస్తున్నారు?...' అంటుంటే... అనిల్ చురుగ్గా చూసాడు శ్రీధర్ వైపు. 'అలా చూడగానే నరిపోదు. నేని హత్యచేయలేదు. నాకేం తెలియదు. నమ్మదగకండి... అం టూ ఎవరూ నన్నేం అడగకుం డానే రోడ్డుమీద అలా పిచ్చిపట్టిన

### డైలీ సీరియల్ -59

వాడిలా అరుచుకుంటూ వచ్చే స్తావా? ఇంతకీ ఏం జరిగింది? ఏంచేసావు? ఏం చూసావు?'శ్రీధర్ రెట్టిస్తూ అన్నాడు.

'ఎవరినీ నేనేం చెయ్యనూలేదు. ఏదీనేను చూడనూలేదు. అసలు నేనలా అరుస్తూ రాలేలేదు ఎప్పు డూ...' బుకాయిస్తూ అన్నాడు అనిల్.

'దానికి సాక్ష్యం ఊహ వుంది'

'ఊహ?'

'అవును. ఊహ. నేనూ గేటుదగ్గర వుండగా నువ్వు అలా అరచి పారిపోయావు. నన్ను బుకాయించినా ఊహ సాక్ష్యం వుంది'

'...........'

'అసలేం జరిగింది? ఎందుకు భయపడుతున్నారు? నిజం చెప్తే నిన్ను ఊహ ఫ్రెండుగా నేను కాపాడతాను' (సశేషం)

# అయోధ్యరాజకుమారుడు

### శ్రీరామ జననము, కళ్యాణము

బాలాజాలం శ్రీందట, ఒకానొకప్పుడు, సరయూనదీతీరంలో అయోధ్య అనే అతి సుం దరమైన మహానగరమొకటి వుండేది. అనది లోనికలలూ, ఇటూఅటూ ఒడ్డులను ముద్దాడు తున్నట్లు రాశిపోయేవి. ఆ ప్రవాహజలంలో ప్రతిబింబాలుగా కనిపించే తోటలు, చెట్ల తరు వులు, రాజభవనములు, మంటపములు మాసి మంతోషముతో ఉప్పొంగి అడుగుతున్నట్లుగా ప్రవాహతరంగాలు చిందులుతొక్కేవి. అరాజ్య మును దశరథ మహారాజు పరిపాలించేవాడు. ఆయనకు కౌసల్య, సుమిత్ర, కైకేయి అనే ముగ్గురు రాణులు. ఆ ముగ్గురిలో ఏదేవయిన

ప్రజల చేత ఎంత గౌరవింపబడితేనేం? పిల్లలు లేరనే బాధ. విచారము కలిగేది.

ఒకరోజు వశిష్ఠ మహారాజు దశరథుని వద్దకు వచ్చి 'ఓ మహారాజా! మీరు పుత్రకామేష్టి అనే యజ్ఞాన్ని చేస్తే కోరిక నెరవేరుతుంది' అని చెప్పారు. ఆయన ఉపదేశించిన విధంగా దశ రథుడు యజ్ఞము చేశాడు. కొద్దికాలంలో ముగ్గు రు రాణులకు కుమారులు కలిగారు. చైత్ర మాసంలో శుక్లపక్షమి...

అయోధ్యా నగరప్రజలు పరమానంద భరితుల య్యారు. దశరథుడు పేదప్రజలకందరికీ అన్న దానం,వస్త్రదానం,ద్రవ్యదానం విరివిగా చేశాడు.

ఆ రాజకుమారులు నలుగురు పెరిగి పెద్దవారవుతున్నారు. శ్రీరాముడు, లక్ష్మణుడు ఒకరినొకరు ఎడబాయక కలసి మెలసి వుండే వారు. ఆ విధంగానే భరతుడు, శత్రుఘ్నుడు అన్యోన్యంగా వుండేవారు. అనలుగురిలో ... ఎక్కువ అపేక్షగా

... పొందారు. వారి వయసు అపుడు పదహారు సంవత్సరాలు. ఒకరోజు విశ్వామిత్రమహర్షి దశ రథుని రాజసభకు వచ్చారు. విశ్వామిత్రుడు ఒకప్పుడు ఎంతో బలవంతుడైన రాజు. కానీ తానొక మహర్షికావాలని కోరుకుని రాజ్యకాంక్ష వదిలిపెట్టాడు.

ఆ మహర్షికి దశరథుడు ఎంతో గౌరవ మర్యాదలతో స్వాగతమిచ్చాడు. 'ఓ మహర్షి! మీరాకతో నేను ధన్యుణ్ని అయ్యాను. నావల్ల మీకు ఏసేవ కావాలో తెలియచేయండి. మీకు గల కోరిక ఎలాంటిదైనా, మనకార్యంగా భావించి పరమానందంగా నెరవేరుస్తాను' అన్నాడు దశరథుడు. అపుడు విశ్వామిత్రుడు ఇలా అన్నా

# విజేతమాట

శబ్దాలకు అర్థాలను వివరించడమే విద్యాబోధన యొక్క లక్ష్యం కాదు. మనస్సు యొక్క తలుపులుతెరిపించడమే విద్య ప్రయోజనం.

- టాగోర్

**టిప్ అదేది దే!!**

హఠాత్తుగా అతిథులు మధ్యాహ్నం వేళ వచ్చినపుడు ఇంట్లో నిమ్మకాయలు, కూల్‌డ్రింక్స్‌లేవని కంగారుపడకండి. ఒక గ్లాసు చల్లని నీళ్లలో 1 చెంచా సిట్రిక్ ఆసిడ్, మూడు చెంచాల చక్కెర, మిఠాయిరంగు రెండుచుక్కలు కలిపేస్తే రుచికరమైన డ్రింక్ చిటికెలో తయారయినట్లే!!

**నమ్మితేనమ్మండి!**

నిమ్మకాయ ఊరగాయ జాజుపట్టినపుడు కోపంతో పడేయకండి. దానిలో కొంచెం పంచదార వేసి కొంచెం ఎండ తగలనిస్తే సూపర్బ్ !?

# దీపావళి

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు......

- ఇక చదవండి

'అవును. ఊహా'. నేనూ గేటుదగ్గర వుండగా నువ్వు అలా అరచి పారిపోయావు. నన్ను ఋజువు చేయడానికి బెనా ఊహ సాక్ష్యం వుంది'

'.........'

'అసలేం జరిగింది? ఎందుకు భయపడుతున్నారు? నిజం చెప్తే నిన్ను ఊహ ఫ్రెండుగా నేను కాపాడతాను'

'ఏమీ జరగలేదు....మీరు నన్ను కాపాడనూ అక్కర్లేదు... మీరు వెళ్లండి.'

'సరే ఇపుడు వెళ్లినా మళ్ళీ వస్తాను... అప్పుడయినా అన్నీ చెప్పిస్తాను'అంటూ వెళ్తోంటే, కామేశ్వరరావు, వాణీ ఎదురొచ్చారు. అతన్ని చూశారు.వచ్చి అనిల్‌ను అడిగారు 'అతను మొన్న వచ్చిన ఇన్‌స్పెక్టర్ కదూ...మళ్ళీ ఎందుకు వచ్చాడు? ఏంజరిగిందసలు? ఏమయినా ప్రాబ్లెమా?'అడిగాడు కంగారుగా బాబాయి కామేశ్వరరావు

'ఏం నాయనా, ఏం జరిగిందో చెప్పు' వాణి లాలనగా అడిగింది.

'అబ్బా... ఏం జరగలేదు... మొన్న నా ఫ్రెండే అయినా అతను డ్రెస్‌లోవస్తే అనుమానించారనే, పాపంఇపుడు సివిల్ డ్రస్‌లో వచ్చాడు. ఇప్పటికీ అనుమానమేనా?ఏం జరగలేదు. ఇతను ఇక్కడెక్కడో ఏదో పని వుందని వస్తుంటే ఊహవాచుక్కను నాకివ్వమని పంపించింది. ఎగ్జామ్స్ దగ్గర కొస్తున్నాయి కదా, అందుకని ... తెల్సిందా? అంటూ అక్కడి నుండి లేచి వెళ్లి పోయాడు తనగదిలోకి.

'నిజమే అయ్యుంటుందిలే. పాపం వాడిని అందరం విసిగించి అనుమానిస్తే ఏంచేస్తాడు?' అనుకున్నారుఇద్దరూలోపలికి నడుస్తూ.

* * *

ఊహ తలదువ్వుకుంటూంటే శ్రీధర్ వచ్చినవ్వుతూ పలకరించాడు.

'ఏమ్మా కాలేజీకా'

'అవునన్నయ్యా!'

'అప్పుడే టైమయిందా?'

'యింకా లేదు. వంటపూర్తయింది. క్యారేజీ సర్దుకున్నాను. నీకూ సర్దేశాను. అక్కడికి వంటింటిపని పూర్తయినట్లే. ఇంక నేను తయారయి వెళ్లాలిగా... అప్పటికి సరిగ్గా టైమవుతుంది. వెళ్తాను...'

'అయితే గంటసేపు మున్నాబున్నమాట. అయినా ఎందుకమ్మా అంతసేపు మున్నాలు? తెల్లగా, సన్నగా, నాజూగ్గా, పొడగాటి జడతో పెద్దపెద్దకళ్లతో బొమ్మలామ్మలాగా వుంటావు. అట్లాంటి నీకు ఇంకా మెరుగులు ఎందుకా అని నా అనుమానం.' అంటుంటే. 'పో అన్నయ్యా! నువ్వెప్పుడూ అంతే! పొగుడుతుంటావు. చిన్నప్పుడయితే నిజమేననుకునేదాన్ని. కాని ఇపుడు నాకు తెలుసులే నువ్వు ఎగతాళి చేస్తున్నావని.' అంటూ మూతి ముడిచింది ఊహ.

## డైలీ సీరియల్ -60

శ్రీధర్ పకపకా నవ్వాడు. 'కాదులేమ్మా నేను నిజంగానే అంటున్నాను. అది సరేగాని మీఫ్రెండ్సుం కాలేజీకివస్తున్నారా?లేక నువ్వొక్కదానివే వెళ్లి వస్తున్నావా?' అడిగమ్మత్తుగానే అడిగాడు.

'ఏంకాదు.అందరూ వస్తున్నారు'

'ఏయ్ అబద్ధాలు చెప్పకు?'

'నేనేం అబద్ధాలుచెప్పడం లేదు. నాఫ్రెండ్సంతా వస్తున్నారు. ఇకపోతే అనిల్, అతని ఫ్రెండ్స్ రావడం లేదు.'

'ఏం ? ఎందుకూ?'

'ఏమో నాకూ తెలీడంలేదు' పాని

'మైఖేల్ వస్తున్నాడా?'

మైఖేల్ నీకు తెలుసా?

'ఆ అతను నాఫ్రెండ్ బ్రదర్?'

'అతనూరావడం లేదు. అయినా

(సశేషం)

# అయోధ్యరాజకుమారుడు



ఆ మహర్షికి దశరథుడు ఎంతో గౌరవ మర్యాదలతో స్వాగతమిచ్చాడు. 'ఓ మహర్షి! మీరాకతో నేను ధన్యుణ్ణి అయ్యాను. నావల్ల మీకు ఏసేవ కావాలో తెలియచేయండి. మీరు కోరే కోరిక ... రుస్తాను' అన్నాడు దశరథుడు. అపుడు విశ్వామిత్రుడు ఇట్లా అన్నాడు'నేను దేనిని కోరేందుకు వచ్చానో అది ఇచ్చేందుకు మీకు సాధ్యమవుతాక పోవచ్చును.'

వెంటనే దశరథుడు ...



తప్పక నెరవేరుతుంది' అన్నాడు

విశ్వామిత్రుడందుకు చిన్నగా నవ్వి 'నీ కొడుకు శ్రీరాముడు నాకు కావాలి. నేను దీక్షతో సాగిస్తున్న యజ్ఞ సన్నాహ ప్రయత్నాలని భంగం చేసి యజ్ఞశాలని అపవిత్రం చేసి నన్ను బాధిస్తున్న రాక్షసుల్ని సంహరించేందుకు శ్రీరాముడి సహకారం కావాలి' అని తెలియజేశాడు మహర్షి. ఆమాట విని దశరథుడు నిశ్చేష్టుడై, 'నా శ్రీరాముడా! అతను మీకు సహాయం చేయాలా? శ్రీరామునికి పట్టు మని పదహారుఏళ్లుకూడా లేవే? భయంకరులైన రాక్షసులతో అతనెట్లా పోరాడగలడు? మీరు సమ్మతిస్తే అతని బదులు నేను వస్తాను. లేదా నా సైన్యం పంపిస్తాను. 'మహర్షి నా శ్రీరాముని తప్ప మరేదయినా అడగండి!' అని

# విజేతమాట

దుఃఖాల చీకటిలో దేవుని దయ కోసం వేడుకోవాలి.
సుఖాల వెలుగులో దేవుని దయ గురించి పాడుకోవాలి.

## టిప్ ఆఫ్ ది డే!!

ఎక్కువగా సోడా, కూల్‌డ్రింక్‌లు తాగడం అప్పుడు ఫ్యాషన్ అయిపోయింది. వీటిల్లో వుండే ఫాస్ఫారిక్ ఆసిడ్ దంతాలకు నష్టం చేకూరుస్తుంది. పళ్లపై నుండే ఎనామిల్ పాడైపోతుంది. తప్పదను కుంటే స్ట్రాతో దంతాలకు తగలకుండా తీసుకోవడం మంచిది.

## నమ్మితేనమ్మండి!

నిమ్మకాయ ఊరగాయ బూజుపట్టినపుడు కొంతసేపు పడేయకండి. దానిలో కొంచెం పంచదార వేసి కొంచెం ఎండ తగలనిస్తే సూపర్స్ !?

# దీపాలి

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ: ఒకరోజు రాత్రి ఊహకి మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిసి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలానే 'అనిల్‌తో మాట్లాడితే చంపేస్తాము' అని బెదిరిస్తారు. కాలేజీ రీఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు......

- ఇక చదవండి

'వేమెం అబద్ధాలుచెప్పడం లేదు, నాఫ్రెండ్సంతా వస్తున్నారు. ఇక పోతే అనిల్, అతని ఫ్రెండ్స్ రావటం లేదు.'

'ఏం ! ఎందుకని?'

'ఏమో నాకూ తెలీదంలేదు' పోని 'మైఖేల్ వస్తున్నాడా?'

మైఖేల్ నీకు తెలుసా?

'ఆ! అతను నాఫ్రెండ్ బ్రదర్?'

'అతనూరావడం లేదు. అయినా మైఖేల్ ఓ కొరుప్ట్. అధికారదాహం ఎక్కువ.ఆడపిల్లలనుఏమీ అనడు కానీ,అధికారం అందరిమీదా చెలాయిస్తూ తిట్లు తింటుంటాడు. అందుకే అనిల్‌కి మైఖేల్‌కి మధ్య అంత గొడవ జరిగింది. ఇద్దరూ కాలేజీలకు రావడం లేదు.'

'అసలు మైఖేల్ బ్రతికివున్నాడా?'

'అదేమిటమ్మాయ్య..అలా అడుగుతున్నావు?'

'ఏంలేదు...ఇద్దరూ తగవులాడుకున్నారన్నావు. అనిల్ కనిపిస్తున్నాడేగానీ, మైఖేల్ అస్సలుకనిపించడం లేదు. అసలు అంతకీ బ్రతికే వున్నాడా? లేదా? బ్రతికి వుంటే కాలేజీకి ఎందుకురావడం లేదు. అనిల్ ఎందుకు భయపడుతున్నాడు? పైగా పెద్ద ఆరిందాలా ఇంట్లో ఏవేవో సమస్యలున్నాయంటూ వంకపెట్టి కాలేజీ మానుకుని ఇంట్లోనే కూర్చున్నాడెందుకు?'

అంటూంటే..

'అబ్బబ్బా... అమ్మయ్యా,' నువ్వు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కాదు చేరాల్సింది... లాయర్ అవ్వాల్సింది. అన్నీ లా పాయింట్స్ లాగుతూ నన్ను అడుగుతూ చంపుతున్నావు...ఈప్రశ్నలకిసమాధానం నాదగ్గర లేదుగానీ,పాయింఅనీల్‌ని, మైఖేల్‌ని వాళ్ల ఇళ్లకే వెళ్లి, అడిగి, నీ అనుమానం తీర్చుకో...' అంటూ పెద్దగా నవ్వేసిందామె. బుక్స్ తీసుకోవడానికి వెళ్లిపోయింది. లోపలికి. మళ్లో పదినిమిషాల్లో వచ్చి 'వెళ్తున్నా అమ్మయ్యా!' అంటూ వెళ్తుంటే 'ఆగువేనూ అటే నేను న్నా... కలిసివెళ్దాం.'అంటూతనూ బయల్దేరివెళ్లాడు. కాలేజీదగ్గర ఊహాడిగింది. 'స్టేషన్‌కేనా?' అని అడిగింది. 'కాదు మైఖేల్ ఇంటికే. అనిల్ ఇంటికో వెళ్తున్నావుగా!అక్కడికి' అంటూ నవ్వి... కాదులే.. జోక్‌గా అన్నాను. స్టేషన్ "కే!! బై' అంటూ వెళ్లిపోయాడు. ఊహకాలేజీ ఆవరణలోకి నడిచింది.

ఊహ లోపలికి వెళ్లగానే శ్రీధర్ ఆఫీసుకి కాలేజీకివచ్చి వచ్చాడు. ఊహని వదిలేసి ప్రిన్సిపాల్ రూమ్‌కి వచ్చి ప్రిన్సిపాల్‌ను మీట్ అయ్యాడు. ఒకళ్లనొకళ్లు విష్ చేసుకున్నాక శ్రీధర్‌కూర్చున్నాడు. ప్రిన్సిపాల్ చిన్నగానవ్వి 'ఊరికే రారుమహానుభావులు..అంటారు పెద్దలు! అలాగే పోలీసుల దృష్టి ఊరికేపడదు నేటిమీరా. ఏం

### డైలీ సీరియల్ -61

పనిమీద వచ్చారో తెలుసుకోవచ్చా?' అని అడిగారు.

'విషయం వుంది. మీ కాలేజీలో ఏమైనా ఈ మధ్య గొడవలు, కొట్లాటలు లాంటివి జరిగాయా?'

'లేదు... అవేమయినా వుంటే మీకు కంప్లైంట్ ఇచ్చేవాళ్లము కదా? కాలేజీలో ఏగొడవలూలేవు. ప్రశాంతంగానే ఇప్పటి వరకూ సాగుతోంది. అయినా ఈ అనుమానం మీకు కలగడానికి కారణమేమైనా వుందా? ఎవరయినా కంప్లైంట్ చేశారా?'

'మైఖేల్ అనే విద్యార్థి మీకాలేజీలోనే చదువుతున్నాడా?'

'అవును'

'అతనెలాంటి వాడు?'

'మంచివాడే... నేనే అతని సమర్థతని చూసి మానిటర్ చేయమని పిలిపించి కూడా చెప్పాను'

'అలాగా! అతను కాలేజీకి వస్తున్నాడా?' (సశేషం)

# అయోధ్యరాజకుమారుడు

విశ్వామిత్రుడు కోపావేశంతో 'ఓరాజా! నీవు నాకు అభయ హస్తమిచ్చి వాగ్దానం చేసి, చివరికిపరాక్రమము చూపనువున్నావు.నీకుసా ధర్మం కాని దాన్ని నేను కోరడం లేదు. నేను తపస్సు చేయడానికి దీక్షవహించాను. ఈ దీక్షలో వుంటే ఆరాక్షసుల్ని నేనే సంహరించి వేసాన్నే' అన్నారు. వారిద్దరి సంవాదముతో కొన్నివిక్కులు కలుగ మున్నాయని వుండే ఆగ్రహించిన వశిష్ఠ మహర్షి దశరథునితో ఇలా అన్నారు. 'మహారాజా! మీరుఘనకీర్తివహించిన రఘు వంశంలో జన్మించారు. ఆ వంశగౌరవాన్ని కాపాడండి. మీ రు చేసిన వాగ్దానమును చెల్లించండి. ఏమీ భయపడ వద్దు. విశ్వామిత్రునితో శ్రీరాముడు నిర్భయంగా క్షేమంగా వుండగలడు. అయనవద్ద ఆనేక గొప్ప విషయాలను అభ్యసించ గలడు.'

ఆ రాజకుమారులిద్దరు తమ తల్లిదండ్రుల అనుమతిని పొంది, వారి ఆశీర్వాదములతో విశ్వామిత్రులని వెంట బయలుదేరారు. కొద్దిరోజులలో వారొక భయంకరమైన మహా దట్టమైన ప్రాంతానికి చేరారు. పెను భూతా లాగున్న మహా వృక్షాల వల్లని చీకటితో ఆ ప్రాంతం అగమ్యగోచరంగా వుంది.



ప్రతిప్రాణిని ఈ రాక్షసి చంపివేసింది. ఈ మార్గములో పోయే ప్రతి ప్రయాణీకుణ్ణి పట్టి పీడిస్తున్నది. అలాంటి రాక్షసి ఈ భూమి మీద వుండకూడదు. కనుక శ్రీరామా! ఈ రాక్షసిని హతమార్చు. అకృత్యాలకి భయం లేకుండా చేయి' అని వివరించారు విశ్వామిత్రుడు.

## జేతమాట

నాయకత్వం వహిస్తే
ాజయాలు సాధిస్తాయి.
మార్గదర్శనం చేస్తారు.

# డైలీ సీరియల్

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ: కాలేజీ రీఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కనే ఒక ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలోపడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. వాళ్ల కాలేజీ ప్రిన్సిపాల్‌ను కలిసేందుకు కాలేజీకి వెళతాడు.. - ఇక చదవండి

'మైఖేల్‌అనే విద్యార్థి మీ కాలేజీ లోనే చదువుతున్నాడా?'

'అవును'

'అతనెలాంటి వాడు?'

'మంచివాడే... నేనే అతని సమర్థతని చూసి మానిటర్ చేయ వలసిందిగా కూడా చెప్పాను'

'అలాగా! అతను కాలేజీకి వస్తున్నాడా?

'తెలీదు.... వాళ్ల క్లాసు లెక్చరర్‌ని పిలిచి అడుగుతాను, ఏ సంగతీ తెలుస్తుంది' అంటూ ప్యూన్‌చేత వెంటనే క్లాసు లెక్చరర్‌ని పిలిచి విషయం అడిగారు. ఆయన 'రీఓపెన్ అయినప్పటినుండీ రావడంలేదు.అంతేకాదు, లాస్ట్ వర్కింగ్ డే రోజున అంటే శలవులిచ్చే ముందురోజున కూడా అతను రాలేదు. క్లాసులో విద్యార్థులు చాలా మందే హాజరు కావడం లేదు.'అంటూ చెప్పారు ఆయన.

'సరే మీరు వెళ్లండి.. థాంక్స్ ఫర్ యువర్ ఇన్‌ఫర్ మేషన్'అని శ్రీధర్ అన్నారు. లెక్చరర్ వెళ్ళిపోగానే ప్రిన్సిపాల్ అడిగారు .

అఁ ఇపుడు చెప్పండి ఇన్‌స్పెక్టర్ గారూ... అసలేం జరిగింది?'

'అదిచెప్పేముందు మరో ప్రశ్న అడగాలి మిమ్మల్ని.. అనిల్ అనే విద్యార్థి వస్తున్నాడా? తెలీదు.. వాళ్ల లెక్చరర్‌నే పిలిచి అడగాలి అంటారా.' అంటూ నవ్వుతూనే వ్యంగంగా అడిగారుశ్రీధర్.

దానికి ఆయనా నవ్వి... 'భలేవారే... అది తెలుసులెండి. అనిల్‌కూడా ఈ మధ్యలో రాలేదు కాలేజీకి. చదువుల మీద శ్రద్ధ అలా ఏడ్చింది ఈ మగపిల్లలకి.. ఇంతకీ పాయింటు చెప్పారుకాదు? అంటూ మళ్ళీ అడిగారు.

'ఏంలేదు... మీ కాలేజ రీ ఓపెనింగ్‌రోజునే మాస్టేషన్‌కి యూసఫ్ అనే ఓ వ్యక్తి వచ్చి మైఖేల్ కనిపించడం లేదనీ, తను కొన్నాళ్లుగా ఊళ్ళోలేనని. పనుల మీద పై ఊళ్ళో ఎక్కడో ఉన్నానని, కాలేజీకి సెలవులిచ్చినట్లుగాకూడా తెలియదని, ఇంకా కొడుకు కోలేజీ చదువులోనేవున్నాడని అనుకున్నానని, తీరావచ్చాకా, ఇరుగు పొరుగువారు, మైఖేల్ ఇన్నాళ్ళుగా తమకి కనిపించనేలేదని, ఇంటికీ రాలేదని, ఇంటి పట్టునే లేదని,చెప్పారని చెప్పాడు. ఇక్కడికొచ్చి ఆరాతీయగా, కాలేజీ సెలవులిచ్చి ఇన్నాళ్లుగా ఇవాళే తెరిచారు అటూ ఇక్కడ చెప్పారు ట. తోటి విద్యార్థులు- ఆఖరిరోజు కూడా రాలేదుకాలేజీకి దుమ్మా కొట్టారు' అంటూ వెక్కిరిస్తున్నట్లు చెప్పారుట. దానితో ఆయన ఏడు స్తూ పరుగెత్తుకువచ్చి తనకేదో అనుమానంగా వుందంటూ 'కొడుకు కనిపించడంలేదు' అంటూ కంప్లయింట్ ఇచ్చాడు. నేను ఆరోజు నుండీ వెరిఫికేషన్ లోనే వున్నాను.

## డైలీ సీరియల్ -62

తీగదిపరి ఆధారందొరికింది. ఇంక డొంక కదపక ఊరుకోను. మళ్ళీ వస్తాను సార్.. దయ వుంచి నాతో సహకరించండి' అంటూ శ్రీధర్ లేచివెళ్లారు. ప్రిన్సిపాల్‌కి కంగారు,భయం,వణుకు లాంటివి కలిగాయి. ఆ సడన్ న్యూస్‌వినేసరికి.'ఇప్పుడేం జరుగుతుందో.. ఇదేమిటీ, ఏదో హాయిగా, ఏ గొడవలూ లేకుండా రోజులు గడుస్తున్నాయను కుంటూ తను పీలవుతుంటూ ఆ పిల్లాడేమిటి ఇలా మాయమయ్యాడు? ఇంతకీ ఏం జరిగింది?పిల్లవాళ్లు ఏమని కొట్టుకొని ఏమయినా చేసుకున్నారా? ఖర్మ ! అటు అనిల్‌గ్రూపు, ఇటు మైఖేల్‌గ్రూపు కలిసికట్టుగా కాలేజీకిరావడంలేదంటే?' అనుకుంటూ ఓ క్షణం ఆలోచించి ఆదపిల్లలనుపిలిపించి అడిగారు. 'నాకు తెలీకుండా మనకాలేజీలో ఈ రెండుగ్రూపులమధ్య... **(సశేషం)**

# అయోధ్యరాజకుమారుడు

సింది. ఈ మార్గములో
ట్టి పీడిస్తున్నది. ఇలాంటి
వుండకూడదు. కనుక
తమార్పు. ఇక్కడిప్రజలకి
అని వివరించారు విశ్వామిత్రుడు
ూండగానే తాటకి అక్కడ ప్రత్యక్ష
ంకరిస్తూ రాజకుమారుల మదికి
మ లక్ష్మణులు పోరాటానికి సిద్ధమై
. విశ్వామిత్రుడు వారికి కొన్ని
ఇచ్చి, వాటిని ఉపయోగించే విధం
శ్వామిత్రుని నివాసమైన సిద్ధాశ్రమ

కొందరు రాక్షసులు అక్కడికి వచ్చారు. ఏ మాత్రం భయపడకుండా శ్రీరాముడు వారిని ఎదుర్కొన్నాడు. తన విల్లునెక్కుపెట్టి మారీచుడిపై బాణము వేసాడు. ఈ బాణము సూటిగా, అతిఘాటిగా తగిలి, ఆ రాక్షసుడు ఎంతోదూరం కొట్టు కొనిపోయాడు. శ్రీరాముడు మరొక బాణం సంధించి, సుబాహుని

యాగాదులను నిర్విఘ్నంగా ముగించారు. ఆ మహర్షి సత్సంకల్పము సవ్యంగా నెరవేరింది. ఆతరువాత శ్రీరాముడు'మహాత్మా నేను చేయదగిన పనులింకేమయినా వుంటే తెలియచేయండి' అనివిశ్వామిత్రుని కోరాడు. దానికి ' మీరిద్దరూ సాధించిన మహాత్కార్యాలకు నేను సంతోషభరితుడనయ్యాను.



# విజేతమాట

## దోపిడి వ్యవస్థలో సామాన్యుడి పరిస్థితి అదోగతి

# మిస్టరీ

## 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ: ఇటు మైఖేల గ్రూపు కలిసికట్టుగా కాలే జీకిరావడ ంలేదంటే?' అనుకుం టూ ఓ క్షణం ఆలోచించి ఆడపి ల్లలనుపిలిపించి అడిగారు. 'నాకు తెలీకుండా మనకాలే జీలో ఈ రెండు గ్రూపులమధ్య... - ఇక చదవండి

డైలీ సీరియల్ -62 63

ఇప్పుడు ఇదో గోలా? అని అనుకుంటూ - ఓ క్షణం ఆలోచించి, ఆడపిల్లలను పిలిపించి అడిగారు. "నాకు తెలీకుండా మన కాలేజిల్లో ఈ రెండు గ్రూపుల మధ్య ఏమయినా గొడవలు జరిగాయా?" అంటూ "లేదు సార్ ... అలాంటిదేం జరగలేదు..." "అంటూ చెప్పారు. వాళ్ళంతే. "కాలేజిలో వాళ్ళమధ్య ఏగొడవా జరగలేదు కదా, డిఫెనెట్ కదా .... ష్యూర్ కదా..." మళ్ళీ రెట్టింపస్తూ అడిగారు. "లేదు సార్" అన్నారు వాళ్ళు. " అయితే వెళ్ళండి" అంటూ పంపించేసి " అమ్మయ్య అనుకున్నారు. బయటికొచ్చాక ఒకమ్మాయి అంది. అదేమిటి పిక్‌నిక్‌లో ఈ రెండుగ్రూపుల మధ్య గొడవా ఫైట్ జరిగింది కదా! లేదంటారేం? అంటూ. ఆయన అది అడగలేదు... కాలేజిలో -కాలేజిల. అంటూ వత్తి వత్తి గుచ్చి గుచ్చి అడగుతున్నారు. అంతే! అంతే కానీ ఎప్పుడో వెళ్ళి వచ్చిన, ఎప్పుడో, ఎప్పుడో ఏదో అల్లర్లు జరిగిన పాల విషయాల గురించి కాదు వచ్చిరావా అంటూ తన అతితెలివిని బయటపెట్టుకుంది. సమాధానం రూపంలో అందరూ అదీ పాయింట్ ... దీని తెలివంటే తెలివి! అంటూ తలా జల్లకాయా తగిల్చారు ఆ అమ్మాయి నెత్త మీద ఆ అమ్మాయి మురిసిపోయింది.

" ఏం, అన్నయ్య అలా కూర్చున్నావు. ఏం జరిగింది? అంటూ వచ్చి అడిగింది ఊహ. "ఏం లేదమ్మా... ఏదో, ఒక కేసు గురించి సీరియస్‌గా ఆలోచిస్తున్నాను అంతే! " అన్నాడ." నాకు చెప్పు ఆ కేసేమిటో ? మీ కేసులూ, మీ గొడవలూ అన్నీ - నాకు చెప్పావు - నాతో చర్చించేవాడివి కదా ఎప్పుడూ! అవునమ్మా, ఇది మీ కాలేజి గొడవే!

"వ్వాట్ మీ కాలేజి గొడవా! నాకు తెలిసీ మా కాలేజిలో ఎటు వంటి ఏ గొడవలూ జరగలేదే! ఎందుకంటే, నేను ఏ రోజూ సహజంగా కాలేజి మానలేదు. ఏ. ఎవరయినా కంప్లైంట్ ఇచ్చారా ? అలా గొడవలు జరిగినట్లుగా?"

" అవును..."

"ఎవరూ?"

"మైఖేల్ తండ్రి యూసఫ్....."

" మూసఫా ... ఏమని ఇచ్చాడు ?"

"మైఖేల్ కనిపించటం లేదని - ఇంటికి రాలేదని ..."

" మరి నువ్వు ఎంక్వయిరీ చేస్తున్నావా?"

" చేస్తూనే ఉన్నారు...."

"ఏం, అదేకి దొరకలేదా ?"

" అలాగా! ఏమై ఉంటాడు... గొడవలూ ఏమీ లేవు; ఆ రోజు పిక్‌నిక్‌లో జరిగిన ఫైటింగులూ రజనలూ తప్ప! అదయినా ఇన్ని రోజులు ఉంటుందా కక్షగా? పిక్‌నిక్ కి వెళ్ళి వెళ్ళి వచ్చాక కూడా కొన్ని రోజులు యింకా కాలేజి రన్ అయిందిగా, ఆ తర్వాతే హాలీడేస్ ఇచ్చారు. రీ ఓపెన్ అయినాక ఏ గొడవలూ లేవు వాళ్ళు ఎవరూ ఇంకా కాలేజికి రావేలేదు!" అలా ఆలోచిస్తూ అన్నట్లుగానే అనేక విషయాలు బయట పెట్టేసింది ఊహ. తనకు తెలీకుండానే!

" సరిలేమ్మా, నే అలా వెళ్ళి వస్తాను. పని ఉంది అర్జంటుంది అంటూ శ్రీధర్ బయటకు వెళ్ళాడు. " అయ్యా ఇన్‌స్పెక్టర్ గారూ... వాబిడ్డని నాకు చూపించండి, ఇన్నాళ్ళయి కంప్లైంట్ ఇచ్చినా, ఇంకా నాకు మీరు నాబిడ్డని నాకు ఇవ్వలేదు..." యూసఫ్ అన్నాడు ఏడుస్తూ వచ్చి " బావుందండీ, ఏదో, మీ బిడ్డని నాజేబులో నేను ఉంచుకుని మీకు " ఇంకా ఇవ్వనట్లుగా మాట్లాడుతున్నారు... నేను అదే పనిలో ఉన్నాను. ఏదయినా పోగొట్టుకున్నంత ఈజీగా దొరకదుకదా..... మీరు కంప్లైంట్‌గా ఇచ్చారు కదా? ఇంక అది మా డ్యూటీక్క మీరు నిశ్చింతగా ఉండండి... " శ్రీధర్ చెప్పారు.

" ఎలా ఉండగలనండీ బాబు

(సశేషం)

# మూడీగా ఉన్నపుడు......

మనం తరచు మూడాఫ్, అయింది అన్న మాటను వింటూంటాం. ఆడ పొద ద పొ మూడ్ బాగాలేద నో, మూడ్ ఆఫ్ అయింద నో స్వేచ్ఛ ంగా మనమే అంటుంటాం. అయితే ఇలా తరచ మూడ్ ఆఫ్ అవడ ం అన్నది మంచి లక్షణం కాద ంటున్నారు మనో వైజ్ఞానిక నిపుణులు. మనిషన్న ప్రతివారికీ మనసును ఎంద రకూ పనికిరానివారిగా నిలబెట్టేసమాద ం 80 శాతం మూడాఫ్‌లో ఉంటుంది . ఇంతటి నాశానికి కారకమైన మూడాఫ్‌ని తరిమి కొట్టడానికి తరచూ ప్రయ త్నించాలి. 'ఎలా? ఎంత పెద్ద న్నా ఆ ఆలోచనలూ, జ్ఞాపకాలు నన్ను వద లడ ం లేద నే వారున్నారు. ఇద గో అలాంటివారికోసం కొన్ని పరిష్కార మార్గాలు. మంచి స్నేహితులు రణంలో పిల్లల పార్క్ లాంటివాటికి వెళ్లండి . ఎలాంటి మూడ్ఆైనా మార్చేశక్తి పిల్లల కేరింతలకుంటుంది . అంద మైన ఫొటోలు భద్ర పరచుకున్న ఫోటోలను మాడ ద ం వల్లకూడా మనసు తేలికపడ ుతుంది . మంచి పుస్తకం దొరికితే చద వడ ం చ ద వటె కాగరింగా ఉంటుంది . జోక్‌లు చద వడ ం వల్ల మనసు కుద ుట

## చెబితే సరిపోద ు నేలా చెప్పాలి

[illegible]

# విజేతమాట

వ్యక్తులు నాయకత్వం వహిస్తే
సంస్థలు విజయాలు సాధిస్తాయి.
వ్యక్తులు మార్గదర్శనం చేస్తారు.

## టిప్ ఆఫ్‌ది డే!!

కళ్ళు అలసిపోయి బాధగా వుంటే చల్లగా వున్నపాలల్లో దూదిని ముంచి పాలను పిండేసి, కళ్ళుమూసుకుని కళ్ళమీద వుంచుకుంటే మంచిది. చల్లదనం తగ్గగానే మళ్ళీపాలలో ముంచి పెట్టుకోవాలి.త్వరగారిలాక్స్ అవుతారు.

## నమ్మితేనమ్మండి!

కొబ్బరినూనెలో వెల్లుల్లిపాయలు ఉడికించి, వడకట్టి ప్రతిరోజు ఆ నూనెను తలకు రాసుకుంటూంటే తెల్లవెంట్రుకలు నల్లబడతాయి.

# మహిళ

# 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

జరిగిన కథ: కాలేజీ రీఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ తూహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలోపడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. వాళ్ళ కాలేజీ ప్రిన్సిపాల్‌ను కలిసేందుకు కాలేజీకి వెళతాడు..

\- ఇక చదవండి

## డైలీ సీరియల్ -64

నేనూఅదే పనిలో వున్నాను. ఏదయినా పొగొట్టుకున్నంత ఈజీగా దొరకదుకదా... మీరు కంప్లైంట్ ఇచ్చారుకదా.. ఇంక అది మా డ్యూటీ. మీరు నిశ్చింతగా వుండండి.' అని శ్రీధర్ చెప్పాడు.

'ఎలా వుండగలనండీ బాబూ ఇన్‌స్పెక్టర్ గారూ.. కన్నప్రేమకంటే పెంచిన ప్రేమ గొప్పదంటారు. నాది పెంచినప్రేమ'

'అంటే..?'

'మైఖేల్ నా ఫ్రెండ్ కొడుకే. తల్లీ తండ్రీ అతని చిన్నతనంలోనేపోతే ఆ పసిపిల్లాడప్పటినుంచి నేనే పెంచుకొచ్చాను.మాబీబీ పోయి కూడాచాలాఏళ్ళయింది.నాకున్నదల్లా ఆకొడుకొక్కడే. నాకూ ఇంకెవరూ లేరు.. నా బిడ్డని నాకు ఇయ్యండా ప్లీజ్ .. బాబూ..'

'ఇది మరీ బాగుంది. చెప్పాను గా.. సిక్రెడుకుడు నాజేబులో దాచుకున్నట్లు'ఇచ్చేయరా బాబూ' అంటూఅడుగుతున్నారు... కంగారుపడకండి! నేనూఅదేపనిలో వున్నాను.'

'ఎప్పటిలోగా ఇస్తారు బాబూ..' ఆత్రంగా అడిగాడు యూసఫ్.

'ఏదీ మీదగ్గర తీసుకున్న అప్పా?' కోపంగా అన్నాడు శ్రీధర్ మళ్ళీ మళ్ళీ యూసఫ్ అలాగే మూర్ఖంగా అడుగుతుంటే!

'కాదుబాబూ.. నా కొడుకును'

'సాధ్యమైనంత త్వరలో.. పనేనా. వెళ్లిరండి.' అంటూ పంపేసి తల బాదుకున్నాడు.. 'ఇదెక్కడి కేసురా బాబూ.. అర్థం చేసుకోడు..' అనుకుంటూ. తర్వాత వాచ్ చూసుకుని ఓనిమిషం ఏదో ఆలోచించుకుని ఓనిర్ణయానికి వచ్చిన వాడిలా బయలుదేరాడు బైక్‌పై!

'హాయ్‌అనీల్... హౌఆర్‌యూ?' అంటూ చిరునవ్వు చిందిస్తూ ఒక చేత్తో టోపీ పట్టుకొని, మరోచేత్తో లాఠీ ఊపుకుంటూ వచ్చాడు శ్రీధర్. అనిల్‌కి నోటమాట రాలేదు.ఏంచేయాలోతెలీలేదు. ఇంట్లో అందరూవున్నారు.తమిద్దరిమధ్యా ఏం సంభాషణ జరిగినా అందరూ వింటారు. కొంపమునిగిపోతుంది. లేనిపోనిప్రశ్నలు, తిట్లు వగాయింపులూ! ఇప్పుడెలా? ఈ ఇన్‌స్పెక్టరు ఇప్పుడొచ్చాడేంటి? నా ప్రాణానికి శనిలా? అనుకుంటూ పైకి మాత్రంనవ్వి'ఏంమళ్ళీఇటు వచ్చారు?'అంటూ అడిగాడు అనిల్..

'లోపలికెళ్లి కూర్చుందామా?' అన్నాడు శ్రీధర్.

'వద్దు.. ఇక్కడేచెప్పండి.లోపల మా వాళ్లంతా వున్నారు. బావుంటదు. అయినా మీకు నాతోపనిఏమిటి. అస్తమానం వస్తున్నారు? ఏదోవంకతో.మనమధ్యన స్నేహం బావుంటదని చెప్పానుగా...'

'నేనందుకురాలేదు... ఈసారి?..' నాగరీకంగా సమాధానం ఇచ్చాడు శ్రీధర్

'మరి?' కోపంగా అన్నాడు శ్రీధర్

'నీనుండి విషయాలు కావాలి!'

'నాకేంతెలియవుఅని చెప్పానుగా!'

'ఇక దాని లాభం లేదు.' అనిల్.. విషయానికొస్తున్నాను. మైఖేల్ కనిపించడం లేదట. వాళ్ల ఫాదర్ కంప్లైంట్ ఇచ్చారు చాలారోజుల క్రితమే. అందుకే ఆఇన్‌వెస్టిగేషన్‌లో నీమీద అనుమానం వచ్చి డైరెక్ట్‌గా విషయంనీముందు చర్చిస్తున్నాను.

'అతను కనిపించకపోవడానికి నాకూ మధ్య సంబంధం ఏమిటి?'

'వుంది.. మీఇద్దరిమధ్యా ఘర్షణ జరిగిందని తెలిసింది. అప్పటినుంచే అతను కనిపించడంలేదని కూడా తెలిసింది. అంటే నీకే తెలుసుండాలి ఏ విషయం?

'ఇదిమరీబాగుంది..ఘర్షణ ఎప్పుడో, ఎక్కడో జరిగింది (సశేషం)

# అయోధ్యారాజకుమారుడు

విశ్వామిత్రుడు తన యజ్ఞ యాగాదులను నిర్విఘ్నంగా ముగించాడు. ఆమహర్షి సత్సంకల్పము సవ్యంగా నెరవేరింది. ఆతరువాత శ్రీరాముడు 'మహాత్మా!నేను చేయదగిన పనులింకేమయినా వుంటే తెలియజేయండి' అనివిశ్వామిత్రుని కోరాడు. దానికి 'మీరిద్దరూ సాధించిన మహాత్కార్యాలకు నేను సంతోషభరితుడనయ్యాను. మీరు నావెంట విదేహ రాజ్యాధిపతియైన జనకుని రాజసభకు రావాలని కోరుతున్నాను. జనకమహారాజు లోకశాంతి కొరకై మహాయాగమునొకటి చేయబోతున్నాడు. నా శిష్యులతో అక్కడికి వెళుతున్నాను. జనకుడి దగ్గర ఒక అద్భుతమైన ధనుస్సు వుంది.నావెంటవచ్చి దానినిచూడండి' అని అన్నాడు విశ్వా[illegible]

అయోధ్యాపురాధిపతియైన దశరథ మహారాజపుత్రులు. మీ వద్ద నున్న మహాద్భుత శివధనుస్సును వీరికిచూపించేందుకు వీరినినావెంటతీసుకు వచ్చాను' అని సమాధానమిచ్చాడు విశ్వామిత్రుడు.

నవయువ్వనులైన ఆ రాజకుమారులకుచూపేందుకు శివధనుస్సును తీసుకురమ్మని సేవకులను ఆజ్ఞాపించాడు జనకుడు.



ఆ శివధనుస్సు భద్రము చేయబడినట్టి ఎనిమిదిచక్రాలు గల ఇనుపపెట్టెను ఒక ఎలకోలి ముందుకు తీసుకువచ్చారు.

'ఈ ధనస్సును బాగావంచి, దాని త్రాడును కట్టిగా లాగి ఎక్కుపెట్టగలిగిన వానికి నా కుమార్తె సీతనిచ్చి వివాహం చేస్తానని ప్రతిజ్ఞ పూనాను. గొప్ప గొప్ప రాజకుమారులెందరో ప్రయత్నించారు గాని ప్రయోజనము లేకపోయింది. మీ వెంట వచ్చిన ఈయువకులిద్దరిలో ఎవరికైన ఇదిసాధించసంకల్పము కలదా?' అని జనకుడు ప్రశ్నించాడు.

'శ్రీరాముడు ముందుకు వచ్చి ఆ పెట్టెను తెరిచాడు. 'దీనిని పైకెత్తి వింటివారిని సారించి విల్లు ఎక్కుపెట్టనా?' అని అడి[illegible]

## విజేతమాట

పసితులను, పిల్లలను ఇతరుల ముందు ప్రశంసించాలి. ఏకాంతంలో మందలించాలి.

న్న కూడదు.

ఇరుగుపొరుగు వారితో మీరు వ్వండి రాత్రివ్వ పొసకాల్స్ యు వచ్చని సున్నితం గా. లాక్ ంబర్స్ మార్చు కోవచ్చు బిమో. రిలీకాంసంస్థ వారిని సంప్ర ందండి. అవకాశ లుండ్ ద్యు ప్రా యుస్‌బిడీ కాల్స్ మాట్లాడా న్ని వచ్చేకపుడు ఖచ్చితంగా యిందుగా ఎంత వరకు మీరు చెప్పదలుచుకున్న విషయాన్ని చెప్పవచ్చే కుదించుకుని మాట్లా డండి. ఈ జాగ్రత్తలు పాటిం చండి. అవసరమైన వస్తువే. అది ఎంతవరకూ అవసరమో అంత రకు వాడుకుంటే మీకు శ్రేయం గా వుంటుది' అంటూ గీతా బోధన చేసారు జెయుస్వార్.

ఇకనుంచి మా! ముందునుండీ ఈ జాగ్రత్తలు పాటించకపోవడంవల్లే ఎంత తలనొప్పి ఏర్పడింది. మీ సాధనలు పాటిస్తాను. ఏమిటో ఈ మాయా సంసారంలో జాగ్రత్త మొదటినుంచీ పాటిం చక పోతే తలనొప్పి తప్పదు' అం టూ ఫైళ్లలో తలదూర్చారు. అయ్య గారు.

'దూరాలనే కాదు పర్సు బరువును కూడా తగ్గించ గలదు. జాగ్రత్త మరి' అన్నారు జెయ స్వార్ నవ్వుతూ... (అయిపోయింది)

## 'మిస్టరీ'



జి. రామలక్ష్మి

**జరిగిన కథ:** కాలేజీ రిటపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ తాహ పక్కనే ఒక ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలోపడుతుంది. యూసఫ్ తన కొడుకు కనపడట్లేదని కంప్లయింట్ ఇచ్చాడు. మైఖేల్ గురించి వాకబు చేస్తూంటాడు శ్రీధర్....

– ఇక చదవండి

'వుంది... మీఇద్దరిమధ్యా ఘర్షణ జరిగిందని తెలిసింది. అప్పటి నుంచే అతను కనిపించడంలేదని కూడా తెలిసింది. అందే నీకే తెలు సుండాలి ఏ విషయం?

'ఇదిమరీబాగుంది. ఘర్షణ ఎప్పు డో, ఎక్కడో జరిగింది తర్వాత మా మధ్య మైత్రిలాగానే సాగింది. ఏ గొడవలూ లేవు. అదీకాక, కాలేజ విద్యార్థుల మధ్య అప్పుడప్పుడూ ఏవేవో చిన్నచిన్న ఘర్షణలు జరు గుతూనే వుంటాయి. వాళ్లు మళ్ళీ అలాగే ఇది పరామామూలే అంద రికీ. అలాంటి చిన్న విషయాన్ని, అదీకాక ఎప్పుడో జరిగినదానిని పట్టుకొని అతనెవరో కనిపించడం లేదంటే వచ్చినన్నదంగు తారే మిటి? వెళ్ళి ఇంకెవరినైనా అడ గండి. పదియు పదియుకూ వచ్చి నన్ను అరాలు తీయకండి. ప్లీజ్ వెళ్లండి...' అంటుంటూ ఆ మాట లు లోపలకి వినిపించాయేమో. 'బయట అనిల్ ఎవరితోనో ఘర్షణ పడుతున్నాడు...' అంటూ నర్సింహారావు అడిగాడు తమ్ము డిని. 'గొడవేం కాదు ఎవరో వస్తే మాట్లాడుతున్నట్లున్నారు' కామే శ్వరరావు బదులిచ్చాడు అక్కడి నుండి కదలకుండానే.

'నామొహంలావుంది. అది వాడి గొడవే!'అనివాణి కలగజేసుకుని వచ్చిచూసింది. ఆశ్చర్యపోయింది. 'మీరా ఇన్‌స్పెక్టర్... ఏం జరిగింది? మావాడు ఎందుకు మీమీద అరు స్తున్నాడు? రండి, లోపలికి రండి! పెద్దవాళ్ళంమేము ఉన్నాముగా. లోపల... అక్కడ మాట్లాడుకుం దాం ఏమున్నా... ఇక్కడ బయ టెందుకు. అందరూ చూసేలా...' అంటూ లోపలికిపిలిచింది వాణి. అనిల్ పిన్నిని కోపంగా చిరాగ్గా చూసాడు.వాళ్లతో పాటు లోపలకి వస్తూ 'అయిపోయిందినాపని... ఈ వేళతో అయిపోయింది.... అను కుంటూ తలబాదుకున్నాడు చేతు లతో...

ఇన్‌స్పెక్టర్‌ను చూసి అన్నదమ్ము లిద్దరూ ఆశ్చర్యపోయారు. 'ఏం జరిగింది. మీరు వచ్చారేం?' అని అడిగారు.

'సారీసార్. అనిల్‌నుంచి కొంచెం ఇన్‌ఫర్మేషన్- కావాల్సి వుంది. అడిగితే అతను చెప్పడం లేదు. సరికదా గొడవపడుతున్నాడు.' అంటూ అనిల్ వంక చూసాడు.

'ఏవిషయంలో? దేనికి?' అం టూ కామేశ్వరరావు అడిగాడు కంగారుపడుతూ.

'ఏంలేదు... టూకీగాచెప్తాను వినండి.. వీళ్ల కాలేజీలో రెండు గ్రూపులున్నాయి. అనిల్‌గ్రూపు, మైఖేల్ గ్రూపుఅని. వీరిద్దరి మధ్యా పిక్నిక్‌లో ఏదో ఘర్షణ జరి గింది. తర్వాత నుండి మైఖేల్ మా యమయ్యాడని, కనిపిం చడం లేదని వాళ్లకాలేజీ వాళ్ళేకాక అతని

### డైలీ సీరియల్ -65

తండ్రి యూసఫ్ కూడా కంప్లైంట్ ఇచ్చాడు.వాళ్లుచెప్పారు... అప్పటి నుంచే అతను కాలేజికి రావటం లేదంటూ... అందుకే ఇతన్ని అడు గుతున్నాను మర్యాదగా.. 'అతనే మయ్యాడు... ఏం చేసావు? ఏం జరిగింది? ' అంటూ కానీ, నాకేం తెలియదు అనే సమాధానం తప్ప ఇతను మరేం చెప్పటం లేదు. అందువల్ల పదేపదే వచ్చే అవస రం నాకు కలుగుతోంది. ఈసారి సాక్ష్యాధారాలతో వస్తాను. అప్పుడు అరెస్టు చేయాల్సినవిషయమవుతుం ది. మీ ఇష్టం...' అంటూ శ్రీధర్ నిక్కచ్చిగా మాట్లాడుతుంటే ... 'మీరు అనేది అబద్ధం.. అతను అప్పటినుండీ కనిపించకపోవడం ఏమిటి?కాలేజీ రెండుళ్ళోబోదాకా కూడా వచ్చాడు. కావాలంటే ఎవరినయినా అడగండి. అటెం డెన్స్ చూడండిమీకే తెలుస్తుంది.'

(సశేషం)

## అయోధ్యరాజకుమారుడు

'ఆహా! నీకు సాధ్యమయితే అందుకు అభ్యంతరం లేదు' అంటూ అనుజ్ఞ ఇచ్చాడు విశ్వామిత్రుడు. శ్రీరాముడు సులభంగా విల్లును ఎత్తాడు. ఆ విల్లును వంచి, దాని త్రాటిని అమితమైన బలంతో లాగాడు. తక్షణమే ఆ విల్లు విరిగి రెండు ముక్కలైంది. అదిచూసి అందరూ ఎంతో విస్మయపూరితులయి తన్మయులయ్యారు. జనకుడు పరమ సంతోషం పొందాడు. ఇంతకాలానికి చివరికి తన కుమార్తెకు తగిన భర్త లభించాడు. నగరమంతటా ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ఆ శుభవార్తని దశరథమహారాజుకి అందజ ేసేందుకు వార్తాహరులు అయోధ్యకు వెళ్లారు. సీతారాముల కల్యాణానికి విచ్చేయ వలసిందిగా ఆహ్వానించారు. సపరివారంగా దశరథుడు



చేసారు.జనకుడి రెండవకుమార్తె ఊర్మిళను లక్ష్మణునకిచ్చారు. జనకుడి సోదరుడు కుశధ్వజుని కుమార్తెలు మాండవి, శ్రుతకీర్తిలని భరతునికి, శత్రుఘ్నునికి ఇచ్చి వివాహం చేశారు.

ఆరోజు సీతాదేవిని ఆశీర్వదిస్తూ, 'నీవు శ్రీరామునితోడుగా, నిత్యసహధర్మచారిణివై సంచరించదవుగాక' అని జనక మహారాజు అన్నాడు. ఆ. తరువాత 'పెళ్లివారంతా అయోధ్యకు తరలివెళ్లారు.

కొన్ని సంవత్సరాలు గడిచాయి. రాజ కుమారులు ...

## విజేతమాట

మానవులు ప్రయోగించే అతి శక్తిమంతమైన మందు - మాటలు. అందుకే అంటారు మనిషి సంగతి మాటలు చెబుతాయని.

## టిప్ ఆఫ్ ది డే!!

వేసవి దప్పిక తీరాలంటే... ధనియాలని నీళ్లలో వేసి,నూరి, వడగట్టి, ఆ రసంలో పంచదారవేసుకుని తాగండి. క్షణాలలో దప్పిక తీరుతుంది. వేసవికాలంలో ఇంట్లోంచి బయటకు వెళ్ళేటప్పుడు దీన్ని తాగితే మంచిది. ఎండలో నుంచి ఇంట్లోకి రాగానే మళ్ళీ తాగండి. వడదెబ్బ మీకు ఆమడ దూరంలో వుంటుంది. ధనియాలు , లవంగాలు, శొంఠి ఈ మూడింటిని నేతిలో విడివిడిగా దోరగా వేయించి మెత్తగా దంచి, ఒక సీసాలోకెడిగా అట్టేపెట్టుకోండి. గ్లాసుడు చల్లని నీటిలో గాని, పాలలోగాని ఈ మిశ్రమాన్ని ఒక చెంచా మోతాదులో తీసుకుని అందులో తగినంత పంచదారకలుపుకొని తీసుకోండి. ఒంట్లో వేడి తగ్గుతుంది.ప్రయాణబడలిక తీరుతుంది.

-మావర్ణప్రకాష్‌బాబు

## 'మిస్టరీ'


జి. రామలక్ష్మి

జరిగిన కథ: కాలేజీ రీఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌నుచూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలోపడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. వాళ్ళ కాలేజీ ప్రిన్సిపాల్‌ను కలిసేందుకు కాలేజీకి వెళతాడు..

- ఇక చదవండి

ఈసారిసాక్ష్యాధారాలతో వస్తాను. అపుడు అరెస్టు చేయాల్సిన పని పడుతుంది. మీఇష్టం...' అంటూ శ్రీధర్‌నిక్కచ్చిగా మాట్లాడుతుంటే .. 'మీరు అనేది అబద్ధం.. అతను అప్పటినుండీ కనిపించకపోవడం ఏమిటి? కాలేజిసెలవులిచ్చే దాకా కూడావచ్చాడు. కావాలంటే ఎవరి నయినాఅడగండి.అటెండెన్స్ చూడండి మీకే తెలుస్తుంది.'

'అయితే ఆఖరిరోజునే రాలేదన్న మాట' దానికి అనిల్ 'వచ్చాడు, ఆరోజునా వచ్చాడు...' గట్టిగా అరి చాడు

'కాని, నీవన్నట్లు నేనూ ఆ అటెండెన్స్ వెరిఫై చేసుకునే వచ్చాను ఇక్కడికి...ఆఆఖరురోజున మాత్రం అతనికి హాజరుపడలేదు. అంటే అతను రాలేదనేగా కాలేజీకి, కానీ నీవు వచ్చాడంటూ చాలా గట్టిగా అరిచిమరీ చెప్పావు. పైగా అతను కన్పించకుండా మాయం అయ్యిందీ,ఆదేరోజునుండీ అంటూ కంప్లైంటు వచ్చింది. సో...' శ్రీధర్ అంటూంటే

'సో... చెప్పండి' అనిల్ రెట్టించాడు.

'దబాయించకు... నీకు అతని గురించి మిగతావిషయాలు ఖచ్చితంగా తెలిసి వుండాలి. మర్యాదగా చెప్పకుంటా దాచాలని చూసి నంటే వచ్చి అరెస్టు చేయడమే నా తక్షణకర్తవ్యం అవుతుంది. పైగా ఆరోజు కాలేజిగేటుముందు నన్ను చూసి కంగారుగా పారిపోతూ సౌశం తెలీదు, నేనే హత్య చేయలేదు, నన్నొది లేయండి అంటూ సిఅంతట నీవే అరిచావు. చెప్పనుగా... ఊహ సాక్ష్యం వుందని' అంటూ శ్రీధర్ని నిందితునిగా నిలబెట్టి వేధిస్తుంటే సత్యంపోరావుకు కోపం వచ్చింది.

'ఏమిటండీ అతనిమీద ఏదో ఘోరమైన నేరం రుద్దేయాలని చూస్తున్నారు. చిన్నవాడిని చేసి దబాయిస్తూ భయపెడుతున్నారు. ఏకాయకి హత్యాగిత్యా అంటూ నేరంమోపి ఏదో ప్రమోషన్ కొట్టేయాలని చూస్తున్నారు. నాకొడుకు ఎప్పుడూ అలాంటి పని చెయ్యడు. మీరనవసరంగా కెలక్కుండా వెళ్లిరండి.' అంటూ సీరియస్‌గా అన్నారు.అదివిని శ్రీధర్ 'వెళ్తాను... కాని ఈసారి అరెస్టు వారెంటుతోనే ఖచ్చితంగావస్తాను.అపుడు తప్పించుకోలేడు.' అంటూ వెళ్ళిపోయాడు. అతను అటు వెళ్లగానే, అనిల్ కూడా మెల్లగా లోపలికి జారుకోబోయాడు. 'ఆగు... ఇటురా...

వచ్చి ఇక్కడ కూర్చో చెరవా!' అంటూ తండ్రి కోపంగా పిలిచారు అనిల్‌ని.పిల్లిలావచ్చి కూర్చున్నాడు. 'అసలేం జరిగింది? ఏదీ దాచకవిజంఅంతాకక్కులేదా అనుభవిస్తావు నువ్వే! మేమెవరం మధ్యలో కసిగా కలుగచేసుకో

**డైలీ సీరియల్ -66**

ము, నువ్వు కనక మా ముందు విషయాలు ఏవీ దాచకపోవచ్చే గొడవలుతెచ్చుకున్నా. మర్యాదగా, నిజమేదో, నిర్భయంగా, మా ముందువుంచు.మేముఏం చేయాలో ఆలోచిస్తాము' తండ్రి అన్నాడు కూల్ నెస్ తెచ్చిపెట్టుకున్నట్లు నటిస్తూ.

అనిల్ ఏదీ చెప్పలేదు. ఏమీ మాట్లాడలేదు. తలవంచుకుని కూర్చున్నాడు.

'చెప్పరా చెప్పు. మీ నాన్న అడుగుతున్నారు కదా! నివేదయినా చెప్తేగా మాకు తెలిసేది! ఏ గొడవ జరగనిదే, ఆ అనుమానంలో ఇంస్పెక్టర్ ఇంతదూరం ఎందుకిలా ఇన్నిసార్లు నీకోసంరాడుకదా? ఏదో చేసే వుంటావు.'

'అవును.. -ఈప్రబుద్ధుడు, ఇదిగా చాలాకాలంనుంచిఇల్లు కదలకుండా ఇంటిపట్టునే ఉన్నాడంటే ......

(సశేషం)

## అయోధ్యరాజకుమారుడు

దశరథుడు అత్యుత్సాహంతో సమావేశమొకటి జరిపి శ్రీరాముడిని రాజ్యాధిపత్యాన్ని వహించే యువరాజుగా ప్రకటించేందుకు నిశ్చయించాడు.

మంత్రులను, ఇతర రాజకుటుంబీకులని, ఆహ్వానించి



